# ఉపాధ్యాయుల కరదీపిక

# సాంఘికశాస్త్రం

రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ

తెలంగాణ, హైదరాబాదు.

## రూపకల్పనలో పాల్గొన వారు

1. శ్రీ. ఆయాచితుల లక్ష్మణారావు, ఎస్.ఎ.ప్ర.ఉ.పాఠశాల, దన్‌గర్‌వాడి, కరీంనగర్
2. శ్రీ. పి. రథంగపాణిరెడ్డి, ఎస్.ఎ.జి.ప.ఉ పాఠశాల, పోల్కంపల్లి, అడ్డాకల్, మహబూబ్‌నగర్
3. డా॥ రాచర్ల గణపతి, ఎస్.ఎ.జి.ప.ఉ పాఠశాల, లాడెల్ల, వరంగల్
4. శ్రీ. వి. గంగిరెడ్డి, ఎస్.ఎ, జి.ప.ఉ. పాఠశాల, కొందుర్గు, మహబూబ్‌నగర్
5. శ్రీ ఎన్.సి. జగన్నాథ్. ప్ర.ఉ. పాఠశాల, కుల్సుంపురా, హైద్రాబాద్
6. శ్రీమతి. బి. లలిత, ఎస్,ఎ. జి.ప.ఉ పాఠశాల (బాలురు) మల్కాజ్‌గిరి, రంగారెడ్డి
7. శ్రీమతి. పి.సునిత ఖన్నా, ఎస్.ఎ, జి.ప.ఉ పాఠశాల, బి.హెచ్.ఇ.ఎల్, మెదక్
8. శ్రీ. ఎన్. రాజ్‌పాల్, ఎస్.ఎ, జి.ప.ఉ పాఠశాల, శివునిపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్, వరంగల్
9. శ్రీ. యాదయ్య. ఎస్.ఎ.జి.ప.ఉ పాఠశాల యాదవల్లి, నల్గొండ
10. శ్రీ. టి.సుబ్బారావు, ఎస్.ఎ. జి.ప.ఉ తెట్టలపాడు, ఖమ్మం
11. శ్రీమతి. ఎల్. ఈశ్వరి, ప్ర.ఉ.పా. పాఠశాల చాదర్‌ఘట్, హైద్రాబాద్
12. శ్రీ ఇ. భూపతిరెడ్డి, ఎస్.ఎ. జి.ప.ఉ.పా, రత్నపూర్ కండ్లి, నిర్మల్, ఆదిలాబాద్

## సమన్వయం-సహకారం-సలహాదారులు

**డా॥ఎన్.ఉపేందర్ రెడ్డి,**
ఎక్స్ ప్రొఫెసర్, ఎస్.సి.ఇ.ఆర్.టి.,
కన్సల్టెంటు, సంస్కరణలు, పాఠశాల విద్య
తెలంగాణ, హైద్రబాదు,

**శ్రీ సువర్ణ వినాయక్,** కో ఆర్డినేటర్
రాష్ట్ర విద్య, పరిశోధన, శిక్షణ సంస్థ,
హైద్రాబాదు.

**శ్రీ కె.కృష్ణ మోహన్**
ప్రొఫెసర్, విద్యాప్రణాళిక,
పాఠ్య పుస్తక విభాగం
రాష్ట్ర విద్యాపరిశోధన శిక్షణ సంస్థ
తెలంగాణ, హైద్రబాదు.

## సలహాదారులు

**శ్రీ.ఎస్.జగన్నాధరెడ్డి**
సంచాలకులు
రాష్ట్ర విద్యా,పరిశోధన, శిక్షణ సంస్థ
తెలంగాణ, హైద్రాబాదు.

## ముఖ్యసలహాదారులు

**శ్రీ జి. కిషన్,** ఐ.ఏ.ఎస్
సంచాలకులు
పాఠశాల విద్యాశాఖ
తెలంగాణ, హైద్రాబాదు.

# ముందుమాట

నూతన పాఠ్య పుస్తకాలు 2012-13 విద్యా సంవత్సరంలో 6, 7 తరగతులు, 2013-14లో 8, 9 తరగతులు, 2014-15 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పాఠ్య పుస్తకాలను రూపొందించుకోవడం జరిగింది. అదే విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సాంఘికశాస్త్ర పాఠ్యపుస్తకాల కొరకు కమిటీ వేయడం జరిగింది. కమిటీ సూచనల మేరకు సాంఘికశాస్త్ర పాఠ్య పుస్తకాలను తెలంగాణ రాష్ట్ర భౌగోళిక, సామాజిక, సంస్కృతులను చేర్చుతూ నూతన పాఠ్యపుస్తకాలను ఈ విద్యా సంవత్సరంలో అమలు చేస్తున్నాం.

నూతన పాఠ్య పుస్తకాలు 2012-13 సంవత్సరం నుండి అమలులోకి వచ్చి మూడు సంవత్సరాలు అయిన తర్వాత కూడ తరగతి గదిలో పాఠ్య పుస్తక వినియోగం, బోధనాభ్యసన ప్రక్రియలు, నిరంతర సమగ్ర మూల్యాంకనం ఇంకా అనుకున్న స్థాయిలో వినియోగంలో రావడం లేదు. దీన్ని దృష్టిలో ఉంచుకొని సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులకు ఈ కరదీపికను రూపొందించుకోవడం జరిగింది.

ఈ కరదీపికలో పాఠ్య పుస్తక వినియోగం, భావనల వివరణ, విద్యాప్రమాణాలు గుణాత్మక బోధన, బోధనా సోపానాలు, బోధన వనరులు, మూల్యాంకనం వంటివి ఈ కరదీపికలో వివరంగా చర్చించడం జరిగింది.

సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించడం గుణాత్మకంగా ఉండాలి. దీని కొరకు గుణాత్మక బోధన జరగాలి. గుణాత్మక బోధన అంటే ఉపాధ్యాయుడు పుస్తకాలు బాగా చదవడం, తరగతి గదిలో పిల్లలను ఆలోచింపచేయడం, చర్చించడం జరగాలి. అలాగే తరగతి వాతావరణంలో పిల్లలకు ఎలా సహాయపడాలో తెలుపుతుంది. అలాగే పిల్లలతో ఎలా సంబంధాలు పెంచుకోవాలి? వాళ్ళను ప్రేమతో ఎలా చూడాలి? నీవు ఎలా అనుకుంటున్నావో పిల్లల్ని కూడ అలాగే చూస్తున్నామా? సాంకేతిక పరిజ్ఞానం తరగతి గదిలో వినియోగం చేస్తున్నామా? అనే విషయాలు అర్థం చేసుకోవడం ద్వారా తరగతి గదిలో సమర్థవంతంగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించవచ్చు.

ఈ కరదీపిక సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులకు తరగతి గదిలో పాఠ్య పుస్తకాలు సమర్థవంతంగా ఎలా వినియోగించాలో మార్గదర్శకత్వం చేస్తుంది. అలాగే తరగతి గదిలో మనం గుణాత్మక బోధనకు ఏమి చేయ్యాలో, నిర్మాణాత్మక మూల్యాంకనం, సంగ్రహణాత్మక మూల్యాంకనంలో ఇంకా ఎలా చేయాలో కొన్ని అనుమానాలు ఉన్నాయి. వీటన్నిటికి ఈ కరదీపిక సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులకు సహాయ పడుతుందని ఆశిస్తూ ...

**సంచాలకులు**
రాష్ట్ర విద్య పరిశోధన శిక్షణ సంస్థ
హైద్రాబాద్

# విషయసూచిక


| క్ర.సం | అధ్యాయం | పేజీల సంఖ్య |
|---|---|---|
| 1 | పాఠ్య పుస్తకాన్ని ప్రభావవంతంగా ఎలా వినియోగిస్తున్నారు? | 1-10 |
| 2 | విద్యా ప్రమాణాలు | 11 -21 |
| 3 | గుణాత్మక బోధన అంటే ఏమిటి? | 22-30 |
| 4 | ప్రణాళికలు | 31-46 |
| 5 | మూల్యాంకనం | 47-124 |
| 6 | బోధనా వనరులు మరియు ఐ.సి.టి | 125-143 |
| 7 | భావనలు - వివరణ | 144-156 |
| 8 | సాంఘిక శాస్త్రంలో కృత్యాలు | 157-158 |
| 9 | పాఠశాల సముదాయం | 159-160 |
| 10 | తరుచుగా అడిగిన ప్రశ్నలు - సమాధానాలు | 161-162 |
| 11 | స్వీయ మూల్యాంకన పత్రం | 163-165 |

# 1 పాఠ్య పుస్తకాన్ని ప్రభావవంతంగా ఎలా వినియోగిస్తున్నాం?

1. సాంఘిక శాస్త్ర పాఠ్యపుస్తక బోధన ద్వారా ఏం సాధించదలచుకున్నాం?

2. ఈ పుస్తకాలు పిల్లల స్థాయి పెంచడానికి ఏ విధంగా ఉపయోగపడతాయి?

3. ఆశించిన మేరకు పాఠ్య పుస్తకాలు వినియోగించబడతున్నాయని భావిస్తున్నారా? ఎలా?

4. పాఠ్యపుస్తకాలను ప్రభావ వంతంగా వినియోగించడం ఎలా?

5. సాంఘిక శాస్త్ర బోధనా లక్ష్యాలు సాధించడానికి ఉపాధ్యాయులు ఎలా సంసిద్ధం కావాలి?

6. పాత పాఠ్య పుస్తకాలు - కొత్త పాఠ్య పుస్తకాలకు ఎలాంటి తేడాలను కలిగి యున్నాయి?

## సాంఘికశాస్త్ర స్వభావం

వివిధ రకాలైన సబ్జెక్టులు అనగా చరిత్ర, భూగోళశాస్త్రం, రాజనీతిశాస్త్రం, ఆర్థికశాస్త్రం మొదలగు వాటితో సాంఘికశాస్త్రం ఏర్పాటైంది. ఐతే వీటిలో ప్రతి సబ్జెక్టు కూడా దానికి చెందిన ప్రత్యేకమైన పద్ధతులను, దృక్పధాలను కలిగిఉన్నది. ఆయా సబ్జెక్టులకున్న ప్రత్యేకతలను గౌరవిస్తూనే, వివిధ సబ్జెక్టుల మధ్య అంతర్గత సంబంధం ఉండే విధానాలను అభివృద్ధిపరచడం అవసరం. ఇది వివిధ సామాజిక అంశాలను సమగ్రంగా అర్థం చేసుకోవడానికి దారితీయాలి. ఈ కారణాల దృష్ట్యా జాతీయ ఫోకస్ గ్రూపు వివిధ సబ్జెక్టుల మధ్య అంతర్గత సంబంధం ఉండే విధాన వినియోగాన్ని ప్రోత్సహిస్తూ వివిధ అంశాలను జోడిస్తూ రూపొందించాలని ప్రతిపాదనచేసింది.

సాంఘిక శాస్త్రంలోని విభిన్న విభాగాల మధ్య సంబంధం ఏర్పడడానికి ముందుగా ఆయా విషయాలను మొత్తంగా అర్థం చేసుకోవడం అవసరం. సాంఘిక శాస్త్రం మానవ జీవితంలో జరిగే వివిధ సామాజిక దృగ్విషయాలను వివిధ కోణాలలో అర్థం చేసుకోడానికి ఉపకరిస్తుంది. అంతే కాకుండా సామాజిక ధర్మాలను మరియు విధానాలను అర్థం చేసుకోడానికి కూడా ఉపకరిస్తుంది. అందువల్ల సాంఘిక శాస్త్రం అధ్యయనం ద్వారా ఏమి పెంపొందించాలనుకుంటామో వాటి నుండి దూరం కాకుండా ఉండడానికి వీలుకలుగుతుంది. ఇదే సందర్భంలో సామాజిక విషయాలను అర్థం చేసుకోవడంతో పాటు ప్రపంచాన్ని విస్తృత దృష్టితో చూడడాన్ని నేర్పుతుంది. అందువల్ల సున్నితంగా ఆలోచించడం, సహానుభూతి కలిగి ఉండడాన్ని పెంపొందిస్తుంది.

సాంఘిక శాస్త్రం సమాజాన్ని ఖచ్చితమైన పద్ధతుల ద్వారా అధ్యయనం చేస్తుంది. ఇది పరిణామాణాత్మకంగా, గుణాత్మకంగా ఉంటుంది. పరిమాణాత్మక విధానంలో వివిధ అంశాలను అధ్యయనం చేసిన తర్వాత సాంఖ్యకశాస్త్ర

పద్ధతులను ఉపయోగించి నిర్దిష్టమైన, విశ్వసనీయమైన ఫలితాలను, సాధారణీకరణాలను సృష్టించడం ద్వారా పరిణామాత్మకమైన ఆధారాలతో సామాజిక దృగ్విషయాలను అధ్యయనం చేస్తారు. గుణాత్మక విధానంలో సామాజిక దృగ్విషయాలను ప్రత్యక్ష పరిశీలనల ద్వారా, వ్యక్తి తన ప్రత్యక్ష, పరోక్ష ప్రతిచర్యల ద్వారా, నివేదికలను, ముద్రిత సామగ్రిని విశ్లేషించడం ద్వారా అధ్యయనం చేస్తారు.

సాంఘిక శాస్త్ర విషయాలను అధ్యయనం చేయడానికి ఉపయోగించే పద్ధతులలో సర్వేలు - విభిన్న వర్గాలకు చెందిన పరస్పర విశ్లేషణలు, అధ్యయనాలు పెద్ద మొత్తంలో నమూనాలు సేకరించి, ప్రతి విభాగాన్ని లోతుగా నిశితంగా విశ్లేషించడం, కాలానుగుణంగా వస్తున్న మార్పులను పోల్చుకోవడం, సమకాలీన అంశాలను మానిటరింగ్ చేయడం. చారిత్రక డాక్యుమెంట్ల ద్వారా వాస్తవాలను రాబట్టడం ముఖ్యమైనవి. ఈ విధమైన పద్ధతులన్నీ సాంఘికశాస్త్ర విద్యాప్రణాళికలో చోటుచేసుకొన్నాయి.

సాంఘిక శాస్త్రాలు కోరిన విధంగానే ఉండేలా చేయడాన్ని (Determinism), మూసతత్వాన్ని ఒకేరకంగా ఉండడాన్ని (Typification) తరతరాలుగా ప్రోత్సహించింది. భౌగోళికంగా ఒకే రకంగా ఉండడం (Geographic determinism) లేక ఆర్థికంగా ఒకే విధంగా ఉండడం (Economic determinism) సమాజాలను మరియు దేశాలను మూసపోసిన విధంగా తయారు చేయడం సాంఘికశాస్త్ర బోధనలో ప్రత్యేకమైన / అధికారకమైన ముద్రగా (Hallmark) ఉంటున్నది. దీనిని తొలగించాల్సిన అవసరం ఉంది. దీని స్థానంలో విశాలదృక్పథాన్ని బహుళ సకారణాత్మక వివరణలు అనుమతించాలి. ఉదాహరణకు 'అడవులు' అనే అంశం భూగోళ శాస్త్రంలో విషయంగానే చర్చించబడుతుంది. తప్ప దానిని చారిత్రక, పౌరససంబంధ, ఆర్థిక అంశాల దృష్టిలో చూడడం కానీ విశ్లేషించడం గానీ జరగడం లేదు అందువల్ల విస్తృతంగా ఆలోచించడానికి వీలుగా సాంఘిక శాస్త్ర విభాగాల మధ్య ఉన్న అడ్డుగోడలు ఛేదించాలి. సమన్వయ పరిచే చర్యలకు శ్రీకారం చుట్టాలి.

సాంఘిక శాస్త్రాలకు సంబంధించిన మరొక కీలకమైన విషయమేమిటంటే సామాజికంగా జరిగే మానవ ప్రతిచర్యలను బహుళ దృష్టి కోణాలలో చూడాలి తప్ప ఏదో ఒక కోణంలో మాత్రమే చూడడానికి అర్థం చేసుకోవడానికి వీలుకాలేదు. ఇది ప్రజాస్వామ్య నియమాలకు లోబడి జరగాలి. బహుళ దృక్పథ విధానాలు, సమగ్రంగా, అర్థవంతంగా ఉంటాయి. ఇవి వివిధ వనరులను గుర్తించడానికి, వినియోగించడానికి తోడ్పడుతుంది. విశ్లేషణాత్మకంగా, విమర్శనాత్మక ఆలోచనలను వృద్ధిపరుస్తుంది.

ఏ సాంఘిక దృగ్విషయమైనా వ్యక్తుల పైన వివిధ రకాలుగా ప్రభావాన్ని చూపుతుంది. అయితే ఇది వ్యక్తి సమాజంలో తాను ఉన్న స్థానంపై ఆధారపడి ఉంటుంది. అంటే ద్రవ్యోల్బణం అయితే దాని ప్రభావం ఆయా వర్గాల పై వేరువేరు రకాలుగా ఉండడాన్ని గుర్తిస్తాం. అందువల్ల విభిన్న దృష్టి కోణాలలో ఆలోచించడం బహుళ రీతుల్లో ప్రతిస్పందించడం అవసరం. సంపూర్ణమైనదిగా ఉండి వివిధ వనరులను సమన్వయించుకుని విశ్లేషించడానికి, విమర్శణాత్మకంగా ఆలోచించడానికి ఉపయోగపడుతుంది.

సాంఘిక శాస్త్రం అంశాలను మరింత లోతుగా విచారించినప్పుడు మాత్రమే సాంఘిక శాస్త్ర విషయ స్వభావాన్ని నిశితంగా పరీక్షించడానికి దాని స్వరూపానికి ఒక స్పష్టత చేకూర్చడానికి వీలుగలుగుతుంది. అంటే సాంఘిక శాస్త్రాలను సంస్కరించడమనేది ఆయా సాంఘిక శాస్త్ర విభాగాల చారిత్రక మూలాలను అర్థంచేసుకోవడం, తులనాత్మకంగా విశ్లేషించడం తద్వారా వివిధ సాంఘిక శాస్త్ర విభాగాల మధ్య సంబంధాన్ని బలపరచడానికి ఒక విషయాన్ని అన్ని విభాగాల దృష్టి కోణంలో చర్చించడానికి వీలుకలుగుతుంది.

సాంఘిక శాస్త్రంలోని విభిన్న విభాగాలు అన్నీ పైన తెల్పిన ఉమ్మడి లక్షణాలను పొందినపుడు – ఒక దానికొకటి సంబంధం కలిగిన అంశాలుగా మారినపుడు విభిన్న బోధనా పద్ధతులు, విభిన్న బోధనావ్యూహాలు అభివృద్ధి చెందుతాయి. ఈ విధంగా సాంఘిక శాస్త్రం అనే పేరు మీద అందులోని విభిన్న విభాగాలను సమన్వయపరచడం నూతనంగా వర్గీకరించడం ద్వారా సాంఘిక శాస్త్రాన్ని కొత్త కోణంలో చూడడానికి, వినియోగించడానికి వీలుకలుగుతుంది.

## సాంఘిక శాస్త్ర బోధన విస్తృత లక్ష్యాలు

- సామాజిక నేపథ్యంలో కారణాలు చెప్పడం, కారణాలను అన్వేషించే నైపుణ్యాలను పెంపొందించడం.
- తక్షణ సామాజికాభివృద్ధి అంశాలను ప్రపంచ పోకడలతో పరస్పరం అన్వయించడం.
- స్థల, కాల సంబంధాలకు చెందిన విభిన్న మానవ అనుభవాలను అర్థం చేసుకోవడం.
- సామాజిక ప్రపంచాన్ని పలు కోణాలలో చూసి అర్థం చేసుకోవడం.
- విభిన్న వర్గాల ప్రజలపై సామాజిక దృష్టాంతల ప్రభావాన్ని అర్థం చేసుకోవడం.
- పొందిన సమాచారం, పరికల్పనలు, ఊహాత్మక అంశాలను మూల్యాంకనం చేసే నైపుణ్యాన్ని పెంపొందించడం.
- ముద్రిత అంశం, డేటా, చిత్రాలు (ఉదా:– వివిధ పద్ధతులలో సమాచారం జ్ఞానాన్ని చిత్రరూపంలో పేర్కొనడం / అన్వయించడం / దార్శనికతను ప్రదర్శించడం) మొదలగు వాటిని నిర్వహించే నైపుణ్యాలు పెంపొందించడం.
- సామాజిక రాజ్యాంగ విలువలతో మమేకమవడం.
- సమాజంలో వచ్చే మార్పు ప్రక్రియలను అర్థం చేసుకోవడం.
- సమాజం ఎందుకు, ఎలా మార్పులకులోనవుతుందో అవగాహన చేసుకోవడం.
- సమాజంలో వచ్చే మార్పులు వివిధ సామాజిక వర్గాల వారిని ఏవిధంగా ప్రభావితం చేస్తుందో. తెలుసుకోవడం.

- మన గుర్తింపు పొందిన విధానాలలో భాగంగా చరిత్రను అధ్యయనం చేయడం ఎలా అవసరమో చేసుకోవడం.
- చరిత్ర నిర్మాణంలో గుర్తింపు పొందే విధానం ఏ విధమైన ప్రభావం చూపుతుందో అర్థం చేసుకుంటారు.
- చరిత్రలో మానవ వ్యవస్థ పరిధి, ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం.
- వనరుల సహాయంతో చరిత్రను అర్థం చేసుకోవడానికి విమర్శనాత్మక, నిశిత పద్ధతులను అవలంభించడం.
- చరిత్ర సామాజిక సందర్భరచన గతాన్ని పునర్నిర్మించడం, దానిని అందించే పద్ధతిని ప్రభావితం చేయడం అర్థం చేసుకోవడం.
- మానవ సమాజాలు, సహజ పరిసరాల మధ్య ఉన్న గతిశీల సంబంధాన్ని అర్థం చేసుకోవడం.
- సామాజిక క్షేత్రీయ సంబంధాలు అంటే కాలనీ మరియు మహానగర, పట్టణ ముఖ్య ప్రాంతాల వంటి మధ్య గల సంబంధాలను అర్థం చేసుకోవడం.
- ప్రపంచ వ్యాప్తంగా విస్తృత విభిన్నతతో కూడిన మానవ అనుభవాలను పిల్లల ముందు బహిర్గతం చేసి అదే సమయంలో మానవుల మధ్య సహచర భావనను పెంపొందించడం.
- భౌగోళిక పరిశోధనలో సాంఘిక, చారిత్రక సందర్భాన్ని అర్థం చేసుకోవడాన్ని అభివృద్ధి పరచడం.
- స్కేలు, వర్షమాపని, థర్మామీటర్ మొదలగు పరికరాలను ఉపయోగించి పటాలను రూపొందించడం. వాటిని చదవడం వంటి నైపుణ్యాలను అభివృద్ధి పరచడం, భూగోళశాస్త్ర పరిణామక్రమంలో వీటి పాత్రను అర్థం చేసుకోవడం.
- సామాజిక, ఆర్థిక, విశ్లేషణ పద్ధతులకు ఉపోద్ఘాతాన్నివ్వడం.
- మౌళిక రాజ్యాంగ, విలువలు, లక్ష్యాలను పిల్లలకు పరిచయం చేయడం.
- ప్రజాస్వామిక పాలన, చట్టంలోని నిబంధనలపై అవగాహనను పెంపొందించడం.
- క్షేత్ర స్థాయిలో ఉన్న వాస్తవాన్ని, సాధారణ లేదా ఆదర్శస్థితిని పోల్చే పద్ధతులను అభివృద్ధి చేయడం.
- వివిధ జీవన విధానాల నుండి మానవ అనుభవాల విభిన్నతపై విస్తృత అవగాహనను ఏర్పరచడం.
- వివాదాస్పద అంశాలను పక్కనపెట్టకుండా ఆదరించడం, పరిగణలోనికి తీసుకోవడం.

## సాంఘికశాస్త్ర నూతన పాఠ్యపుస్తకాలు - వినియోగం

ప్రస్తుత అంశాలను-గతంలోని అంశాల తీరు, గతంలోని అంశాలను వర్తమాన అంశాలతో పోల్చుతూ అధ్యయనం చేస్తాం.

సాంఘికశాస్త్రం వివిధ అంశాల సమ్మిళితం గతంలో భూగోళశాస్త్రం, చరిత్ర, పౌరశాస్త్రం అర్థశాస్త్రం వేర్వేరుగా బోధన చేయడం జరిగేది. ప్రస్తుతం 6,7,8 తరగతుల్లో వీటిని సమ్మిళితం చేసి బోధిస్తున్నాం. 9, 10 తరగతుల్లో భూగోళ శాస్త్ర అంశాలను, అర్థశాస్త్ర అంశాలను సమ్మిళితం చేసి చరిత్ర అంశాలను పౌరశాస్త్ర అంశాలను సమ్మిళితం చేయడం జరుగుతుంది. చరిత్ర బోధన అంటే సంవత్సరాల వారీగా జరిగిన సంఘటనలను వివరించడం కాదు. వివిధ సంఘటనల ప్రభావం ప్రజల జీవనాన్ని ఎలా మార్చింది? అనే విషయాలు మాత్రమే చర్చిస్తాం.

ఆర్థికశాస్త్రంలో డిమాండు, సప్లయ్ సూత్రాలు వివరించడం కాకుండా, విద్యార్థి దైనందిన జీవితంలో చూస్తున్నా అనేక ఆర్థిక కార్యకలాపాలను ఉదా॥ లతో చర్చిస్తాం. పౌరశాస్త్రంలో కూడా ఏయే ప్రక్రియలు ఎలాంటి భూమికను కలిగి యుంటాయో చర్చించి విద్యార్థుల అనుభవాలను పరిగణనలోనికి తీసికొంటాం. భూగోళశాస్త్ర అంశాలైన గనులు, అడవులు మానవ సమాజం మధ్య ఎలాంటి సంబంధాలు కల్గి యున్నాయి. వాటిని పరిమితికి మించి వినియోగించడం వల్ల ఏ పరిణామాలు సంభవిస్తాయో చర్చిస్తాం. కాబట్టి నూతన పాఠ్యపుస్తకాల బోధనాలో విషయ సంబంధమైన దృక్పథంలో వచ్చిన మార్పులు అవగాహన చేసికోవాలి. (Perspective Changes of the Subjects)

## Go Beyond Text పాఠ్యపుస్తకం సర్వస్వం కాదు

విద్యార్థి వికాసానికి అవసరమైన అన్ని అంశాలను చర్చించ వలసిందే. సమయాన్ని దృష్టిలో ఉంచుకొని చర్చించడం కోసం కొన్ని పాఠ్యాంశాలను పాఠ్య పుస్తకంలో చేర్చడం జరిగింది. ఆయా పాఠాలలోని భావనల ఆధారంగా విద్యార్థి పరిసరాలను కూడా పరిశీలించి, అన్వయంతో అర్థం చేసికోవాలి. సర్వేలు, ఇంటర్వ్యూలు నిర్వహించడం, వివిధ దత్తాంశాలను సేకరించడం తమ స్థానిక పరిస్థితులతో పోల్చుకోవడం, వార్తా పత్రికల కథనాల ద్వారా, విశ్లేషణాత్మక వ్యాసాల ద్వారా నేర్చుకొనదగిన అంశాలనేకం ఉన్నాయి. సమాజంలోని అనేక జ్ఞాన వ్యవస్థల ద్వారా కూడా నేర్చుకొంటాం. కాబట్టి పాఠ్యపుస్తకంలోని పాఠాలు, అందులోని భావనలను అర్థం చేసుకోవడానికి వివిధ వ్యూహాలను అనుసరించవలసి ఉంటుంది.

ఉదా॥ 10వ తరగతి 6,7,8 పాఠాలలో జనాభా, లింగనిష్పత్తి, సెటిల్‌మెంట్సు వివిధ ఆవాస ప్రాంతాలు, వలసలు, వాటికి గల కారణాలు పాఠంలో ఇచ్చిన అంశాలు మాత్రమే సమగ్రం కాదు. వలసలకు వివిధ ప్రాంతాలలో వేర్వేరు కారణాలు ఉండవచ్చు. అలాగే చరిత్ర పాఠాలలో కూడా చాలా అదనపు సమాచారం ఉంటుంది. అవి అన్ని పాఠ్యపుస్తకంలో ఇవ్వడం సాధ్యం కాదు Open ended questions ద్వారా పుస్తకంలో లేని అంశాలను పిల్లలు నేర్చుకొనేలా ఇన్‌పుట్ ఇవ్వాల్సిన అవసరం ఉంది.

## అర్థవంతమైన అభ్యసనం

సాంఘికశాస్త్రం, పుస్తకాలు కేవలం ఉపాధ్యాయులు చెప్పితే విని నేర్చుకోవడానికి ఉద్దేశించినవి కావు. ప్రస్తుత పుస్తకాలు Text Books cum workbooks వినడం, చర్చించడం, సేకరించడం, విశ్లేషించడం, వంటి వాటికి అవకాశం కల్పిస్తూ అభ్యసనం కొనసాగించాలి. కొన్ని గ్రాఫ్‌లు, పట్టికల వంటివి అసంపూర్తిగా ఇచ్చి పిల్లలచే పూరింపజేయడానికి అవకాశం ఇవ్వబడింది. 10వ తరగతిలో రెండవ పేజీలో భారతదేశం యొక్క ఉనికి తప్పుగా ఇచ్చి అట్లాస్ / పటం / సహాయంతో సరిచేయమని కృత్యం ఇవ్వడం జరిగింది. విషయమంతా ఉపాధ్యాయులు వివరించి పిల్లలను చదువుకొమ్మనడం గాకుండా పిల్లలచే చదివించి ఏమి అర్థమైందో చెప్పుమని అడగడం గమనించాలి. ఉపాధ్యాయులు పిల్లలు నేర్చుకొనేలా సహకరించాలి. పిల్లలు ఏమి నేర్చుకొన్నారో చెప్పగల్గాలి. వివరించగల్గాలి. తాను నేర్చుకొన్నది ఏమిటో తెలియకుండానే సిలబస్‌లు, తరగతులు పూర్తయ్యే స్థితికి స్వస్తి చెప్పి, తాను సొంతంగా వ్యక్తీకరించగలిగేలా ఉంటేనే అది అర్థవంతమైన అభ్యసనం అవుతుంది. లేకుంటే బట్టీ చదువు అవుతుంది. బట్టీని పూర్తిగా తొలగించి, అభ్యసనం అర్థవంతమయ్యేలా ఉండడానికి వీలుగా బోధనాభ్యసన కార్యకలాపం నిర్వహించబడాలి.

## నిత్య జీవితంతో సంబంధం :

పాఠ్యాంశాన్ని తరగతిలో చర్చించేటప్పుడు ఆయా అంశాలు తమ నిజజీవితంలో ఎలాంటి సంబంధం కలిగి యున్నాయో పరిగణనలోనికి తీసికోవాలి. పదవ తరగతిలో "అభివృద్ధి భావనలు" పాఠం బోధించేటప్పుడు విద్యార్థుల గ్రామ / పట్టణ అభివృద్ధి ఎలా ఉంది? అభివృద్ధి పట్ల పిల్లలు ఎలాంటి భావన కలిగి ఉన్నారు? ఒకరి అభివృద్ధి అందరి అభివృద్ధి ఎందుకు కాదు? వంటి విషయాలను చర్చించాలి. అభివృద్ధి విషయంలో అంతరాలు ఎందుకు ఉంటున్నాయి? వంటి ప్రశ్నలు చర్చించినపుడు తమ నిజజీవితంలో అన్వయం చేసికొంటారు. ప్రపంచ యుద్ధాలు, భారతదేశ విభజన వాటి ప్రభావం - ఫలితాలు చర్చించే సమయంలో ఆలోచింపజేసే ప్రశ్నలు వేయడం ద్వారా నిజజీవితంలో సంబంధం కలిగేలా జేయాలి. 13వ పాఠం చివరలో "మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి" శీర్షిక కింద చర్చ అనే అంశం ఉంది. యుద్ధంలో మరణించిన కుటుంబాల పరిస్థితి -వారు అనుభవించిన బాధల గురించి చర్చించండి. ఇలాంటి వాటి వల్ల నిజ జీవితానికి పాఠ్యాంశాలను లింక్ చేయాలి.

## ఇతర విషయాలతో సంబంధం

సాంఘికశాస్త్రం కేవలం భూగోళశాస్త్రం, చరిత్ర, పౌరశాస్త్రం, ఆర్థికశాస్త్రం అంశాలనే కాకుండా అనేక ఇతర విషయాలతో (సబ్జెక్టు) కూడా సంబంధం కలిగి ఉంటుంది. 8వ తరగతిలో ఉష్ణోగ్రత, పాఠం చెప్పేటప్పుడు గణిత, భౌతికశాస్త్ర అంశాలు వస్తాయి. 10వ తరగతిలో 3వ పాఠం "ఉత్పత్తి - ఉపాధి"లో పట్టికలు నింపడానికి గణితశాస్త్ర పరిజ్ఞానం అవసరం. 7వ తరగతిలో "కీర్తనలు" పదవ తరగతిలో "అమ్మ" గేయం (ఆహారభద్రత) బోధించేటప్పుడు భాషా బోధకుల సహకారం అవసరం. అడవులు, ఆరోగ్యం, రోడ్డుభద్రత వంటి పాఠ్యాంశాలు

అటవీ అధికారులు, వైద్యాధికారి, ట్రాఫిక్ పోలీస్ వంటి వారిచే నిర్వహింపజేయాలి. ఆహార భద్రత పాఠం జీవశాస్త్రంతో సంబంధం కల్గి యుంది. (పోషక విలువలు, బి.యమ్.ఐ మొదలగునవి).

కొన్ని సందర్భాలలో సాధ్యమైన చోట ఇతర విషయాలను బోధించే ఉపాధ్యాయులను సాంఘికశాస్త్ర కాలాంశానికి ఆహ్వానించవచ్చు. వారు ఏ అంశం తీసికొంటే బాగుంటుందో ముందుగా నిర్ణయించుకొని వారికి తెలియజేయాలి. ఒకవేళ వారికి సమయం కుదరకపోతే సాంఘికశాస్త్ర బోధకులు వారితో చర్చించి తానే నిర్వహించవచ్చు.

## స్వీయ అభ్యసనం – స్వీయ మూల్యాంకనం

సాంఘికశాస్త్ర పుస్తకాలు Text Books cum workbooks అనే విషయం మనందరికీ తెలిసినదే. వివిధ పట్టికలు, గ్రాఫ్‌లు అధ్యయనం చేసేటప్పుడు వివిధ రకాల అభ్యాసాలు పూర్తి చేస్తారు. విశ్లేషణ కోసం ప్రశ్నలు తయారు చేయడం, జట్లలో చర్చించి సమాధానాలు రాయడం విద్యార్థులు సొంతంగా చేయాలి. నీవైతే ఏమి చేస్తావు? ఒకవేళ ఇలాంటి పరిస్థితులు ఎదురైతే ఎలా స్పందిస్తావు? ఇలాంటి వాటికి నీవు ఏ పరిష్కారం చూపుతావు? భారతదేశానికి ఉత్తరాన హిమాలయాలు లేకుంటే – పరిస్థితి ఎలా ఉండేది? వాటికి సమాధానాలు చర్చిస్తూ పరోక్షంగా స్వీయ అభ్యసనం జరుగుతుంది.

పాఠ్యపుస్తకంలో అనేక కేస్ స్టడీలున్నాయి. వాటిని పిల్లలు సొంతంగా చదవాలి. ఆ కేస్ స్టడీల్లోని అంశాలను తమ నిజజీవిత గాథలకు, పరిస్థితులకు అన్వయించుకొని సొంతంగా మరొక కేస్ స్టడీ రాయగల్గాలి. ఒక కేస్ స్టడీలోని అంశాలు సమాజంలో అనేక సందర్భాల్లో ప్రతిఫలిస్తాయని తెలిసి కొంటారు.

పాఠం చివర ఇచ్చిన 'మీ అభ్యసనాన్ని మెరగు పరచుకోండి' లోని ప్రశ్నలకు సొంతంగా సమాధానాలు తయారు చేస్తారు. పట్టికలు, ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తారు.

**జ్ఞాన నిర్మాణం** అనేక రూపాలలో సమాచారం ఉంటుంది. మనం నిత్య జీవితంలో ఎంతో సమాచారం గ్రహిస్తూ ఉంటాం. ఇంటర్నెట్, గూగుల్, వికీపీడియాలోకి వెళితే టన్నుల కొద్ది సమాచారం లభిస్తుంది. కానీ ఈ సమాచారాన్ని జ్ఞానంగా భావించరాదు. మనం పొందిన సమాచారం గురించి తార్కికంగా ఆలోచించాలి. నిజ జీవిత అనుభవాలతో పోల్చుకోవాలి. విమర్శనాత్మకంగా సృజనాత్మకంగా ఆలోచించి ఒక నిర్ణయానికి రావాలి. జ్ఞాన నిర్మాణానికి చర్చ పునాది కావాలి. బహుకోణాలలో ఆలోచించడానికి అవకాశం ఉండే ప్రశ్నలు విద్యార్థులను అడగాలి. చర్చలో భాగస్వాములను చేయాలి. దీని కొరకు పాఠ్య పుస్తకంలో అనేక పట్టికలు, గ్రాఫ్‌లు, బాక్స్‌ల్లో ప్రశ్నలు ఇవ్వటం జరిగింది. వాటి ఆధారంగా చర్చ నిర్వహించి జ్ఞాననిర్మాణం జరిగేలా చూడాలి. ఉపాధ్యాయుడు వివరించడం కాకుండా పిల్లలు మాట్లాడేలా ప్రోత్సహించాలి. వారు సొంతంగా ఆలోచించడం, జట్లలో, మొత్తం తరగతిలో చర్చించడం ద్వారా జ్ఞాన నిర్మాణం జరగడానికి ఆస్కారం ఉంటుంది. పాఠ్యాంశంపై చర్చ పూర్తయిన తర్వాత పిల్లలు పాఠ్యాంశ భావనలను సొంత మాటల్లో చెప్పగలగాలి. అలా చెప్పేటప్పుడు వారి బలహీనతలను గుర్తించి, అవసరమైన ఇన్‌పుట్ ఇవ్వడం ద్వారా మెరుగైన అభ్యసనం కొనసాగడానికి దోహదపడాలి.

## పాఠ్య పుస్తకాలు తాత్వికతలో గమనించదగిన భేదాలు

| పాత పుస్తకాలు | కొత్త పుస్తకాలు |
|---|---|
| 1. సమాచార మిచ్చేవిగా ఉన్నాయి | 1. చర్చకు ఎక్కువ అవకాశం |
| 2. చిత్రాలు, బాక్స్‌లు, పట్టికలు చాలా తక్కువ | 2. వీలైనంత ఎక్కువగా చిత్రాలు, బాక్స్‌లు, పట్టికలు విశ్లేషణ కోసం ఇవ్వనైనది. |
| 3. బట్టీని ప్రోత్సహించేవి. | 3. అర్థవంతమైన అభ్యసనమునకు దారితీస్తాయి. |
| 4. స్వీయ అభ్యసనము, నిజ జీవితానికి అనుకూలంగా లేవు. | 4. స్వీయ అభ్యసనానికి, నిజ జీవితానికి అనుకూలం. |
| 5. 4 భాగాలుగా (భూగోళశాస్త్రం, చరిత్ర, పౌరశాస్త్రం, ఆర్థికశాస్త్రం) వేర్వేరుగా ఉండేవి. | 5. వివిధ భాగాలను సమ్మిళితం చేయడం జరిగింది. (చరిత్ర, పౌరశాస్త్రంలో పూర్తి స్థాయిలో సమ్మిళితం కాలేదు). |
| 6. కీలక పదాలు, ప్రాజెక్టులు, కేస్‌స్టడీలు లేవు. | 6. కీలక పదాలు, ప్రాజెక్టులు కేస్ స్టడీలు ఇవ్వడం జరిగింది. |
| 7. ఉపన్యాస పద్ధతికి అనుకూలం | 7. చర్చా పద్ధతికి అనుకూలం. |
| 8. పుస్తక జ్ఞానానికి పరిమితం | 8. పాఠ్యపుస్తకం సర్వస్వం కాదు. |
| 9. సొంతంగా రాయడం, సొంత మాటల్లో చెప్పడం, సొంతంగా విశ్లేషించడం వంటి వాటికి అవకాశం లేదు. | 9. సొంతంగా రాయడం, పాఠంలోని భావనలను సొంత మాటల్లో చెప్పడం, విశ్లేషించడం వంటి వాటికి చాలా ప్రాధాన్యత ఇవ్వడమైనది. |
| 10. ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకం చదివి వివరిస్తే సరిపోయేది. | 10. ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకంతో బాటు అనేక అంశాలను చదివి తయారు కావలసి యుంటుంది. |

పిల్లల్లో ఆశించిన లక్ష్యాలు (విద్యాప్రమాణాలు) సాధించడానికి తరగతి గదిలో ఏమి చెయ్యాలి? ఇప్పుడు తరగతి గదిలో భూపిన్, చాప్లిన్ ఎలా సాంఘికశాస్త్రాన్ని బోధిస్తున్నారో పరిశీలించండి.

భూపిన్ అనే ఉపాధ్యాయుడు తరగతి గదికి వెళ్ళాడు. పిల్లలు గుడ్ మార్నింగ్ చెప్పారు. తర్వాత భూపిన్ కూడ గుడ్‌మార్నింగ్ చెప్పారు. తరగతి గదిలో పిల్లలతో పుస్తకాన్ని తీసుకున్నాడు. పిల్లలూ! అభివృద్ధి భావనలు పాఠం తియ్యండి. పాఠంలో మొదట పేరా ఎవరు చదువుతారు? రాజు నేను చదువుతాను సార్ అన్నాడు. రాజు చదవడం ప్రారంభించాడు. విద్యార్థులు పుస్తకాలు తీసి చూస్తున్నారు. రాజు మొదట పేరా పూర్తిగా చదివాడు. ఉపాధ్యాయుడు పేరాలోని అభివృద్ధి గురించి చెప్పాడు. అర్థమయిందా? అని అడిగాడు. పిల్లలు కూడ అర్థమైంది సార్ అన్నారు. ఇలా పేరా బై పేరా చదివిస్తూ అర్థం చెప్పుతూ పాఠం ముగించాడు.

భూపిన్ తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియ ఎలా జరుగుతుందో చూసారు కదా! చాప్లిన్ తరగతి గది బోధనాభ్యసన ప్రక్రియ ఎలా ఉందో చూద్దామా!

చాప్లిన్ తరగతి గదిలోకి అడుగుపెట్టగానే పిల్లలందరికి గుడ్‌మార్నింగ్ చెప్పాడు. తిరిగి పిల్లలందరూ చెప్పారు. ఉపాధ్యాయుడు తరగతి గదిలోకి పాఠ్య ప్రణాళిక, పాఠ్యపుస్తకం తీసుకొని వెళ్ళాడు. పిల్లలను కుశల ప్రశ్నలు అడిగిన తర్వాత 'నివాస ప్రాంతాలు' గురించి మైండ్ మ్యాపింగ్ చేయించాడు. పిల్లలు ఉత్సాహంగా నివాస ప్రాంతాల గురించి చెప్పారు. నివాస ప్రాంతాల గురించి మీకు కొంత వరకు చెప్పారు కదా! గుడ్, కాని దేశంలో వివిధ ప్రాంతాలలో నివాస ప్రాంతాలు ఎలా ఏర్పడినాయో తెలుసుకుందాం అని పాఠం పేరు నల్లబల్లపై రాసాడు.

తర్వాత పిల్లలను పాఠ్యపుస్తకం తీసి పేజీ నెం. 87, 88 లోని చిత్రాలు, పాఠం చదవమన్నాడు. పిల్లలు పాఠం చదువుతూ తెలియని పదాలను గుర్తించమన్నాడు. ఉపాధ్యాయుని సూచనలు పాటిస్తూ చదువుతూ తెలియని పదాలు గుర్తించారు. అలాగే చిత్రాలను పరిశీలించారు. చదివిన తర్వాత గుర్తించిన పదాలు పిల్లలు చెప్పగా ఉపాధ్యాయుడు నల్లబల్లపై రాసాడు. రాసిన పదాలను విద్యార్థులతో చర్చిస్తూ అవగాహన కల్పించాడు. తర్వాత చిత్రాల గురించి కొన్ని ప్రశ్నలు అడిగాడు. ఇలా చిత్రాలను పరిశీలింపచేసి, విద్యార్థులతో చర్చించడం జరిగింది. విషయ ఆధారంగా ప్రశ్నలు నల్లబల్లపై రాసి విద్యార్థులకు చర్చించాడు.


1. పైన గమనించిన రెండు విధానాలలో ఏ విధానం పిల్లల స్థాయి పెంచడానికి ఉపయోగపడుతుంది?ఎందుకు?

2. మనం ఏ పద్ధతిని అనుసరించాలి?

ప్రస్తుతం అనేక పాఠశాలల్లో మొదటి విధానమే కొనసాగుతోంది. ఉపాధ్యాయులు పాఠాన్ని ముందురోజు ఉపన్యాస పద్ధతిలో వివరిస్తూ పాఠం పూర్తి చేస్తున్నారు. తాను పూర్తి పాఠాన్ని వివరించడం అయిన తర్వాత మరొక పాఠానికి వెళ్తున్నారు. ఒక పాఠం పూర్తయిందంటే అందులోని భావనలు పిల్లలు సొంత మాటల్లో చెప్పగలగాలి. వ్యాఖ్యానించగల్గాలి. తమదైనందిన జీవితంలో అన్వయించుకొని విశ్లేషించుకోవాలి. దాని కోసం ఉపాధ్యాయులు తన బోధనా విధానం మార్చుకోవాలి.

పాఠ్య పుస్తకాలను ప్రభావవంతంగా వినియోగించాలంటే ఉపాధ్యాయులు ఆ పాఠ్య పుస్తకాలను రూపొందించడం వెనుక గల తాత్వికతను అర్థం చేసికోవాలి. పాఠ్య నిర్మాణ క్రమం, తదనుగుణంగా బోధనా విధానం రూపకల్పన చేసికోవాలి.

పిల్లలందరిచేత పాఠం చదివించాలి. గతంలో పాఠ్యపుస్తకాలు తరగతి గదిలో తెరచి ఉంచే వారు కాదు. ప్రస్తుతం సాంఘికశాస్త్ర పాఠ్య పుస్తకాలను పిల్లల చేత తప్పకుండా చదివించాలి. వారికి అర్థమైన అంశాలను సొంత మాటల్లో చెప్పించాలి.




పిల్లలు చదివిన దానిని అర్థం చేసికోవాలి. వివిధ కోణాల్లో విశ్లేషించుకోవాలి. దాని ఆధారంగా ఇంకా అనేక విషయాలను అధ్యయనం చేయాలి. వివిధ వనరులను ఉపయోగిస్తూ తదుపరి అభ్యసనం కొనసాగించాలి. బాక్స్‌లు, గ్రాఫ్‌లు, పై చార్టులు, మ్యాపులు కూడా చర్చించాలి. విశ్లేషించాలి. కేవలం పేరాగ్రాఫ్‌లు వివరించుకుంటూ పాఠాలు పూర్తి చేస్తే మళ్లీ పాత పుస్తకాలు, పాత విధానాలు అవలంబించి, విద్యార్థిని పాసివ్‌గా ఉంచినట్లవుతుంది. అభ్యసనంలో విద్యార్థి యొక్క భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలి. జట్లలో, మొత్తం తరగతిలో చర్చించాలి. పిల్లల అనుభవాలకు అవకాశం ఇవ్వాలి.

**ఉపాధ్యాయుల సంసిద్ధత :**

ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకాలను మాత్రమే చదివి, ఆ భావనలను తరగతిలో వివరిస్తే అనుకున్న లక్ష్యాలు సాధించలేరు. సాంఘికశాస్త్రం ద్వారా సాధించదలచుకున్న లక్ష్యాలను, సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకొని పాఠ్యాంశానికి సంబంధించిన ఇతర అంశాలను చదవాలి. ఇంటర్, డిగ్రీ, పాఠ్యపుస్తకాలు, పత్రికలు, మ్యాగజీన్లు చదివి అదనపు సమాచారం సేకరించుకోవాలి. వెబ్‌సైట్లు, యూ ట్యూట్, వికీపీడియా, ఓపెన్ ఎడ్యుకేషన్ రీసోర్స్ వంటివి చూడాలి. సి.డీ, డి.వి.డి వంటి సాంకేతిక సామగ్రిని సమకూర్చుకోవాలి. పటాలు గ్లోబు, చార్టులు తరగతికి ఎలా అనుసంధానం చేయాలో ఆలోచించుకోవాలి. లక్ష్యాలు సాధించడానికి అనువుగా వార్షిక ప్రణాళిక, పాఠ్య ప్రణాళిక సిద్ధం చేసికొని ప్రధానోపాధ్యాయునిచే సంతకం చేయించుకోవాలి. వీటన్నింటి ఆధారంగా తరగతి గదిని విద్యార్థుల భాగస్వామ్యంతో, కృత్యా ఆధారంగా, చర్చ ద్వారా (జట్లు, మొత్తం తరగతి) నిర్వహించాలి.

# 2 విద్యా ప్రమాణాలు

**1. విషయావగాహన**

**ఎ) వివరణ**

పాఠ్యాంశాల్లోని కీలక భావనలు, సాంకేతిక పదజాలం, తెలియని పదాలను విద్యార్థులు అర్థం చేసుకోవడం, అర్థమైన అంశాలను చెప్పగల్గడం, రాయగల్గడం చేయాలి.

ఉదా॥ శిలావరణం, భూస్వరూపాలు, ఫలకాలు, అగ్ని పర్వతాలు, అంతర్గత ప్రక్రియ, శిలావైథిల్యం, ఆహార భద్రత.

**బి) సూచికలు**

- కారణాలు చెప్పడం
- ఉదాహరణలివ్వడం
- వర్గీకరించడం
- పోలికలు చెప్పడం
- భేదాలు / తేడాలు చెప్పడం
- వివరించడం
- విశ్లేషించడం

**సి) విధానాలు**

- చదవడం - ప్రతిస్పందించడం

పాఠంలోని విషయాన్ని చదవడం, పటాలను పరిశీలించడం, చిత్రాలను పరిశీలించడం చేయడం ద్వారా అర్థమైన విషయాలను మాట్లాడించడం చేయాలి. దీని వల్ల పిల్లల్లో విషయంపై కొంత వరకు అవగాహన వస్తుంది.

ఉదా॥ 10వ తరగతిలో 'ప్రజలు - నివాస ప్రాంతాలు' అనే పాఠంలో పిల్లలు ఫోటోలను పరిశీలించడం ద్వారా హిమాలయాలలోని ఇండ్ల గురించి మాట్లాడుతూ స్థానికంగా ఉండే వారి ఇండ్లను పోల్చడం, తేడాలను చెబుతారు. అలాగే హిమాలయాలలో ఇండ్ల నిర్మాణాలు అలా ఉండడానికి కారణాలు కూడ ఊహిస్తారు.

### చర్చించడం

పాఠంలోని కీలక పదాలు, తెలియని పదాలు పిల్లలు చదివేటప్పుడు గుర్తిస్తారు కదా! ఆ పదాలను నల్లబల్లపై రాసి పిల్లలతో చర్చించడం ద్వారా కీలకపదాలపై అవగాహన వస్తుంది. అలాగే పాఠంలోని భావనల ఆధారంగా కొన్ని ప్రశ్నలు పిల్లలు అడగడం, కొన్ని ప్రశ్నలు ఉపాధ్యాయులు రూపొందించుకొని అడగడం వల్ల చర్చ జరుగుతుంది. ఆ చర్చ ద్వారా పిల్లల్లో విషయం అవగాహన అవుతుంది. ఒకవేళ భావన విద్యార్థుల అనుభవంలో లేనిది అయితే ఉపాధ్యాయుడు విద్యార్థులతో చర్చిస్తూ, కొంత వివరణ ఇవ్వడం జరుగుతుంది. దీనివల్ల పిల్లలకు విషయం అర్థమవుతుంది. దీని గురించి మాట్లాడగల్గుతారు. సొంతంగా రాయగల్గుతారు.

### డి. మూల్యాంకనం

విషయావగాహన కింది ఇచ్చే ప్రశ్నల స్వభావం ఎలా ఉండాలి? ప్రశ్నల స్వభావం బట్టి పట్టి రాసే విధంగా గాకుండా, పిల్లవాడు తనకు అర్థం అయిన విషయాన్ని సొంతంగా రాసేటట్లు ఉండాలి.

### మాదిరి ప్రశ్నలు

1. సమాజంలో వివిధ వర్గాల ప్రజల కోరికలు విభిన్నంగా ఉండడానికి గల కారణాలు ఏవి?
2. నీటి అంతర్గత ప్రవాహాల గురించి వివరించండి.
3. వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలకు మధ్య గల తేడాలు ఏమిటి?
4. తెలంగాణలో జరుపుకునే పండుగలకు ఉదాహరణలివ్వండి.
5. భారతదేశ ఆర్థిక వ్యవస్థలోని రంగాలను వర్గీకరించండి.

## 2. ఇచ్చిన పాఠ్యాంశాన్ని చదివి, అర్థం చేసుకొని వ్యాఖ్యానించటం

### ఎ) వివరణ

నూతన పాఠ్యపుస్తకాలు పిల్లలు చదివి, అర్థంచేసుకొని వ్యాఖ్యానించడానికి అనువుగా ఉన్నాయి. అలాగే ప్రతిరోజు వార్తాపత్రికలలో సమకాలీన అంశాలు, సంఘటనలు అనేక చోటు చేసుకుంటున్నాయి. వాటిని పిల్లలు చదివి అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే వాటిపై వ్యాఖ్యానించడం అనగా అభిప్రాయం చెప్పడం జరగాలి. దీని వల్ల పిల్లల్లో సమస్యలపై ఒక సానుకూల దృక్పథం, ప్రతిస్పందించే స్వభావం అలవడుతుంది.

### బి) సూచికలు

- ఇచ్చిన అంశం చదవడం
- చదివిన అంశం అర్థం కావడం
- అర్థమైన అంశంపై వ్యాఖ్యానించడం (అభిప్రాయం చెప్పడం)

**(సి) విధానాలు**

- చదవడం – ప్రతిస్పందించడం

సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు పాఠం పిల్లలతో చదివిస్తున్నపుడు సమస్య ఉన్న పేరాలపై దృష్టి పెట్టాలి. అలాగే వార్తాపత్రికలలో వచ్చిన సమస్యలు, సంఘటనలు పాఠ్యాంశాలకు అనుగుణంగా ఉంటే వాటిని కూడ విద్యార్థులచే చదివించాలి. మొదట చదివిన అంశంపై మాట్లాడించడం తర్వాత పిల్లల అభిప్రాయాలను చెప్పించడం జరగాలి. ఇలా విద్యార్థులతో వారి అభిప్రాయాలు చెప్పించడం వల్ల పిల్లలకు సమస్యకు కారణాలు, సమస్య ఉండడం వల్ల మనం ఎటువంటి సమస్యలు ఎదుర్కొంటున్నాం? సమస్యకు పరిష్కార మార్గాలు ఏమిటి? అనే విషయాలపై స్పష్టత వస్తుంది.

**డి) మూల్యాంకనం**

1. కింది పేరాను చదివి వ్యాఖ్యానించండి.

పేజి నెం : 139లోని 'ఉపాధి' కింద ఉన్న పేరా 'స్త్రీలు ఇంటి పనితో పాటు ......... ఉపాధిని పొందుతున్నారు.

జవాబు : ఈ పేరాలలో ఆదాయం కోసం స్త్రీలు చేసే పనులను గురించి వివరించారు.

స్త్రీలు ఇంటి పనితో పాటు వివిధ రకాల ఉద్యోగాలు చేయడం ద్వారా డబ్బును సంపాదిస్తారు. వారు వ్యవసాయ పనులలో నాట్లు వేయడం, కలుపు తీయడం, పంటలు కోయడం లాంటి పనులు చేస్తారు. తాత్కాలిక ఉద్యోగాలుగా టీచరుగా పనిచేస్తారు. కొంత మంది కూరగాయలను అమ్ముతారు. దుకాణాలు నడవడం వంటి పనులు కూడా చేస్తారు. మహిళా సంఘాల ద్వారా ఋణాన్ని పొంది స్వంత వ్యాపారం చేస్తారు.

ఈ విధంగా ఆదాయం పొందడం ద్వారా వారి కుటుంబం ఆనందంగా జీవించడానికి వీలు కలుగుతుంది.

- పై ప్రశ్నలకు రాసిన సమాధానాన్ని ఒకసారి పరిశీలిద్దాం.
- సమాధానం 3 పేరాలుగా విభజింపబడింది.
- పై పేరాలోని విషయాలన్ని అర్థం చేసుకున్నట్లుగా మొదటి వాక్యం తెలియ చేస్తోంది.
- రెండవ పేరాలో స్త్రీలు తమ ఉపాధి కోసం ఏఏ పనులు చేస్తారో, పేరాగ్రాఫ్‌లోని అంశాలతో పాటు తన పూర్వ జ్ఞానాన్ని అనుసరించి, సొంత ఉదాహరణల ద్వారా స్త్రీల ఉపాధిపై వ్యాఖ్యానించే వాక్యాలు ఉన్నాయి.
- మూడవ పేరాలో అదనపు ఆదాయాన్ని పొందడం ద్వారా కలిగే ప్రయోజనాన్ని చెప్పడం ద్వారా తన అభిప్రాయాన్ని వ్యక్తీకరించడం జరిగింది.
- మరియొక ఉదాహరణను పరిశీలిద్దాం. 7వ తరగతి, పేజినం 30 భూగర్భ జలాలు వినియోగం

కింది పేరాను చదివి, వ్యాఖ్యానించండి

'నదులలోని ............ కొద్ది మందే ఉపయోగించుకుంటున్నారు'

జవాబు : ఈ పేరా గ్రాఫ్‌లో భూగర్భజలాలు అందరి ఆస్తి అని చెప్పబడింది.

భూగర్భ జలాలను భూమిపై హక్కు గల కొద్ది మందే ఉపయోగించుకుంటున్నారు. బోరు నీటిని ఎక్కువగా వెలికి తీసి ఫిల్టర్ వాటర్, వాటర్ ట్యాంకులు లేదా ప్రక్క భూమి యజమానికి అమ్ముకుంటున్నారు. అయితే ఈ నీరు తనకి మాత్రమే కాకుండా అందరికీ చెందినది.

ఇలాంటి వాటిని ప్రజలు ఐక్యంగా అడ్డుకోవాలి. నీరు అందరికీ అందేటట్లు చూడాలి.

- పై ప్రశ్నకు ఇవ్వబడిన సమాధానాన్ని ఒకసారి పరిశీలిద్దాం.
- మొదటి వాక్యంలో భూగర్భజలాలు అందరి ఆస్తి అనే పేరాలలోని ముఖ్యాంశం చెప్పబడింది.
- రెండవ పేరాలో భూయజమానులు మాత్రమే భూగర్భ జలాలను ఉపయోగించుకుంటున్నారని, పేరాలోని అంశాలతో పాటు తన పూర్వ జ్ఞానం ఉదాహరణలుగా నీటిని అమ్ముకోవడం గురించి తెలుపబడింది.
- మూడవ పేరాలో భూగర్భజలాలు అందరికీ అందాలనీ, భూ అక్రమ వినియోగాన్ని అందరూ కలిసి అడ్డుకోవాలని తెలుపబడింది.
- ఇదే ప్రశ్నకి ఇంకొక సమాధానాన్ని పరిశీలిద్దాం.

జవాబు : నదులలోని వాటిపై అందరికీ హక్కు ఉన్నట్లుగానే భూగర్భజలాలు కూడా అందరికీ చెందినవే. అయితే ఎవరి భూమిలోని నీరు వారే ఉపయోగించుకుంటారు. ఇతరులకు ఈ నీటిపై హక్కు ఉండదు. అందుకనే ప్రభుత్వం అందరికీ నీటిని అందచేయాలి. లేదా భూగర్భజలాలు ఉన్న భూమిని అందరికీ పంచాలి.

- పై సమాధానం మొదటి సమాధానం కన్నా ఏ విధంగా భిన్నమైనదో చర్చించండి.

మరి, ఈ రెండు సమాధానాలు విద్యార్థుల విభిన్న వ్యాఖ్యానాలు కదా! రెండింటికీ మార్కులు ఇవ్వవచ్చా? చర్చించండి.

తరగతి : 8 పేజినం 89, చివరి పేరా కింది పేరాను చదివి వ్యాఖ్యానించండి. 'సాంకేతిక విజ్ఞానాన్ని .... ప్రజలు భావించారు.

జవాబు : యంత్రాల వల్ల ఉద్యోగాలు పోతాయనే భ్రమను ఈ పేరా తెలియచేస్తోంది.

19వ శతాబ్దంలో ఇంగ్లాండులోని చేతి వృత్తి కళాకారులు యంత్రాల వల్ల తాము ఉపాధిని కోల్పోతామని భావించి, వాటిని వ్యతిరేకించారు. ప్లాస్టిక్ బిందెల తయారీ వల్ల కుండలు తయారు చేసే వారు, ట్రాక్టర్ల వల్ల వ్యవసాయ కార్మికులు, రెడీమేడ్ దుస్తుల వల్ల టైలర్లు తమ ఉపాధిని కోల్పోతామని భావిస్తారు.

అయితే కంప్యూటర్లు, ఇటువంటి యంత్రాలు పనిని సులభతరం చేస్తాయి. అంతే కాక సమయాన్ని పొదుపు చేస్తాయి. ఈ పనులు చేసే వారికి ఇతర రంగాలలో ఉపాధి కలుగుతుంది. ఇవి పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడం, ఎక్కువ భూమిని సాగులోనికి తీసుకు రావడానికి దోహదం చేస్తాయి.

పై ప్రశ్నకు మరియొక సమాధానాన్ని పరిశీలిద్దాం.

జవాబు : కొత్త యంత్రాల వల్ల ఉద్యోగాలు పోతాయని, సాంకేతిక విజ్ఞానాన్ని ప్రజలు వ్యతిరేకిస్తారని పైపేరా తెలుపుతుంది.

ఇంగ్లాండులో ఇదే జరిగింది. వ్యవసాయ కూలీలు కోత యంత్రాల వలన, ఆటోల వల్ల రిక్షా వాళ్ళు, చెప్పుల ఫ్యాక్టరీ వలన చెప్పులు కుట్టేవారు. జె.సి.బిల వలన కూలీలు తమ ఉపాధిని కోల్పోతారు. మిల్లు బట్టల వలన చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ట్రాక్టర్ వలన నాగలితో భూమిని దున్నే వారికి పనిలేదు.

కావున సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజల ఉపాధిని దెబ్బతీయని విధంగా వాడుకోవాలి.

**3) సమాచార నైపుణ్యాలు**

**ఎ) వివరణ :**

పిల్లలు సహజ వాతారణంలో తమంతట తాముగా అన్వేషించి, పరిశోధించి అవసరమగు సమాచారాన్ని సేకరించడం చేయాలి. దీని వల్ల పిల్లల్లో పాఠ్యపుస్తక పరిధి దాటి అభ్యసనం జరుగుతుంది. అలాగే పిల్లల్లో భావ ప్రసార నైపుణ్యాలు పెంపొందుతాయి. పిల్లలు సమాచారం కొరకు పరిశీలించడం, ప్రశ్నించడం, చదవడం, జట్లలో కలిసి పనిచేయడం వల్ల అనేక విషయాలు తెలుసుకోవడం జరుగుతుంది.

**బి) సూచికలు**

- సమాచారం సేకరించడం
- సేకరించిన సమాచారాన్ని పట్టికలో నమోదు చేయడం
- పట్టిక ఆధారంగా విశ్లేషణ చేయడం
- సమాచార పట్టికలను గ్రాఫ్ రూపంలోకి మార్చడం
- గ్రాఫ్‌లను విశ్లేషణ చేయడం.

**సి) విధానాలు**

- సమాచార సేకరణ - విశ్లేషణ-ప్రదర్శన

పిల్లలు పాఠ్యాంశాలకు అనుగుణంగా ఉన్న విషయాలను సేకరించడం. దీని కొరకు గ్రంథాలయం, ఇంటర్‌నెట్‌కు వెళ్ళడం, వ్యక్తులను కలుసుకోవడం, పరిశీలన చేయడం ద్వారా సమాచారాన్ని సేకరించవచ్చు.

ఉదాహరణకు గ్రామంలోని చెరువులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించడం, పట్టికలో నమోదు చేయడం.

పట్టిక ఆధారంగా విశ్లేషణ చేయడం, అలాగే గ్రాఫ్‌ను పట్టిక రూపంలోకి మార్చడం జరగాలి.

డి) **మూల్యాంకనం**

గ్రాఫ్ టు టేబుల్

తరగతి : 8 పేజి నెం : 91

ప్రశ్న : కింది చార్ గ్రాఫ్‌ను పట్టిక రూపంలోకి మార్చండి.

జవాబు : భారతదేశంలో వ్యవసాయ పనులలో పశువులు, యంత్రాలు మరియు విద్యుత్ వినయోగం (శాతంలో)

| **సంవత్సరం** | **పశువులు** | **యంత్రాలు** | **విద్యుత్** |
|---|---|---|---|
| 1951 | 97 | 3 | – |
| 1961 | 95 | 4 | 1 |
| 1971 | 79 | 16 | 5 |
| 1981 | 48 | 32 | 20 |
| 1991 | 35 | 35 | 30 |
| 2001 | 18 | 55 | 27 |
| 2009 | 13 | 62 | 25 |

**టేబుల్ టు టెక్ట్స్**

తరగతి : 9

పేజి నెం : 114 పట్టిక ఆధారంగా ఒక నివేదికను రూపొందించడం

జవాబు : పై పట్టిక 1951 సం॥ నుండి 2009వ సం॥ వరకు భారతదేశంలో వ్యవసాయ పనులలో పశువుల, యంత్రాల మరియు విద్యుత్ వినియోగాన్ని తెలుపుతోంది.

- 1951వ సం॥ నుండి క్రమేపి పశువుల వినియోగం తగ్గడం, యంత్రాలు మరియు విద్యుత్ వినియోగం పెరగడం జరుగుతుంది.
- 1951లో పశువులు, 2009లో యంత్రాలు, 1991లో విద్యుత్ అత్యధికంగా వినియోగంచబడ్డాయి.
- 1991లో మూడింట వినియోగం దాదాపు సమానంగా నమోదయింది.
- ఆధునిక కాలంలో భారతదేశంలోని వ్యవసాయం పశువులకంటే యంత్రాలపైనే ఎక్కువ ఆధారపడుతోందని తెలుస్తోంది.

## 4) సమకాలీన అంశాలపై ప్రతిస్పందన :

### (ఎ) వివరణ :

నూతన పాఠ్యపుస్తకాలు స్థానిక సమస్యలు, సామాజిక సమస్యలు, సమకాలీన అంశాలను చర్చించడం జరిగింది. విద్యార్థులు పాఠంలోని సమస్యలను అర్థం చేసుకొని, ప్రతిస్పందించాల్సిన అవసరముంది. పాఠ్యాంశాలు నిజజీవితాలకు దగ్గరగా ఉన్నాయి. ఉదాహరణకు 9వ తరగతిలో మహిళ చట్టాలు అనే పాఠంలో బాల్య వివాహాలు, వరకట్నం, గృహ హింస వంటి అంశాలు చర్చించడం జరిగింది. ఇవి పిల్లలు నిత్యం సమాజంలో ఎక్కడో ఒక చోట చూస్తుంటారు. చదువుతుంటారు. వాటి పట్ల విద్యార్థులు స్పందించాలి. ఉపాధ్యాయులు పిల్లలను ఇలాంటి సమస్యల పట్ల ఆలోచింపచేయడం, ప్రశ్నించడం, ప్రతిస్పందించడం చేయడం ద్వారా సమస్యలను పరిష్కరించడం, సమస్యలకు తాను భాగస్వామి కాకుండా చూసుకోవడం లాంటివి చేయగల్గుతారు.

### (బి) సూచికలు

- సమస్యను వివరించడం
  - విశ్లేషణ
  - కారణాలు
  - పరిణామాలు
  - ఉదాహరణలు
- సమస్యకు పరిష్కారాలు సూచించడం

### (సి) విధానాలు

**చదవటం – ప్రతిస్పందించడం**

నూతన పాఠ్యపుస్తకాలు అనేక సామాజిక / సమకాలీన అంశాలు చర్చించడం జరిగింది. పాఠంలోని భావనలు చర్చించేటపుడు భావనలకు సంబంధించిన సమకాలీన అంశాలు కూడ చర్చిస్తారు.

ఉదాహరణకు 10వ తరగతిలో 'నివాస ప్రాంతాలు' అనే పాఠంలో పట్టణాల పెరుగుదల / విస్తరించడం గురించి చదువుతారు. విస్తరించే క్రమంలో పట్టణాలలో ఎలాంటి సమస్యలోస్తాయో కూడా చదువుతారు. చదివిన అంశాలపై పిల్లల అనుభవాలను జోడిస్తూ, వార్తా పత్రికలలో వచ్చిన సమకాలీన అంశాలను జోడిస్తూ ఉపాధ్యాయుడు విద్యార్థుల ప్రతిస్పందనను తెలుసుకోవాలి. దీనితో పిల్లలకు సమస్య అర్థం కావడమే గాకుండా, సమస్యలు గురించి ఒక సానుకూల దృక్పథం వారిలో అభివృద్ధి చెందుతుంది.

**ప్రాజెక్టు పని**

విద్యార్థులకు ప్రాజెక్టు పని ఇవ్వడం ద్వారా పాఠ్యపుస్తక పరిధి దాటి విద్యార్థి సమాచారాన్ని సేకరించడం జరుగుతుంది. ఇలా సమాచారాన్ని సేకరించే క్రమంలో సమస్యలకు సంబంధించి అనేక విషయాలు విద్యార్థి తెలుసుకోగల్గుతారు. దీని వల్ల సమస్యను భిన్న కోణాలలో ఆలోచించగల్గుతారు. సమస్యను విశ్లేషణ చేయడం

ద్వారా సమస్యకు కారణాలు తెలుస్తాయి. సమస్యకు పరిష్కార మార్గాలు కూడా ఆలోచించగల్గుతారు.

ఉదాహరణకు 'అభివృద్ధి - భావనలు' అనే పాఠంలో బాల బాలికలు ఏ ఏ పాఠశాలలో చదువుతున్నారు. అనే విషయంపై సమాచారాన్ని సేకరించడం ద్వారా ఆడ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు, ప్రైవేటు పాఠశాలకు బాలురను ఎందుకు పంపుతున్నారో కారణాలు తెలుసుకుంటారు. పరిష్కార మార్గాల గురించి ఆలోచిస్తారు. భవిష్యత్‌లో వారు తమ పిల్లలను సమానంగా చూడాలి అనే దృక్పథం అభివృద్ధి చెందుతుంది.

**డి) మూల్యాంకనం :**

ప్రశ్న : నేడు అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీనికి కారణాలేమై ఉండవచ్చని మీరు భావిస్తున్నారు.? ఈ సమస్యకు మీ పరిష్కారాలను సూచించండి.

జ: తెలంగాణ మరియు ఇతర రాష్ట్రాలలోని అనేక మంది రైతులు తాము ఆశించిన రీతిలో పంటలు పండక, చేసిన అప్పులు తీర్చే మార్గం దొరకక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

దీనికి అనేక కారణాలు దోహదం చేస్తున్నాయి. అవి. 1) వర్షాభావం వలన నీటి వసతులు సరిగా లేకపోవడం, 2) అనేక బోర్లు త్రవ్వి అప్పుల పాలవడం 3) రసాయనిక మందులకు ఎక్కువ పెట్టుబడి పెట్టి పంటను పండించినా తగు రీతిలో మద్దతు ధర లభించకపోవడం. 4) ప్రైవేటు వ్యక్తుల దగ్గర అధిక వడ్డీలకు అప్పు తీసుకుని వాటిని చెల్లించలేకపోవడం. 5) పారిశ్రామిక కాలుష్యాల వల్ల పంట నష్టానికి గురి కావడం.

**దీనికి పరిష్కారాలు :**

- ప్రభుత్వం అవసరమయిన చెరువులు కాలువలు త్రవ్వడం, ప్రాజెక్టులను నిర్మించడం, తగిన సమయంలో నీటి వసతిని కల్పించడం.
- ప్రభుత్వమే రైతులకు పెట్టుబడులను సులభంగా మరియు తక్కువ వడ్డీకి సమకూర్చడం
- పంట నష్టానికి గురి అయినప్పుడు రైతులను ప్రభుత్వం ఆదుకోవడం.
- పండిన పంటలకు తగిన మద్దతు ధరను నిర్ణయించి, అమలు చేయడం.

వీటితో పాటు రైతులు అననుకూల పరిస్థితులలో ఆందోళనకు గురికాకూడదు. ఆత్మహత్మలు చేసుకోకూడదు. వ్యవసాయ అనుబంధ పనులను చేసుకుంటూ ఉపాధిని పొందాలి.

**5) పటనైపుణ్యాలు**

**ఎ) వివరణ :**

పట నైపుణ్యాలలో పటాన్ని చదవడం, పటంలో గుర్తించడం, పటాన్ని గీయడం ఉంటాయి. పటాల వల్ల భూమిపై ఒక ప్రదేశంను గుర్తించడం, సులభమవుతుంది. అలాగే భూమిపై గల రూపాన్ని అంచనా వేయడం, ఒక ప్రదేశాన్ని సులభంగా చేరుకోవడం వంటి ప్రయోజనాలు ఉన్నాయి.

పట నైపుణ్యాలలో ప్రధానంగా మూడు అంశాలుంటాయి.

ఎ) పటాన్ని గీయడం

బి) పటంలో గుర్తించడం

సి) పటాలను చదవడం

**బి) సూచికలు**

- పాఠశాల తరగతి గది మొదలుకొని ప్రపంచ పటం వరకు గీయడం.
- జిల్లా, రాష్ట్ర, దేశ, ప్రపంచ పటంలో గుర్తించగల్గడం.
- విషయ ఆధారిత పటాలను పరిశీలించడం, విశ్లేషణచేయడం.

**సి) విధానాలు**

- పటాల కృత్యం

  పాఠ్యాంశాల కనుగుణంగా తరగతి గదిలో పటాలను ఉపయోగించాలి. బోధనాభ్యసన ప్రక్రియలో పటం తప్పని సరిగా ఉపయోగించాలి. 10వ తరగతిలో 'ప్రజలు అనే పాఠంలో తెలంగాణ అవుట్ లైన్ పటం ఇవ్వడం జరిగింది. మొదట తెలంగాణ జిల్లాలు ఉన్న పటంలో జిల్లాలను పరిశీలింపచేసి, అవుట్‌లైన్ పటంలో జిల్లాలు గుర్తించి, వాటి జనసాంద్రతను రాయించాలి. ఇలా చేయడం వల్ల పిల్లల్లో తెలంగాణ జిల్లాల గురించి సమగ్ర అవగాహన రావడానికి అవకాశం ఉంటుంది.

అలాగే పటాలను గీయించడానికి నైష్పత్తిక చతురస్రకార పద్ధతి వాడాలి. దీనిలో గళ్ళు ఉండడం వల్ల పిల్లలు సులభంగా పటాలను నిరంతరం సాధన చేయడం వల్ల పటాలను గీయగల్గుతారు. ఇది ఒక కృత్యంగా తరగతి గదిలో నిర్వహించడం వల్ల పిల్లల్లో తెలంగాణ, భారతదేశం, ప్రపంచపటాలను గీయడమే గాకుండా, భౌగోళిక స్వరూపంపై ఒక అవగాహన ఏర్పడుతుంది. దీని వల్ల పాఠ్యాంశాలలోని భావనలు కూడ సులభంగా అర్థమవుతాయి.

అలాగే పటాలను చదవడం అనేది విషయం బాగా అర్థం కావడానికి దోహదపడుతుంది. పటాలను పరిశీలించడం, ఇచ్చిన ప్రశ్నల కనుగుణంగా విశ్లేషణ చేయడం వల్ల పిల్లల్లో విషయావగాహన పెరుగుతుంది. దీని కొరకు పటాలలో గుర్తులను, రంగులను, విషయాన్ని ఉండేవి ఎన్నుకోవాలి. ఉదాహరణకు 'భారతదేశ శీతోష్ణస్థితి' పాఠంలో నైరుతి ఋతుపవనాలు ఎప్పుడు భారతదేశంలో పరిశీలించి, విశ్లేషించడం వల్ల ఋతుపవనాలు ఎప్పుడు భారతదేశంలో ప్రవేశిస్తున్నాయి? రాష్ట్రాలలో ఎప్పుడు ప్రవేశిస్తున్నాయి. అనే విషయాలు విశ్లేషణ చేయడం వల్ల అక్కడి భౌగోళిక పరిస్థితులను అంచనా వేయవచ్చు.

### డి) మూల్యాంకనం

పట నైపుణ్యాలలో ఇచ్చే ప్రశ్నలు పాఠ్యపుస్తకంలోనివే గాకుండా, పాఠ్యాంశాలకు అనుగుణంగా బయటి నుండి కూడ అంశాలు పటనైపుణ్యాలలో ఇవ్వాలి. దీని వల్ల వార్తా పత్రికలలో వచ్చే పటాలను కూడ పిల్లలు అర్థం చేసుకుంటారు.

**మాదిరి ప్రశ్నలు :**

1. తెలంగాణ రాష్ట్రం అవుట్‌లైన్ పటం గీయండి.
2. భారతదేశ అవుట్‌లైన్ పటం గీయండి
3. ప్రపంచ అవుట్‌లైన్ పటం గీయండి.

**పటాలను గుర్తించండి**

1. భారతదేశ పటంలో పర్వతాలు, పశ్చిమ కనుమలు గుర్తించండి.
2. భారతదేశ పటంలో హిమాలయ నదులను గుర్తించండి.
3. భారతదేశపటంలో ఎక్కువ జనసాంద్రత గల నగరాలను గుర్తించండి.

**పటాలను చదవడం**

1. భారతదేశ పటాన్ని పరిశీలించి, బంగాళాఖాతంలో కలిసే నదులను, ఆరేబియా సముద్రంలో కలిసే నదుల పేర్లను రాయండి.
2. తెలంగాణ పటంలో జనసాంద్రత గల జిల్లాలను విశ్లేషించండి.

## 6) ప్రశంస, సున్నితత్వం

### (ఎ) వివరణ

సమాజంలో రాను రాను విలువలు తగ్గిపోతున్నాయి. ఎదుటి వ్యక్తి మంచి పనిచేస్తే ప్రశంసించే గుణం లేకుండా పోతుంది. మనిషిలో సున్నితత్వం లేకుండా పోతుంది.కళ్లెదుట ఏ సంఘటన జరిగినా చూచి చూడనట్లు వెళ్ళుచున్నారు. అలాగే తోటి వారితో కలిసి పనిచేయడం, ఇతరుల అభిప్రాయాలు గౌరవించడం, స్వేచ్ఛగా ప్రశ్నించడం, అవసరమైన వారికి సహాయం చేయడం వంటి లక్షణాలు వైఖరులు పిల్లల్లో పెంపొందించాలి.

### (బి) సూచికలు

- విలువలు
- సమూహాల వైఖరి
- ప్రాతినిధ్యం

- నినాదాలు
- పోస్టర్స్
- గొప్ప వ్యక్తుల గుణాలు
- ప్రకృతికి మానవునికి గల అనుబంధం

**(సి) విధానాలు**

**1. చదువుట – ప్రతిస్పందించుట**

పిల్లల్లో విలువలు పెంపొందించడానికి దేశ నాయకుల జీవిత చరిత్రలు చదివించాలి. దీని వల్ల పిల్లల్లో ధైర్యం, నిజాయితీ, సహాయం, వంటి విలువలు పెంపొందుతాయి. ఉదాహరణకు స్వాతంత్ర్యోద్యమ నాయకుల చరిత్రలు, రాజ్యాంగ నిర్మాతాల చరిత్రలు చదివించుట ద్వారా పిల్లల్లో విలువలు పెంపొందుతాయి.

**2. రోల్ ప్లే**

పిల్లలను జాతీయ నాయకుల, చరిత్రలో గొప్ప వ్యక్తుల పాత్రను నటింపచేయడం వల్ల కూడ పిల్లల్లో విలువలు పెంపొందుతాయి.

**డి) మూల్యాంకనం**

1. బాలికల విద్యపై చైతన్యం కలిగించడానికి కొన్ని నినాదాలు రాయండి.
2. గృహ హింసపై ప్రజలను చైతన్యం కలిగించడానికి ఒక కర పత్రం రాయండి.
3. మీకు ఓటు హక్కు ఉన్నట్లయితే ఎటువంటి లక్షణాలు ఉన్న వ్యక్తి ఎన్నుకొంటారు.

# 3 గుణాత్మక బోధన అంటే ఏమిటి?

- నాణ్యమైన బోధన అంటే ఏమిటి?
- నాణ్యమైన బోధనకు సూచికలు ఏవి?
- నాణ్యమైన బోధనకు ఉపాధ్యాయుని సంసిద్ధత ఏమిటి?
- నాణ్యమైన బోధనకు సన్నద్ధత కొరకు ఎంత సమయం, ఎంత డబ్బు ఖర్చు చేస్తున్నారు?

నాణ్యమైన బోధన ఉపాధ్యాయుల సంసిద్ధతపై ఆధారపడి ఉంటుంది. ఉపాధ్యాయులు ఎక్కువగా పుస్తకాలు చదవడం వల్ల సాంఘికశాస్త్ర భావనలపై పట్టు వస్తుంది. దీని వల్ల ఉపాధ్యాయునికి ఆత్మ విశ్వాసం వస్తుంది. అలాగే బోధనా పద్ధతులు, బోధనా వ్యూహాలు గురించి చదవడం వల్ల తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించవచ్చు.

బోధనాభ్యసన ప్రక్రియలో ఉపాధ్యాయుడు సౌకర్యకర్తగా ఉండి, పిల్లలు భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలి. సాంఘికశాస్త్రంలో ప్రతి పాఠంలో ఉపాధ్యాయుడు విద్యార్థుల అనుభవాలను, స్థానికంగా చూసిన, జరిగిన విషయాలను పాఠ్యాంశాలకు అనుసంధానం జరగాలి. విద్యార్థులు పాఠ్యాంశాలను చదివి, అర్థం చేసుకొని ప్రతిస్పందించేటట్లు, భావనలపై చర్చించడం, ఆలోచించడం, ప్రశ్నించడం చేయగల్గాలి. అలాగే పాఠ్య పుస్తక పరిధి దాటి సమాచారం సేకరించడం, సేకరించిన సమాచారాన్ని విశ్లేషణ చేయడం, పరిష్కార మార్గాలను అన్వేషించడం ద్వారా విద్యార్థులు పాఠ్య పుస్తక పరిధి దాటి అనేక అంశాలను తెలుసుకోవడం జరుగుతుంది. అలాగే దీని వల్ల పిల్లల్లో కమ్యూనికేషన్ నైపుణ్యాలు పెంపొందుతాయి.

సాంఘికశాస్త్ర తరగతి గదిలో పాఠ్య పుస్తకాలు మరియు పాఠ్యాంశాలకు సంబంధించిన వార్తాపత్రికలు, మ్యాగజైన్లు వంటివి చదవడం, చదివిన దానిని అర్థం చేసుకోవడం, అర్థం చేసుకున్న దాని గురించి వ్యాఖ్యానించడం జరగాలి. అలాగే పాఠ్యాంశాలలో ఉన్న సమకాలీన అంశాలు, సామాజిక అంశాలపై విద్యార్థి ప్రతిస్పందించగలగాలి. అప్పుడే పిల్లల్లో ఒక రకమైన చైతన్యం, సానుకూల దృక్పథం, నివారించే మార్గాల గురించి ఆలోచించడం, అవసరమైతే దానిని ఆచరణలో పెట్టడం జరుగుతుంది.

### నాణ్యమైన విద్య – సూచికలు

పిల్లల్లో మనం ఆశించిన విద్యా ప్రమాణాలను సాధించడానికి సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు తరగతి గదిలో నాణ్యమైన విద్యను అందించాలి. అయితే తరగతి గదిలో పిల్లలు ప్రశ్నిస్తున్నారా? ఆలోచింపచేయడం జరుగుతున్నాదా? సామాజిక సమస్యలు చర్చిస్తున్నారా? సమకాలీన అంశాలపై వ్యాఖ్యానించగల్గుతున్నాడా? ఇవన్ని తరగతి గదిలో జరుగుతున్నాయా? అని తెలుసుకోవడానికి సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులకు మరియు బయటి నుండి వచ్చే మానిటరింగ్ అధికారులకు సూచికలు తోడ్పడుతాయి. కాబట్టి తరగతిలో నాణ్యమైన విద్య అంటే ఏమి జరగాలో ఈ సూచికల ద్వారా తెలుసుకోవచ్చు.

సూచికలు :

- వార్షిక ప్రణాళిక, పాఠ్య ప్రణాళికలు రాయకుండా చెప్పడం కాకుండా, వాటిని రాసి, టీచింగ్ నోట్స్‌లో అదనపు సమాచారం రాసి తరగతి గదిలో చెపుతూ ఉండడం.
- ఉపన్యాస పద్ధతిలో పీరియడ్ మొత్తం చెప్పకుండా, పిల్లలతో చదివించడం, చర్చించడం జరుగుతూ ఉండాలి.
- పాఠం డైరెక్టుగా మొదలు పెట్టకుండా, పిల్లల పూర్వ భావనలు మైండ్ మ్యాపింగ్ చేయిస్తూ ఉండాలి.
- పాఠం చదివి అర్థం చెప్పడం కాకుండా, పిల్లలు చదివి, వారికి ఏమి అర్థం అయ్యిందో, మాట్లాడిస్తూ ఉండాలి.
- పాఠంలోని భావనలు వివరించడం కాకుండా, పిల్లలు ప్రశ్నించేటట్లు, ఆలోచించేటట్లు జరుగుతూ ఉండాలి.
- పాఠం మధ్యలో ఉన్న ప్రశ్నలు వదిలిపెట్టకుండా, వాటిని ఆలోచింపచేయడం, చర్చింపచేయడం జరుగుతూ ఉండాలి.
- పాఠ్య పుస్తకంలోని సమాచార పట్టిక రాయడం కొరకు తాను చెప్పడం కాకుండా విద్యార్థులు స్వయంగా పట్టికలు నింపడం జరుగుతూ ఉండాలి.
- కీలక భావనలను తాను వివరించడం కాకుండా పిల్లలతో చర్చించడం, ఆలోచింపచేయడం, అవసరమైతే బోధనా వనరులు ఉపయోగించడం జరుగుతూ ఉండాలి.
- పాఠాలలో ఉన్న పటాలను వదిలి వేయకుండా, పటాలను ఉపయోగించి విద్యార్థులే పరిశీలించి, విశ్లేషిస్తూ పటాలను అర్థం చేసుకోవడం జరుగుతూ ఉండాలి.
- పాఠాలలోని సమస్యలను వివరించడం గాకుండా, పిల్లలను ఆ పేరా చదివించి, వ్యాఖ్యానించడం చేస్తూ ఉండాలి.
- పాఠం వెనుకల ఉన్న ప్రశ్నలను వదిలి వేయకుండా, కేటాయించిన పీరియడ్లను పిల్లలతో చర్చిస్తూ ఉండాలి.
- 'మీ అభ్యసనాన్ని మెరుగుపరుచుకొండి' ప్రశ్నలు, గైడ్లు, స్టడీ మెటీరియల్, నల్లబల్లపై జవాబులు రాయడం జరుగకుండా, పిల్లలతో చర్చించిన తర్వాత సొంతంగా సమాధానాలను విద్యార్థులు రాస్తూ ఉండాలి.
- నిర్మాణాత్మక మూల్యాంకనంలో మొదట అంశం పాఠ్య పుస్తకంలోనివి మాత్రమే ఇవ్వకుండా, పాఠాలకు అనుగుణంగా ఉన్న సామాజిక, సమకాలిన సమస్యలను ఇచ్చి పిల్లలు స్వంతంగా రాస్తూ ఉండాలి.

- పిల్లలు రాసిన జవాబులు కేవలం టిక్ కొట్టడం గాకుండా, పిల్లలు స్వంతంగా రాసిన వాటిని సరిచేసి ఉండాలి.
- ప్రాజెక్టు పనులకు ఇంటర్‌నెట్‌కు వెళ్ళడం, పాఠాలలో ఉన్న వాటిని ఇవ్వడం గాకుండా పిల్లలు సొంతంగా పుస్తకాలను చదివి, సమాచారం వ్యక్తుల నుండి సేకరించడం వంటివి జరుగుతూ ఉండాలి.
- లఘు పరీక్ష 20 మార్కులకు ఒకేసారి నిర్వహించకుండా, 45 నిమిషాలలో రాయడానికి వీలుగా విద్యా ప్రమాణాల ఆధారంగా ప్రశ్నలు ఇచ్చి ఉండాలి.
- నిర్మాణాత్మక మూల్యాంకనం గ్రేడింగ్, ఎప్పుడైనా నమోదు చెయ్యడం గాకుండా, నిర్ణీత సమయంలో పూర్తి చేసి ఉండాలి.
- సంగ్రహణాత్మక మూల్యాంకనం పేపర్లు దిద్దకుండా మార్కులు చెప్పడం గాకుండా, పేపర్లు వారం లోపల దిద్ది పిల్లలకు ఇచ్చి ఉండాలి.

### నాణ్యమైన విద్య - అంశాలు :

### 1. విషయంపై పట్టు సాధించడం

సాంఘికశాస్త్రాన్ని బోధించడానికి కేవలం పాఠ్యపుస్తకం చదివితే సరిపోదు. అలా వెళ్ళి తరగతిలో చెబితే మనం అనుకున్న ఫలితాలు సాధించలేము. కాబట్టి సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు పాఠాలను మరింత అర్థం చేసుకోవడానికి పరామర్శ గ్రంథాలు, పై తరగతుల పుస్తకాలు (6 నుండి పి.జి వరకు) వార్తాపత్రికలు, జర్నల్స్ చదవాలి. అలాగే వీడియోలు, చిత్రాలు చూడాలి. ఉదాహరణకు 9వ తరగతిలో 'భూమి - మనం' అనే పాఠంలో భూపటలం యొక్క కదలికలు అర్థం చేయించడానికి, అలాగే భూ అవరణ పాఠంలో కదులుతున్న ఫలకాలు అర్థం చేయించడానికి యూట్యూబ్‌లో పిల్లలకు చూయించడం ద్వారా పిల్లలకు సులభంగా భావనలు అర్థం అవుతాయి. అలాగే 10వ తరగతిలో ప్రపంచ యుద్ధాల గురించి సమగ్ర అవగాహన కొరకు 'ప్రపంచ చరిత్ర' డిగ్రి పుస్తకం చదవడం ద్వారా సమగ్రమైన అవగాహన వస్తుంది. దీని వల్ల పిల్లలు ఏ ప్రశ్న అడిగిన ఉపాధ్యాయుడు స్పందించడానికి అవకాశం ఉంటుంది. అలాగే పిల్లలకు ఉపాధ్యాయునిపై నమ్మకం కూడ కలిగి సబ్జెక్టుపై అభిరుచి పెరుగుతుంది. దీని వల్ల పిల్లల భాగస్వామ్యం పెరుగుతుంది.

### బోధనా నైపుణ్యాలు

సాంఘికశాస్త్ర ఉపాధ్యాయునికి విషయాపై పట్టు సాధించడంతో పాటు, తరగతి గదిలో విద్యార్థుల అభ్యసన స్థాయిల కనుగుణంగా ఏ బోధనా వ్యూహాలు ఉపయోగించాలో తెలియాలి. దీని కొరకు బి.ఇ.డి. డి.ఇ.డి, ఐ.జి.ఎన్.ఓ.యు బి.ఇ.డి. డి.ఇ.డి పుస్తకాలు చదవడం ద్వారా బోధనా పద్ధతులపై ఒక సమగ్ర అవగాహన కలుగుతుంది. విషయానికి అనుగుణంగా ఏ బోధనా పద్ధతి / వ్యూహం సరిపోతుందో ప్రణాళిక చేసుకోవాలి. మంచి వ్యూహం తరగతిలో మంచి ఫలితాలు రావడానికి ఉపయోగపడుతుంది.

(a) Active / Passive

తరగతి గదిలో ఎవరు చురుకుగా ఉండాలి? పిల్లలా? ఉపాధ్యాయులా? చురుకుగా అంటే బోధనాభ్యసన ప్రక్రియలో పాల్గొనడం. అనగా ప్రశ్నించడం, ఆలోచించడం, చర్చలో పాల్గొనడం, మాట్లాడడం వంటివి. కాబట్టి తరగతి గదిలో పిల్లలు చురుకుగా ఉండాలి. ఉపాధ్యాయుడు పిల్లలకు సహాయకారిగా ఉండాలి. అంతే గాని ఉపాధ్యాయుడు చురుకుగా ఉండి, పిల్లలు స్తబ్ధంగా ఉండరాదు.

(b) Participatory / One side

అభ్యసన వాతావరణం అనేది అభ్యసనంలో పిల్లలు నిమగ్నం అయి ఉండడం. సాంఘికశాస్త్రంలో ఎక్కువగా వన్ సైడ్ టీచింగ్ జరుగుతూ ఉంటుంది. దీని వల్ల పిల్లలు అభ్యసనంలో పాల్గొనడానికి అవకాశం ఉండదు. కాబట్టి సాంఘికశాస్త్ర తరగతి గది పిల్లల భాగస్వామ్యం ఎక్కువగా ఉండాలి.

### 3. బోధనా వనరులు

తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియలు సమర్థవంతంగా నిర్వహించడానికి బోధనా వనరులు చాలా అవసరం. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయునికి పటం ఒక ఊత కర్ర లాంటిది. చాల పాఠాలు అట్లాసు, పటాలు, గ్లోబు సహాయంతో విద్యార్థులకు భావనలు అర్థం చేయించవచ్చు. కాబట్టి సాంఘికశాస్త్ర పరంగా ఉపాధ్యాయుడు తాను స్వయంగా బోధనోపకరణాలు తయారు చేసుకోవడం ద్వారా విషయం పట్టు సాధించడమే గాకుండా, విద్యార్థులకు సులభంగా అర్థం చేయించవచ్చు. అలాగే సమయం, డబ్బు అదా అవుతాయి. ఉదా।। అగ్ని పర్వతాల నమూనా, సమాచార పట్టికలు, గ్రాఫ్‌లు, మొదలైనవి.

### 4. తరగతి గది నిర్వహణ

తరగతి గది నిర్వహణ అనేది సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు అనుసరించే బోధనా వ్యూహంపై ఆధారపడి ఉన్నది. ఉదాహరణకు ప్రాజెక్టు పని గ్రూపులలో ఇచ్చినపుడు పిల్లల స్థాయి ఆధారంగా ఇవ్వడం, అలాగే గ్రూపులో కూడ అన్ని స్థాయిల విద్యార్థులు ఉండేటట్లు చూడడం ద్వారా అభ్యసనలో వెనకబడిన విద్యార్థులు కూడ కలిసి పనిచేయడం వల్ల కొంత నేర్చుకోవడానికి అవకాశం ఉంటుంది. అట్లే 'మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకొండి' ప్రశ్నలు తరగతి గదిలో చర్చించినపుడు అభ్యసనంలో బాగా నేర్చుకున్న విద్యార్థులు సొంతంగా ప్రశ్నలకు సమాధానాలు రాస్తారు. కాని తరగతి గదిలో వివిధ స్థాయిల విద్యార్థులు ఉంటారు. కాబట్టి వెనుకబడిన వారికి తగిన సహాయ సహకారాలు అందించడం వల్ల కొంత వరకు అలాంటి విద్యార్థులు కూడ సొంతంగా సమాధానాలు రాస్తారు.

నూతన పాఠ్య పుస్తకాలలోని సమాచార పట్టికలు, పటాలు, చిత్రాలు, విద్యార్థుల నేపథ్యం / అనుభవాలలో ఉన్న విషయాలను అభ్యసనంలో వెనుకబడిన విద్యార్థులను అడగడం ద్వారా పిల్లలందర్ని నేర్చుకోవడంలో భాగస్వాములను చేయవచ్చు.

### 5. సంబంధాలు

సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు పిల్లల నేపథ్యాలను తెలుసుకోవాలి. అలాగే పిల్లలను పేర్లు పెట్టి పిలవాలి. అలాగే సమాజాన్ని తులనాత్మకంగా అధ్యయనం చేయాలి కాబట్టి పిల్లల నేపథ్యం తెలుసుకోవడం వల్ల వారితో తరగతిగదిలో అభ్యసనకు ఎలా అనుసంధానం చేయాలో తెలుస్తుంది. ఉపాధ్యాయుడు పిల్లలను వారి సొంత

పిల్లలవలే చూసినపుడు, సబ్జెక్టుపై పట్టు సాధించినపుడు పిల్లలకు ఉపాధ్యాయునిపై నమ్మకం కలుగుతుంది. ఉపాధ్యాయుడిగా నిన్ను నీవు ఎలా అనుకుంటున్నావో పిల్లల్ని కూడ అలాగే చూడాలి. పిల్లల పట్ల ప్రేమ, సహానుభూతి, వారి సమస్యలను ఓపికగా వినడం వల్ల తరగతి గదిలో అభ్యసన స్థాయి కూడ మెరుగుపడుతుంది.

## 6. వివిధ బోధనా పద్ధతులు / వ్యూహాలు

తరగతి గదిలో వివిధ నేపథ్యాల నుండి వచ్చిన పిల్లలుంటారు. కాబట్టి పిల్లల అభ్యసన స్థాయిలలో కూడ తేడాలుంటాయి. మరి అందరూ పిల్లలకు ఒకే రకమైన వ్యూహం అమలు చేయడం వల్ల మనం ఆశించిన ఫలితాలు రావు. కాబట్టి పిల్లల స్థాయిలను బట్టి తరగతి గదిలో వ్యూహం అమలు చేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు పాఠాలలో ఉన్న చిత్రాలు, ఫోటోలను పరిశీలించినపుడు అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులతో మాట్లాడించడం, భావనల గురించి చురుకైన విద్యార్థులతో మాట్లాడించడం చేయడం ద్వారా అభ్యసనంలో అందరూ పిల్లలను భాగస్వాములను చేయవచ్చు. అలాగే క్షేత్ర సందర్శనకు తీసుకుపోవడం ద్వారా కూడ అందరూ పిల్లలు ప్రతిస్పందించడానికి అవకాశం ఉంటుంది.

## 7. మూల్యాంకనం మరియు ఫీడ్ బ్యాక్

తరగతి గదిలో నిరంతరం పిల్లలను పరిశీలించడం, ప్రశ్నింపజేయడం, మాట్లాడించడం, ఆలోచింపచేయడం వంటివి చేయడం ద్వారా పిల్లలు ఎక్కడ బాగా నేర్చుకుంటున్నారు? ఎక్కడ వెనుకబడి ఉన్నారో ఉపాధ్యాయుడు తెలుసుకోవచ్చు. పిల్లలకు దానిపై తిరిగి రెమెడియల్ టీచింగ్ చేయడం ద్వారా తిరిగి వారు కూడ నేర్చుకునేటట్లు చేయాలి. అలాగే మనకు కూడ ఎందుకు పిల్లలు నేర్చుకోలేకపోతున్నారు? నేను ఏమి చేయాలి? అని ఆలోచించడం ద్వారా మరింత బోధనాభ్యసన ప్రక్రియలు మెరుగుపరచుకోవచ్చు.

## 8. ప్రతిస్పందనలు

ఉపాధ్యాయుడు తరగతి గదిలో అమలు చేసిన బోధనా వ్యూహాలు, తరగతి గదిలో కలిగిన అనుభవాలను ప్రతిస్పందనల రూపంలో రాసుకోవడం వల్ల అనుకున్న ఫలితాలు మెరుగుగా సాధించవచ్చు. అలాగే తరగతి గదిలో పిల్లలు సంతోషంగా ఉన్నారా? తరగతి గది నుండి ఉపాధ్యాయుడు సంతోషంగా బయటికి వస్తున్నారా? నా వృత్తిపర అభివృద్ధి జరిగిందా? పిల్లల అభ్యసన స్థాయి మెరుగుపడిందా? అనే విషయాలను తానకు తాను బేరీజు వేసుకోవడం వల్ల తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియలు మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చు.

## బోధన – క్షేత్ర స్థాయిలో పరిశీలనాంశాలు

విద్యాప్రణాళికల అమలు, ఉపాధ్యాయుల శిక్షణా నైపుణ్యాలు తరగతి గదుల్లో ఎలా అమలు జరుగుతున్నాయో గతంలో పలు సందర్భాలలో పాఠశాలను సందర్శినపుడు వెలుగు చూసిన కొన్ని వాస్తవాలను పరిశీలిద్దాం.

- వార్షిక ప్రణాళిక, పాఠ్య ప్రణాళిక లేకుండానే తరగతుల నిర్వహణ
- పాఠ్యాంశ బోధనకు ముందస్తుగా సంసిద్ధత లేకుండానే తరగతికి వెళడం.
- పాఠ్య బోధనలో నూతన బోధనాభ్యసన కార్యక్రమాలు అమలు చేయకపోవడం.

- గత సాంప్రదాయా విధానమైన, ఉపన్యాస పద్ధతితో పాటు, పిల్లలచే పేరాగ్రాఫ్‌లు, చదివించి, చర్చించకుండానే పాఠ్యాంశాని వివరించడం.
- పిల్లలను భాగస్వాముల్ని చేస్తూ పరస్పర ప్రతిచర్యలకు అవకాశం కల్పించ లేకపోవడం.
- పాఠ్యాంశాలలోని పాఠ్యాంతర ప్రశ్నలు, అదనపు సమాచార బాక్సులు, పటాలు, గ్రాఫులు, పట్టికలపై పిల్లలకు అవగాహన కల్పించకపోవడం.
- నిర్మాణాత్మక మూల్యాంకనం (ఫార్మేటివ్) నాల్గు అంశాల్లోని మొదటిదైన సమకాలీన అంశాలను రాయడంలో అంశాల ఎంపిక పట్ల స్పష్టత లేకపోవడం.
- రాత అంశాలు రాయడంలో ఇంకా గైడ్లు, ప్రశ్నలనిధి ఆధారంగా జవాబులు రాయడం, సొంతంగా ఆలోచించి జవాబులు రాసే విధంగా అవగాహన కల్పించలేకపోవడం.
- ప్రాజెక్టు పనుల నిర్వహణలో ప్రాజెక్టుల ఎంపిక, ఆశించిన లక్ష్యాలు, సోపానాల ఆధారంగా రాయడంలో విద్యార్థులకు అవగాహన కల్పించలేకపోవడం.
- లఘు పరీక్ష (స్లిప్ టెస్టు) ముందుగానే తేది నిర్ణయించి నిర్వహించడం. ఆశించిన విధంగా నిర్వహించకపోవడం, సొంతంగా జవాబులు పిల్లలు రాయలేకపోవడం.
- మార్కుల రికార్డు, గ్రేడింగ్ పట్ల అవగాహన లేకపోవడం.
- సంగ్రహణాత్మక మూల్యాంకనం పరీక్ష జవాబు పత్రాల్లోను మూస ధోరణిలో సమాధానాలు రాయడాన్ని నివారించలేకపోవడం.
- శిక్షణా కార్యక్రమాల్లో పొందిన నైపుణ్యాలను తరగతి గదికి అన్వయించి, బోధనాభ్యసన కార్యక్రమాల్లో ఆశించిన స్థాయిలో ఉపయోగించలేకపోవడం.

పైన పేర్కొనబడిన అంశాలు / బలహీనతలు / సందర్శించిన కొన్ని పాఠశాలల్లో పాఠశాల పనితీరును అద్దం పడుతున్నాయి. వాటితో పాటు రాష్ట్రంలోని అనేక పాఠశాలల్లో గుణాత్మక విద్యనందించడంలో మెరుగైన అభ్యసన విధానాలు పాటిస్తూ, శిక్షణ నైపుణ్యాలు అందిస్తూ, ప్రశంసనీయంగా పనిచేస్తున్న అనేక పాఠశాలలు కూడా ఉన్నాయి.

**బోధనలో నాణ్యతను పెంచుకోవడం ఎలా?**

విద్యా వ్యవస్థలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వస్తున్న మార్పుల కనుగుణంగా విద్యా ప్రమాణాలు పెంచడానికి చేస్తున్న కృషిలోని లోపాలను అధిగమించడానికి, బోధనలో నాణ్యత పెంచుకోవడానికి కింది కార్యక్రమాలు దోహదపడుతాయని ఆశించవచ్చును.

- బోధనా నైపుణ్యాలు పెంచడానికి ప్రతి సంవత్సరం నిర్వహించే వృత్యంతర శిక్షణా కార్యక్రమాల్లో పొందిన నైపుణ్యాలను తరగతి గది బోధనకు అన్వయించాలి.

- పాఠ్యాంశ బోధనలో పిల్లల భాగస్వామ్యాన్ని, పరస్పర ప్రతి చర్యలను ప్రోత్సహించడం, వైయుక్తిక బేధాలను గుర్తించి, వారి స్థాయికనుగుణంగా అభ్యసన అనుభవాలు కల్పించాలి.
- తరగతి నిర్వహణలో పిల్లలందరూ పాల్గొని, ప్రశ్నించడం, మాట్లాడటం, చిత్రాలు, గ్రాఫ్‌లు, పటాలపై విశ్లేషణ చేయడం ప్రోత్సహించాలి.
- కృత్యాలు, ప్రాజెక్టుల నిర్వహణ, సమకాలీన అంశాల ఎంపికలో ఉపాధ్యాయుడు విద్యార్థుల స్థాయి కనుగుణంగా, మార్గదర్శనం చేస్తూ సొంతంగా రాసే విధంగా, ప్రదర్శనలో భావప్రసార నైపుణ్యాలు పెంచి, ఆత్మ విశ్వాసం కల్పించాలి.
- విద్యార్థుల రాత అంశాల్లో రాసే జవాబులు, గ్రాఫ్‌ల విశ్లేషణలు, సొంతంగా సృజనాత్మకంగా రాసే విధంగా ప్రోత్సహించాలి.
- నిర్మాణాత్మక మూల్యాంకనం (ఫార్మేటివ్) నిర్వహణ పిల్లల స్థాయి విద్యా ప్రమాణాల ఆధారంగా ముందస్తు ప్రకటన లేకుండా నిర్వహించి, మూల్యాంకనం చేసి, వారు తరచుగా చేసే తప్పులను, సవరణాత్మక బోధన ద్వారా పిల్లలకు విద్యా ప్రమాణాలు వచ్చేటట్లు చూడాలి.
- పాఠ్యాంశానికి సంబంధించిన చిత్రాలు, పటాలు, కార్టూన్లు పరిశీలించి, పిల్లలచే సేకరింపజేయడం, గీయడం ద్వారా విషయావగాహనను మరింత పెంచవచ్చును.
- బహుకోణాల్లో ఆలోచించే ప్రశ్నలను రూపొందించి, పిల్లలతో చర్చింపజేయడం.
- పాఠ్యాంశ బోధనాభ్యసన ప్రక్రియల్లో, పాఠ్యాంశంలో ఎప్పుడూ ఒకే బోధన వ్యూహం కాకుండా సందర్భోచితంగా మాదిరి ఎన్నికలు, యూత్ పార్లమెంట్, సెమినార్, నాటకీకరణ, క్షేత్ర పర్యటన, విస్తరణోపన్యాసాలు కోసం వివిధ రంగాల / ప్రముఖులతోను, సామాజిక సంస్థల పనితీరును ప్రత్యక్షంగా చూడడం ద్వారా అభ్యసనానుభవాలు కల్పించినట్లయితే జీవితకాలం జ్ఞాపకం ఉంటుది.
- సంబంధిత పాఠ్యాంశానికి చెందిన విస్తృత సమాచారం తరగతి గదిలో చర్చించడానికి రెఫరెన్స్ పుస్తకాలు కొనుగోలు చేయాలి. అలాగే గ్రంథాలయాన్ని పరిపుష్ఠం చేసి, విద్యార్థులకు అందుబాటులో ఉంచాలి.
- పాఠ్యాంశానికి చెందిన అదనపు సమాచారం కోసం ఇంటర్‌నెట్ సందర్శన, చిత్రాల తయారీ, నమూనాల తయారీ సేకరణ కోసం డబ్బు, సమయం కేటాయించాలి.

పాఠ్యాంశ స్వభావాన్ని బట్టి ఉపాధ్యాయుడు బోధనకు ముందే సంసిద్ధతలో భాగంగా బోధనాభ్యసన సామగ్రిని తయారు చేసుకోవాలి. విస్తృత పరిజ్ఞానం అందించడానికి పాఠ్యపుస్తకం, అదనపు సమాచారం కోసం ఇతర పుస్తకాలను అధ్యయనం చేయాలి. తరగతి గదిలో పిల్లల భాగస్వామ్యాన్ని మరింత పెంచడం, మాట్లాడింపచేయడం, ప్రశ్నల ద్వారా సందేహాల నివృత్తి చేయడం జరగాలి. అలాగే వెనుకబడిన పిల్లల కోసం ప్రత్యేక వ్యూహాలను తయారు చేసుకొని అవలంభించడం, ఏయే విద్యా ప్రమాణాలలో ఫీడ్‌బ్యాక్ అవసరమో గుర్తించి, సవరణాత్మక బోధన నిర్వహించడం వంటి చర్యల ద్వారా వృత్తి పట్ల అంకిత భావం గల ఉపాధ్యాయుడిగా రాణించబడతాడు.

## మదింపు – ప్రతిపుష్టి (ఫీడ్‌బ్యాక్)

తరగతి గదిలో బోధనాభ్యసన కార్యక్రమాలు లక్ష్య సాధనలో ఎలాంటి ఫలితాలిచ్చాయో తెలుసుకోవడానికి నిరంతర సమగ్ర మూల్యాంకనం ద్వారా ఉపాధ్యాయుడికి ఉపకరించే సాధనము మదింపు. మదింపు అనగా, వివిధ సాధనాలను ఉపయోగించి విద్యా ప్రణాళికాంశాలన్నిటిలో పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలించి వారి స్థాయిని పిల్లలకు తెలియజేసే ప్రక్రియ.

### మదింపు ఎందుకు?

- పిల్లలు అభ్యసించే క్రమంలో ఎక్కడ ఏయే అంశాలో తప్పులు చేస్తున్నారో గుర్తించి లోపాలను సవరించడానికి.
- ఉపాధ్యాయుడు తాను బోధనా వ్యూహాన్ని మార్చుకొని అభ్యసనాన్ని మెరుగుపరచుటకై ప్రత్యామ్నాయ బోధన (ఫీడ్‌బ్యాక్) చేయడానికి.
- పిల్లల అభ్యసన ప్రగతిని తల్లిదండ్రులకు తెలియజేయడానికి అధ్యయనంలో పిల్లలు తాము ఎక్కడ ఉన్నాయో, ఇంకెంత కృషి చేయాలో స్వీయ ప్రణాళిక తయారు చేసుకోవడానికి.
- పిల్లల గుణాత్మక అభ్యసనాన్ని పోల్చుకోవడానికి

### మదింపు చేయడం ఎలా?

సహజ వాతావరణంలో వివిధ సందర్భాలలో కాల వ్యవధి, నిర్బంధం లేకుండా పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలించి నమోదు చేయాలి.

- బోధనాభ్యసన కార్యక్రమాల నిర్వహిస్తున్నప్పుడు ఆ పాఠ్యాంశం యొక్క విషయ పరిజ్ఞానం పిల్లలు ఏమేరకు గ్రహించారో తాను స్వీయ మూల్యాంకనం ద్వారా మౌఖికంగా ప్రశ్నలు వేస్తూ విద్యార్థి సామర్థ్యాలను నమోదు చేయాలి.
- విద్యార్థి రాసిన రాత అంశాలు, కృత్యాలు, ప్రాజెక్టు పనులు పరిశీలించి విద్యార్థి ప్రగతిని నమోదు చేయాలి.

### ప్రతి పుష్టి ఎలా నిర్వహించాలి?

- ఏయే నైపుణ్యాల సాధనలో వెనుకబడిన ఉన్నాడో గుర్తించి, బోధనా వ్యూహాన్ని మార్చుకొని అవగాహన కల్పించాలి.
- బోధనాభ్యసన ప్రక్రియల్లో విద్యార్థులు క్రియాశీలకంగా పాల్గొనేటట్లు బోధనాభ్యసన సామగ్రిని ఉపయోగించాలి.
- విద్యార్థుల స్థాయి ఆధారంగా పట్టికలు, గ్రాఫ్‌లు, పటనైపుణ్యాల సాధనకు కృత్యాలు రూపొందించి అభ్యాసం చేయించాలి.

**నాణ్యమైన బోధనకు సమయం, డబ్బు**

ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన కొరకు ఎంత సమయం కేటాయిస్తున్నారు? ఎంత డబ్బు ఖర్చు పెడుతున్నారు? అని మనకు మనం ప్రశ్నించుకున్నపుడు కొంత సేపు ఆలోచన చేయాల్సిన పరిస్థితులున్నాయి. ప్రతి రోజు రేపు చెప్పాల్సిన పాఠాలను తరగతుల వారీగా చదివి ఏమేమి బోధనోపకరణాలు కావాలో గుర్తించడం, సమకూర్చుకోవడం చేయడం వల్ల తరగతి గదిలో సమర్థవంతంగా బోధనాభ్యసన ప్రక్రియ నిర్వహించవచ్చు. అలాగే దీని కొరకు కంప్యూటర్ / ల్యాప్‌టాప్ కొనడం, ఇంటర్‌నెట్ కనెక్షన్ తీసుకోవడం, పాఠాలను సంబంధించిన వెబ్‌సైట్లు, యూట్యూబ్‌లో వీడియోలు వెతకడం చేయడం వల్ల వృత్తిపర అభివృద్ధి జరగడమే కాకుండా, వృత్తిపరంగా సంతృప్తిని కూడా ఇస్తుంది.

అలాగే ఎంత డబ్బు వృత్తి పర అభివృద్ధి కొరకు ఖర్చుచేస్తున్నాము. అనేది ఆలోచించవలసిన విషయం. ఎందుకంటే ఇప్పుడున్న పాఠాలు చెప్పడానికి రిఫరెన్స్ పుస్తకాలు, న్యూస్  పేపరు కొనాలి. అలాగే వ్యక్తిగతంగా ల్యాప్‌టాప్ కొనడం, ఇంటర్‌నెట్ కనెక్షన్ తీసుకోవడం వల్ల కొంత డబ్బు ఖర్చు కావచ్చు గాని సమకాలీన ప్రపంచంలో ఎప్పుడు, ఎక్కడ ఏమి జరుగుతుందో తెలుసుకోవచ్చు.

నాణ్యమైన విద్య అందించడం అంటే ఉపాధ్యాయుడు వృత్తిని ఒక ప్యాషిన్‌గా తీసుకొని పైన సూచించిన వాటిని పాటించినట్లయితే తరగతి గదిలో పిల్లలలో అభ్యసన స్థాయి మెరుగుపడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

# 4 ప్రణాళికలు

- బోధనలో ప్రణాళికల ప్రాముఖ్యం ఏమిటి?
- బోధనాభ్యసన కృత్యాలలో ఉపాధ్యాయుడికి, విద్యార్థులకు పాఠ్య ప్రణాళిక ఏ విధంగా ఉపయోగపడుతుంది.
- ప్రణాళిక రూపొందించినపుడు పరిగణనలోకి తీసుకోవలసిన అంశాలేవి?

ప్రతి ఉపాధ్యాయుడు తాను బోధించే తరగతికి మరియు సబ్జెక్టుకు సంబంధించి రెండు ప్రణాళికలు రూపొందించుకోవలసి ఉంటుంది. అవి వార్షిక ప్రణాళిక మరియు పాఠ్యప్రణాళిక. మనం ఇప్పుడు ఈ ప్రణాళికలు ఎలా రాయాలో చూద్దాం.

**వార్షిక ప్రణాళిక :**

వార్షిక ప్రణాళిక ప్రతి ఉపాధ్యాయుడు తన తరగతికి సంవత్సరాంతానికి సాధించదలచిన విద్యా ప్రమాణాలు ఏమిటి? వాటిని ఏ ఏ కృత్యాల ద్వారా ఏ ఏ బోధనా సామాగ్రి ఉపయోగించటం ద్వారా సాధించదలచుకున్నారా? వంటి విషయాలలో వార్షిక ప్రణాళికను వ్రాసుకొనవలసి ఉంటుంది. సబ్జక్టులోని పాఠాలను మాసవారీగా విభజించుకొని ఏ మాసంలో దానిని పూర్తి చేయగలమో కూడా ముందుగానే వార్షిక ప్రణాళికలో వ్రాయాలి. దీనిలోని అంశాలు. ఉదాహరణకు

1. తరగతి : 10వ
2. సబ్జక్టు : సాంఘికశాస్త్రం
3. సంవత్సరములో ఈ సబ్జెక్టుకు కేటాయించబడిన మొత్తం పీరియడ్లు :
4. సంవత్సర కాలానికి పిల్లల్లో ఆశించే సామర్థ్యాలు : (విద్యా ప్రమాణాల వారీగా)

**(ఎ) విషయావగాహన :**

- భారతదేశ ఉనికి, భౌగోళిక స్వరూపాలు, దీవులు, ఆదాయ భావనలు, మానవాభివృద్ధి భావనలు, ఆర్థిక వ్యవస్థలోని రంగాలు, ఉపాధి అవకాశాలు వ్యవస్థీకృత, అవ్యవస్థీకృత రంగాలు, శీతోష్ణస్థితి, వాతావరణాలను ప్రభావితం చేయు అంశాలు, భారతదేశ కాలాలు, ఋతుపవనాలు భారతదేశంలోని హిమాలయ, ద్వీపకల్ప నదులు, జనాభా, జనసాంద్రత, నివాస ప్రాంతాల వ్యవస్థీకరణ, పట్టణీకరణ సమస్యలు, ప్రజల వలసలు ఉత్పత్తుల నిర్వహణ, రాజ్యాంగ నిర్మాణం, దేశ విభజన, విప్లవ కారణ ప్రపంచ యుద్ధాలు, యు.ఎన్.ఒ, పచ్చన్న యుద్ధాలు సైనిక ఒప్పందాలు, తెలంగాణ ప్రజల వైవిధ్యత గురించి వివరిస్తారు.

- భారతదేశ భౌగోళిక స్వరూపాలు, నదులు, ఋతుపవనాలు, హక్కు ఆర్థిక వ్యవస్థలోని రంగాలు, వలస తీరులు వర్గీకరిస్తారు.
- అక్షాంశాలు, రేఖాంశాలు, శీతోష్ణస్థితి – వాతావరణస్థితి, గ్రామీణ – పట్టణ వల లోక్ అదాలత్ – న్యాయ స్థానాలకు, మైరాపైబీ ఉద్యమాలు, 1969 ఉద్యమం 1990 తెలంగాణ ఉద్యమాలకు పోలికలు, తేడాలను చెబుతారు.
- సామాజిక ఉద్యమాలలో సాధారణ ప్రజల పాత్ర, సామాజిక సమానత్వ అసమానత్వం, దురంకాపూరిత జాతీయవాదం, సామ్రాజ్య వాదం మిలదరీ వాదం, తెలంగాణ మండలికాలు, పండుగలకు ఉదాహరణలిస్తాం.

**(బి) ఇచ్చిన అంశాన్ని చదివి, అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం**

- పేజీ నెం. 17. రెండవ పేరాలోని ఐదు వాక్యాలపై వ్యాఖ్యానిస్తారు.
- పేజీ నెం 25లోని 5వ పేరాలోని అడపిల్లల పట్ల వివక్షత గురించి అభిప్రాయాలు చెబుతారు.
- పేజీ నెం 81వ పేజీలోని రెండవ పేరా జనాభా పెరుగుదల గురించి వ్యాఖ్యనిస్తారు.
- 137వ పేజీలోని 3వ పేరాలోని విదేశీ వాణిజ్యంపై అభిప్రాయం చెబుతారు.
- పేజీ నెం. 189లోని మొదటి పేరా అయిన మహిళలకు ఓటు హక్కు గురించి తన అభిప్రాయాలు చెప్తారు.
- పేజీ నెం 258 పేజీలోని రెండవ పేరాలోని వ్యవసాయ రంగంలోని మార్పులను గురించి అభిప్రాయాలు చెబుతారు.

**(సి) సమాచార నైపుణ్యాలు**

- వివిధ వర్గాల ప్రజలు, అభివృద్ధి లక్ష్యాల పట్టిక చదివి దానిని పూర్తి చేస్తారు.
- వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాల వారీగా స్థూలజాతీయోత్పత్తి విశ్లేషిస్తాం.
- భారతదేశంలో వివిధ రంగాలలో పని చేసే కార్మికుల వివరాలను విశ్లేషిస్తారు.
- క్లైమో గ్రాఫ్‌ల ఆధారంగా పట్టికను పూరిస్తారు. విశ్లేషస్తారు.
- భారతదేశ జనాభా పెరుగుదల, వివిధ రాష్ట్రాలలో లింగ నిష్పత్తులను విశ్లేషిస్తారు.
- యుద్ధ మరణాల బార్ గ్రాఫ్‌ల విశ్లేషిస్తారు.
- వివిధ ఎన్నికలలో రాజకీయ పార్టీలు పొందిన సీట్ల వివరాలను విశ్లేషిస్తారు.

**(డి) సమకాలీన అంశాల పట్ల ప్రతిస్పందన – ప్రశ్నించడం.**

- భోపాల్ గ్యాస్ దుర్ఘటన మానవ తప్పిద విపత్తులపై ప్రశ్నిస్తారు.

- భూగోళం వేడెక్కడం వల్ల కలిగే పరిణామాలను ఊహిస్తారు.
- ప్రపంచ యుద్ధాల వల్ల కలిగే నష్టాలను తెలుసుకొని నివారణకు సూచినలిస్తా
- పర్యవరణ సమస్యలకు కారణాలు ఊహిస్తారు.
- ప్రపంచీకరణ ప్రభావం వల్ల భవిష్యత్తులు జరిగే లాభ, నష్టాలను ఊహిస్తాం.

**(ఇ) పటనైపుణ్యాలు**

- భారతదేశ భౌగోళిక స్వరూపాలైన పర్వతాలు, పీఠభూములు, మైదానాలను పటంలో గుర్తిస్తారు.
- ప్రపంచ యుద్ధాలలో పాల్గొన్న దేశాలను, ప్రపంచ పటంలో గుర్తిస్తారు.
- భారతదేశంలో వలసల తీరును విశ్లేషిస్తారు.
- భారతదేశంలో హిమాలయాలు, పశ్చిమ కనుమలను గుర్తించండి.
- తెంగాణా పటంలో జిల్లాలను గుర్తిస్తారు.
- 1942లో జపాన్ నియంత్రణలో గల దేశాలను గుర్తిస్తారు.
- ప్రపంచ పటంలో జనాభాను విశ్లేషిస్తారు.
- సామాజిక ఉద్యమాలు జరిగిన ప్రదేశాలను ప్రపంచ పటంలో గుర్తిస్తారు.

**(ఎఫ్) ప్రశంస, సున్నితత్వం**

- అడవులు, జంతువుల సంరక్షణకు చెందిన పోస్టర్లను తయారు చేస్తారు.
- ప్రపంచీకరణ గురించి కరపత్రం తయారు చేస్తారు.
- పర్యవరణం, ప్రపంచీకరణ, జనాభా పెరుగుదల, ఆహార భద్రత గురించి ప్రజలను చైతన్యం చేయడానికి కొన్ని నినాదాలు రాస్తారు.
- భూగర్భజలాలు అందరికీ చెందిన వనరులు - నీటి పొదుపు గూర్చి పోస్టర్లు తయారు చేస్తారు.
- పాఠశాలలో ఇంటిలో నీటి పొదుపును పాటిస్తారు.
- వ్యవసాయ రంగంలో పంటలను పండించే రైతుల పాత్రను గురించి ప్రశంశిస్తారు. వారిని గౌరవిస్తారు.
- ప్రమాదాలు జరిగినపుడు సహయం చేస్తారు.

## 5. వార్షిక ప్రణాళిక (నెల మరియు పాఠాల వారీగా) 10వ తరగతి

| నెల | పాఠం | పీరియడ్ల సంఖ్య | బోధనా వనరులు సామాగ్రి | నిర్వహించాల్సిన కార్యక్రమాలు |
|---|---|---|---|---|
| జూన్ | 1. భారతదేశం -భౌగోళిక<br>2. స్వరూపాలు<br><br>3. ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం<br>- 1900 -1950 భాగం-1 | 8<br><br><br>6 | • భారతదేశ పటం<br>• గ్లోబు<br><br>• ప్రపంచ పటం<br><br>• అట్లాసు | సెమినార్<br>ప్రకృతిని<br>కాపాడుట |
| జూలై | 2. అభివృద్ధి భావనలు<br>3. ఉత్పత్తి, ఉపాధి<br><br>4. ప్రపంచ యుద్ధాల మధ్యస<br>ప్రపంచ 1900-1950-2 | 4, 2<br>6<br><br><br>16 | • భారతదేశం పటం<br>• యూరప్ పటం<br><br><br>• ప్రపంచ పటం<br>• యూరోపియన్ చరిత్ర<br>• వార్తాపత్రికల క్లిప్పింగ్స్ | క్విజ్<br>-సి.సి.ఇ<br>రికార్డింగ్<br>(ఫార్మేటివ్ -1) |
| ఆగష్టు | 4. భారతదేశ శీతోష్ణస్థితి<br>17. స్వతంత్ర్య భారత రాజ్యాంగ నిర్మాణం<br>18. స్వతంత్ర భారతదేశం (1947-1977) | 9<br>6<br><br>5 | • భారతదేశ పటం<br>• భారతదేశ రాజ్యాంగం<br>• అట్లాసు<br>• చిత్రాలు | -సెమినార్<br>-స్వాతంత్ర దినోత్సవం<br>- సి.సి.ఇ<br>(ఫార్మేటివ్-2)<br>రికార్డింగ్ |
| సెప్టెంబరు | 5. భారతదే నదులు-నీటీ<br>నీటి వనరులు<br>6. ప్రజలు<br>19 రాజకీయ ధోరణుల<br>ఆవిర్భావం -1977-2000 | 8<br><br>8 | • నదులు పటం<br>• జనాభా లెక్కలు | డిబెట్<br>జనాభా |

| | | | | |
|---|---|---|---|---|
| అక్టోబరు | 7. ప్రజలు-నివాస ప్రాంతాలు | 6 | ● వివిధ రకాల ఇండ్లు | -సమ్మేటివ్-1 రికార్డింగ్ |
| నవంబరు | 8. ప్రజలు -వలసలు<br>15. వలసపాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు<br>16. భారతదేశ జాతీయోద్యమం దేశ విభజన, స్వాతంత్ర్యం 1939-1947) | 5<br><br>7 | ● భారతదేశ పటం<br>● ప్రపంచ పటం<br>● దేశ నాయకుల చిత్రాలు | సెమినార్<br>● వలసలు<br>● ఫార్మేటివ్ -3 రికార్డింగ్ |
| డిసెంబరు<br><br><br>జనవరి | 9. రాంపురం గ్రామ ఆర్థిక వ్యవస్థ<br>10. ప్రపంచీకరణ<br>ప్రపంచ యుద్ధాల తర్వాత<br>11. ఆహార భద్రత<br>21. సమకాలీన సామాజిక ఉద్యమాలు | 7<br>8<br>-<br>7<br>7 | ● వివిధ రకాల ప్యాకెట్స్<br>● ప్రపంచ పటం<br>● యూరప్ చరిత్ర<br>● పి.డి.ఎస్ కార్డ్సు<br>● ఉపాధి హామీ పథకం పట్టికలు<br>● వార్తా పత్రికలు | డిబెటింగ్<br>-ప్రపంచీకరణ<br><br>క్విజ్ |
| ఫిబ్రవరి | 12. సమానత -సుస్థిర అభివృద్ధి<br>22. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం | 6<br>8 | ● స్థానిక నాయకులు<br>● వార్తా పత్రికలు<br>● ఉద్యమ అనుభవాలు | సెమినార్<br>● బంగారు<br>● ఫార్మేటివ్ - 4 రికార్డింగ్ |
| మార్చి | సంగ్రహణాత్మక మూల్యాంకనం | - | - | ● సమ్మేటివ్2 రికార్డింగ్ ఫలితాల ప్రకటన |
| ఏప్రియల్ | 1. భారతదేశం- భౌగోళిక భౌగోళిక స్వరూపాలు | 8 | ● భారతదేశ పటం<br>● గ్లోబు<br>● అట్లాసు | |

6. వార్షిక ప్రణాళిక అమలుపై ఉపాధ్యాయుల ప్రతిస్పందన :

________________________________________

________________________________________

________________________________________

________________________________________

________________________________________

## పాఠ్య ప్రణాళిక -1

1. పాఠం పేరు : ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం 1900--950 : భాగం : 2
2. తరగతి : 10వ
3. పాఠం పూర్తి చేయడానికి కావలసిన పీరియడ్ల సంఖ్య : 6
4. పాఠం ద్వారా విద్యార్థులలో సాధించాల్సిన విద్యా ప్రమాణాలు

**(ఎ) విషయావగాహన :**

- రష్యాలో సోషలిస్టు విప్లవం గురించి వివరిస్తారు.
- రష్యాలో స్టాలిన్ ప్రవేశపెట్టిన సంస్కరణలను వివరిస్తారు.
- ప్రపంచాన్ని కుదేపేసిన తీవ్ర ఆర్థికమాంద్యం ప్రభావాన్ని విశ్లేషిస్తారు.
- జర్మనీలో నాజీజం ప్రాబల్యంనకు కారణాలు చెబుతారు.
- జర్మనీలో హిట్లర్ ప్రాభవం, క్షీణత గురించి వివరిస్తారు.

**(బి) ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకోవడం, వ్యాఖ్యానించడం.**

- పేజీనెం. 194లోని రెండవ పేరా చదివి తన అభిప్రాయం చెబుతారు.

**(సి) సమాచార నైపుణ్యాలు**

- పేజీనెం. 191లోని కాల పట్టికను విశ్లేషిస్తారు.
- హిట్లర్ గురించి మరింత సమాచారం సేకరిస్తారు.
- పేజీనెం. 199లోని కాల పట్టికను విశ్లేషణ చేస్తారు.
- ప్రపంచ యుద్ధాలలో చేసిన ఖర్చును విశ్లేషణ చేస్తారు.

(డి) సమకాలీన అంశాలపై ప్రతిస్పందన - ప్రశ్నించడం.

- మూడవ ప్రపంచ యుద్ధం రాకుండా పరిష్కార మార్గాలు సూచిస్తారు.
- స్థానికంగా గోడవల వల్ల కలిగే నష్టాలను వివరిస్తారు.

(ఇ) పటనైపుణ్యాలు

- రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ సామ్రాజ్యాన్ని విశ్లేషిస్తారు.
- 1942లో జపాన్ నియంత్రణలో ఉన్న ప్రాంతాలను విశ్లేషిస్తారు.
- ప్రపంచ పటంలో యూరప్ దేశాల వలస ప్రాంతాలను గుర్తిస్తారు.

(ఎఫ్) ప్రశంస, సున్నితత్వం

- ప్రపంచ శాంతిని తెలుపుతూ కరపత్రం తయారు చేస్తారు.
- ప్రపంచ శాంతిని తెలుపుతూ పోస్టర్ తయారు చేస్తారు.

| పీరియడ్ | భావనలు | బోధనా వ్యూహాలు పద్ధతులు | టిఎల్ఎమ్ వనరులు | పిల్లల అవగాహన పరిశీలన |
|---|---|---|---|---|
| 1వ | రష్యాలో సోషలిస్టు విప్లవం | • మైండ్ మ్యాపింగ్<br>• చదువుట ప్రతిస్పందించుట | • ప్రపంచ పటం<br>• రష్యా విప్లవం వీడియో | 1. రష్యాలో మహిళలు ఎందుకు నిరసన తెలిపారు.<br>2. రష్యాలో లెనిన్ తీసుకున్న చర్యలు ఏవి? |
| 2వ | అధికారంలోకి భావనలు | • నిన్నటి భావనలోపై ప్రశ్నలు<br>• చదువుట ప్రతిస్పందించుట<br>• ప్రశ్నలు - చర్చ | • ప్రపంచపటం<br>• లెనిన్ ఉపన్యాస వీడియో | 1. రష్యా అభివృద్ధి కొరకు స్టాలిన్ చేపట్టిన చర్యలు ఏవి?<br>2. తీవ్ర ఆర్థికమాంద్యం నుండి రష్యా ఎలా |

| | | | | |
|---|---|---|---|---|
| | | | | కాపాడుకో<br>గలిగింది? |
| 3వ | తీవ్రమాంద్యం | ● నిన్నటి భావనలపై ప్రశ్నలు | ● ప్రపంచ పటం | 1. తీవ్ర మాంద్యం వల్ల కలిగిన ఫలితాలు ఏవి?<br>2. తీవ్రమాంద్యం నుంచి గట్టెక్కడానికి అమెరికా తీసుకున్న చర్యలు ఏవి? |
| 4వ | జర్మనీలో నాజీజం | ● నిన్నటి భావనలకై ప్రశ్నలు<br>● చదువుట– ప్రతిస్పందన<br>● పట కృత్యం | ● యూరప్ పటం<br>● హిట్లర్ ఉపన్యాస వీడియో | 1. జర్మనీ ప్రజలలో హిట్లర్ జాతీయాభావాన్ని ఎలా పెంపొంది<br>ంచాడు?<br>2. రెండవ ప్రపంచ యుద్ధ ఫలితాలు ఏవి? |
| 5వ | మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి 1–4 ప్రశ్నలు | ● చర్చించడం<br>● వ్యక్తిగతంగా సమాధానాలు రాయడం (వ్యక్తిగత కృత్యం) | ● ప్రపంచ పటం | – |
| 6వ | మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి 5–8 ప్రశ్నలు | ● చర్చించడం<br>● వ్యక్తిగతంగా సమాధానాలు రాయడం (వ్యక్తిగత కృత్యం) | ● ప్రపంచ పటం | – |

6. ఉపాధ్యాయుని నోట్స్

ఎ) గ్రీకు, చైనా దేశాలలో ఏర్పడిన ఆర్థికమాంద్యం సంబంధించి వార్త పత్రికలలో వచ్చిన అంశాలు

బి) హిట్లర్ ఉపన్యాసం వీడియో

సి) ప్రపంచ శాంతిని తెలియజేసే వివిధ పోస్టర్లు తరగతిలో ప్రదర్శించుట

7. ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు :

విద్యార్థులు ఎంత మంది తరగతి గది అభ్యసన కృత్యాలలో పాల్గొన్నారు వంటి విషయాలు ఇక్కడ రాయాలి.

మనం రాసిన పాఠ్య ప్రణాళిక ఆధారంగా తరగతి గదిలో బోధనాభ్యసన కృత్యం ఎలా జరగాలో ఒక ఉదాహరణ ద్వారా చూద్దాం.

## ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం


## 1900 - 1950 భాగం-1

### పీరియడ్ -1

గుడ్‌మార్నింగ్ చిల్డ్రన్. నిన్నటి పాఠంలోని 'మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి' ఉన్న ప్రశ్నలకు జవాబులు వ్రాసారు కదూ!

ఆ పాఠంలో మనం రెండు ప్రపంచ యుద్ధాలకు గల కారణాలు. యుద్ధం జరిగిన తీరు, యుద్ధ పరిణామాలు, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలపై దాని ప్రభావం గురించి తెలుసుకున్నాం కదా!

ఇప్పుడు రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో ప్రపంచంలో ఎలాంటి సంఘటనలు జరిగాయో ఒకసారి చెప్పండి.



ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో ఏమేమి జరిగాయో ఒక్కొక్కకు చెప్పండి.

గుడ్! మీరు బాగా చెప్పారు. గత పాఠంలో రెండు ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచంలో ఏమేమి జరిగాయో మనకు తెలిసింది. వీటిలో ముఖ్యమైన వాటి గురించి ఇపుడు మనం తెలుసుకుందాం. పిల్లలూ మీరిప్పుడు "రష్యాలో సోషలిస్టు విప్లవం" శీర్షిక క్రింద ఉన్న పాఠ్య భాగాన్ని చదవండి. మీకు అర్థం కాని కఠినమైన పదాలను గుర్తించండి.

పిల్లలూ, మీకు అర్థం కాని పదాలు గుర్తించారు కదా అని చెప్పండి. వాటి అర్థం మీలోనే ఎవరికైనా తెలిసి ఉండవచ్చు. తెలియకపోతే ఇప్పుడు తెలుసుకుందాము.

తెలియని పదాలు / భావనలు

పితృభూమి

జాతీయం

సోవియట్లు

సమాఖ్య

వివక్షత

పున: పంపిణీ

ఇప్పుడు మీకు పాఠంలోని తెలియని పదాలకు అర్థాలు తెలిసాయి కదా. ఈ పాఠంలో మీరు ఏం తెలుసుకున్నారో చెప్పండి.

- మహేశ్ నీకు ఏం అర్థమయ్యిందో చెప్పు?
- లావణ్య ఈ పాఠంలో నీవు ఏం తెలుసుకున్నావు అందరికీ వినపడేటట్లు చెప్పు?
- రాము ఈపాఠం ద్వారా నీవు ఏం గ్రహించావో చెప్పు?

ఇప్పుడు మీకు తెలిసింది కదా రష్యాలో సోషలిస్టు విప్లవం గురించి ఇంకా మీలో ఎవరికైనా అర్థం కానట్లయితే నన్ను ప్రశ్నలడగండి. ఇపుడు నేను మిమ్ముల్ని కొన్ని ప్రశ్నలడుగుతాను సమాధానాలు చెప్పండి.

- ప్రపంచ పటంలో రష్యా, ఉక్రెయిన్, బ్రిటన్, ఫ్రాన్స్‌లను గుర్తించండి.
- 1917 నాటికి రష్యాలో ఆహార కొరత ఎందుకు ఏర్పడింది?
- మార్చి విప్లవానికి దారితీసిన పరిస్థితులేవి?
- బోల్షి విక్కులు ప్రజల విశ్వాసాన్ని ఎలా చూరగొనగలిగారు? చెప్పండి.

ఇపుడు మీకు రష్యాలో విప్లవం ఎందుకు వచ్చిందో, దాని పరిణామాలు ఏమిటో అర్థమయ్యింది కదూ!

పేజి నెం 191లోని కాల పట్టిక -1 ని పరిశీలించి మీరు ఏం అర్థం చేసుకున్నారో 10 వాక్యాలలో

వ్రాసుకొని రండి రేపటి పాఠంలో రష్యా గురించి మరికొంత తెలుసుకుందాము.

**పీరియడ్ -2**

ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం పాఠంలో భాగంగా నిన్న మనం రష్యాలో సోషలిస్టు విప్లవం గురించి తెలుసుకున్నాం కదా!

రష్యాలో బోల్షవిక్కులను నాయకత్వం ఎవరు వహించారో మళ్ళీ ఒకసారి చెప్పండి?

అవును మీరు చెప్పింది కరెక్ట్, లెనిన్

రష్యా, యు.ఎస్.ఎస్.ఆర్ గా 1924లో మార్పు చెందిన తరువాత దానికి నాయకత్వం. ఎవరు వహించారు?

లెనిన్ దేశంలో వివక్షత లేని సమాజాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నించింది అని తెలుసున్నాం.

ఇపుడు 192 - 194 పేజీలలోని 'అధికారంలోకి స్టాలిన్' శీర్షిక క్రింద ఉన్న పాఠ్య భాగాన్ని చదివి కఠిన పదాలను గుర్తించండి.

పాఠం చదివారు కదా! మీకు తెలియని కఠిన పదాలు చెప్పండి. నేను వాటిని నల్లబల్లపై వ్రాస్తాను. వాటిలో కొన్ని మీలో ఎవరికైనా తెలిసి ఉండవచ్చు కదా!

- ఆదర్శ గృహవసతి
- పాశ్చాత్య ప్రపంచం
- స్వేచ్ఛా మార్కెట్
- జీవన ప్రమాణాలు
- ఉమ్మడి క్షేత్రాలు
- కమతాలు
- పారిశ్రామీకరణ

చెప్పండి వీటి గురించి మీలో ఎవరికైనా తెలుసా? లక్ష్మి, లత, రాజు వాటి గురించి బాగా చెప్పారు కదా! జీవన ప్రమాణం అనగా మంచి ఆహారం, నీరు, విద్య, ఆరోగ్యం శుభ్రమైన పరిసరాలు మొదలగు వాటిని కలిగి ఉండటాన్ని మంచి జీవన ప్రమాణంగా చెప్పవచ్చు.

ఇప్పుడు ఈ పాఠం ద్వారా మీరు గ్రహించిన విషయం చెప్పండి.

రాజు నీవు చెప్పగలవా?

రాజు బాగా చెప్పాడు కదూ!

లక్ష్మీ నీవు చెప్పు ?.........

ఇపుడు ఉమ్మడి వ్యవసాయ క్షేత్రాల వలన లాభమా? నష్టమా? చర్చిద్దాం. లాభము అనే వారు ఒక వైపు, నష్టము అనే వారు మరో వైపు కూర్చొండి మీ మీ వాదనను చెప్పండి.

ఈ డిబేట్ ద్వారా ఉమ్మడి వ్యవసాయం వలన లాభాలతో పాటు కొన్ని నష్టాలు కూడా ఉన్నాయని తెలుసుకున్నారు కదా! ఇప్పుడు ఆ కాలంలో రష్యా వేగవంతమైన పారిశ్రామికీకరణ వలన ఏర్పడిన పని పరిస్థితులను ఇప్పటి పారిశ్రామికీకరణ వలన ఏర్పడిన పని పరిస్థితులను పోల్చండి.

ప్రస్తుతం పారిశ్రామికీకరణ వలన మన దేశంలో ఎలాంటి పని పరిస్థితులు ఉన్నాయో? వాటిని మెరుగు పరచటానికి ఎలాంటి చర్యలు తీసుకోవచ్చో 10-12 వాక్యాలలో అందరు వ్రాయండి. ఒక్కొక్కరూ లేచి మీరు వ్రాసిన దానిని చదవండి.

**పీరియడ్**

**గుడ్ మార్నింగ్ చిల్డ్రన్**

ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం భాగం-2 పాఠంలో నిన్నటి వరకు మనం ఏ ఏ విషయాలు తెలుసుకున్నాము?

– రష్యాలో మార్చి విప్లవం, నవంబర్ (అక్టోబర్) విప్లవం గురించి, లెనిన్ యొక్క బోల్షివిక్ విప్లవం, యు.ఎస్.ఎస్.ఆర్ ఆవిర్భావం, స్టాలిన్ అధికారంలోకి రావడం, స్టాలిన్ సంస్కరణలు. తెలుసుకున్నాం కదా! ఈ రోజు మనం పాఠం మధ్యలో యిచ్చిన బాక్స్ విషయాల గురించి చదువుకుందాము.

పిల్లలూ పుస్తకంలో 192, 193, 194 పేజీలలోని బాక్స్‌లలో ఉన్న విషయాన్ని చదవండి.

ఫిబ్రవరి విప్లవంలో మహిళల గురించి చదివారు కదా!

పని ఆపేసి సమ్మెకు పిలుపు నివ్వడం సమంజమేనా? మీ అభిప్రాయం చెప్పండి.

.....................

.....................

.....................

.....................

గుడ్ మీరు బాగా చెప్పారు. ఇప్పుడు అక్టోబరు విప్లవం, రష్యా గ్రామీణ ప్రాంతం రెండు దృక్కోణాలు చదివారు కదా! మీలో కొంత మంది మీరు ఒక ఎస్టేట్ యజమాని అయితే మీరు దృష్ట్యా విప్లవం పట్ల ఎలా స్పందిస్తారో వ్రాయండి. మిగిలిన వారు మీరే గనక ఒక చిన్న రైతు అయితే విప్లవం నుండి మీరేం ఆశిస్తున్నారో వ్రాయండి.

పిల్లలూ! మీరు వ్రాసిన దానిని లేచి ఒక్కొక్కరు చదవండి మీరందరూ బాగా వ్రాసారు, చెప్పారు ఇప్పుడు. రష్యాను సందర్శించిన మన భారతీయుల అనుభవాలను చదవండి. వీరే గాక రష్యా విప్లవం కాలంలో రష్యాను సందర్శించిన మరి కొంత మంది పేర్లను, వారి అనుభూతులను తెలుసుకొని ఒక నివేదికను తయారు చేయండి.

**పీరియడ్ 4**

**పిల్లలూ గుడ్ మార్నింగ్**

గత పాఠం ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచం మొదటి భాగంలో మనం తీవ్ర ఆర్థిక మాంద్యం అను విషయాన్ని క్లుప్తంగా చదివాము కదా.

తీవ్ర ఆర్థిక మాంద్యం కాలంలో ప్రజలు ఏ విధమైన ఇబ్బందులు పడినారో కొంత వరకు తెలుసుకున్నారు కదా! ఈ రోజు దీని గురించి విపులంగా చదువుకుందాము.

పిల్లలూ! 195వ పేజీలోని తీవ్ర మాంద్యం శీర్షిక క్రింద ఉన్న పాఠ్యభాగాన్ని చదివి కఠిన పదాలను గుర్తించండి.

పాఠం చదివారు కదా! మీకు అర్థం కాని పదాలు చెప్పండి.

చక్రీయ పరిణామాలు

స్టాక్ మార్కెట్

నిరుద్యోగ భృతి

పునరావాసం మొదలగునవి మీలో ఎవరికైనా వీటి గురించి తెలిస్తే చెప్పండి. మీకు తెలియకపోతే నేనే వివరిస్తాను. (టీచర్ కఠిన పదాలకు అర్థాలు వివరించాలి)

మీరందరూ పాఠం చదివారు కదా మీరు ఇప్పుడు 3 గ్రూపులుగా మారండి.

మొదటి గ్రూపు వారు తీవ్రమాంద్యానికి గల కారణాలు ఫలితాలు చర్చించి ముఖ్యాంశాలను వ్రాయండి.

రెండవ గ్రూపువారు తీవ్రమాంద్యం పై భిన్న వాదనలను వ్రాయండి.

3వ గ్రూపు వారు ఆర్థిక మాంద్య పరిస్థితులలో అమెరికా అనుసరించిన విధానాలను గురించి వ్రాయండి.

ఇప్పుడు ప్రతి గ్రూపు నుండి ఒకరు వచ్చి ప్రజెంట్ చేయండి. అందరూ జాగ్రత్తగా విన్నారు కదా. ఇంకా మీకు అర్థం కానివి ఉంటే అడగండి.

(టీచర్ పిల్లలు అడిగిన వాటికి వివరణ ఇస్తారు) ఇప్పుడు నేను కొన్ని ప్రశ్నలడుగుతాను.

- ప్రపంచ పటంలో జర్మనీ, అమెరికా బ్రిటన్‌లను గుర్తించండి.
- మాంద్యాన్ని ఎదుర్కోవటానికి బ్రిటన్ ఏఏ చర్యలు చేపట్టిందో వివరించండి.

- పిల్లలూ ఈ మధ్య కాలంలో, గ్రీసు, చైనా దేశాలు కూడా ఆర్థికమాంద్యంలోకి వెళ్ళాయి అని మనం దిన పత్రికలో చదివాము కదా! దానికి గల కారణాలు, నివారణ చర్యల గురించి సమాచారాన్ని సేకరించి నివేదిక తయారు చేయండి.

(197వ పేజీలోని 1వ బాక్సులోని ప్రశ్నలకు సమాధానాలు ఇంటి దగ్గర వ్రాసుకొని రండి).

పై విధంగా వివిధ బోధనా వ్యూహాల ద్వారా పాఠం వివిధ పీరియడ్‌గా విభజించి బోధన సాగించాలి. తదుపరి మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి, కూడా బోధనలో భాగంగానే ఉండాలి. వాటిపై ఒక పీరియడ్‌ను పరిశీలించండి.

**పీరియడ్ 8**

**'మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి'**


పిల్లలూ నిన్నటి వరకు మనం పాఠం చదువుకున్నాం కదా! రెండు ప్రపంచ యుద్ధాల మధ్య ప్రపంచంలో ఎలాంటి సంఘటనలు జరిగాయో, చూసాము కదా.!

ఇప్పుడు మీరు 204వ పేజీలోని 'మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి' లోని మొదటి ప్రశ్న చదవండి.


- రష్యన్ విప్లవం ఆ సమాజంలో ఎన్నో మార్పులు తెచ్చింది. అవి ఏమిటి? వాళ్లు ఎదుర్కొన్న సవాళ్ళు ఏమిటి?

ఈ ప్రశ్న ఏ విద్యా ప్రమాణం క్రింద వస్తుందో తెలుసా? విషయాగాహన క్రిందకు వస్తుంది. రష్యన్ విప్లవం గురించి పూర్తి అవగాహన మీకు కలిగితేనే దీనికి మీరు జవాబు వ్రాయు గలుగుతారు. ఇప్పుడు దీనిని మనం చర్చిద్దాం.

రష్యా విప్లవం తెచ్చి మార్పులు



మరి రష్యన్ విప్లవం తెచ్చిన మార్పుల వల్ల వారు ఎదుర్కొన్న సవాళ్లను చూద్దాం.





పిల్లలూ! సమాధానం చర్చించాం కదా! మీరు ఇప్పుడు సొంతంగా మీ నోట్ పుస్తకంలో సమాధానం రాయండి.

**2వ ప్రశ్న**

తీవ్ర మాంద్యానికి కారణాల గురించి భిన్నవాదనలను పోల్చండి. వాటిల్లో దేనితో మీరు ఏకీభవిస్తారు? కారణాలు పేర్కొనండి.

మనం తీవ్ర మాంద్యం గురించి తెలుసుకున్నాం కదా! దానిపై భిన్న వాదనలు కూడా ఉన్నాయి. వాటి గురించి మరొక్కసారి మనం చర్చిద్దాం




ఇప్పుడు మీరు తీవ్ర ఆర్థిక మాంద్యానికి గల కారణాలు చూసారు. దాని గురించి మార్క్సిస్టు ఆర్థిక వేత్తలు ఏమన్నారో, జె.యమ్ కీన్స్ లాంటి ఆర్థిక వేత్తలు ఏమన్నారో ఒకసారి పున:శ్చరణ చేసుకొని మీరు దేనితో ఏకీభవిస్తారో, దానికి గల కారణాలు కూడా వ్రాయండి.

**3వ ప్రశ్న**

నాజీ జర్మనీల చేతిలో యూదులు ఏ విధమైన వేధింపులకు గురయ్యారు? ప్రతిదేశంలోనూ కొంత మంది తమ ప్రత్యేక గుర్తింపు కారణంగా వేరుగా చూడబడుతున్నారా?

ఈ పాఠంలో మనం యూదులు ఏ విధంగా ఊచకోతకు గురయ్యారో చూసాము కదా దాని గురించి ఒకసారి చర్చిద్దామా!




పిల్లలూ! బాగా సమాధానాలు చెప్పారు. అలాగే కొంత మంది తమ ప్రత్యేక గుర్తింపు కారణంగా కొన్ని దేశాలలో వేరుగా చూడబడుతున్నారా? ఒకవేళ ఆ విధంగా జరుగుతుంటే వారి గురించి తెలుసుకొని మీ ప్రతిస్పందనను రాయండి.

పై విధంగా మీ అభ్యసనాన్ని మెరుగుపరుచుకోండి లోని అన్ని ప్రశ్నలను తరగతి గదిలో మైండ్ మ్యాపు ద్వారా చర్చించి. విద్యార్థులతో స్వంతంగా సమాధానాలు వ్రాయించాలి. ప్రాజెక్టులు, సమాచార సేకరణ వంటి వాటికి ఏ విధంగా నిర్వహించాలో, సేకరించాలో తగిన సూచనలు, సలహాలు విద్యార్థులకు చెప్పాలి.

# 5 మూల్యాంకనం

- మూల్యాంకనంలో ఏ ఏ సంస్కరణలు తీసుకోచ్చారు ?
- నిరంతర సమగ్ర మూల్యాంకనం ఎందుకు ?
- అభ్యసనం మెరుగు పరచడానికి మూల్యాంకనం అంటే ఏమిటి ?
- నిర్మాణాత్మక మూల్యాంకనం అంటే ఏమిటి?
- నిర్మాణాత్మక మూల్యాంకనం యొక్క అవసరం ఏమిటి?
- సంగ్రహణాత్మక మూల్యాంకనం ఎందుకు ?
- ప్రశ్నల యొక్క స్వభావం ఎలా ఉండాలి?

మూల్యాంకనం అనగానే పిల్లలకు పరీక్షలు నిర్వహించడం అనే భావన మనలో ఉంది. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సమాజం మొత్తం కూడ మూల్యాంకనాన్ని పరీక్షల కోణంలో మాత్రమే చూడడానికి అలవాటు పడ్డారు. పాఠ్య పుస్తకంలో ఇచ్చిన సమాచారాన్ని నిరంతరం బట్టీ పట్టించి పరీక్షలలో రాయడమే బోధన లక్ష్యంగా మారిపోయింది. మూల్యాంకనం పేరిట నిర్వహించే పరీక్షలు పిల్లలో పాఠశాల పట్ల, నేర్చుకోవడం పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించడానికి బదులుగా భయందోళనలకు గురిచేస్తున్నాయి.

మూల్యాంకనమంటే కేవలం పరీక్షలు పెట్టడం కాదు. మూల్యాంకనం పేరుతో అనేక రకాల పరీక్షలు నిర్వహించడంవల్ల పిల్లలు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు. బట్టి పట్టడానికి అవకాశం కల్పించే పరీక్ష పద్ధతులు పిల్లల ఉద్వేగ, సాంఘిక వికాసాలను మదింపు చేయడానికి ఉపయోగపడవు. కాబట్టి పిల్లల ప్రగతిని నిరంతరం సమగ్రంగా మూల్యాంకనం చేయవలసిన అవసరముంది. పిల్లలు తాము పరిశీలింపబడుతున్నామని, వారికి తెలియకుండా మూల్యాంకనం చేయడం వల్ల వచ్చే ఫలితాలు, వారికి పునరభ్యాసం కలిగించడానికి ఎంతగానోతోడ్పడతాయి. భయరహిత వాతావరణంలో స్వేచ్ఛగా మూల్యాంకనం చేయడం వల్ల ఎప్పటికప్పుడు లోపాలు గుర్తించి సవరణాత్మక కృత్యాలు నిర్వహించడానికి వీలు కలుగుతుంది.

**అభ్యసనం మెరుగుపరచడానికి మూల్యాంకనం (Assessement for learning)**

తరగతిగదిలో బోధనాభ్యసన ప్రక్రియలు పిల్లలు పాల్గొని నేర్చుకుంటున్నప్పుడు వారిని పరిశీలిస్తూ విద్యార్థి నేర్చుకుంటున్నాడా? లేదా? ఏ ఏ అంశాలలో ఇబ్బందిపడుతున్నాడు? ఏ ఏ అంశాలలో మరింత సహాయం అవసరం? ఎలాంటి సహకారం అందిస్తే నేర్చుకోగల్గుతాడు ? అనే విషయాలను దృష్టిలో ఉంచుకొని పరిశీలించడం, బోధనాభ్యసన ప్రక్రియలో మార్పులు చేసుకొనేందుకు చర్యలు చేపట్టడమే మూల్యాంకనం.

ఉదాహరణకు పాఠం మధ్యలో లేదా పాఠం చివర ఉన్న ప్రశ్నలకు సమాధానాలు మొత్తం తరగతిలో చర్చించడంవలన పిల్లలు ఎలా పాల్గొంటున్నారు? ఎలా సమాధానాలు చెబుతున్నారో పరిశీలించడం చెయ్యాలి. ఈ పరిశీలనల ఆధారంగా పిల్లలకు తగిన సలహాలు, సూచనలు అందించాలి. ప్రశ్నలకు సొంతంగా సమాధానాలు రాసేటట్లు తోడ్పడం అనేది అభ్యసనాన్ని మెరుగుపరచుకోవడం కోసం చేసే మూల్యాంకనం అవుతుంది.

**నిరంతర సమగ్ర మూల్యాంకనం అమలు-మూల్యాంకన రకాలు**

నిరంతర సమగ్ర మూల్యాంకనాన్ని రెండు విధాలుగా నిర్వహిస్తారు. వాటిలో మొదటిది నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Evaluation). రెండవది సంగ్రహణాత్మక మూల్యాంకనం (Summetive Evaluation). ఒక విద్య సంవత్సరంలో నిర్మాణాత్మక మూల్యాంకనంను 4 సార్లు, సంగ్రహణాత్మక మూల్యాంకనంను 2 సార్లు నిర్వహిస్తారు.

**1. నిర్మాణాత్మక మూల్యాంకనం**

పిల్లలు ఎలా నేర్చుకొంటున్నారు? ఏమి నేర్చుకొంటున్నారు? ఎక్కడ వెనుకబడుతున్నారు? దీన్ని ఎలా సరిదిద్దాలి? అనే అంశాలను ఎప్పటికప్పుడు అంచనావేస్తూ, అవసరమైన చర్యలను చేపట్టి ప్రగతిని సాధించడానికి తోడ్పడేదే నిర్మాణాత్మక మూల్యాంకనం. ఇది నిరంతరం జరుగుతూనే ఉంటుంది. బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ సమయంలో, తదనంతరం పిల్లలూ తోటివారితో కల్సి పనిచేస్తున్నపుడు, కృత్యాలు/ప్రాజెక్టులు వంటి పాఠ్య, పాఠ్యేతర కార్యకలాపాలలో పాల్గొంటున్నపుడు నిర్మాణాత్మక మూల్యాంకనం చోటుచేసుకుంటుంది. ప్రధానంగా ఇది నేర్చుకోవడానికే తోడ్పడేది (Evaluation for learning). అనగా పరీక్షించడానికి లేదా అంచనా వేయడానికి పరిమితం కాకుండా, తదుపరి అభివృద్ధికి లేదా ప్రగతికి తోడ్పడుతుంది.

**F.A. సాధనాలు / అంశాలు**

నిర్మాణాత్మక మూల్యాంకనం అనేది కేవలం పరీక్షలకే పరిమితం కాదు. ఇతర ప్రత్యామ్నాయ సాధనలపై ఆధారపడుతుంది. నిర్మాణాత్మక మూల్యాంకనం స్వభావరీత్యా నిరంతరం జరుగుతూనే ఉంటుంది. కాబట్టి కింది సాధనాలను నిర్మాణాత్మక మూల్యాంకనం 6 నుండి 10 తరగతుల వరకు వీటినే నిర్వహించాలి.

| వ.సం. | అంశం/సాధనాలు | మార్కులు |
|---|---|---|
| 1 | సమకాలీన/సామాజిక అంశాలపై ప్రతిస్పందించడం | 5 |
| 2. | విద్యార్థుల రాత అంశాలు | 5 |
| 3. | ప్రాజెక్ట్ పని | 5 |
| 4. | లఘుపరీక్ష (స్లిప్ టెస్ట్) | 5 |
| | మొత్తం | 20మా |

**నోట్ :** పై అంశాలను క్రమ సంఖ్య 1,2 మరియు 3లను 10 మార్కులకు 4వ దానిని 20 మార్కులకు నిర్వహించి వాటిని 5 మార్కులకు తగ్గించి, రికార్డు చెయ్యాలి.

**ఫార్మెటివ్ పరీక్ష - అంశాలు :**

**1. సమకాలీన/సామాజిక అంశాలపై ప్రతిస్పందించుట :** సమకాలిన అంశం అనగా సామాజిక పరమైన సమస్యలు కావచ్చు. సమకాలిన సమస్యలు కావచ్చు. అలాగే జరిగిన అంశం డిబెట్ అంశం కావటం. అనగా ప్రతినిత్యం మీడియాలో, వార్తాపత్రికలలో వచ్చిన అంశాలు లేక సామాజిక సమస్యలు అనగా స్త్రీల పట్ల హింస, అవినీతి, రైతు ఆత్మహత్యలు, రిజర్వేషన్లు ప్రజలలో నేరప్రవృత్తి, మధ్యపానం మొదలగు సామాజిక అంశాలను పిల్లలతో చెప్పించి నల్లబల్ల మీద రాసి పిల్లలను ఎంపిక చేసుకోమనాలి.

| | | |
|---|---|---|
| 1) | సమకాలీన అంశముపై ప్రతిస్పందన, నివేదిక తయారీ | - 5 మా |
| 2) | సమకాలీన ప్రదర్శన/అంశం మీద మాట్లాడించుట | - 5 మా |

**ఎలా నిర్వహించాలి?**

- సమకాలీన, సామాజిక అంశాలను తరగతి గదిలో పిల్లలచే గుర్తింప చేయాలి.
- గుర్తించిన అంశాలను పిల్లలకు ఉపాధ్యాయుడే లేదా విద్యార్థుల ఇష్టానుసారముగా ఎంపిక చేసి, కేటాయించాలి.
- చర్చను నిర్వహించడం ద్వారా, మైండ్ మ్యాపింగ్ ద్వారా, డిబేట్స్ ద్వారా, అంశాల ఎంపిక జరగాలి.

**విద్యార్థులు ఏమి చేయాలి?**

- అంశాన్ని ఎంపిక చేసుకొనుట.
- నివేదిక తయారు చేయుట.
- నివేదిక ఆధారంగా మాట్లాడుట-చర్చ

**ఎంపిక చేసుకునే అంశం ఎలా ఉండాలి?**

- సామాజిక సమస్యలలో, వార్తాపత్రికలో వచ్చినవి.
- అందులో గ్రామ సమస్యలు, జిల్లా సమస్యలు, రాష్ట్ర/దేశ సమస్యలు

ఆది జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల. ఆపాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు సమయపట్టిక అనుసరించి తరగతికి వెళ్ళాడు. ఆరోజు నిర్మాణాత్మక మూల్యాంకనంలో మొదటి అంశమైన సమకాలిన అంశాలపై ప్రతిస్పందన మీద విద్యార్థులతో రాయించాలనుకున్నాడు. మొదటి విద్యార్థులను పాఠ్యాంశాలకు అనుగుణంగా ఉన్న సమస్యలను,

ఆ నెలలో జరిగిన సమకాలీన అంశాల గురించి ఆలోచించి నోటు పుస్తకంలో రాయమన్నాడు. తర్వాత మొత్తం తరగతిలో పిల్లలు గుర్తించిన సమస్యలు ఒక్కొక్కరు చెబుతుండగా ఉపాధ్యాయుడు వాటిని నల్ల బల్లపై రాసాడు. ఉదాహరణకు వలసలు, భూగర్భజలాలు తగ్గిపోవడం, అడవులు నరకడం, అవినీతి, ఇలా పిల్లలు చెప్పిన వాటిని నల్లబల్లపై రాసాడు. రాసిన వాటిని విద్యార్థులను ఇష్టమైన దానిని ఎన్నుకోమని చెప్పాడు. విద్యార్థులు వారివారి అనుభవాల ఆధారంగా చూసిన వాటి ఆధారంగా చదివిన వాటి ఆధారంగా ఎన్నుకున్నారు. ఇలా జయ అనే విద్యార్థి 'వలసలు' అనే సామాజిక సమస్యను ఎన్నుకుంది. జయ తను తీసుకొన్న సమస్య గురించి ఆలోచించింది. అదేవిధంగా వలస వెళ్ళి వచ్చిన కుటుంబాల వారిని కలుసుకొని వివరాలు సేకరించింది. అదేవిధంగా 10వ తరగతిలోని ప్రజలు – వలసలు పాఠం బాగా చదివింది. వలస వెళ్ళిన వారి పిల్లలతో కూడా మాట్లాడింది. ఇలా చేయడానికి జయకు కొంత సమయం పట్టింది. అప్పుడు జయ సమస్య గురించి రాసింది. మరి వలసల గురించి జయ ఏమి రాసిందో చూద్దామా !

## వలసలు

వలసలు వెళ్ళడం అంటే ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వెళ్ళడం. సాధారణంగా గ్రామీణ ప్రాంతంలో నివసించే ప్రజలు పట్టణాలకు వలస వెళ్ళుతుంటారు. అలాగే గ్రామం నుండి మరొక గ్రామానికి వెళు ృతుంటారు. పిల్లల చదువుల కోసం గ్రామాల నుండి పట్టణాలకు వెళ్ళుతుంటారు. అలాగే ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి, ఒక దేశం నుండి మరొక దేశానికి కూడ వలస వెళ్ళుతుంటారు.

**వలసలు ఎందుకు వెళతారు ?**

- గ్రామీణ ప్రాంతాలలో వర్షాలు పడకపోతే ఉపాధి కొరకు వలస వెళతారు.
- వర్షాలు ఎక్కువగా కురిసి పంట నష్టం జరగడం వల్ల వలసవెళతారు.
- గ్రామీణ ప్రాంతాలలో ఊరిలో ఒక పంటకాలం పూర్తయిన తర్వాత నీటి పారుదల సౌకర్యం ఉండే గ్రామాలకు వలస వెళతారు.
- గ్రామాలలో తాము చేసుకునే వృత్తులకు అదరణ కరువు కావడం వల్ల వలస వెళతారు.
- గ్రామాలలో పిల్లల చదువుల కొరకు వలస వెళతారు.
- పిల్లలు బాగా చదివి ఉద్యోగాలు దొరకడం వల్ల కుటుంబాలు పట్టణాలకు వలస వెళ్ళుచున్నారు.
- చిన్న, సన్నకారు రైతులు పంటలు పండకపోవడం వల్ల, అప్పులపాలై, ఆత్మాభిమానంతో ఉన్న ఊర్ల పనిచేయ్యలేక పట్టణాలకు వలసలు వెళ్ళుతున్నారు.
- పిల్లల చదువులకోసం పట్టణాలకు వలస వెళ్ళుచున్నారు.
- చదువులున్నవారు విదేశాలలో అవకాశమొస్తే భారతదేశం నుండి వెళ్ళుచున్నారు.
- ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి వెళ్ళుచున్నారు. ఉదా: మహబూబ్‌నగర్ నుండి పూనా, ముంబాయి నగరాలకు నిర్మాణరంగంలో పని దొరకడం వల్ల వెళ్ళుచున్నారు.

**వలస వెళ్ళడం వల్ల ఎదుర్కొనే ఇబ్బందులు / సమస్యలు :**

- గ్రామాల నుండి పట్టణాలకు వలస వెళ్ళినవారు మురికి కాల్వల దగ్గర గుడిసెలు వేసుకుంటున్నారు. దీనివల్ల దోమలుకుట్టడం, చెడువాసన వల్ల అనేక రోగాలకు గురవుతున్నారు.
- వలస వెళ్ళిన ప్రాంతంలో త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నారు.
- గ్రామాల నుండి వలస వెళ్ళినవారు, గ్రామంలో వృద్ధులను పిల్లలను వదిలి వెళ్ళడంవల్ల సరియైన ఆహారం తినక పౌష్టికాహారలోపంతో బాధపడుతున్నారు.
- వలస వెళ్ళిన వారు ఒక గుంపు మేస్త్రీ కింద ఉండి, అతడు చెప్పినట్లు వినవలెను. లేకుంటే కూలి ఇవ్వకపోవడం, దౌర్జన్యం చేయడం వంటివి జరుగుతున్నాయి.
- ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి వెళ్ళినపుడు బాష రాకపోవడం, ఆహారపు అలవాట్లు వేరుగా ఉండడం వల్ల ఇబ్బందులు పడుతున్నారు.
- నైపుణ్యంలేని కార్మికులు అరబ్ దేశాలకు వెళ్ళుచున్నారు. చిన్న చిన్న తప్పులకే పెద్ద శిక్షలు వేస్తున్నారు.
- చదువుకున్నవారు కూడ తమ తల్లిదండ్రులను తమ దేశంలోనే వదిలి వెళ్ళడంవల్ల వీరిని చూసుకునే వారు కరువయ్యారు.

ఉదా: – భారతదేశంలో చనిపోయిన వాళ్ళ కర్మఖండాలు online లో చూసిన వారు దిన పత్రికలలో చదువుతూనే ఉన్నారు.

**వలసల నివారణలకు తీసుకోవాల్సిన చర్యలు :-**

- ప్రభుత్వాలు గ్రామంలో కరువు సంభవించినపుడు ఉపాధి కల్పించాలి.
- గ్రామంలోనే ఉపాధి కల్పించడం వల్ల గ్రామాభివృద్ధి జరగడమే కాకుండా ఉపాధి కూడ లభిస్తుంది.
- గుంపు మేస్త్రీల నుండి వలస కులీలను రక్షించడానికి పటిష్టమైన చట్టాలు చేయాలి.
- మేథో వలసలను నివారించాలి. భారతదేశ ప్రజల డబ్బుతో చదివి, విదేశాలలో సేవలు చేయడం నివారించాలి.
- గ్రామాల నుండి వలస వచ్చిన వారికి పట్టణాలలో కొంత స్థలం కేటాయించాలి.
- రైతులకు బ్యాంకులనుండి రుణాలు ఇచ్చి గ్రామాలలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలి.

**2. పిల్లలు రాసిన అంశాలు :**

ప్రాథమికంగా పిల్లల తప్పుల్లేకుండా రాయడం, అందంగా రాయడంతో మొదలైన ఈసామర్థ్యం, క్రమేణా సొంతంగా రాయడం, క్రమపద్ధతిలో రాయడం, విశ్లేషణాత్మకంగా రాయడం, నివేదికలు రాయడం, అభిప్రాయాలు రాయడం, విమర్శనాత్మకంగా రాయడం, సృజనాత్మకంగా రాయడం వంటి సామర్థ్యాల స్థాయికి చేరుతుంది.

'రాయడం' అనే సామర్థ్యం రాస్తు ఉంటేనే వృద్ధి చెందుతుంది. ఇందుకోసం కేవలం పరీక్షలపుడు రాసే జవాబు పత్రాలపైననే ఆధారపడడం వల్ల పిల్లలు రాసే సామర్థ్యాన్ని పూర్తిగా అంచనా వేయలేం. ఇది నిరంతరం జరగాలి. ఇందుకోసం పిల్లలు ప్రతిరోజూ ఏదో ఒకదాని గురించి ఎంతో కొంత రాయాల్సి ఉంటుంది. ఈ సామర్థ్యాన్ని పెంపొందించడానికి పాఠ్యపుస్తకంలో 'మీ అభ్యసనాన్ని మెరుగుపర్చుకోండి' పేరుతో అభ్యాసాలున్నాయి. పిల్లలు వీటికి ఆలోచించి సొంతంగా జవాబులను తమ నోటుబుక్‌లో రాయాలి. పిల్లలు నోట్‌బుక్‌లో జవాబులు రాసిన విధానాన్ని పరిశీలించి మార్కులు కేటాయించాలి. గైడ్లలో చూసి రాసినా, ఇతర నోట్‌బుక్‌ల నుండి కాపీచేసినా మార్కులు కేటాయించకూడదు. ఆలోచించి సొంతంగా చేస్తే మార్కులు ఇవ్వాలి. ఉపాధ్యాయుడు కూడా ప్రశ్నలకు జవాబులను నల్లబల్లపై రాసి పిల్లలను రాసుకోమని చెప్పకూడదు. అలా చేయటంవల్ల పిల్లల్లో సొంతంగా రాసే సామర్థ్యం వృద్ధి చెందదు. పిల్లలు రాసిన అంశాలు క్రింది రూపాలలో ఉంటాయి.

* నోటు పుస్తకాలు విషయాలవారీగా పూర్తిచేసి ఉండటం.
* సమాచార పట్టికలు పూర్తిచేయడం.
* పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలను పూర్తిచేయడం.
* పటాలలో గుర్తించడం, గీయడం, పటాలను చదవడం.
* గోడపత్రికలలో సాంఘిక శాస్త్ర అంశాలు ఉండడం.

**3. ప్రాజెక్టు పనులు :**

అభ్యసనం పాఠ్యపుస్తకాల పరిధిని దాటాలి. అదనపు పఠనాసామాగ్రిని పిల్లలు చదవాలి. పఠనాసక్తి పెరిగి స్వతంత్ర పాఠకులుగా ఎదగాలి. ఇందుకోసం అనేక కృత్యాలు, సామర్థ్యాల సమూహమైన ప్రజెక్టు పనులు నిర్వహించాలి. ప్రాజెక్టు పనుల కోసం విద్యార్థి రకరకాల వ్యక్తులను కలిసి, వారితో మాట్లాడి సమాచారాన్ని సేకరించాలి.

- సేకరించిన సమాచారాన్ని నమోదు చేసి, విశ్లేషించాలి. విశ్లేషణలను నివేదిక రూపంలో రాసి, తరగతిలో ప్రదర్శించాలి. నివేదికపై చర్చించాలి.

**ప్రాజెక్టు పనుల ప్రాధాన్యత :**

నిర్మాణాత్మక మూల్యాంకనంలో భాగంగా విద్యార్థిలోని సమగ్ర అంతర్గత శక్తుల్ని వెలికితీయడం, వాటిని పెంపొందించడం, వినియోగించడం మొదలైన ప్రక్రియల వలననే ప్రాజెక్టు పనులు ప్రాధాన్యతను సంతరించుకుంటాయి.

విద్యార్థి మానసిక వికాసంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని, స్నేహభావాన్ని, ఇతరులను గౌరవించడాన్ని, సాంఘికపరమైన సర్దుబాటు మొదలైన జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవటానికి ప్రాజెక్టు పనులు దోహదపడుతాయి.

- ప్రాజెక్టు పనులు ఎలా నిర్వహించాలి?

- ఏ పాఠానికి చెందిన ప్రాజెక్టును ఆ పాఠ్యాంశం చివర పూర్తి చేయించాలి.
- ప్రాజెక్టును ఎలా పూర్తిచేయాలో విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాలి.
- పూర్తి చేసిన ప్రాజెక్టులను పిల్లలచే మాట్లాడించాలి. రిపోర్టును చదివించాలి.
- ప్రాజెక్టు పూర్తి చేయించడంలో ఉపాధ్యాయుడు తగు సలహాలు, సూచనలతోపాటు గ్రంథాలయ పుస్తకాలు, ఇతర సామాగ్రి అందుబాటులోకి వచ్చేలా సహకరించాలి.
- గ్రూపులలో తయారు చేసిన ప్రాజెక్టులలో విద్యార్థులు ప్రతిఒక్కరు స్వతంగా నివేదికను రాయాలి.
- ప్రాజెక్టు నివేదికలలో ఒకరి నివేదికను మరియొకరు కాపి కొట్టకుండా చూడాలి.

**- మార్కుల కేటాయింపు :**

| | | |
|---|---|---|
| 1. ప్రాజెక్టు నివేదిక తయారీ | - 7 మా | 70% |
| 2. నివేదిక/ప్రాజెక్టుపై మాట్లాడుట | - 3 మా | 30% |

(అంటే నివేదికను చదవడం కాదు, ప్రాజెక్టుపై స్వంతంగా మాట్లాడాలి.)

పాఠ్యాంశాలన్నిటిపైనా ప్రాజెక్టులు నిర్వహించాలి. కాని ప్రతి విద్యార్థి అన్ని ప్రాజెక్టులు మాత్రమే చేయాలని కాదు. ప్రతి నిర్మాణాత్మక మూల్యాంకనమునకు ఒకటి చొప్పున చేయాలి. పాఠ్యాంశాల చివరన ఇచ్చిన ప్రాజెక్టులతో పాటు అవసరమైన సందర్భాలలో విద్యార్థుల ఆసక్తి, పాఠ్యాంశాల మేరకు ఉపాధ్యాయులు స్వయంగా ప్రాజెక్టులను గుర్తించి, విద్యార్థులతో నిర్వహింపచేయాలి.

**3. ప్రాజెక్టు పనులు :**

**మంచి ప్రాజెక్టుకు ఉండవలసిన లక్షణాలు :**

- సమస్యా పరిష్కారానికి దోహదపడాలి.
- ప్రయోజనం కల్గించేదిగా ఉండాలి.
- స్వేచ్ఛాయుతంగా, సమన్వయంతో చేయగలిగేదిగా ఉండాలి.
- అభ్యసన అనుభవాలు పెంపొందించేదిగా ఉండాలి.
- నిజజీవిత అనుభవాల ఆధారంగా, అన్వయించదగినదిగా ఉండాలి.
- అభిరుచులు, ఆసక్తిని పెంచి, క్రియాశీలకంగా పాల్గొనేదిగా ఉండాలి.
- సవాళ్ళను అధిగమించడానికి, శిక్షణ ఇచ్చేదిగా ఉండాలి.
- విస్తృత అధ్యయనానికి దోహదపడేలా ఉండాలి.

**ప్రాజెక్టు - రకాలు (స్వభావం) :**

1. వ్యక్తిగత : తరగతిలోని ప్రతి విద్యార్థి ఒక్కొక్క సమస్యను గుర్తించి నిర్వహించి, నివేదికలు తయారు చేయడం జరుగుతుంది.

2. గ్రూపు : తరగతిలోని విద్యార్థులను 5 లేక 6 మంది పిల్లలను గ్రూపుగా చేసి ప్రతి గ్రూపునకు ఒక్కో సమస్యను విద్యార్థుల అభిరుచి మేరకు ఉపాధ్యాయుడు కేటాయించాలి. ప్రాజెక్టు నిర్వహణలో గ్రూపు సభ్యులు పాల్గొన్నప్పటికినీ, నివేదికలు మాత్రం వ్యక్తిగతంగా తయారుచేసి ప్రదర్శించడం జరుగుతుంది.

**ప్రాజెక్టు నిర్వహణ - సమాచార సేకరణ :**

ప్రాజెక్టు నిర్వహణలో సమస్యను గుర్తించి, ఎంపిక చేసుకున్న తర్వాత, సమస్యకు సంబంధించిన సమాచారాన్ని రెండు విధాలుగా సేకరించడం జరుగుతుంది.

**1. ప్రాథమిక సమాచారం :** దీనిని పరిశోధకుడు వ్యక్తిగతంగా స్వయంగా సేకరించడం జరుగుతుంది. ఈ సమాచారం గతంలో ఎన్నడూ సేకరించి ప్రచురించబడనిదై ఉండాలి.

**2. సెకండరీ సమాచారం (ద్వితీయ) :** గతంలో ఎవరో ఒకరు సేకరించిన సమాచారాన్ని వివిధ మాధ్యమాల ద్వారా సంగ్రహించడం పత్రికలు, పుస్తకాలు (గ్రంథాలు) ప్రచురించబడడం, ఇంటర్వ్యూలు టివి, సిడి నుండి గ్రహించే సమాచారం.

**సమాచార సేకరణ - అనుసరించే విధానం :**

ప్రాజెక్టు పనులు నిర్వహణలో సమస్యను గుర్తించిన తరువాత సంబంధిత సమాచారాన్ని వివిధ సాధనాలు ద్వారా సేకరించడం జరుగుతుంది. ప్రశ్నావళి, అభిప్రాయశోధికలు పరిశీలన పత్రం, సర్వేచేపట్టడం ఇంటర్వ్యూ చేయడం, వివిధ ప్రామాణిక పుస్తకాలు దిన, వార, మాస పత్రికల నుండి సంబంధిత విషయ సమాచారాన్ని సేకరించడం, ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా ప్రసారమయ్యే విషయాలు, ప్రాజెక్టు పనుల్లో సమాచార సేకరణకు తోడ్పడుతాయి.

## ప్రాజెక్టు నిర్వహణ – ప్రాథమిక సమాచారం

(ముందు పేజిలో ఉండాల్సిన వివరాలు)

**– ప్రాజెక్టు పేరు :**

- విద్యార్థి పేరు :
- క్రమ సంఖ్య :
- తరగతి :
- ప్రాజెక్టు స్వభావం : వ్యక్తిగత
- సమాచారాన్ని ఎక్కడి నుండి సేకరించారు :
- సమాచారాన్ని ఎలా సేకరించారు :

**ప్రాజెక్టు నిర్వహణ నివేదిక సోపానాలు :**

ప్రాజెక్టు పేరు / శీర్షిక (Title)

ప్రాజెక్టు ఉపోద్ఘాతం / పరిచయం (Introduction)

ప్రాజెక్టు లక్ష్యాలు (Objectives)

నిర్వహణ పద్ధతి / సమాచార సేకరణ (Methodology) Data Collection

సమాచార విశ్లేషణ – పట్టికలు (Data Analysis & Intorpretation)

ఫలితాలు, నిర్ణయాలు (Findings and Condison)

పరిశీలించిన గ్రంథాలు / వెబ్‌సైట్లు

తరగతి గదిలో విద్యార్థుల ప్రదర్శన / చదవడం / చర్చ

## నమూనా ప్రాజెక్టు (Model Project)

గ్రూపు ప్రాజెక్టులో పాల్గొన్న విద్యార్థుల పేర్లు

1. G. తిరుపతి
2. N. అభిలాష్
3. K. శివకుమార్
4. S. నవజ్యోతి
5. K. మేఘన

**ప్రాజెక్టు పేరు : ప్రత్యేక తెలంగాణ ఉద్యమం - రాష్ట్ర సాధన :-**

**1) లక్ష్యాలు :-** - ప్రత్యేక తెలంగాణ ఆవశ్యకత తెలుసుకుంటారు.

- ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారెవరో తెలుసుకుంటారు.
- ఉద్యమకారులు ఏ ఏ ఉద్యమాలలో చురుకుగా పాల్గొన్నారో తెలుసుకుంటారు.
- ఉద్యమం వలన వారు ఏ సమస్యలు ఎదుర్కోన్నారో తెలుసుకుంటారు.
- ప్రజల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం నెరవేర్చుతుందనే వాస్తవాన్ని గ్రహిస్తారు.

**1) ఉపోద్ఘాతం/పరిచయం :-** ఆంధ్రప్రదేశ్ అవతరణ నాటి నుండి తెలంగాణ ప్రాంతం అనేక రకాలుగా వివక్షతకు గురవుతుంది. నియామకాలు, నీళ్ళు, నిధుల కేటాయింపులో పాలకుల నిర్లక్ష్యమైఖరిని గత 50 ఏళ్ళుగా మన ప్రాంత ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తూనే ఉన్నారు. అందులో భాగంగానే 1969లో ప్రజాఉద్యమంగా గ్రామ గ్రామాన తెలంగాణ ఉద్యమం ఊపందుకొన్నది. కొందరు స్వార్థపూరిత నాయకులు అవలంభించిన విధనాలు, తెలంగాణ ప్రాంతానికి కొన్ని ప్రత్యేక హక్కులు, అధికారాలు కల్పించడం వలన ఉద్యమం ఆగిపోయింది. హక్కులు, అధికారాలపై ఆంక్షలు విధించడం, ఉల్లంఘనలు జరగడంవలన ఉద్యమం మళ్ళ నేటి మన ముఖ్యమంత్రి గౌ॥శ్రీచంద్రశేఖర్‌రావుగారి నాయకత్వంలో స్వర్గీయ జయశంకర్ గారి మార్గదర్శకత్వంలో ఊపందుకొంది. ఈ ఉద్యమం రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి పాకింది. సమాజంలోని అన్ని వర్గాల వారిని, కదిలించింది.

**3) నిర్వహణ పద్ధతి/సమాచార సేకరణ :-** ప్రాజెక్టు నిర్వహణలో భాగంగా మేము గ్రూపు ప్రాజెక్టు చేయడానికి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలు సేకరించడానికి ప్రశ్నావళిని రూపొందించుకొని, అట్టి సమాచారాన్ని పట్టికల్లో నమోదు చేయడం జరిగింది.

## ప్రశ్నావళి

1. ఉద్యమ కర్త పేరు :
2. పార్టి పేరు :
3. వృత్తి :
4. పాల్గొన్న ఉద్యమ రూపం :
5. ఎదుర్కోన్న ఇబ్బందులు/సమస్యలు :

పై ప్రశ్నావళిని 50 మంది ఉద్యమకారులకు ఇచ్చి పూరింపజేసి క్రింది పట్టికలో నమోదు చేయడం జరిగింది.

## పట్టిక


| క్రమ సంఖ్య | ఉద్యమ కర్తపేరు | పార్టి పేరు | వృత్తి | పాల్గొన్న ఉద్యమం | ఎదుర్కొన్న సమస్య |
|---|---|---|---|---|---|
| 1 | గాదె గంగాధర్ | ABCD | వ్యాపారం | రైల్, రోడ్‌రోకో | పోలీసుల అరెస్టు |
| 2 | చకిలం శ్రీనివాస్ | | సింగరేణి ఉద్యోగం | సకల జనుల సమ్మె | సమ్మెకాలం–జీతంకోత |
| 3 | అంకేశ్వరపు రాజు | PQRS | వ్యవసాయకూలీ | వంటావార్పు | అహింస యుతం / ప్రశాంతంగా |
| 4 | సూదమల్ల మల్లయ్య | MNOP | వ్యవసాయదారుడు | సాగరహారం | ఉద్యమకారులకు రావాణా ఏర్పాటు–ఖర్చు |
| 5 | చిల్ల రామారావు | | ప్రభుత్వ ఉద్యోగి | వంట వార్పు | అరెస్టు–రిమాండ్ |
| 6. | గుగులోతు రాము | | ప్రభుత్వ ఉద్యోగి | నిరాహార దీక్ష | అరెస్టు, జైలు |
| 7. | ఆకునూరి రాణి | | ఆర్.టి.సి ఉద్యోగి కండెక్టర్ | సకల జనుల జమ్మె | జీతంలో కోత–ఆర్థికనష్టం |
| 8. | రాచమల్ల వేణు | QRST | వ్యవసాయం | ధూం,ధాం | లాఠీ చార్జి |
| 9. | ఆరె రాములు | ABCD | హమాలి | వంటావార్పు | అహింసాయుతం/ ప్రశాంతంగా |
| 50. | నక్క విజయ | MNOP | సామాజిక కార్తకర్త | బతుకమ్మ,బోనాలు | అహింసాయుతం/ ప్రశాంతంగా |

**సమాచార విశ్లేషణ :– (పట్టికలు, గ్రాపులు)**


పై పట్టికలో నమోదైన వివరాలు విశ్లేషించినట్లయితే 50 మంది ఉద్యమకారుల్లో 22 మహిళలు, 28 పురుషులు పాల్గొన్నారు. వీరిలో ABCD పార్టి 11 మంది, PQRS పార్టి 08 మంది, MNOP పార్టి 07 మంది, QRST పార్టి 06 మంది, మిగతా 18 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. వీరు పాల్గొన్న ఉద్యమాలను పరిశీలిస్తే నిరాహార దీక్ష 6 మంది, సకలజనుల సమ్మె 8 మంది, ధూంధాం 6 మంది, వంటావార్పు 8 మంది, బతుకమ్మ బోనాలు 4 మంది మిలియన్ మార్చ్ 6 మంది, సాగరహారం 9 మంది, రైల్‌రోడ్ రోకక్ష 3 మంది ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. తమ నిరసన గళాన్ని ఆట,పాటల ద్వారా వినిపించారు.

ఉద్యమాన్ని అణచివేసేందుకు ప్రభుత్వం ఉద్యమకారులను అనేక సమస్యలకు గురిచేసింది. ఉద్యమంలో పాల్గొన్న 18 మంది ఉద్యోగులకు జీతంలో కోత విధించింది. 16 మందిని అరెస్టు చేసి, రిమాండు / జైలుకు పంపారు. 6గురు ఉద్యమకారులు ఆర్థికంగా ఉద్యమంకోసం డబ్బును వెచ్చించారు. 10 మంది ఉద్యమకారులు ఎలాంటి కేసులు లేకుండా ఉద్యమం నిర్వహించడం జరిగింది.

## పార్టీ వారిగా పాల్గొన్న ఉద్యమకారులు





## ఉద్యమకారులు పాల్గొన్న ఉద్యమాలు



√ పత్రికల్లో వచ్చిన ఉద్యమ చిత్రాలను సేకరించి అంటించి, వ్యాఖ్యాం చేయడం జరుగుతుంది.

**ఉద్యమ కారులు ఎదుర్కొన్న సమస్యలు**




వృత్త రేఖా చిత్రం

పై వృత్త రేఖా చిత్రం పరిశీలించినట్లయితే, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను, ప్రజలు ప్రభుత్వ నిర్భంధాలను, సమస్యలను సైతం వెరవకుండా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయారు. ఉద్యమంలో 12% మంది ఉద్యమ నిర్మాణం, నిర్వహణకోసం ఆర్థిక భారాన్ని భరించారు. 32% మంది అరెస్టులను సైతం లెక్క చేయకుండా ఉద్యమించారు. 36% మంది ఉద్యోగులు తమ జీవన భృతిని ఆధారమైన జీతాలను కూడా లెక్కచేయకుండా ఉద్యమంలో సకల జనుల సమ్మెను నిర్వహించి, ప్రభుత్వ కార్యాకలాపాలను స్తంభింపజేశారు. ఉద్యమంలో పాల్గొన్నవారిలో కేవలం 20% మాత్రమే ఎలాంటి కేసులు లేకుండా, ఉద్యమం కొనసాగించారు. పై విశ్లేషణ ఆధారంగా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర వాంఛకు ప్రభుత్వ నిర్భంధాలు లెక్కచేయకుండా ధన, ప్రాణాలకు తెగించి ఉద్యమాన్ని నిర్వహించడం ప్రజల్లోని సమైక్యతను ధృఢ వాంఛను తెలుపుతుంది.

**ఫలితాలు / ముగింపు :-**

ఈ అధ్యయనం ద్వారా ప్రజల్లో ఉన్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల వారికున్న ప్రగాఢ వాంఛ వ్యక్తం అయ్యింది. ఎన్ని నిర్బంధాలు, విధించినప్పటికీ ఉద్యమాన్ని కొనసాగించి, తమ సత్తాను చాటి, ప్రభుత్వ వ్యవహారాలకు ఆటంకం కలిగించకుండా, శాంతియుతంగా తమ ఆశయాన్ని వ్యక్తం చేశారు. ఎట్టకేలకు ప్రజాఉద్యమాన్ని గుర్తించిన ప్రభత్వం చిరకాల వాంఛను తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించింది. సమిష్టిగా ఉద్యమిస్తే సాధించలేనిదేది లేదు అనే మాటకు ఈ ఉద్యమం చక్కటి ఉదాహరణ.

**ప్రదర్శన :-**

గ్రూపుల్లో పాల్గొన్న వారందరూ వ్యక్తిగతంగా నివేదికలు తయారుచేసుకొని నిర్ణీత సమయంలో ఉపాధ్యాయుడికి సమర్పించడం జరుగుతుంది. అనంతరం చర్చ సందర్భములో గ్రూపుల వారిగా వ్యక్తిగతంగా చక్కటి వాగ్ధాటితో, మధ్యమధ్యలో అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెపుతూ నివేదికను, చిత్రాలు, వార్తా కథనాల ఆధారంగా ప్రదర్శించడం జరుగుతుంది.

ప్రాజెక్టు నిర్వహించడానికి, ఉపకరించిన (ద్వితీయ సమాచారం) సెకండరీ సమాచారం కోసం వివిధ దిన, వార, మాస పత్రికలు పరిశీలించడం జరిగింది. ఈనాడు, వార్త, సమస్తే తెలంగాణ, సాక్షి దినపత్రికలు: వ్యాసమాలిక వంటి గ్రంథాలు మొ॥ కథనాలు, ఎడిటోరియల్‌లోని వ్యాసాలు సంప్రదించడం జరిగింది.

**ప్రాజెక్టు నిర్వహణ - ఉపాధ్యాయుని పాత్ర :**

**ప్రాజెక్టు పనులు కెటాయించే ముందు :** పాఠ్యాంశం వారిగా ప్రాజెక్టు పనులు చేయడానికి సమస్యను గుర్తింపజేయడం.

- పిల్లల స్థాయి, వ్యక్తిగత లేదా గ్రూపు ప్రాజెక్టు పనులను కెటాయించడం.
- పిల్లలతో జట్టు ప్రాజెక్టు పనికోసం వివిధ స్థాయి పిల్లలు ఉండే విధంగా గ్రూపులు చేయడం.
- ప్రాజెక్టు పనికి సంబంధించిన ఉపయుక్త గ్రంథాలు, వనరుల సమాచారం సేకరణలో సూచనలివ్వడం.

**ప్రాజెక్టు పనులు నిర్వహిస్తున్నప్పుడు :**

- ప్రాజెక్టు పనులు ఎలా నిర్వహిస్తున్నరో వారి ప్రగతిని సమీక్షిస్తూ సహకారం అందించడం.
- ప్రాజెక్టు పని నిర్వహణలో పిల్లల ఎవరు చురుకుగా, పాల్గొంటున్నారో, ఎవరు వెనుకబడుతున్నరో పరిశీలించి వారిని పురమాయించడం.
- ప్రాజెక్టు తయారులో ఎదురయ్యే సమస్యలను నివృత్తి చేస్తూ సకాలంలో పూర్తయ్యేలా చూడడం.

**ప్రాజెక్టు పనులు పూర్తయ్యాక :-** నివేదికను రూపొందించే సమయంలో ఏ ఏ పట్టికలు, చిత్రాలు, ఉపయోగించాలి, సూచించడం.

- ప్రాజెక్టు పనులు ఏ ఇద్దరికి ఒకేలా ఉండకుండా కాపీ జరగకుండా వ్యక్తిగతంగా సొంతంగా రాసేలా చూడాలి.
- ప్రదర్శన సమయంలో ఆత్మవిశ్వాసంతో చదివేలా, భయాన్ని పొగొట్టే భయరహిత వాతవరణంలో ప్రదర్శన జరిగేటట్లు చూడడం.
- బాగా రాసిన ప్రాజెక్టులను, చదివిన వారిని ప్రోత్సహించడం, బాగా రాయని పనులను తగు సూచనలు ఇవ్వడం వలన మళ్ళీ నిర్వహించే ప్రాజెక్టులో తప్పులు దొర్లకుండా చూడడం.

**4. లఘుపరీక్షను ఎలా నిర్వహించాలి ?**

- ఈ పరీక్షను యూనిట్ టెస్ట్‌లా కాకుండా / ముందస్తు సమాచారం ఇవ్వకుండా నిర్వహించాలి.
- రాతపరీక్ష 20 మార్కులకు నిర్వహించాలి. దానిని 5 మార్కులకు తగ్గించాలి.
- 20 మార్కుల పరీక్ష ఒకటి లేదా రెండు తసార్లు కాని నిర్వహించుకోవచ్చు.
- దీనికి నిర్ధిష్ట సమయం అవసరం లేదు. ఎప్పుడైనా ఒక పీరియడ్ సమయంలో నిర్వహించుకోవచ్చు.
- రాత పరీక్షకు 20 మార్కులున్నాయి కాబట్టి ఏవైనా 2 లేదా 3 విద్యా ప్రమాణాలకనుగుణంగా ప్రశ్నాపత్రాన్ని ఉపాధ్యాయులే తయారుచేసుకొని నిర్వహించి, మూల్యాంకనం చేసి, నల్లబల్లపై పూర్తిస్థాయి అవగాహనను చర్చ ద్వారా కల్పించాలి.
- ప్రశ్నాపత్రం రూపొందించుకోవడంలో ఉపాధ్యాయునికి స్వేచ్ఛ ఉంది. కొన్ని ప్రశ్నలను నల్లబల్లపై రాసి పీరియడ్ వ్యవధిలో పరీక్ష నిర్వహించాలి.
- నిర్మాణాత్మక మూల్యాంకనంలో పిల్లలు సమాధానాలు రాయడానికి ప్రతి సబ్జక్టుకు ప్రత్యేక నోటు పుస్తకం ఉండాలి.
- ఈ నోట్ పుస్తకంలోని సమాధానాలను ఉపాధ్యాయులు దిద్ది, మార్కులు CCE రిజిష్టర్‌లో నమోదుచేయాలి.

**లఘు పరీక్షాంశాలు :-**

- భావనలపై అవగాహన (ప్రశ్నలు)
- పటాలను విశ్లేషించటం, పటంలో ప్రాంతాలను గుర్తించడం.
- సేకరించిన సమాచారంపై విశ్లేషణ.
- సమామాజిక అంశాలపై అవగాహన, అనుభవాల విశ్లేషణ.
- ప్రశంస, విలువలు.
- **ప్రతి FA లో లఘు పరీక్షను 20 మార్కులకు, మిగిలిన వాటిని ఒక్కొక్క దానిని 10 మార్కులకు నిర్వహించాలి. కాని రికార్డు చేయునపుడు వానిని 5 మార్కుల చొప్పున కుదించి రికార్డు చేయాలి.**
- ఫార్మేటివ్ మూల్యాంకనం వివరాలను 6 నుండి 10వ తరగతి వరకు నమోదు చెయ్యాలి.

| క్ర. సంఖ్య | విద్యార్థి పేరు | సమకాలీన అంశాలపై ప్రతిస్పందించడం 5మా॥ | రాత అంశాలు (Written Works) 5మా॥ | ప్రాజెక్టు పని (Project Work) 5మా॥ | లఘు పరీక్ష (Slip Test) 5మా॥ | మొత్తం మార్కులు 20మా॥ |
|---|---|---|---|---|---|---|
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |
| | | | | | | |

- ➜ నిర్మాణాత్మక మూల్యాంకనాన్ని సంవత్సరంలో 4 సార్లు నిర్వహించాలి. (జూలై, సెప్టెంబర్, నవంబర్ జనవరి/ఫిబ్రవరిలలో)
- ➜ 4 సార్లు నిర్వహించిన పిమ్మట సంవత్సరాంతంలో వాటి సరాసరి మార్కులను 20కు లెక్కగట్టి బోర్డుకి అందచేయాలి.

**నోట్ :** నిర్మాణాత్మక మూల్యాంకనంలో రాత అంశాలకు ఒక నోటుబుక్‌ను (200 పేజీలు), మిగిలిన మూడింటికి కలిపి ఒక నోట్‌బుక్‌ను (200 పేజీలు) పెట్టి దానిలోనే రాయాలి. వాటిని ఉపాధ్యాయుడు ఎప్పటికప్పుడు పరిశీలించి, సూచనలు రాసి మార్కులు ఇవ్వాలి. ప్రతి నిర్మాణాత్మక మూల్యాంకన సమయంలో మొదటి పేపరు మరియు రెండవ పేపరు పాఠాల ఆధారంగా పరీక్షించాలి.

- ♦ నిర్మాణాత్మక మూల్యాంకనంలోని అంశాలకు ప్రతిదానికి కింద గ్రేడు వెయ్యవలసిన అవసరం లేదు. మొత్తం 20 మార్కులకు వేస్తే సరిపోతుంది.
- ♦ మొదటి, రెండవ నిర్మాణాత్మక మూల్యాంకనం మార్కుల సగటున **$SA_1$** కు కలపాలి.
- ♦ నాలుగు **FA** ల సగటున కలపాలి.
- ♦ ఒక వేళ మీ పాఠశాలలో కంప్యూటర్ ఉన్నట్లయితే అంశాల వారిగా మార్కులు నమోదు చేస్తే ఆటోమాటిక్‌గా గ్రేడింగ్ వస్తుంది. దీని కొరకు ఒక సాఫ్ట్‌వేర్ ఇస్తున్నారు.

## సంగ్రహణాత్మక మూల్యాంకనం

సంగ్రహణాత్మక మూల్యాంకనం రాత పరీక్ష ద్వారా నిర్వహిస్తారు. దీనిలో పిల్లలు తమ అభిప్రాయాలను, సమాధానాలను రాసిన దానిని బట్టి ఉపాధ్యాయుని వాటిని నిశితంగా పరిశీలించి పిల్లల ప్రగతిని అంచనా వేయ్యాలి.

## సంగ్రహణాత్మక మూల్యాంకనం :

- సంగ్రహణాత్మక మూల్యాంకనం 6 నుండి 10 తరగతుల వరకు ఒకే విధంగా ఉంటుంది.
- 6,7,8 తరగతులకు ఒకే పేపరు ఉండి, 80 మార్కులకు ఉంటుంది.
- 9,10 తరగతులకు రెండు పేపర్లు ఉంటాయి.
- 6,7,8,9,10 తరగతులకు ప్రశ్నల వారీగా, విద్యా ప్రమాణాల భారత్వ వారీగా ప్రశ్నలు ఉంటాయి.

గత సంవత్సరం వరకు 6,7,8 తరగతులకు 100 మార్కుల ప్రశ్నపత్రం ఉపయోగించడం జరిగింది. ఈ సంవత్సరం నుండి 80 మార్కులకు నిర్వహిస్తారు. సంగ్రహణాత్మక మూల్యాంకనం-**I** లో 80 మార్కులకు మొదటి, రెండవ నిర్మాణాత్మక మూల్యాంకనం-**II** యొక్క సగటును (20 మార్కులు) కలిపి గ్రేడింగ్ తీయాలి. సంగ్రహణాత్మక మూల్యాంకనం 2కు నాలుగు నిర్మాణాత్మక మూల్యాంకనాల సగటు గ్రేడంగ్ వేయ్యాలి.

**ప్రశ్నలసంఖ్య - భారత్వం : (6, 7, 8 తరగతులకు)**

| ప్రశ్నల రకం | ప్ర.సంఖ్య | ప్ర×మా=మొత్తం | భారత్వం శాతం |
|---|---|---|---|
| వ్యాసరూప ప్రశ్నలు | 4 | 4×8=32 | 40% |
| సంక్షిప్త సమాధాన ప్రశ్నలు | 6 | 6×4=24 | 30% |
| లఘు సమాధాన ప్రశ్నలు | 7 | 7×2=14 | 17.5% |
| బహులైచ్ఛిక ప్రశ్నలు | 10 | 10×1=10 | 12.5% |
| | 27 | 80 | 100% |

**విద్యాప్రమాణాల వారీగా భారత్వం (6, 7, 8 తరగతులు)**

| క్ర.సం | విద్యాప్రమాణం | మొత్తం మార్కులు | భారత్వం |
|---|---|---|---|
| 1 | విషయావగాహన | 32 | 40% |
| 2 | ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం | 8 | 10% |
| 3 | సమాచార నైపుణ్యాలు | 12 | 15% |
| 4 | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన ప్రశ్నించడం | 8 | 10% |
| 5 | పట నైపుణ్యాలు | 12 | 15% |
| 6 | ప్రశాంస, సున్నితత్వం | 8 | 10% |
| | | 80 | 100% |

## సంగ్రహణాత్మక మూల్యాంకనం

### 9,10 తరగతులు

### ప్రశ్నల సంఖ్య - భారత్వం

| విభాగం | ప్రశ్నల రకం | ప్ర.సంఖ్య | కేటాయించిన మార్కులు (ఒక ప్రశ్నకు) | మొత్తం మార్కులు | భారత్వం |
|---|---|---|---|---|---|
| I | లఘు సమాధాన ప్రశ్నలు | 7 | 1 | 07 | 17.5% |
| II | సంక్షప్త సమాధాన ప్రశ్నలు | 6 | 2 | 12 | 30% |
| III | వ్యాసరూప ప్రశ్నలు | 4 | 4 | 16 | 40% |
| IV | లక్ష్యాత్మక ప్రశ్నలు | 10 | 1/2 | 05 | 12.5% |
| | మొత్తం | 27 | | 40 | 100% |

**I.** లఘు సమాధాన ప్రశ్నలు

ఎ) ఇవి మొదటి విభాగంలో ఉంటాయి.

బి) సమాధానం 1-2 వాక్యాలలో రాయాలి.

**II.** సంక్షిప్త సమాధాన ప్రశ్నలు :

ఎ) ఇది రెండవ విభాగంలో ఉంటాయి.

బి) సమాధానం 4-5 వాక్యాలలో రాయాలి.

**III.** వ్యాసరూప ప్రశ్నలు :

ఎ) ఇవి మూడవ విభాగంలో ఉంటాయి.

బి) సమాధానం 8-10 వాక్యాలలో రాయాలి.

సి) ఏ విద్యా ప్రమాణము నుండి అయిననూ ప్రశ్నలు అడుగవచ్చు.

డి) పుస్తకంలోని ప్రశ్నలు మార్చి ఇవ్వవచ్చు. లేదా భావనల ఆధారంగా కొత్త ప్రశ్నలు తయారు చేసి ఇవ్వవచ్చు.

ఇ) సొంతమాటల్లో సమాధానాలుండాలి. భావనలకు సంబంధించిన కీలక పదాలు సమాధాన వాక్యాల్లో ఉండాలి.

(పై సూచనల్లో సి,డి,ఈ అన్ని విభాగముల ప్రశ్నలకు వర్తిస్తాయి)

**IV.** బహుళైచ్ఛిక ప్రశ్నలు

ఎ) ఇచ్చిన 4 ఆప్షన్‌లలో సరి అయిన దానిని ఎన్నుకొని సమాధానమును లేదా దానిని సూచించు అక్షరాన్ని (ఎ,బి,సి,డి) సమాధాన పత్రంలో రాయాలి.

బి) జ్ఞాపక శక్తిని పరిశీలించేలా ప్రశ్నాలు ఇవ్వడాన్ని తగ్గించాలి.

**ఉదా॥** సం॥లు, వ్యక్తుల, స్థలాల, దేశాల మొ॥ పేర్లు

సి) ఆప్షన్‌ల ఆధారంగా ప్రశ్నలు ఉండాలి.

డి) ఆప్షన్ దగ్గర సంబంధం కల్గిన సమాధానాలుగా ఉండాలి.

ఈ) ఖాళీలు, జతపరచుట ఇవ్వరాదు.

పై నాలుగు విభాగాలుగా ప్రశ్నపత్రం తయారు చేసేటప్పుడు ఈ క్రింది విద్యా ప్రమాణాల భారత్వాన్ని దృష్టిలో ఉంచుకోవాలి.

| క్ర.సం | విద్యాప్రమాణం | మొత్తం మార్కులు | భారత్వం % |
|---|---|---|---|
| 1 | విషయావగాహన | 16 | 40% |
| 2 | ఇచ్చిన పాఠ్యాంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించుట | 4 | 10% |
| 3 | సమాచార నైపుణ్యాలు | 6 | 15% |
| 4 | సమకాలీన అంశాలపై ప్రతి స్పందనలు ప్రశ్నించుట | 4 | 10% |
| 5 | పట నైపుణ్యాలు | 6 | 15% |
| 6 | ప్రశంస-సున్నితత్వం | 4 | 10% |
| | మొత్తం | 40 | 100% |

**సూచనలు :**

1) ప్రశ్నపత్రం తయారు చేసేటప్పుడు ఈ భారత్వ పట్టికల ప్రకారం ప్రశ్నలు ఎంపిక చేయాలి.
2) పుస్తకంలోని ప్రశ్నలు (బాక్స్‌లోనివి, మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండిలోనివి) ఉన్నదున్నట్లుగా ఇవ్వరాదు.ప్రశ్నను మార్చి ఇవ్వాలి. భావనలతో సంబంధం కలిగిన ఇతర అంశాలు అడగవచ్చు.
3) వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే ఛాయిస్ ఉంటుంది.
4) పాఠాల వారీగా భారత్వం అవసరం లేదు.

**బ్లూ ప్రింట్ Paper - I**

| క్ర.సం. | విద్యాప్రమాణం | విభాగం | విభాగం | విభాగం | విభాగం | మొత్తం | భారత్వం |
|---|---|---|---|---|---|---|---|
| 1 | విషయావగాహన | 1(4) | 2(2) | 5(1) | 6(1/2) | 16మా | 40% |
| 2 | ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసికొని వ్యాఖ్యానించుట | 1(4) | - | - | - | 4మా | 10% |
| 3 | సమాచార నైపుణ్యాలు | - | 2(2) | - | 4(1/2) | 6మా | 15% |
| 4 | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించుట | - | 2(2) | - | - | 4మా | 10% |
| 5 | పట నైపుణ్యాలు | 1(4) | - | 2(1) | - | 6మా | 15% |
| 6 | ప్రశంస, సున్నితత్వం | 1(4) | - | - | - | 4మా | 10% |
| | | 4(4) | 6(2) | 7(1) | 10(1/2) | 40మా | 100వ |

# SOCIAL STUDIES, Paper-I

**(Resources Development and Equity)**

(Telugu Version)

**Time : 2 Hours, 45 Minutes** **Maximum Marks : 40**

**Instructions :**

1. Read the following question paper and understand every question thoroughly without writing anything. 15 minutes time is allotted for this.
2. Answer **all** questions from the given four sections.
3. In Section-III, every question has an internal choice. Answer **anyone** alternative.
4. Write answers to the objective type questions (Section-IV) on the answer booklet only.

SECTION I 6×2=12

**సూచనలు :** i) **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

ii) ప్రతి ప్రశ్నకు **ఒక** మార్కు

iii) ప్రతి ప్రశ్నకు 1 లేదా 2 వాక్యాలలో సమాధానం వ్రాయుము.

1. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పెట్టడానికి గల కారణమేమిటి?
2. కోరమాండల్ తీరంలో ఏ ఋతుపవన కాలంలో వర్షపాతం తక్కువ?
3. లండన్‌లో ఉదయం 8 గంటల సమయం అయితే, మన దేశంలో సమయం ఎంతవుతుంది?
4. మనదేశంలో గత దశాబ్ద కాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?
5. రాంపురం గ్రామ ఆర్థిక రంగంలో నీకు నచ్చిన రెండు అంశాలు రాయుము.

ఈ క్రింది పటం పరిశీలించి 6, 7 ప్రశ్నలకు సమాధానాలు రాయుము.

6. మహబూబ్‌నగర్ జిల్లా సరిహద్దుగా గల తెలంగాణ జిల్లా ఏది?

**(తెలంగాణ పటం ఇక్కడ ఉంచాలి. ఏవైన రెండు జిల్లాలకు** * (స్టార్) గుర్తు పట్టాలి.

7. పై పటం ఆధారంగా * (స్టార్) గుర్తు గల జిల్లాల పేర్లు రాయుము

SECTION II 6×2=12

**సూచనలు :** i) **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

ii) ప్రతి ప్రశ్నకు **రెండు** మార్కులు

iii) ప్రతి ప్రశ్నకు 4 నుండి 5 వాక్యాలలో సమాధానం వ్రాయుము.

8. మానవాభివృద్ధిని కొలవటానికి ముఖ్యమైన అంశాలను ఉదహరించుము.


9. భారతదేశంలోని స్థానిక పరిశ్రమలపై ప్రపంచీకరణ ప్రభావాన్ని అంచనా వేయుము.

10. ఈ క్రింది పట్టిక విశ్లేషించి ఒక పేరా రాయండి.

| రంగం | **ఉపాధి%** | |
|---|---|---|
| | 1972-73 | 2009-10 |
| వ్యవసాయం | 74 | 53 |
| పరిశ్రమలు | 11 | 22 |
| సేవలు | 15 | 25 |

11. క్రింది రేఖా చిత్ర పటంను పరిశీలించి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

గ్రామీణ భారతదేశంలో కాలరీల వినియోగం



i) గ్రామీణ భారతదేశంలో ఎంత భాగం ప్రజలు అవసరమైన దానికన్నా ఎక్కువ కాలరీలు వినియోగిస్తున్నారు?

ii) గ్రామీణ భారతదేశంలో అవసరమైన దానికన్నా తక్కువ కాలరీలు వినియోగించడానికి కారణమేమిటి?

12. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేపై నీ యొక్క అనుభవం మరియు అభిప్రాయం తెలుపుము.

13. ప్రస్తుత ప్రజా పంపిణీ వ్యవస్థ పని తీరును మెరుగు పరచడానికి నీవు సూచించే చర్యలు తెలుపుము.

## SECTION III 4×4=16

**సూచనలు :** i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము. ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.

ii) ప్రతి ప్రశ్న నుండి అంతర్గతంగా ఒక ప్రశ్నను ఎన్నుకొని సమాధానం వ్రాయుము.

iii) ప్రతి ప్రశ్నకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానం వ్రాయుము.

iv) మూడవ ప్రశ్నకు మీకు ఇవ్వబడిన మ్యాపులలో సమాధానములు వ్రాయండి.

14ఎ). గంగా-సింధూ నదీ మైదానం ద్వీపకల్ప పీఠభూమికి ఏవిధంగా భిన్నమైనదో పేర్కొనుము.

**లేదా**

బి) ఒక ప్రాంత జనసాంద్రత, ఆ ప్రాంత భౌగోళిక పరిస్థితులకు మధ్య గల సంబంధాన్ని విశ్లేషించుము.

15ఎ). ఈ క్రింది పేరా చదివి నీ అభిప్రాయం రాయుము.

భారతదేశంలో ప్రతీ వంద మందికి 103 మంది ఆడపిల్లలు పుడుతున్నారు. కానీ మగపిల్లల కంటే ఎక్కువ మంది ఆడపిల్లలు చనిపోతున్నారు. 0-5 వయస్సులో బతికి బట్ట కట్టిన మగపిల్లల సంఖ్య కంటే ఆడపిల్లల సంఖ్య చాలా తక్కువగా ఉందని సెన్సెస్ చెపుతోంది. ఆడపిల్లలు బతకటానికి ఎక్కువ అవకాశాలు ఉన్నప్పటికీ ఇలా జరుగుతోందంటే వారి పోషణ, సంరక్షణలలో ఏదో వివక్ష ఉండి ఉండాలి.

**లేదా**

బి). ఈ క్రింది పేరా చదివి నీ అభిప్రాయం రాయుము.

స్థానిక పర్యావరణం నుండి నిర్వాసితులు కావటం వల్ల నష్టపోయేది ప్రజలు ఒక్కరే కాదన్నది ముఖ్యంగా గుర్తించాలి. ప్రజలతో పాటు సాంప్రదాయ జ్ఞానం మాయమైపోతుంది. సుసంపన్నమైన పర్యావరణ జీవవైవిధ్యత అంతరించి పోతుంది.

16ఎ). మీకివ్వబడిన భారతదేశం పటంలో ఈ క్రింది వానిని గుర్తించండి.

i) ఇటానగర్

ii) కర్కాటరేఖ

iii) అరేబియా సముద్రం

iv) అరావళి పర్వతాలు

లేదా

బి) మీకివ్వబడిన భారతదేశం పటంలో ఈ క్రింది వానిని గుర్తించండి.

i) 82 1/2 తూర్పు రేఖాంశం

ii) హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర రాజధాని

iii) అరేబియా సముద్రంలో కలిసే నది

iv) కేరళ

17ఎ). పశ్చిమాసియా వెళ్ళిన భారత వలస కార్మికుల దుర్భర పరిస్థితులపై మీ స్పందన ఏమిటి?

లేదా

బి) మీ ప్రాంతంలోని పర్యావరణ సమస్యలపై మీ జిల్లా కలెక్టర్‌కు ఉత్తరం రాయుము.

## SECTION IV

10×1/2=5

**సూచనలు :** i) **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

ii) ప్రతి ప్రశ్నకు 1/2 మార్కు

iii) ప్రతి ప్రశ్నకు నాలుగు సమాధానాలు ఇవ్వబడినాయి- సరియైన సమాధానాన్ని ఎన్నుకొని, ప్రశ్న సంఖ్యను మరియు సమాధానానికి సంబంధించిన ఆంగ్ల అక్షరాన్ని A/B/C/D ని మీకివ్వబడిన సమాధాన పత్రంలో వ్రాయుము.

18. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో "తొలకరి జల్లులను' ఈ పేరుతో పిలుస్తారు............

(ఎ) కొబ్బరి జల్లులు (బి) నారింజ జల్లులు

(సి) మామిడి జల్లులు (డి) సీతాఫలం జల్లులు

19. **"ఆదర్శ గ్రామ ప్రథకం"** క్రింది హివారే బజారును ఎంపిక చేసిన రాష్ట్ర ప్రభుత్వం .............

(ఎ) మహారాష్ట్ర (బి) కర్నాటక

(సి) కేరళ (డి) తమిళనాడు

20. ద్వీపకల్ప నదులలో పెద్ద నది .............

(ఎ) కావేరి (బి) తుంగభద్ర

(సి) గోదావరి (డి) కృష్ణ

21. ఈ క్రింది వాటిలో ఏది అవ్యవస్థకృత రంగానికి చెందినది కాదో గుర్తించుము. .............

(ఎ) భవన నిర్మాణం (బి) చిన్నతరహా పరిశ్రమ

(సి) వ్యవసాయ కార్మికులు (డి) ప్రభుత్వ రంగం

22. క్రింద ఇచ్చిన నగరాలలో మే నెలలో కూడా చల్లని వాతావరణం కలిగినది.

(ఎ) సిమ్లా (బి) ముంబాయి

(సి) లక్నో (డి) కోల్కత

23. విమానాశ్రయ నగరం కానిది .............

(ఎ) ఢిల్లీ (బి) బెంగళూరు

(సి) విజయవాడ (డి) హైదరాబాదు

క్రింది పట్టికను పరిశీలించి, 24 నుండి 27 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

2013లో భారతదేశం, దాని పొరుగు దేశాలకు సంబంధించిన కొన్ని వివరాలు

| దేశం | తలసరి ఆదాయం డాలర్లలో | ఆయు: ప్రయాణం సంవత్సరాలలో | సగటున బడిలో గడిచిన సంవత్సరాలు | పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు | ప్రపంచ సూచన అభివృద్ధ (ఎచ్‌డిఐ) సూచికలో స్థానం |
|---|---|---|---|---|---|
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 | 92 |
| భారతదేశం | 3285 | 65.8 | 4.4 | 10.7 | 136 |
| పాకిస్తాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |
| మ్యాన్మార్ | 1817 | 65.7 | 3.9 | 9.4 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 4.8 | 8.1 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 | 157 |

24. పై పట్టిక ఆధారంగా మానవాభివీద్ధి సూచికలో అతి తక్కువ స్థానం పొందిన దేశాన్ని గుర్తించుము.

(ఎ) భారతదేశం (బి) శ్రీలంక

(సి) మయాన్మార్ (డి) నేపాల్

25. భారతదేశంతో పోల్చినప్పుడు పాకిస్తాన్ ఏ అంశంలో వెనుకబడి లేదు?

(ఎ) తలసరి ఆదాయం (బి) పాఠశాల విద్యలో ఉండే సం॥రాలు

(సి) బడిలో గడిపిన సం॥రాలు (డి) మానవాభివృద్ధ సూచిక

26. ఏ దేశం యొక్క ఆయు: ప్రమాణం పాకిస్తాన్‌తో సమానంగా ఉంది?

(ఎ) శ్రీలంక (బి) భారతదేశం

(సి) మయాన్మార్ (డి) నేపాల్

27. శ్రీలంకతో పోల్చినప్పుడు భారతదేశం ఏ అంశంలో వెనుకబడి ఉన్నది?

(ఎ) తలసరి ఆదాయం (బి) మానవాభివృద్ధి సూచిక

(సి) ఆయు : ప్రమాణం (డి) అన్ని అంశాలలో

## SOCIAL STUDIES

## (RESOURCE DEVELOPMENT & EQUITY)

## PRINCIPLES OF VALUATION - (TELUGU VERSION)

**<u>సాధారణ సూచనలు:</u>**

1) ప్రతి ఉపాధ్యాయుడు ప్రశ్నా పత్రమును క్షుణ్ణంగా చదవాలి.
2) ప్రతి ప్రశ్నకు సమాధానం తెలిసి ఉండాలి.
3) పట నైపుణ్యాలలో పటాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేసి ఉండాలి.
4) ప్రతి ప్రశ్నకుగల సూచికలను అవగాహన చేసుకొని మూల్యాంకనం చేయాలి.
5) బహుళ సమాధానాలు వచ్చే ప్రశ్నలకు భిన్నకోణాలలో ఆలోచించి మూల్యాంకనం చేయాలి.
6) విద్యార్థులు సొంతంగా రాసిన సమాధానం ఇవ్వబడిన సూచికలకు అనుగుణంగా ఉండి ఇచ్చిన కీలక పదాలు లేకపోయినా పరిగణనలోనికి తీసుకొని మూల్యాంకనం చేయాలి.
7) వ్యాసరూప సమాధాన ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానం ఉండాలి.
8) లఘు సమాధాన ప్రశ్నలకు 4 లేదా 5 వాక్యాలలో సమాధానం ఉండాలి.
9) అతి లఘు సమాధాన ప్రశ్నలకు 1 లేదా 2 వాక్యాలలో సమాధానం ఉండాలి.
10) పిల్లలు రాసిన సమాధానాలలో పిల్లల దృక్పథం, అవగాహనలను పరిశీలించి మూల్యాంకనం చేయాలి.
11) 1/4 మార్కులు వేయరాదు.
12) పాస్‌కు దగ్గరలో ఉన్న పేపర్లను జాగ్రత్తగా మరొకసారి పరిశీలించాలి.
13) నాలుగు మార్కుల ప్రశ్నల సమాధానంలో ఎక్కువగా రాత దోషాలు ఉన్నట్లయితే అరమార్కు తగ్గించాలి.

**<u>విభాగం - 1</u>**

1. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పెట్టడానికి గల కారణమేమిటి?

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| 1. కీలక పదాలు | ● హాజరు శాతం పెంచడం |
| 2. కారణాలు | ● పౌష్టికాహారం అందించడం<br>● ఆహార భద్రత కొరకు |

**సూచన** :1) ఏవైనా 1 పాయింటుకు 1 మార్కు

2) సంబంధిత సమాధానాన్ని పరిగణనలోనికి తీసుకొని మార్కులు ఇవ్వాలి.

2. కోరమండల్ తీరంలో ఏ ఋతుపవన కాలంలో వర్షపాతం తక్కువ.

సమాధానం : నైఋతి ఋతుపవన కాలం - 1మార్కు

3. లండన్‌లో ఉదయం 8 గంటల సమయం అయితే మనదేశంలో సమయం ఎంతవుతుంది.

సమాధానం : మధ్యాహ్నం 1.30 – 1మార్కు

4. మనదేశంలో గత దశాబ్ధకాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| **1. కీలక పదాలు** | ● మెరుగైన వైద్య సదుపాయాలు |
| **2. కారణాలు** | ● ప్రజల ఆదాయాలు పెరగడం<br>● పోషకాహార లభ్యత |

**సూచన :** ఏ ఒక్క కారణం రాసిన 1 మార్కు

5. రాంపురం గ్రామ ఆర్థిక రంగంలో నీకు నిచ్చిన రెండు అంశాలు రాయుము.

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| **1. కీలక పదాలు** | ● బహుళ పంటలు పండించడం<br>● అభివృద్ధి చెందిన నీటి పారుదల వ్యవస్థ<br>● విద్యుత్ సౌకర్యం<br>● సహజవనరులను వినియోగించడం<br>● వ్యవసాయేతర పనులు.<br>ఉదా : రవాణా, పాడి పరిశ్రమ<br>● కాలాలకనుగుణంగా పంటలు |

**సూచన :** పైన సూచించిన సమాధానంలో ఏ రెండు పాయింట్లు రాసిన ఒక మార్కు ఇవ్వాలి.

6. రాయలసీమ జిల్లా సరిహద్దుగా గల తెలంగాణ జిల్లా ఏది?

సమాధానం : మహబూబ్‌నగర్ – 1మార్కు

7. పటం ఆధారంగా స్టార్ గుర్తుగల జిల్లాల పేర్లు రాయుము.

సమాధానం : ఆదిలాబాద్, నల్గొండ – 1మార్కు

## విభాగం - 2

8. మానవాభివృద్ధిని కొలవడానికి ముఖ్యమైన అంశాలను ఉదాహరించుము.

సూచన :

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| **1. కీలక పదాలు** | ● తలసరి ఆదాయం<br>● విద్య<br>● వైద్యం<br>● విద్యుత్<br>● గృహవసతి<br>● ఆయు: ప్రమాణం |

1) ఏవైనా నాలుగు పాయింట్లకు 2 మార్కులు

2) ఇంకా సంబంధిత సమాధానాన్ని రాసిన పరిగణనలోకి తీసుకోవాలి.

9) భారతదేశంలోని స్థానిక పరిశ్రమలపై ప్రపంచీకరణ ప్రభావాన్ని అంచనా వేయుము.

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| **1. కీలక పదాలు** | ● పెట్టుబడి, మార్కెట్లలో పోటీ |
| **2. ప్రభావం** | ● నాణ్యత స్థాయి<br>● ధరల తగ్గింపు<br>● వలస |

**సూచన** :1) ఏవైనా 4 పాయింట్లకు 2 మార్కులు

2) పై సమాధానమేగాకుండా ఇంకా సంబంధిత సమాధానాన్ని వ్రాస్తే పరిగణనలోకి తీసుకొని మార్కులు ఇవ్వాలి.

10. ఈ క్రింది పట్టిక పేరా గ్రాఫ్

కీలక పదాలు 1 మార్కు

విశ్లేషణ 1 మార్కు

11. గ్రామీణ భారతదేశంలో ఎంత భాగం ప్రజలు అవసరమైన దాని కన్నా ఎక్కువ కాలరీలు వినియోగిస్తున్నారు.

సమాధానం : నాల్గవ పావు భాగం (పై 25 శాతం) – 1మార్కు

గ్రామీణ భారతదేశంలో అవసరమైన దానికన్నా తక్కువ కాలరీలు వినియోగించడానికి కారణమేమి?

సమాధానం : పేదరికం, నిరుద్యోగం, కొనుగోలు శక్తి తక్కువగా ఉండడం.

సూచన: ఏమైనా 1 పాయింటుకు 1 మార్కు

12. ఇటీవల తెలంగాణా రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేపై నీ యొక్క అనుభవం మరియు అభిప్రాయం తెలుపుము.

సమాధానం :

* సర్వేపై పిల్లల అనుభవం – 1 మార్కు
* సర్వేపై పిల్లల అభిప్రాయం – 1 మార్కు

13. ప్రస్తుత ప్రజా పంపిణీ వ్యవస్థ పనితీరును మెరుగుపరచడానికి నీవు సూచించే చర్యలు తెలుపుము.

| **సూచికలు** | **అశించిన సమాధానం** |
|---|---|
| **1. కీలక పదాలు** | ● **పనిదినాలలో రేషన్ షాప్ తెరవడం** |
| **2. సూచనలు** | ● **తూనికలు కొలతలు సరిగా ఉండడం**<br>● **అక్రమ రావాణా అరికట్టడం**<br>● **బయో మెట్రిక్ విధానం ప్రవేశ పెట్టడం**<br>● **ఆన్‌లైన్ విధానం ప్రవేశ పెట్టడం** |

**సూచన :** పైన సూచించిన సమాధానంలో ఏవైనా నాలుగు పాయింట్లు రాసినట్లయితే 2 మార్కులు ఇవ్వాలి. ఇంకా సంబంధిత సమాధానం రాసిన పరిగణనలోకి తీసుకోవాలి.

## విభాగం - 3

14. గంగా-సింధూ మైదానం ద్వీపకల్ప పీఠభూమికి ఏ విధంగా భిన్నమైనదో పేర్కొనుము.

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| **1. కీలక పదాలు**<br>**2. భేదాలు** | ● ఉనికి, విస్తరణ<br>● నదులు<br>● శీతోష్ణస్థితి<br>● నేలలు<br>● భూ ఉపరితల నిర్మాణం<br>● భూ స్వరూపాల వివరణ<br>● వృక్షజాలం<br>● పంటలు |

**సూచన** :1) ఏవైనా 4 పాయింట్లు గంగా సింధూ మైదానానికి, ద్వీపకల్ప పీఠభూమికి భేదాలను అన్వయిస్తూ వ్రాయాలి.

2) ప్రతి పాయింటుకు 1 మార్కు

(లేదా)

బి) ఒక ప్రాంత జన సాంద్రత, ఆ ప్రాంత భౌగోళిక పరిస్థితులకు మధ్యగల సంబంధాన్ని విశ్లేషించుము.


| సూచికలు | అశించిన సమాధానం |
|---|---|
| **1. కీలక పదాలు**<br>**2. పరస్పర సంబంధం**<br>**3. విశ్లేషణ** | ● ఉపాధి<br>● వైద్య సదుపాయాలు<br>● విద్యా సౌకర్యాలు<br>● వ్యాపార సంస్థలు<br>● వినోద సౌకర్యాలు<br>● ఆధునిక సాంకేతిక వృత్తులు<br>● రవాణా సౌకర్యాలు<br>● ప్రదేశపు ఎత్తు, ఉనికి<br>● శీతోష్ణస్థితి<br>● నీటి వనరులు |

1) జనసాంద్రతకు ఆ ప్రాంత భౌగోళిక పరిస్థితులకు మధ్య గల సంబంధాన్ని విశ్లేషిస్తూ ఏవైనా 8 పాయింట్లు వ్రాసినట్లైతే 4 మార్కులు ఇవ్వాలి.

2) సంబంధిత సమాధానం రాసిన పరిగణనలోకి తీసుకోవాలి.

15. 
- పేరాగ్రాఫ్‌లోని విషయాన్ని అర్థం చేసుకొనుట - 1 మార్కు
- ఉదాహరణ / విశ్లేషణలతో పేరాగ్రాఫ్‌లోని విషయాన్ని అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం - 2 మార్కులు
- విషయం ఆధారంగా ముగింపు / సలహాలు ఇవ్వటం - 1 మార్కు

16. మీ కివ్వబడిన భారత దేశ పటంలో క్రింది వానిని గుర్తించండి.




❖ పడమర వైపు ప్రవహించే ఏ నది అయినా పరిగణనలోనికి తీసికోవాలి.

* పడమర వైపు ప్రవహించే ఏ నది అయినా పరిగణనలోనికి తీసికోవాలి.

17. పశ్చిమాసియా వెళ్లిన భారత వలస కార్మికుల దుర్భర పరిస్థితులపై మీ స్పందన ఏమిటి?

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| **1. కీలక పదాలు** | ● **దళారుల చేతిలో మోసపోవటం** |
| **2. స్పందన**<br>**3. ముగింపు** | ● **చట్టబద్ధం కాని విధానాలు**<br>● **తాత్కాలిక ఒప్పందాలు**<br>● **కుటుంబానికి దూరంగా ఉండటం**<br>● **పని ప్రదేశంలో సౌకర్యాల లేమి**<br>● **నివాస ప్రదేశం అనారోగ్యకరంగా ఉండటం**<br>● **వాతావరణ పరిస్థితులకు సర్దుబాటు కాకపోవటం**<br>● **వీసా మరియు పాస్‌పోర్టు ఇబ్బందులు**<br>● **ఆహారపు అలవాట్లలో మార్పు**<br>● **సామాజిక పరిస్థితులు** |

**సూచన** :1) ఏవైనా 8 పాయింట్లు వ్రాస్తే 4 మార్కులు ఇవ్వాలి.

2) సంబంధిత సమాధానాన్ని కూడా పరిగణనలోనికి తీసుకోవాలి.

(లేదా)

మీ ప్రాంతంలోని పర్యావరణ సమస్యలపై మీ జిల్లా కలెక్టర్‌కు ఉత్తరం రాయుము

సూచికలు :

తేది :

స్థలం :

శ్రీయుత కలెక్టర్ గారికి,

.........................................

ఇట్లు

భవదీయుడు

.............. 1 మార్కు

- విషయ విశ్లేషణకు 3 మార్కులు
- విషయ విశ్లేషణకు సంబంధించి ఉదాహరణకు :

పరిసరాలలో చెత్తా చెదారం,

పరిశ్రమల కాలుష్యం,

డ్రైనేజి సమస్యలు మొదలైనవి.

## విభాగం - 4

ప్రతి ప్రశ్నకు అర మార్కు - (1/2 × 10 = 5 మార్కులు)

18) C

19) A

20) C

21) D

22) A

23) C

24) D

25) C

26) C

27) D

## Paper II

| క్ర. | విద్యా ప్రమాణాలు | విభాగం | విభాగం | విభాగం | విభాగం | మొత్తం | భారత్వం |
|---|---|---|---|---|---|---|---|
| 1 | విషయావగాహన | 1(4) | 2(2) | 3(1) | 10(1/2) | 16 | 40% |
| 2 | ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసికొని, వ్యాఖ్యానించుట | 1(4) | - | - | - | 4 | 10% |
| 3 | సమాచార నైపుణ్యాలు | - | 1(2) | 4(1) | - | 6 | 15% |
| 4 | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన, ప్రశ్నించుట | 1(4) | - | - | - | 4 | 10% |
| 5 | పట నైపుణ్యాలు | 1(4) | 1(2) | - | - | 6 | 15% |
| 6 | ప్రశంస, సున్నితత్వం | - | 2(2) | - | - | 4 | 10% |

## SOCIAL STUDIES, Paper-II

**(Contemporary world and India)**

(Telugu Version)

**Time : 2 Hours, 45 Minutes** **Maximum Marks : 40**

**Instructions :**

1. Read the following question paper and understand every question thoroughly without writing anything. 15 minutes time is allotted for this.
2. Answer **all** questions from the given four sections.
3. In Section-III, every question has an internal choice. Answer **anyone** alternative.
4. Write answers to the objective type questions (Section-IV) on the answer booklet only.

SECTION I 7×1=7

**సూచనలు :** i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

ii) ప్రతి ప్రశ్నకు ఒక మార్కులు.

iii) ప్రతి ప్రశ్నకు 1 నుండి 2 వాక్యాలలో సమాధానం వ్రాయుము.

1. 'పంచశీల' అనగానేమి?
2. ఉచిత న్యాయసహాయాన్ని పొందడానికి ఏవరు అర్హులు?
3. నెహ్రూ ప్రవేశపెట్టిన ఏవైన రెండు గ్రామీణ అభివృద్ధి పథకాలను రాయండి.

ఈక్రింది పట్టికను చదివి 4 నుండి 7 వరకు గల ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

పార్లమెంట్‌లో వివిధ రాజకీయ పార్టీల బలబలాలు

| క్ర.సం. | రాజకీయ పార్టీ పేరు | సంవత్సరం 1952 | సంవత్సరం 1962 |
|---|---|---|---|
| 1 | భారత జాతీయ కాంగ్రెస్ | 364 | 361 |
| 2 | కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియ | 16 | 29 |
| 3 | సోషలిస్టు పార్టీ | 12 | 12 |
| 4 | కిసాన్ మజ్దూర్ పార్టీ | 09 | - |
| 5 | పిపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్ | 07 | - |
| 6 | గణతంత్ర పరిషత్తు | 06 | - |
| 7 | ఇతరు | 38 | 27 |
| 8 | స్వతంత్ర అభ్యర్థులు | 37 | 20 |

4. ఏ రాజకీయ పార్టీ పార్లమెంట్‌లో తమబలాన్ని 1952 కంటే 1962లో ఎక్కువ పొందినది?

5. 1962 నాటికి కనుమరుగైన రాజకీయ పార్టీలు ఏమి?

6. 1952లో అత్యధిక స్థానాలు పొందిన పార్టీ ఏది?

7. 1952 కంటే 1962 నాటికి తమ సంఖ్యాబలాన్ని కోల్పోయిన రాజకీయ పార్టీలు ఏవి?

## SECTION II

$6 \times 2 = 12$

**సూచనలు :** i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

ii) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

iii) ప్రతి ప్రశ్నకు 4 నుండి 5 వాక్యాలలో సమాధానం వ్రాయుము.

iv) 8వ ప్రశ్నకు సమాధానాన్ని మీకు ఇవ్వబడిన పటంలో రాయండి.

8. గాంధీజీ హత్య ఉదంతాన్ని సంక్షిప్తంగా రాయండి.

9. భారత రాజ్యాంగం యొక్క నాలుగు ప్రధాన లక్షణాలను రాయండి.

10. కింది పట్టికను పరిశీలించి మొదటి ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న దేశాల సైనిక ఖర్చును విశ్లేషించండి.

| క్రమసంఖ్య | సంవత్సరం | సైనిక ఖర్చు (మిలియన్ పౌండ్లలో) |
|---|---|---|
| 1 | 1880 | 132 |
| 2 | 1890 | 158 |
| 3 | 1900 | 205 |
| 4 | 1910 | 188 |
| 5 | 1914 | 397 |

11. మీకియబడిన ఇండియా అవుట్‌లైన్ పటంలో క్రింది రాష్ట్రాలను గుర్తించి రాయండి.

ఎ) అసాం　　బి) పంజాబ్

సి) ఆంధ్రప్రదేశ్　　డి) బీహార్

12. 'అడవులను కాపాడటం' అనే అంశంపై రెండు నినాదాలు రాయండి.

13. 'బాలికా విద్య' పై ఒక కరపత్రం తయారుచేయండి.

## SECTION III　　4 × 4 = 16

**సూచనలు :** i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

ii) ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.

iii) ప్రతి ప్రశ్న నుండి అంతర్గతంగా ఒక ప్రశ్నను ఎన్నుకొని సమాధానం వ్రాయుము.

iv) ప్రతి ప్రశ్నకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానం వ్రాయుము.

14ఎ) ప్రపంచ యుద్ధాలకు జాతీయ వాదం ఎలా దోహదపడింది?

లేదా

బి) దేశ విభజన సామాన్య ప్రజానీకంపై ఎలా ప్రభావితం చూపింది?

15ఎ) ఈ క్రింది పేరాగ్రాఫ్‌ను చదివి వాఖ్యానించండి.

బ్రిటన్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమును సంప్రదించకుండానే భారతదేశం యుద్ధంలో పాల్గొంటుందని నిర్ణయం తీసుకుంది. దీంతో కాంగ్రెస్ సతమతమైపోయింది. అనేక మంది కాంగ్రెస్ నాయకులు హిట్లర్‌ని ముస్సోలినిని, ఫాసిజాన్ని వ్యతిరెకించారు. ఇతర స్వతంత్ర దేశాలను జయించటానికి

ప్రయత్నిస్తున్న ఫాసిస్ట్ శక్తులను ఎదుర్కొవాలన్న కృత నిశ్చయంతో వాళ్ళు ఉన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం ఇవ్వకుండా ఫాసిస్టులపై తమ పోరాటంలో భారతదేశం మద్దతు ఇవ్వాలని కోరుకోవటంలో అవలంబిస్తున్న ద్వంద ప్రమాణాలను బ్రిటిష్ గుర్తింస్తుందని కాంగ్రెస్ ఆశించింది.

బ్రిటిష్ వారి ద్వంద ప్రమాణాలపై వ్యాఖ్యానించండి.

లేదా

బి) బెంగాల్‌లో పెద్ద భూస్వాములనుంచి భూమికి సాగుకు తీసుకున్న చిన్న, పేద రైతులు ఆందోళన చేయసాగారు. ఆ సమయంలో కౌలు కింద తమకు సగం, లేదా అంతకంటే తక్కువ ఇస్తుండగా తమ వాటాని మూడింట రెండు వంతులకు పెంచాలని వాళ్ళ కోరారు దీనిని 'తేభాగ' ఉద్యమం అంటారు. దీనికి ఆ రాష్ట్ర కిసాన్ సభ నేతృత్వం వహించింది.

పై పేరాను చదివి చిన్న పేద రైతుల డిమాండ్లను సమర్థిస్తావా? అయితే ఎలా? వ్యాఖ్యానించుము.

16ఎ) భారత, పాకిస్తాన్‌ల అభివృద్ధికి శాంతియుత పరిస్థితులు ఎంత మేరకు దోహదపడతాయి? చర్చించండి.

లేదా

బి) రష్యా విప్లవం రష్యన్ సమాజంలో తీసుకవచ్చిన మార్పులు ఏవి?

17. మీకియబడిన యూరప్ పటాన్ని క్రింది ప్రశ్నకు జవాబు రాయుము.

అక్షరాజ్యాలను, మరియు మిత్రరాజ్యాల జాబితాను తయారు చేయుము.

లేదా

యూరప్ పటాన్ని పరిశీలించి వార్సా కూటమికి చెందిన రెండు దేశాలను మరియు నాటో కూటమికి చెందిన రెండు దేశాలను రాయుము.

SECTION IV $10 \times 1/2 = 5$

**సూచనలు :** i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

ii) ప్రతి ప్రశ్నకు 1/2 మార్కులు.

iii) ప్రతి ప్రశ్నకు నాలుగు సమాధానాలు ఇవ్వబడినాయి – సరియైన సమాధానాన్ని ఎన్నుకొని, ప్రతి ప్రశ్న సంఖ్యను మరియు సమాధానానికి సంబంధించిన ఆంగ్ల అక్షరం A/B/C/D ని మీకివ్వబడిన సమాధాన పత్రంలో రాయండి.

18. ప్రచ్ఛన్న యుద్ధం ఏ రెండు దేశాలకు చెందినది ..........

(A) జపాన్ – అమెరికా (B) రష్యా – జర్మనీ

(C) రష్యా – అమెరికా (D) బ్రిటన్ – ఫ్రాన్స్

19. రాయల్ నౌక దళం సమ్మెకు సంబంధం లేని డిమాండ్లు ..........

(A) నాసిరక ఆహారం

(B) బ్రిటిష్ అధికారుల ప్రవర్తన

(C) భారత జాతీయ సైనికుల విడుదల

(D) పదోన్నతలు

20. రష్యాలో వచ్చిన ఫిబ్రవరి విప్లవం ముఖ్య ఫలితం ..........

(A) జార్ చక్రవర్తి పారిపోవడం

(B) మహిళ సాధికారిత

(C) మొదటి ప్రపంచ యుద్ధము ముగింపు

(D) లెనిన్ అధికారంలోకి రావడం

21. ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయం ఎచ్చట కలదు ..........

(A) జెనివా (B) స్విట్జర్లాండ్

(C) న్యూయార్క్ (D) ఫ్రాన్స్

22. పంచశీల ఒప్పందం ఏ రెండు దేశాల మధ్య జరిగింది ..........

(A) భారతదేశం – చైనా (B) భారతదేశం – శ్రీలంక

(C) చైనా – రష్యా (D) చైనా – మయాన్మార్

23. మైరా పైబి ఉద్యమం ఈ రాష్ట్రానికి చెందినది ..........

(A) మణిపూర్ (B) పంజాబ్

(C) జార్ఖండ్ (D) అసోం

24. సూయజ్ కాలువను ఎవరు జాతీయం చేశారు ..........

(A) అబ్దుల్ నాజర్ (B) చర్చిల్

(C) జార్జి వాషింగ్టన్ (D) బిస్మార్క్

25. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ఏర్పడిన అంతర్జాతీయ సంస్థ ..........

(A) ప్రపంచ బ్యాంకు (B) నానా జాతి సమితి

(C) అంతర్జాతీయ ద్రవ్య సంస్థ (D) అసియా బ్యాంకు

26. క్విట్ ఇండియా ఉద్యమాన్ని ఎవరు నడిపారు ..........

(A) సుభాష్ చంద్రబోస్ (B) గాంధీజీ

(C) జవహర్‌లాల్ నెహ్రూ (D) డా.బి.ఆర్. అంబేద్కర్

27. రైతాంగ ఉద్యమాలతో సంబంధం గల పార్టీ ..........

(A) జస్టిస్ పార్టీ (B) రిపబ్లికన్ పార్టీ

(C) కమ్యూనిస్టు పార్టీ (D) జనసంఘ్

## SOCIAL STUDIES

## (RESOURCE DEVELOPMENT & EQUITY)

## PRINCIPLES OF VALUATION - (TELUGU VERSION)

**<u>సాధారణ సూచనలు:</u>**

1) ప్రతి ఉపాధ్యాయుడు ప్రశ్నా పత్రమును క్షుణ్ణంగా చదవాలి.

2) ప్రతి ప్రశ్నకు సమాధానం తెలిసి ఉండాలి.

3) పట నైపుణ్యాలలో పటాన్ని క్షుణ్ణంగా పరిశీలన చేసి ఉండాలి.

4) ప్రతి ప్రశ్నకుగల సూచికలను అవగాహన చేసుకొని మూల్యాంకనం చేయాలి.

5) బహుళ సమాధానాలు వచ్చే ప్రశ్నలకు భిన్నకోణాలలో ఆలోచించి మూల్యాంకనం చేయాలి.

6) విద్యార్థులు సొంతంగా రాసిన సమాధానం ఇవ్వబడిన సూచికలకు అనుగుణంగా ఉండి ఇచ్చిన కీలక పదాలు లేకపోయినా పరిగణనలోనికి తీసుకొని మూల్యాంకనం చేయాలి.

7) వ్యాసరూప సమాధాన ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానం ఉండాలి.

8) లఘు సమాధాన ప్రశ్నలకు 4 లేదా 5 వాక్యాలలో సమాధానం ఉండాలి.

9) అతి లఘు సమాధాన ప్రశ్నలకు 1 లేదా 2 వాక్యాలలో సమాధానం ఉండాలి.

10) పిల్లలు రాసిన సమాధానాలలో పిల్లల దృక్పథం, అవగాహనలను పరిశీలించి మూల్యాంకనం చేయాలి.

11) 1/4 మార్కులు వేయరాదు.

12) పాస్‌కు దగ్గరలో ఉన్న పేపర్లను జాగ్రత్తగా మరొకసారి పరిశీలించాలి.

13) నాలుగు మార్కుల ప్రశ్నల సమాధానంలో ఎక్కువగా రాత దోషాలు ఉన్నట్లయితే అరమార్కు తగ్గించాలి.

**<u>విభాగం - 1</u>**

1. పంచశీల అనగానేమి?

సమాధానం : భారత-చైనాల మధ్య జరిగిన శాంతి ఒప్పందం - 1 మార్కు

2. ఉచిత న్యాయ సహాయం పొందడానికి ఎవరు అర్హులు

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| 1. కీలక పదాలు | ● యస్‌సి, యస్‌టీలు<br>● మానవ అక్రమ రవాణా బాధితులు, బిక్షగాళ్ళు<br>● స్త్రీలు, పిల్లలు<br>● మతి స్థిమితంలేని వారు, వికలాంగులు<br>● ప్రకృతి విపత్తులు, పారిశ్రామిక విపత్తులకు, వైషమ్యాలకు గురైనవారు<br>● పారిశ్రామిక కార్మికులు<br>● వ్యభిచార వృత్తి<br>● బాలనేరస్తులు<br>● లక్షరూపాయల లోపల వార్షిక ఆదాయం గలవారు |

**సూచనలు :** ♦ ఏవైన రెండు పాయింట్ల రాసినట్లయితే 1 మార్కు ఇవ్వాలి.

3. నెహ్రూ ప్రవేశ పెట్టిన ఏవైన రెండు గ్రామీణ అభివృద్ధి పథకాలను రాయండి.

సమాధానం :

భూసంస్కరణలు

వ్యవసాయ సహకార సంఘాలు

స్థానిక స్వపరిపాలన

సూచన : ఏవైనా రెండు పాయింట్లు రాసిన 1 మార్కు

4. ఏఏ రాజకీయ పార్టీలు పార్లమెంటులో తమ బలాలు 1652 కంటే 1962లో ఎక్కువ పొందినాయి.

సమాధానం : కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా - 1 మార్కు

5. 1962 నాటికి కనుమరుగైన రాజకీయ పార్టీలు ఏవి?

సమాధానం :

కిసాన్ మజ్దూర్ పార్టీ

పీపుల్స్ డెమోక్రటిక్ ఫ్రంట్

గణతంత్ర పరిషత్

సూచన: ఏవైనా రెండు రాజకీయ పార్టీల పేర్లు వ్రాస్తే - 1 మార్కు ఇవ్వాలి.

6. 1952లో అత్యధిక స్థానాలు పొందిన పార్టీ ఏది?

సమాధానం :

భారతజాతీయ కాంగ్రెస్

7. 1952 కంటే 1962 నాటికి తమ సంఖ్యా బలాన్ని కోల్పోయిన రాజకీయ పార్టీలు ఏవి?

సమాధానం :

భారత జాతీయ కాంగ్రేస్ – 1 మార్కు

## విభాగం – 2

8. గాంధీజీ హత్య ఉదంతాన్ని సంక్షప్తంగా రాయండి.

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| 1. కీలక పదాలు | ● మత ఘర్షణలు |
| 2. క్రమం | ● ఒక వర్గం వారికి గాంధీపై గల ద్వేషం<br>● సర్వ మత ప్రార్థనలు<br>● నాథురాం గాడ్సే |

**సూచనలు :** ♦ నాలుగు పాయింట్లకు 2 మార్కులు

9. భారత రాజ్యాంగం యొక్క నాలుగు ప్రధాన లక్షణాలను రాయండి.

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| 1. కీలక పదాలు | ● పార్లమెంటరీ వ్యవస్థ<br>● సమాఖ్య వ్యవస్థ<br>● ఒకే న్యాయ వ్యవస్థ<br>● ఏక పౌరసత్వం |

**సూచనలు :** ♦ నాలుగు పాయింట్లకు 2 మార్కులు. ఇంకా సంబంధిత సమాధానం రాసినా పరిగణలోకి తీసుకోవాలి.

10. పట్టికలోని దత్తాంశాలను ప్రతిబింబించడం - 1 మార్కు

పట్టికలోని దత్తాంశాల విశ్లేషణ - 1 మార్కు

11. ఇండియా పటం.




12. 'అడవులను కాపాడటం' అనే అంశంపై రెండు నినాదాలు రాయండి.

- రెండు భాగాలుండాలి.
- అర్థవంతంగా ఉండాలి.

13. బాలికా విద్యపై కరపత్రం తయారుచేయండి.

కరపత్రం

| | | |
|---|---|---|
| ఉద్దేశ్యం | - | 1/2 |
| విశ్లేషణ | - | 1 |
| ముగింపు | - | 1/2 |

## విభాగం 3

14. ప్రపంచ యుద్ధాలకు జాతీయ వాదం ఎలా దోహదపడింది?

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| 1. కీలక పదాలు | ● జాతీయ రాజ్యాల ఆవిర్భావం |
| 2. విశ్లేషణ | ● తమ జాతి పట్ల మితిమీరిన గర్వం, ఇతరుల పట్ల ద్వేషం<br>● ప్రపంచాధిపత్య కాంక్ష<br>● ఫాసిజం మరియు నాజీజంధోరణులు<br>● అధికార కేంద్రాలు, సైనిక కూటములు<br>● వ్యాపార, దౌత్యపరమైన పోటీ<br>● అభద్రతా భావం |

**సూచన** :1) ఏవైనా 4 పాయింట్లు వ్రాయాలి.

2) ప్రతి పాయింటుకు 1 మార్కు

(లేదా)

దేశ విభజన సామాన్య ప్రజానీకంపై ఎలా ప్రభావితం చూపింది?

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| 1. కీలక పదాలు | ● అభద్రతా భావం |
| 2. సమస్య, విశ్లేషణ, ప్రభావం | ● పరస్పర ద్వేషభావాలు<br>● స్థానచలనం<br>● లూటీ, దహనాలు, హత్యలు<br>● కాందిశీకులు<br>● శరణార్థ శిబిరాలు<br>● రవాణా సమస్యలు<br>● నిరుద్యోగం |

**సూచనలు** :1) ఏవైనా 4 పాయింట్లు వ్రాయాలి.

2) ప్రతి పాయింటుకు 1 మార్కు

3) సంబంధిత సమాధానాన్ని పరిగణనలోకి తీసుకోవాలి.

15. ♦ పేరాగ్రాఫ్‌లోని విషయాన్ని అర్థం చేసుకొనుట - 1మార్కు

♦ ఉదాహరణ / విశ్లేషణలతో పేరాగ్రాఫ్‌లోని విషయాన్ని అర్థం చేసుకొని వ్యాఖ్యానించటం - 2 మార్కులు

♦ విషయం ఆధారంగా ముగింపు / సలహాలు ఇవ్వటం - 1 మార్కు

16ఎ) భారత పాకిస్థాన్‌ల అభివృద్ధికి శాంతియుత పరిస్థితులు ఎంత మేరకు దోహదపడతాయి? చర్చించండి.

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| **1.** కీలక పదాలు | ● సంస్కృతి, నాగరికతలలో సామ్యత |
| **2.** విశ్లేషణ, | ● వ్యాపారవాణిజ్యాలు, క్రీడలు<br>● అంతర్గత అస్థిరత<br>● అణ్వాయుధాలు<br>● పరస్పర సహకారంతో అభివృద్ధి |

**సూచన** :1) ఏవైనా 4 పాయింట్లు వ్రాయాలి.

2) ప్రతి పాయింటుకు 1 మార్కు

3) సంబంధిత సమాధానాన్ని పరిగణనలోకి తీసుకోవాలి.

(లేదా)

బి. రష్యా విప్లవం రష్యన్ సమాజంలో తీసుకు వచ్చిన మార్పులు ఏవి?

| సూచికలు | ఆశించిన సమాధానం |
|---|---|
| **1.** కీలక పదాలు | ● జార్ పాలన అంతం |
| **2.** మార్పులు | ● యు.ఎస్.ఎస్.ఆర్. ఆవిర్భావం<br>● పారిశ్రామికీకరణ<br>● ఉమ్మడి వ్యవసాయ క్షేత్రాలు<br>● భూ సంస్కరణలు<br>● స్వేచ్ఛా మార్కెట్ రద్దు<br>● పని ప్రదేశంలో దుర్భర పరిస్థితులు<br>● విస్తృత విద్యా విధానం<br>● ఆదర్శ గృహవసతి<br>● జీవన ప్రమాణాల పెంపు<br>● ఫ్యాక్టరీలలో శిశు సంరక్షణ కేంద్రాలు<br>● అంతర్జాతీయ మార్కెట్‌కు దూరం<br>● ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానం |

సూచన :1) ఏవైనా 8 పాయింట్లు వ్రాయాలి.

2) ప్రతి పాయింటుకు 1/2 మార్కు

3) సంబంధిత సమాధానాన్ని పరిగణనలోకి తీసుకోవాలి.

17ఎ. అక్షరాజ్యాల మరియు మిత్రరాజ్యాల జాబితాను తయారు చేయుము.

| అక్షరాజ్యాలు | మిత్రరాజ్యాలు |
|---|---|
| ● జర్మనీ<br>● ఇటలీ | ● బ్రిటన్<br>● ఫ్రాన్స్<br>● అమెరికా<br>● రష్యా<br>● చైనా |

సూచనలు : ♦ అక్షరాజ్యాలకు – 2 మార్కులు

♦ మిత్రరాజ్యాలకు – 2 మార్కులు

(లేదా)

యూరప్ పటాన్ని పరిశీలించి వార్సా కూటమికి చెందిన రెండు దేశాలను మరియు నాటో కూటిమికి చెందిన రెండు దేశాలను వ్రాయుము.

| వార్సా కూటమి | నాటో కూటమి | |
|---|---|---|
| ● రష్యా<br>● పోలెండ్<br>● చెకస్లోవేకియా<br>● హంగరీ<br>● రుమేనియా<br>● బల్గేరియా | ● పోర్చుగల్<br>● స్పెయిన్<br>● ఫ్రాన్స్<br>● బెల్జియం<br>● యునైటెడ్ కింగ్ డమ్<br>● స్విట్జర్లాండ్<br>● ఇటలీ | ● ఐస్‌లాండ్<br>● ఐర్లాండ్<br>● అండొర్రా<br>● మొనాకో<br>● శాన్‌మారినో<br>● లగ్జంబర్గ్<br>● నార్వే<br>● పశ్చిమ జర్మనీ |

సూచనలు : ♦ వార్సాకూటమిలోని ఏ 2 దేశాల పేర్లురాసిన – 2 మార్కులు ఇవ్వాలి.

♦ నాటో కూటమిలోని ఏ 2 దేశాల పేర్లు రాసిన – 2 మార్కులు ఇవ్వాలి.

## విభాగం - 4

ప్రతి ప్రశ్నకు అర మార్కు - (1/2 × 10 = 5 మార్కులు)

18) C
19) D
20) A
21) C
22) A
23) A
24) A
25) B
26) B
27) C

ఈ సూచికల ఆధారంగా పేపర్లు దిద్దిన తర్వాత మార్కుల ఆధారంగా గ్రేడింగ్ ఇవ్వాలి.

**గ్రేడింగ్ :-**

6,7,8,9,10 తరగతులకు సంగ్రహణాత్మక మూల్యాంకనంలో వచ్చిన ఆధారంగా క్రింది విధంగా గ్రేడ్ ఇవ్వాలి.

| గ్రేడ్ | మార్కులు | | | గ్రేడ్ పాయింట్స్ | స్థాయి సూచికలు |
|---|---|---|---|---|---|
| | 80 మార్కులు | 20 మార్కులు | 100 మార్కులు | | |
| A1 | 72.1-80.0 | 18.1-20 | 91-100 | 10 | Outstanding |
| A2 | 64.1-72.0 | 16.1-18.0 | 81-90 | 9 | Excellent |
| B1 | 56.1-64.0 | 14.1-16.0 | 71-80 | 8 | Best |
| B2 | 48.1-56.0 | 12.1-14.0 | 61-70 | 7 | Good |
| C1 | 40.1-48.0 | 10.1-12.0 | 51-60 | 6 | Average |
| C2 | 32.1-40.0 | 8.1-10.0 | 41-50 | 5 | To be improved |
| D | 27.1-32.0 | 7.0-8.0 | 35-40 | 4 | Needs Support |
| E | 0-27.0 | 0-6.9 | 0-34 | 3 | Needs help |

# సాంఘికశాస్త్రం - ప్రశ్నాపత్రం రూపకల్పన - మార్గదర్శకాలు

## ప్రశ్నాపత్రం తయారు చేయడానికి మార్గదర్శకాలు :

- ప్రశ్నల వారీగా, విద్యాప్రమాణాలవారీగా భారత్వాన్ని తయారుచేసుకోవాలి.
- భారత్వాన్ని తయారుచేసిన తర్వాత ప్రశ్నల ఎంపిక సమయంలో అన్ని పాఠాలను దృష్టిలో ఉంచుకోవాలి.
- గత ప్రశ్నపత్రాలను పరిశీలించి, ప్రశ్నల స్వభావాన్ని అర్థం చేసుకోవాలి.
- ప్రశ్నలు పునరావృతం (Repeat) కాకుండా సూచుకోవాలి.
- ప్రశ్నపత్రం తయారుచేయడానికి గైడ్స్‌గానీ, స్టడీమెటీరియల్‌గానీ ఉపయోగించకూడదు.
- పుస్తకంలోని ప్రశ్నలను యధాతథంగా ఇవ్వకూడదు.
- ప్రశ్నాపత్రం తయారీకి ముందే పాఠ్యాంశాలకు అనుగుణంగా సమాచార పట్టికలు, గ్రాఫ్‌లు సిద్ధం చేసి ఉంచుకోవాలి.
- పటనైపుణ్యాలలో పటాలను గీయడం, చదవడం, గుర్తించడంలో రెండింటిని ఇవ్వాలి.
- ప్రశ్నల స్వభావం జ్ఞాపకం చేసికోవడం కాకుండా పిల్లలు ఆలోచన చేసి, విశ్లేషణ చేసి సమాధానం రాసేలా ఉండాలి.
- ప్రశంస, సున్నితత్వంలో ప్రతిసారీ ఒకే విధంగా ఇవ్వకుండా నినాదాలు, లేఖ, కరపత్రం, గొప్పవ్యక్తుల గుణాలు వంటివి ఇవ్వాలి.
- బహుళైచ్ఛిక ప్రశ్నలలో సంవత్సరాలు, వ్యక్తులపేర్లు, ప్రదేశాల వంటి వాటిని ఇవ్వకూడదు.
- బహుళైచ్ఛిక ప్రశ్నలలో భావనల ఆధారంగా పిల్లలు ఆలోచించి సమాధానం రాసేటట్లుగా ఉండాలి.
- బహుళైచ్ఛిక ప్రశ్నలలో కింది ఇచ్చే 4Options లో సందిగ్ధత / అస్పష్టత ఉండరాదు. సమాధానాలు దగ్గరి సంబంధాలు కలిగి ఉండాలి.
- పటనైపుణ్యాలలో గుర్తింపుకు ఇచ్చే అంశాలు, పాఠ్యాంశంలో చర్చించినదై ఉండాలి.
- వ్యాసరూప, లఘు సమాధాన ప్రశ్నలు ఇచ్చేటప్పుడు సమాధానం పాయింట్స్‌ను (నిడివిని) దృష్టిలో ఉంచుకోవాలి. తక్కువ సమాధానం ఉండే ప్రశ్నలు వ్యాసరూప ప్రశ్నలుగా ఇవ్వరాదు.

## విషయావగాహన - ప్రశ్నల వారీగా స్వభావం

### వ్యాసరూప ప్రశ్నలు - స్వభావం

- వ్యాసరూప సమాధాన ప్రశ్నలు ప్రధానంగా 8 నుండి 10 వాక్యాలలో జవాబులు రాయడానికి వీలుగా ఉండాలి.
- ఇవి పిల్లల ఆలోచనా శక్తి, అభివ్యక్తీ సామర్థ్యం అంచనా వేయడానికి ఉపయోగపడతాయి.
- సమకాలీన అంశాల గురించి ప్రతిస్పందించడం, దైనందిన జీవితానికి అన్వయించుకోవడం, స్వీయ అనుభవాలు, అభిప్రాయాలు వ్యక్తపరచడం, వివిధ అంశాల పట్ల అంగీకారాన్ని, అన్ అంగీకారాన్ని, అభిప్రాయాలను హేతుబద్ధంగా వివరించ గలగటం వంటివి రాయటానికి వీలుగా ప్రశ్నలు ఉండాలి. ఈ ప్రశ్నలు ఉండాలి. వీలైనంత మేరకు బహుళసమాధానాలు రాయటానికి, విశ్లేషించి రాయటానికి లేదా విభిన్న కోణాల్లో ఆలోచించి రాయటానికి వీలుగా ప్రశ్నలు ఉండాలి.

- పిల్లల ఊహకు, స్థాయికి అనుగుణంగా ప్రశ్నలు ఉండాలి.

## లఘు సమాధాన ప్రశ్నలు - స్వభావం

లఘుసమాధాన ప్రశ్నలు 5, 6 వాక్యాలలో జవాబులు రాయడానికి వీలుగా ఉండాలి. ప్రశ్నలు భావనలు, ఉపభావనల అవగాహనను పరీక్షించేవిగా ఉండాలి. దీని కొరకు లఘు సమాధాన ప్రశ్నలను కింది విధంగా ఇవ్వవచ్చు.

- కారణాలు
- పోలికలు - బేధాలు
- వర్గీకరించడం
- నిర్వహించడం
- ఉదాహరణలు ఇప్పుడు, వివరించడం.... మొదలగునవి.

## అతిలఘు సమాధాన ప్రశ్నలు

అతిలఘు సమాధాన ప్రశ్నలలో ఉపభావనలకు సంబంధించిన విద్యార్థుల అవగాహనను అంచనావేయడానికి ఉద్దేశించబడినది. దీని క్రింద ఇచ్చే ప్రశ్నలు క్రింది సూచికలు కలిగి ఉండాలి.

- ఉదాహరణలు
- సలహాలు, సూచనలు
- ఉద్దేశాలు, లక్ష్యాలు
- పోలికలు - భేదాలు

## లక్ష్యాత్మక ప్రశ్నలు

లక్ష్యాత్మక ప్రశ్నలు పిల్లల అవగాహనను అంచనా వేయడానికి ఉద్దేశించబడింది. దీనిలో సంవత్సరాలు, వ్యక్తులు - ప్రదేశాలపేర్లు, అబ్రివేషన్స్ ఇవ్వరాదు. ఎందుకంటే వీటన్నింటికి పిల్లలు జ్ఞప్తికి తెచ్చుకుంటే తప్ప సమాధానాలు రాయలేరు. కాబట్టి లక్ష్యాత్మక ప్రశ్నలు భావనల ఆధారంగా ఇచ్చినట్లైతే రాసిన సమాధానాన్ని పిల్లలకు ఆ భావనలు అర్థమైనాయా, లేదా బట్టి అంచనా వేయవచ్చు.

అలాగే లక్ష్యాత్మక ప్రశ్నల కింద ఇచ్చిన Options మధ్య దగ్గర సంబంధం ఉండాలి. ఇచ్చిన Options లో ఒకటి చిన్నగా, మరొకటి పెద్దగా (పొడవుగా) ఉండరాదు. ఏదీకాదు, పైవన్నీ లాంటి Options ఇవ్వకూడదు.

**2. ఇచ్చిన అంశాన్ని చదివి, అర్థం చేసికొని, వ్యాఖ్యానించుట**

ఈ విద్యాప్రమాణం యొక్క ఉద్దేశం : ప్రతిరోజు పిల్లలు పాఠ్యపుస్తకాలు, వార్తాపత్రికలు చదువుతున్నారు. కానీ కొంతమంది పిల్లలు చదువగల్గుతున్నారు కానీ అర్థంచేసుకోలేక పోతున్నారు. చాలాకొద్ది మంది పిల్లలు చదువగల్గుతున్నారు, అర్థంచేసికొని వ్యాఖ్యానించగల్గుతున్నారు. వాస్తవానికి వ్యాఖ్యానించడం అంటే చదివిన విషయాన్ని అర్థం చేసుకొని, ఆలోచించి, సొంత అభిప్రాయాలు జోడించడాన్ని వ్యాఖ్యానించడం అంటారు.

ఒక విషయం పట్ల విద్యార్థులు వ్యాఖ్యానించగల్గితే ఆ విషయం పట్ల ఒక వైఖరి, సానుకూల దృక్పథం ఏర్పడి, ఒక rational citizen గా తయారు కావడానికి అవకాశం ఏర్పడుతుంది.

కాబట్టి ఈ సామర్థ్యం కింద ఇచ్చే పేరాగ్రాఫ్ క్రింది లక్షణాలను కలిగి ఉండాలి.

1. సమస్యను స్పృశించడం
2. అభిప్రాయాలతో ఏకీభవించడం, ఏకీభవించకపోవడం, సమర్థించడం, సమర్థించకపోవడం.
3. పేరాగ్రాఫ్‌లోని అంశాన్ని సమాజంలో అన్వయించడానికి అవకాశం ఉండడం.
4. బహుకోణాలలో విశ్లేషించడానికి అవకాశం ఉండడం.
5. నిత్యజీవితానికి దగ్గరగా ఉండడం.

పైన తెల్పిన లక్షణాలున్న పేరా / 4 వాక్యాలు ఇవ్వాలి. దీని గురించి మీకు ఏమి అర్థం అయ్యింది? మీ అభిప్రాయం తెల్పండి అని అడగవచ్చు. లేదా దీంట్లో విషయంతో మీరు ఏకీభవిస్తున్నారా? ఎందుకు అని అడగవచ్చు. లేదా చదివిన విషయం గురించి మీరు ఏమి అనుకుంటున్నారో దీని పరిణామాలు ఎలా ఉంటాయి? అని అడగవచ్చు.

ఇవ్వకూడనివి

1. Facts, Normal paragraphs ఇవ్వకూడదు.

**3. సమాచార నైపుణ్యాలు :**

సమాచార నైపుణ్యాల ఉద్దేశం : పిల్లలో పరిశోధన, విశ్లేషణ నైపుణ్యాలను పెంచడానికి ఉపయోగపడుతుంది. పిల్లలు సమాచారాన్ని సేకరించడం, నమోదు చేయడం, విశ్లేషణ చేయడం వంటి నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ఉద్దేశించబడినది. కాబట్టి దీనిలో ఇచ్చే ప్రశ్నలు క్రింది స్వభావం కల్గి ఉండాలి.

- పట్టికలు, గ్రాఫ్‌లు, పైచార్టులు, దత్తాంశాలు గల పేరాగ్రాఫ్‌లు విద్యాప్రమాణాలలో ఇవ్వాలి.
- పట్టిక విశ్లేషించడానికి అవకాశం ఉండాలి.
- వ్యాసరూప ప్రశ్నలలో విశ్లేషించడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. పట్టికలు, గ్రాఫ్‌లు ... వంటివి ఇచ్చి దీని ఆధారంగా రెండు, మూడు పేరాలు లేదా 8, 10 వాక్యాలు విశ్లేషణాత్మకంగా రాయమని అడగాలి. అలా కాకుండా పట్టిక ఇచ్చి ప్రశ్నలు అడగకూడదు. ఇది ఉన్నతస్థాయికి సరిపోదు.
- 4 మార్కులకు గాను 4 ప్రశ్నలు ఇవ్వడం కాకుండా విశ్లేషించడానికి ఇవ్వాలి.
- లఘు, అతిలఘు సమాధాన ప్రశ్నల్లో గ్రాఫ్ పట్టిక ఇచ్చి విశ్లేషణాత్మక ప్రశ్నలు ఇవ్వవచ్చు.
- పట్టిక ఇచ్చి గ్రాఫ్ రూపంలోనికి మార్చమని ఇవ్వరాదు. (ఇద్ది గణితశాస్త్ర స్వభావానికి చెందినది)
- సమాచారం (దత్తాంశంతో కూడినది) ఇచ్చి పట్టిక రూపంలోనికి మార్చేటప్పుడు పట్టికలో సరియగు శీర్షికలు ఎంపిక చేసుకొనేలా ఉండాలి.

**4. సమకాలీన అంశాలపై ప్రతిస్పందన - ప్రశ్నించడం :**

పాఠ్యాంశాలలో చర్చించిన, సంబంధం కలిగిన సంఘటనలు, సమస్యలు, వ్యక్తులు, ఉద్యమాలు, కొత్త అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలు, వివిధ విషయాలకు సంబంధించిన ప్రగతి వంటి అంశాల ఆధారంగా ప్రశ్నల రూపకల్పన జరగాలి.

ప్రధానంగా పాఠ్యాంశంలో చర్చించిన అంశాలను, పిల్లలు వారి స్థానిక పరిసరాలు / దైనందిన జీవితంలో అన్వయించేలా ప్రశ్నలు ఉండాలి. ఉదాహరణ ఎన్నికలలో ఎంపికయిన వారు ప్రజలకు సేవ చేస్తారు. అని ఉంటే మీ గ్రామంలో ఎంపికయినవారు ప్రజలకు ఎలా సేవ చేస్తున్నారు? వారి గురించి మీ అభిప్రాయం తెలుపండి. అని ఇలా అడుగవచ్చు.

**5. పటనైపుణ్యాలు**

- పటనైపుణ్యాలలో పటాలను గీయడం, చదడం, గుర్తించడం వంటివి ఇవ్వాలి.
- పటాలు గీయడం వల్ల విద్యార్థులకు భౌగోళిక అంశాలమీద పూర్తి అవగాహన ఏర్పడుతుంది. దీనివల్ల ఒక విషయంపై స్పష్టత వస్తుంది. కాబట్టి పటాలు గీయడం అనేది తరగతి గదుల్లో అభ్యాసం చేయించాలి. తరగతి స్థాయిని బట్టి పాఠశాల పటం మొదలుకొని ఇండియా పటం వరకు అభ్యాసం జరగాలి.
- పటాలను చదవడం : పటంలో ఇచ్చిన సమాచారం, గుర్తులు, రంగులు పరిశీలించి విశ్లేషణ చేయడంవల్ల భావనలపై మరింత అవగాహన వస్తుంది. కాబట్టి పాఠ్యపుస్తకంలోని పటాలు, ఇతర పటాలను తరగతిగదిలో పిల్లలచే విశ్లేషింపజేయాలి.

  పటంలో గుర్తించటం : దీనికింద తెలంగాణ, భారతదేశం, ప్రపంచపటాలను యూరప్, ఆఫ్రికా వంటివి ఇవ్వాలి. పటాలలో జిల్లాలు, రాష్ట్రాలు, రాజధానులు, నదులు, దేశాలు, రాజధానులు, ముఖ్యనగరాలు, ప్రధాన కేంద్రాలు, పర్వతాలు, పీఠభూములు, మైదానాలు, కర్మాగారాలు, ఖనిజాలు దొరికే ప్రాంతాలు, చారిత్రక ప్రదేశాల వంటివి ఇవ్వవచ్చు. వీటిని పటంలో గుర్తించేటప్పుడు తగిన గుర్తును సూచించి రాయాలి. కొన్ని పరోక్షంగా ఇవ్వాలి.

  ఉదా: 1. ఏదేని ఒక వేసవి విడిది కేంద్రం.

  2. హిమాచల్ ప్రదేశ్ యొక్క రాజధాని

  దీనివల్ల పిల్లలకు ఒకప్రదేశం యొక్క భౌతిక స్వరూపంతోబాటు భావనలపై కూడా అవగాహన ఏర్పడుతుంది.

**6. ప్రశంస – సున్నితత్వం**

ప్రశంస – సున్నితత్వం : మనిషిలో రానురాను స్పందించే గుణం తగ్గిపోతున్నది. విలువలు నశిస్తున్నాయి. ఎదుటి వ్యక్తిని గౌరవించడంలేదు. ప్రకృతిలోని వనరులను విచ్చలవిడిగా ఉపయోగిస్తున్నారు. వీటినన్నింటిని దృష్టిలో ఉంచుకొని పిల్లల్లో ప్రశంసించేగుణం, సమస్యల పట్ల స్పందించే దృక్పథం, ప్రకృతి వనరుల ప్రాముఖ్యతను గుర్తించడం వంటి వాటి మీద ప్రశ్నలు ఇవ్వాలి.

ప్రశ్నల స్వభావం

- ప్రకృతి వనరుల సంరక్షణ, సమస్యలు, సామాజిక చైతన్యం, గొప్పవ్యక్తుల గుణాలనుండి స్ఫూర్తి పొందడం వంటి వాటిపై ప్రశ్నలివ్వాలి.
- కరపత్రం, లేఖలు, నినాదాలు, గొప్పవ్యక్తులలో నచ్చినగుణాలు (అవి ఎందుకు నచ్చినవి), ప్రకృతిలో మానవజీవనం ముడిపడడం, సున్నితత్వం పెంచే సహాయం, సామాజిక స్పృహ వంటివి స్పృశించేలా ప్రశ్నలుండాలి. ప్రశంసిస్తూ వ్రాయండి. ... వంటివి ఇవ్వరాదు.

## సంగ్రహణాత్మక మూల్యాంకనం

**6 నుండి10 తరగతులు**

(ఎ) ప్రశ్నల సంఖ్య - భారత్వం

| విభాగం | ప్రశ్నల రకం | ప్ర.సంఖ్య మార్కులు (ఒక ప్రశ్నకు) | కేటాయించిన మార్కులు | మొత్తం | భారత్వం |
|---|---|---|---|---|---|
| I | లఘు సమాధాన ప్రశ్నలు | 7 | 1 | 07 | 17.5% |
| II | సంక్షిప్త సమాధాన ప్రశ్నలు | 6 | 2 | 12 | 30% |
| III | వ్యాసరూప ప్రశ్నలు | 4 | 4 | 16 | 40% |
| IV | లక్ష్యాత్మక ప్రశ్నలు | 10 | 1/2 | 05 | 12.5% |
| | మొత్తం | 27 | | 40 | 100% |

I. లఘు సమాధాన ప్రశ్నలు

ఎ) ఇవి మొదటి విభాగంలో ఉంటాయి.

బి) సమాధానం 1-2 వాక్యాలలో రాయాలి.

II. సంక్షిప్త సమాధాన ప్రశ్నలు :

ఎ) ఇది రెండవ విభాగంలో ఉంటాయి.

బి) సమాధానం 4-5 వాక్యాలలో రాయాలి.

III. వ్యాసరూప ప్రశ్నలు :

ఎ) ఇవి మూడవ విభాగంలో ఉంటాయి.

బి) సమాధానం 8-10 వాక్యాలలో రాయాలి.

**సూచనలు:**

సి) ఏ విద్యా ప్రమాణం నుండి అయిననూ ప్రశ్నలు అడుగవచ్చు.

డి) పుస్తకంలోని విషయం ఆధారంగా లేదా భావనల ఆధారంగా ప్రశ్నలు తయారు చేసి ఇవ్వాలి.

ఇ) సొంతమాటల్లో సమాధానాలుండాలి. భావనలకు సంబంధించిన కీలక పదాలు సమాధాన వాక్యాల్లో ఉండాలి.

IV. బహులైచ్ఛిక ప్రశ్నలు

ఎ) ఇచ్చిన 4 ఆప్షన్‌లలో సరి అయిన దానిని ఎన్నుకొని దానిని సూచించు అక్షరాన్ని (ఎ,బి,సి,డి) ( ) లో రాయాలి.

బి) జ్ఞాపక శక్తిని పరిశీలించేలా ప్రశ్నలు ఇవ్వకూడదు.

ఉదా॥ సం॥లు, వ్యక్తుల, స్థలాల, దేశాల మొ॥ పేర్లు

ఇ) ఖాళీలు, జతపరచుట ఇవ్వరాదు.

పై నాలుగు విభాగాలుగా ప్రశ్నపత్రం తయారు చేసేటప్పుడు ఈ కింది విద్యా ప్రమాణాల భారత్వాన్ని దృష్టిలో ఉంచుకోవాలి.

(బి) విద్యాప్రమాణాల వారిగా భారత్వం

| క్ర.సం | విద్యాప్రమాణం | మొత్తం మార్కులు | భారత్వం % |
|---|---|---|---|
| 1 | విషయావగాహన | 16 | 40% |
| 2 | ఇచ్చిన పాఠ్యాంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించుట | 4 | 10% |
| 3 | సమాచార నైపుణ్యాలు | 6 | 15% |
| 4 | సమకాలీన అంశాలపై ప్రతి స్పందనలు ప్రశ్నించుట | 4 | 10% |
| 5 | పట నైపుణ్యాలు | 6 | 15% |
| 6 | ప్రశంస-సున్నితత్వం | 4 | 10% |
| | మొత్తం | 40 | 100% |

**సూచనలు :**

1) ప్రశ్నపత్రం తయారు చేసేటప్పుడు ఈ భారత్వ పట్టికల ప్రకారం ప్రశ్నలు ఎంపిక చేయాలి.

2) పుస్తకంలోని ప్రశ్నలు ("బాక్స్"లోనివి, "మీ అభ్యసనాన్ని మెరుగుపరచుకోండి" లోనివి) ఇవ్వరాదు. భావనలతో సంబంధం కలిగిన ఇతర అంశాలు అడగవచ్చు.

3) వ్యాసరూప ప్రశ్నలకు మాత్రమే ఛాయిస్ ఉంటుంది.

4) పాఠాల వారీగా భారత్వం అవసరం లేదు.

**(సి) ప్రశ్నాపత్రం స్థాయి**

| క్ర.సం | విద్యాప్రమాణం | మొత్తం మార్కులు | భారత్వం |
|---|---|---|---|
| 1 | సులభం (Eassy) | 50% | 20 |
| 2. | మధ్యంతర (Moderate) | 30% | 12 |
| 3. | కఠినతర (Critical) | 20% | 8 |

## Social Studies, Paper - I

## (Resources Development and Equity)

(Telugu Version)

Parts A and B

Time : 2 Hours, 45 Minutes | Maximum Marks : 40

**Instructions :**

1. Read the whole question paper and understand every question thoroughly without writing anything and 15 minutes of time is allotted for this.
2. Answer the questions under Part 'A' on a separate answer sheet.
3. Write the answers to the questions under Part 'B' on the question paper itself and attach it to the answer sheets of Part 'A'.
4. Answer all questions from the given three Section I, II and III of Part 'A'.
5. In Section III every question has internal choice answer any one alternative.
6. Attach the given outline Map of India with the answer book of Part 'A'.

### Part - A

Time :2 Hours | Marks : 35

7x1=7

Section - I

**సూచనలు**

1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.
3. ప్రతి ప్రశ్నకు 1-2 వాక్యాలలో సమాధానం రాయండి.

1. పశ్చిమ విక్షోభాలు అని వేటినంటారు ?
2. ఆహార భద్రతలోని రెండు అంశాలు రాయండి?
3. నైపుణ్యం లేని కార్మికులు పశ్చిమదేశాలకు వలస వెళ్ళడానికి గల రెండు కారణాలను రాయండి.
4. అక్షరాస్యులుగా పరిగణించడానికి ప్రామాణికం ఏది ?
5. ప్రజాసదుపాయాలకు రెండు ఉదాహరణలివ్వండి.

సూచన : కింది పట్టికను పరిశీలించి 6, 7 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**స్థూలదేశీయోత్పత్తిలో వివిధ రంగాల వాటా**

| సంవత్సరం | వ్యవసాయం | ఆర్థిక | వ్యాపారం |
|---|---|---|---|
| 2011-12 | 16% | 18% | 27% |
| 2013-14 | 18% | 18% | 24% |

6. 2011-12 సంవత్సరంతో పోలిస్తే 2013-14లో ఏఏ రంగాలలో పెరుగుదల కనిపిస్తుంది?

7. వ్యవసాయ రంగం వాటా పెరగటానికి రెండు కారణాలు రాయండి?

## Section - II

**సూచన :** (6×2=12మా)

i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు

iii) ప్రతి ప్రశ్నకు 4 నుండి 5 వాక్యాలలో సమాధానం రాయండి.

8. భారతదేశ చిన్న ఉత్పత్తిదారులు మార్కెట్‌లో తట్టుకోవాలంటే ఏఏ అవసరాలు తీర్చాలి ?

9. ప్రస్తుతం మనం సేంద్రీయ వ్యవసాయ పద్ధతులకు మారాల్సిన అవసరమేమిటో రాయండి.

10. ప్రభుత్వాలు కనీస మద్దతు ధరలు రైతుల కొరకు ఎందుకు ప్రకటిస్తుంది?

11. కింది పటాన్ని పరిశీలించండి.

తిరోగమన ఋతుపవన మార్గాన్ని విశ్లేషిస్తూ ఒక పేరా రాయండి.

12. భూమిలో కలిసిపోని లేదా కుళ్ళిపోవటానికి ఎక్కువ సమయం పట్టే పదార్థాల వినియోగం వల్ల కలిగే సమస్యలను నివారించడానికి వించేయవచ్చు.

13. మహిళల పట్ల వివక్షతను నిర్మూలించడానికి ప్రజలను చైతన్యం చేయడానికి నీవైతే ఏం చేస్తావు?

## విభాగం - III

సూచన : (7×1=7మా)

i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ii) ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు

iii) ప్రతి ప్రశ్నలో ఇవ్వబడిన రెండు సమస్యలలో ఏదేని ఒకదాన్ని ఎన్నుకొని సమాధానం రాయండి.

iv) ప్రతి ప్రశ్నకు 8-10 వాక్యాలలో సమాధానం రాయండి.

14. ఉత్పత్తి కారకాలను వర్గీకరించి, వాటి గురించి వివరించండి.

(లేదా)

పట్టణీకరణ సమస్యలను పేర్కొని, వాటి నివారణకు ప్రభుత్వం ఎలాంటి చర్యలను తీసుకోవాలో సూచించండి.

15. కింది పేరాను చదివి, పేరాలోని అంశంపై మీ అభిప్రాయం రాయండి.

కుటుంబాలు వలస వెళ్ళినపుడు తల్లితండ్రులతో పాటు వెళ్లే చిన్న పిల్లలకు శిశుసంరక్షణ కేంద్రాలు ఉండవు. పెద్ద పిల్లలు కొత్త ప్రదేశంలో చదువు కొనసాగించే వీలు ఉండదు. వాళ్ళు స్వగ్రామాలకు తిరిగి వెళ్ళినపుడు అక్కడి పాఠశాలలు కూడ వాళ్ళని మళ్ళీ చేర్చుకోవు. చివరికి వాళ్ళు బడికి వెళ్ళడం మానేస్తారు.

(లేదా)

కింది పేరాను చదివి, పేరాలోని అంశంపై మీ అభిప్రాయం రాయండి.

భూగర్భజలాల వాడకంపై నియంత్రణ అనేది అంత తేలిక కాదు. విద్యుత్తు చమురు, సహజవాయువు, నీళ్ళు వంటి వనరుల్లో ఒకరు ఉపయోగించుకొన్నది మిగిలిన వాళ్ళ అందుబాటును ప్రభావితం చేస్తుంది. భూగర్భజలాలు పడిపోతున్న పరిస్థితికి రాష్ట్రాలు మూలాల్లోకి వెళ్ళడం లేదు.

16. క్రింది పట్టికను పరిశీలించండి.

**ఎ) కొన్ని దేశాల జనాభా సరళి 2010-11**

| క్రమసంఖ్య | దేశం పేరు | జనాభా (కోట్లలో) | దశాబ్దాలలో జనాభాలో వచ్చిన మార్పు (శాతంలో) |
|---|---|---|---|
| 1. | ఇండియా | 121 | 17.64% |
| 2. | చైనా | 134 | 5.43% |
| 3. | అమెరికా | 39 | 7.26% |
| 4. | ఇండోనేషియా | 23.7 | 15.05% |
| 5. | బ్రెజిల్ | 19 | 9.39% |

పైన తెలిపిన వివిధ దేశాల జనాభాకు, పెరుగుదల రేటుకు గల సంబంధాన్ని విశ్లేషిస్తూ రాయండి.

(లేదా)

(బి) ఆహార ధాన్యాల నికర లభ్యత (ఒక్క రోజు తలసరి) (గ్రాములలో)

| దశాబ్దం | వరి | గోధుమ | పప్పుధాన్యాలు |
|---|---|---|---|
| 1951-60 | 178 | 66 | 66 |
| 1961-70 | 188 | 91 | 55 |
| 1971-80 | 183 | 115 | 44 |
| 1981-90 | 198 | 143 | 40 |
| 1991-2000 | 209 | 163 | 36 |

ఆహార ధాన్యాల లభ్యతను విశ్లేషిస్తూ ఒకపేరా రాయండి.

17. మీ కివ్వబడిన భారతదేశ పటంలో క్రింది వానిని గుర్తించండి.

(ఎ) ఒక వేసవి విడిది (బి) బిలాస్ పూర్ (సి) పంజాబ్ (డి) కావేరి

(లేదా)

(1) అన్నామలై కొండలు (2) గుజరాత్ (3) గోదావరి (4) టిబెట్

# Social Studies, Paper - I

## (Resources Development and Equity)

(Telugu Version)

Parts A and B

Time : 2 Hours, 45 Minutes　　　　Maximum Marks : 40

**Part - B**

Attach Part 'B' question paper to the main answer book of Part 'A'.

Time :30 minutes　　　　Marks : 05

**సూచనలు**

1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 1/2 మార్కు.
3. సమాధానాలను ప్రశ్నపత్రంలోనే రాయవలెను.
4. దిద్దబడిన, కొట్టివేసి రాసిన లేదా చింపి వేసి రాసిన సమాధానములకు మార్కులు ఇవ్వబడవు.

ప్రతి ప్రశ్నకు ఇవ్వబడిన నాలుగు సమాధానాలలో సరైన సమాధానాన్ని ఎన్నుకొని దానిని సూచించి అక్షరము (A/B/C/D) బ్రాకెట్లలో పెద్ద అక్షరములో (Capital letters) రాయండి.

1. క్రింది వానిలో సరికానిది ( )

   A) అరుణాచల్‌ప్రదేశ్ – మిష్మికొండలు　　B) నాగాలాండ్ – నాగాకొండలు

   C) జమ్ము-ఖాసి కొండలు　　D) అస్సాం – కచార్

2. అవ్యవస్థీకృత రంగానికి సంబంధించినది ( )

   A) ఉద్యోగుల భవిష్యనిధి ఉంటుంది　　B) ఆర్జిత సెలవులు ఉంటాయి

   C) ప్రభుత్వ నియంత్రణ ఉండదు　　D) ఎక్కువ పనికి ఎక్కువ వేతనం ఉంటుంది

3. తూర్పు కనుమలలో ఎత్తైన పర్వత శిఖరం ( )

   A) అరోమకొండ　　B) అనైముడి　　C) దొడబెట్ట　　D) మౌంట్‌అబూ

4. చిన్నరైతులు అనగా ( )

   A) 2 హెక్టార్ల కంటే ఎక్కువ భూమికలవారు　　B) 5 హెక్టార్ల కంటే ఎక్కువ భూమి కలవారు

   C) 2 హెక్టార్ల కంటే తక్కువ కలవారు　　D) 5 హెక్టార్ల కంటే తక్కువ భూమికలవారు

5. కింది వానిలో బహుళజాతి సంస్థ కానిది ( )

A) కార్గిల్‌ఫుడ్స్ B) ఫోర్డ్‌మోటర్స్

C) ఫారఖ్‌ఫుడ్స్ D) మహీంద్రా& మహీంద్రా

6. 'బఫర్ నిల్వలను' నిలువ చేయునది ( )

A) సహకార సంఘాలు B) భారత ఆహార సంస్థ C) వ్యవయసాయశాఖ D) రాష్ట్రప్రభుత్వాలు

7. చిప్కో ఉద్యమం దేనికి సంబంధించినది ( )

A) పర్యావరణ ఉద్యమం B) బాలల హక్కుల కోసం ఉద్యమం

C) సామాజిక ఉద్యమం D) ప్రాజెక్టులకు వ్యతిరేక ఉద్యమం

8. ద్వీపకల్పనది ( )

A) గంగానది B) యమునానది C) బ్రహ్మపుత్రానది ఈ) కృష్ణానది

9. శ్రామిక జనాభా ( )

A) 0-15సంవత్సరాల వయస్సువారు B) 15-59 సంవత్సరాల వయస్సువారు

C) 59 సంవత్సరాలు పైబడినవారు D) 69 సం॥లు పై బడినవారు

10. పదిలక్షలు - కోటి మధ్య జనాభా గల నగరాన్ని ఇలా పిలుస్తారు. ( )

A) పట్టణం B క్లాస్- నగరం

C) మెట్రోపాలిటన్ నగరం D) మహానగరం

## Social Studies, Paper - II

## (Resources Development and Equity)

(English Version)

**Parts A and B**

**X Class**

Time : 2 Hours, 45 Minutes] [Maximum Marks : 40

**Instructions :**

1. In the time duration of 2 Hours 45 minutes, 15 minutes of time is allotted to read and understand the Question Paper.
2. Answer the questions under Part 'A' on a separate answer sheet.
3. Attach the given map India with the answer sheet of Part 'A'.

**Part - A**

Time :2.15 Hours Marks : 35

**Instructions :**

1. 'Part-A' comprises of three sections I, II and III.
2. All the Questions are compulsory.

### Section - I

**Note:** 7x1=7

(i) Answer all the Questions

(ii) Each Question carries ONE Mark.

(iii) Answer each Question in 1 or 2 sentences.

1. Which are called the western disturbances?
2. Write any two aspects of "Food Security".
3. Write any two reasons for the unskilled workers migrating to the western countries.
4. What is the criterion for considering literates.
5. Give two examples for public facilities.

* Observe the following table and answer the questions 6 and 7.

Share of Different sectors in Gross Domestic Product

| Year | Agriculture | Finance | Trade |
|---|---|---|---|
| 2011-12 | 16% | 18% | 27% |
| 2013-14 | 18% | 18% | 24% |

6. In which sectors is the growth seen during 2013-14 in comparison with 2011-12.
7. Write any two reasons for the growth in agriculture sector.

## Section - II

**Note:** 6 x 2 = 12

(i) Answer all the Questions

(ii) Each Question carries Two Marks.

(iii) Answer each Question in 4 - 5 sentences.

8. Which needs are to be fulfilled for the small produces in India to withstand in the market.
9. What is necessity for us today, to shift to organic agricultural practices?
10. Why do the Governments announce minimum support price for the farmers?
11. Observe the map

Map - 4 (Text Book Page 52)

Write a paragraph analysing the direction of retreating monsoons.

12. What would you do to prevent the problems of substances which can't merge into soil or take much time to decay?

13. What would do for enlightening the people in eradicating discrimination of women

## Section - III

**Note**

(i) Answer all the Questions

(ii) Each Question carries Four Marks.

(iii) There is an internal choice to each question.

(iv) Answer each Question in 8 or 10 sentences.

14. Classify the factors of production and explain.

OR

Mention the urbanisation problems and give suggestions to the government to address them.

15. Read the following paragraph and write your opinion.

"When families migrate, children accompanying their parents do not have creche facilities. Grown up children are not able to continue their studies at their parents' new workplaces. Schools in their native places refuse to take them again when they come back.

Or

Read the following paragraph and write your opinion.

Regulation is not easy. This is also because for some resources like water. Electricity, Oil, Natural gas etc. Consumption by one person or a sector affects what is available for others. In fact, in a number of states, the answer to falting water tables has not been to address the issue itself.

16. Observe the following table.

Population trend of a few contries 2010 - 11

| Sl. No | Name of the Country | Population (in cores) | Decadal change in Population (%) |
|---|---|---|---|
| 1 | India | 121 | 17.64% |
| 2 | China | 134 | 5.43% |
| 3 | America | 39 | 7.26% |
| 4 | Indonesia | 23.7 | 15-05% |
| 5. | Brazil | 19 | 9.39% |

Analyse the relation between aroush rate and the population of these different countries.

OR

Net availability of food gains (per one day) (in Grams)

| Decade | Paddy | Wheat | Pulses |
|---|---|---|---|
| 1951-60 | 178 | 66 | 66 |
| 1961-70 | 188 | 91 | 55 |
| 1971-80 | 183 | 115 | 44 |
| 1981-90 | 198 | 143 | 40 |
| 1991-2000 | 209 | 163 | 36 |

Write a paragraph analysing the availability of food grains.

17. Locate the following in India map.

a) One hill station b) Bilaspur c) Punjab d) Cauvery

OR

1. Annamalai Hill 2. Gujarat 3. Godavari 4. Tibet

## Social Studies, Paper - I

(English Version)

Parts A and B

Time : 2 Hours, 45 Minutes] [Maximum Marks : 40

**Instructions :** Write the answers to the Questions in this Part-B on the Question paper itself and attach it to the answersheet of Part - A.

## Part - B

Time :30 minutes Marks : 5

**Instructions :**

(i) Answer allt the questions

(ii) Each Question carries $^1/_2$ mark.

(iii) Marks will not be awarded in case of any over - writing, rewriting

$10x^1/_2 = 5$ marks

1. Which of the following doesn't match ( )

   A) Arunachal Pradesh B) Nagaland - Naga Hills

   C) Jammu - Khasi Hills D) Assam - Cachar

2. It is related to unorganised sector ( )

   A) Provision is there for provident fund B) Provision is there for earned leave

   C) No control of Govt. D) Scope for additional work salary

3. The highest mountain peak in the Eastern chats is ( )

   A) Aromakonda B) Anaimudi C) Dodabetta D) Mt-Abu

4. Small farmers means ( )

   A) Having land more than 2 hec. B) Having land more than 5 hec.

   C) Having land less than 2 hec. D) Having land less than 5 hec.

5. Which of the following is not an MNC ( )

A) Cargil food B) Ford motors

C) Parakh food D) Mahindra & Mahindra

6. Buffer stocks one preserved by ( )

A) Co-Op. societies B) Food corporation of India

C) Agriculture department D) State Governments

7. Chipko movement is related to ( )

A) Environment movement B) Movement for child rights

C) Social movement D) Movement against projects

8. Peniusular river ( )

A) Ganga B) Yammuna C) Brahmaputra D) Krishna

9. People engage in work ( )

A) 0 - 15 age group B) 15-59 age group

C) 59 years and above D) 69 years and above

10. One million ............... 10 million population in a city is called as ( )

A) Town B) Class I city

C) Metropolitan city D) Mega city

## Social Studies, Paper - II

## (Contemporary World and India)

(English Version)

**Parts A and B**

**X Class**

Time : 2 Hours, 45 Minutes] [Maximum Marks : 40

**Instructions :**

1. In the time duration of 2 Hours 45 minutes, 15 minutes of time is allotted to read and understand the Question Paper.
2. Answer the questions under Part 'A' on a separate answer sheet.
3. Attach the given "World" map with the answer sheet of Part 'A'.

**Part - A**

Time :2.15 Hours Marks : 35

**Instructions :**

1. 'Part-A' comprises of three sections I, II and III.
2. Answer all the Questions.

**Section - I**

**Note:** 7x1=7

(i) Answer all the Questions

(ii) Each Question carries ONE Mark.

(iii) Answer each Question in 1 or 2 sentences.

1. What was the primary objective of the Viatnamese students acquiring modern education in Japan ?
2. What was the immediate provocation for the World War II ?
3. Mention any one basic principle of Indian Constitution ?

* Observe the following table and answer the questions 4, 5, 6 and 7.

Defence Estimates of the Great Powers 1870-1914

(in millions of Pounds)

| Country / Year | 1870 | 1880 | 1890 | 1900 | 1910 | 1914 |
|---|---|---|---|---|---|---|
| Germany | 10.8 | 20.4 | 28.8 | 41.0 | 64.0 | 110.8 |
| Austria, Hungary | 8.2 | 13.2 | 12.8 | 13.6 | 17.4 | 36.4 |
| France | 22.0 | 31.4 | 37.4 | 42.4 | 52.4 | 57.4 |
| Great Britain | 23.4 | 25.2 | 31.4 | 116.0 | 68.0 | 76.8 |
| Italy | 7.8 | 10.0 | 14.8 | 14.6 | 24.4 | 28.2 |
| Rissia | 22.0 | 29.6 | 29.0 | 40.8 | 63.4 | 88.2 |

4. What is the table about ?
5. What trend have you observed with regard to defence estimation of Austria, Hungary, Italy and Russia.
6. In Comparison between 1870 and 1914 which country is estimates are increased more than 10 times ?
7. If defence estimates are increased, what will happen in future?

**Section - II**

**Note:** 6 x 2 = 12

(i) Answer all the Questions

(ii) Each Question carries Two Marks.

(iii) Answer each Question in 4 or 5 sentences.

8. Draw the Telangana political outline map.
9. Observe the following table and analyse comparing the cropped area between Andhra Pradesh and Telangana.

**Tatal cropped Area - in million hectares.**

| Region | 1955-56 | 2006-07 | Growth % |
|---|---|---|---|
| Andhra Pradesh | 4.2 | 5.3 | 20 |
| Telangana | 4.8 | 5 | 5 |

10. What would you do with regard to "Liquor - Prohibition"?

11. Write any two qualities of a national leader you like ? Why do you like them?

12. Mention any two provisions of our constitution for social change? Explaining how they are being implemented?

13. Write briefly about "Emergency period".

## Section - III

**Note**

(i) Answer all the Questions

(ii) Each Question carries FOUR Marks.

(iii) There is an internal choice to each question.

(iii) Answer each Question in 10 or 12 sentences.

14. Locate the following in the World Map.

(1) Poland (2) Angola (3) Afghanisthan (4) Turkey

OR

(A) Jordan (B) Israel (C) Nagasaki (D) Iraq

15. Write about the relations between India and Pakistan.

Or

How did Bhopal gas disaster affect the people and what were their demands?

16. There are many causes for the World Wars. Some of them are still prevailing now a days. Explain any two of them.

OR

Mention any two new initiations taken up by the government in Telangana. Explain.

17. Read the following paragraph and interpret.

Rajiv Gandhi realised that despite all the attention to development in the country, much of it did not reach the real beneficiaries. In a famous speech, Rajiv Gandhi said that out of every Rupee spent on the poor, barely 15 paise reaches them ! It highlighted the fact that despite huge increases in development expenditure.

OR

* Read the paragraph given below and write your opinion.

Racism became common in the British colonial empire in late 19th century and early 20$^{th}$ centuries. Educated Africans were excluded from the civil services, and there was discrimination against African enterprenuers. At the same time, the authorities from ruling country gave control to the tribal chiefs and elite and promted them.

## Social Studies, Paper - II

(English Version)

Parts A and B

Time : 2 Hours, 45 Minutes] [Maximum Marks : 40

**Instructions :** Write the answers to the Questions in this Part-B on the Question paper itself and attach it to the answersheet of Part - A.

## Part - B

Time :30 minutes Marks : 5

**Instructions :**

(i) Answer all the questions

(ii) Each Question carries $^1/_2$ mark.

(iii) Marks will not be awarded in case of any over - writing, rewriting.

(iv) Answer the following questions in the brackets provided against them.

$10 \times {}^1/_2 = 5$ marks

1. It was not one of the objectives of the league of Nations. ( )

A) To prevent wars B) To work for development

C) Labour Health and welfare D) To provide employment to all

2. After world war II, this region of Germany came under the influence of USA ( )

A) Western portion of Germany B) Eastern portion of Germany

C) Northern portion of Germany D) Southern portion of Germany

3. Sun Yat Sen's programme was called the 3 principles, San, Min, Chui. The meaning of the chui is..... ( )

A) Nationalism B) Democracy C) Feudalism D) Socialism

4. Agent Orange ( )

A) helps plants to grow
B) destroys plants and trees
C) helps in ripening fruits
D) works as manure

5. During 1970 s the words "Secular and Socialist" were included in the constitution of India in the ( )

A) Schedules B) Parts C) Preamble D) articles

6. Indian National Army (INA) Soldiers were in the begining the members of ... ( )

A) The French army
B) The Portugese army
C) The Bristish Army
D) The army of Japan

7. Example for Regional Party ( )

A) Indian National Congress
B) Bharatiya Janatha Party
C) Bahujan Samaj Party
D) Telangana Rashtra Samithi

8. This is related to fedaralism. ( )

A) Single Judiciary
B) Uniformity in laws
C) All India Civil Services
D) Dual Polity

9. During the First Five Year Plan, the focus was given on agriculture with this purpose ( )

A) To increase employment
B) To increase food production
C) To develop the urban areas
D) Industrialisation

10. This is not initiated by N.T. Rama Rao ( )

A) Mid-Day-Meals in govt Schools
B) Rs.2/- per kg for the poor
C) Liquer prohibition
D) K.G. to P.G. Free Education

## Social Studies, Paper - II

## (సమకాలీన ప్రపంచం - భారతదేశం)

(Telugu Version)

Parts A and B

Time : 2 Hours, 45 Minutes] [Maximum Marks : 40

తరగతి 10

సమయం : 2.45 ని మార్కులు : 40

**సూచనలు**

i) మీకివ్వబడిన 2గం.45 ని॥ల సమయంలో 15 ని॥ల సమయం ప్రశ్నాపత్రం చదివి అవగాహన చేసికోవడానికి కేటాయించబడినది.

ii) మీకిచ్చిన జవాబు పత్రంలో 'పార్ట్ - ఎ' కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

iii) ప్రపంచ పటాన్ని 'పార్ట్–ఎ' సమాధాన పత్రానికి జతచేయాలి.

### Part - A

Time :2.15 Hours Marks : 35

**సూచనలు**

1. 'Part-A' లో మూడు సెక్షన్లు I, II, III ఉన్నాయి.
2. అన్ని ప్రశ్నలకు సమాధానములు రాయండి.

### Section - I

**సూచనలు** 7x1=7

(i) ప్రతిప్రశ్నకు 1 మార్కు.

(ii) ప్రతి ప్రశ్నకు 1–2 వాక్యములలో సమాధానాలు వ్రాయండి.

1. వియత్నాం విద్యార్థులు జపాను వెళ్లి ఆధునిక విద్యను అభ్యసించడంలో గల ప్రాథమిక ఉద్దేశ్యమేమి?
2. రెండవ ప్రపంచ యుద్ధానికి దారి తీసిన తక్షణ కారణం ఏమిటి?
3. భారతరాజ్యాంగం యొక్క మౌలిక సూత్రాలలో ఏదైనా ఒక దానిని పేర్కొనండి.

* ఈ కింది పట్టికను పరిశీలించి, 4, 5, 6 మరియు 7 ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

ప్రపంచంలోని వివిధ దేశాల రక్షణ వ్యయ అంచనా 1870–1914

(మిలియన్ పౌండ్లలో)

| దేశం | 1870 | 1880 | 1890 | 1900 | 1910 | 1914 |
|---|---|---|---|---|---|---|
| జర్మనీ | 10.8 | 20.4 | 28.8 | 41.0 | 64.0 | 110.8 |
| ఆస్ట్రియా, హంగరీ | 8.2 | 13.2 | 12.8 | 13.6 | 17.4 | 36.4 |
| ఫ్రాన్స్ | 22.0 | 31.4 | 37.4 | 42.4 | 52.4 | 57.4 |
| గ్రేట్ బ్రిటన్ | 23.4 | 25.2 | 31.4 | 116.0 | 68.0 | 76.8 |
| ఇటలీ | 7.8 | 10.0 | 14.8 | 14.6 | 24.4 | 28.2 |
| రష్యా | 22.0 | 29.6 | 29.0 | 40.8 | 63.4 | 88.2 |

4. ఈ పట్టిక దేని గురించి తెలియజేస్తోంది ?
5. ఆస్ట్రియా – హంగరీ, ఇటలీ, రష్యాదేశాల యొక్క రక్షణ వ్యయ అంచనాల ధోరణిలో నీవేమి గమనించావు?
6. 1870–1914 మధ్యకాలంలో ఏదేశం యొక్క అంచనాలు పది రెట్ల కన్న ఎక్కువగా పెరిగినట్లు కనిపిస్తోంది?
7. రక్షణ వ్యయ అంచనాలు ఇలాగే పెరిగితే, భవిష్యత్‌లో ఏమి జరుగవచ్చు ?

## Section - II

**సూచనలు :** 6 x 2 = 12

(i) ప్రతి ప్రశ్నకు 2 మార్కులు

(ii) ప్రతి ప్రశ్నకు 4–5 వాక్యాలలో సమాధానం రాయండి.

8. తెలంగాణ రాజకీయ ఔట్‌లైన్ పటం గీయండి.
9. కింది పట్టికను పరిశీలించి ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల్లో పంటవేసిన విస్తీర్ణమును పోల్చుతూ విశ్లేషించండి.

(మొత్తం పంట వేసిన విస్తీర్ణం – మిలియన్ హెక్టార్లలో)

| ప్రాంతం | 1955-56 | 2006-07 | వృద్ధి (%) |
|---|---|---|---|
| ఆంధ్ర | 4.2 | 5.3 | 20 |
| తెలంగాణ | 4.8 | 5 | 5 |

10. 'సారా నిషేధం' గురించి నీవైతే ఏం చేస్తావు?
11. నీకు నచ్చిన జాతీయ నాయకుని యొక్క ఏవేని రెండు లక్షణాలను తెలపండి? ఎందుకు ఆ లక్షణాలు నచ్చినవి?

12. సామాజిక మార్పు కోసం మన రాజ్యాంగంలో పొందు పరచిన ఏవేని రెండు అంశాలను తెలుపుతూ అవి ఎలా అమలవుతున్నాయో వివరించండి.

13. అత్యవసర పరిస్థితి గురించి క్లుప్తంగా రాయండి.

## Section - III

సూచనలు : 4×4 = 16

1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు
3. ప్రతి ప్రశ్నలో అంతర్గత వెసులుబాలు (ıదీశిలిజీదీబిజ ౖనీళిరిబీలి) కలదు.
4. ప్రతి ప్రశ్నకు 8–10 వాక్యములలో సమాధానం వ్రాయండి.

14. ప్రపంచ పటంలో గుర్తించండి.

(1) పోలండు (2) అంగోలా (3) ఆఫ్ఘనిస్తాన్ (4) టర్కీ

లేదా

(A) జోర్డాన్ (B) ఇజ్రాయిల్ (C) నాగసాకి (D) ఇరాక్

15. భారత – పాకిస్థాన్ సంబంధాల గురించి రాయండి.

లేదా

భోపాల్ గ్యాస్ దుర్ఘటన ప్రజలను ఎలా ప్రభావితం చేసింది, వారి డిమాండ్లు ఏవి ?

16. ప్రపంచ యుద్ధాలకు ఎన్నోకారణాలున్నాయి. వాటిలో కొన్ని ఇప్పుడు కూడా కన్పిస్తున్నాయి. ఏవేని రెండింటిని వివరించండి.

లేదా

తెలంగాణ ప్రభుత్వం తీసికొంటున్న ఏవేని రెండు కార్యక్రమాలను వివరించండి.

17. ఈ క్రింది పేరాగ్రాఫ్‌ను చదివి, వ్యాఖ్యానించండి.

దేశంలో అభివృద్ధిపై దృష్టి పెట్టినప్పటికీ అది నిజమైన లబ్దిదారులకు చేరటం లేదని రాజీవ్ గాంధీ గుర్తించాడు. ప్రఖ్యాతిగాంచిన ఒక ఉపన్యాసంలో “పేదల కోసం ఖర్చుపెడుతున్న ప్రతిరూపాయిలో 15 పైసలు కూడా వారిని చేరటం లేదని” రాజీవ్‌గాంధీ అన్నాడు. అభివృద్ధికి కేటాయింపులు పెరిగినప్పటికీ పేదల పరిస్థితి మాత్రం అలాగే ఉండిపోయింది.

లేదా

* 19వ శతాబ్దం చివర, 20వ శతాబ్దం ఆరంభంలో బ్రిటిష్ వలస సామ్రాజ్యంలో ఔత్యహంకారం తిరిగి చోటు చేసికొంది. విద్యావంతులైన ఆఫ్రికావాసులను సివిల్ సేవలకు అనుమతించలేదు. ఆఫ్రికా వ్యాపారవేత్తల పట్ల వివక్షత చూపేవాళ్లు. అదే సమయంలో ప్రజలపై మరింత నియంత్రణను సాధించడానికి వీలుగా గిరిజన తెగ నాయకులు, సంపన్నులతో సంబంధాలు నెరిపింది.

# Social Studies, Paper - II

(English Version)

Parts A and B

Time : 2 Hours, 45 Minutes] [Maximum Marks : 40

**గమనిక:** ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఎదురుగా గల ఖాళీలలో వ్రాసి Part-B ప్రశ్నపత్రాన్ని Part - A సమాధాన పత్రానికి జతపరచండి.

## Part - B

Time :30 minutes Marks : 5

సూచనలు :

(i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

(ii) ప్రతిప్రశ్నకు 1/2 మార్కు.

(iii) దిద్దబడిన, చెరిపివేసి వ్రాసిన సమాధానాలకు మార్కులు ఇవ్వబడవు.

iv) ప్రతి ప్రశ్నకు ఇవ్వబడిన 4 సమాధానాలలో సరయిన సమాధానాన్ని ఎన్నుకొని దానిని సూచించు అక్షరమును (A/B/C/D) బ్రాకెట్లలో పెద్ద అక్షరములో (Capital Letter) వ్రాయండి.

$10 \times 1/2 = 5$ మార్కులు

1. నానాజాతి సమితి ఉద్దేశ్యము కానిది ( )

   A) యుద్ధ నివారణ B) అభివృద్ధి కోసం పనిచేయడం

   C) కార్మికుల ఆరోగ్యం – సంక్షేమం D) అందరికీ ఉపాధి అవకాశాలు కల్పించడం

2. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత, యుఎస్ఏ ప్రభావంలోనికి వచ్చిన జర్మనీ ప్రాంతం ( )

   A) జర్మనీ పశ్చిమ ప్రాంతం B) జర్మనీ తూర్పు ప్రాంతం

   C) జర్మనీ ఉత్తర ప్రాంతం D) జర్మనీ దక్షిణ ప్రాంతం

3. సన్–యెట్–సెన్ యొక్క మూడు సూత్రాల కార్యక్రమం సన్,మిన్,చుయ్. ఇందులో చుయ్ అనగా( )

   A) జాతీయత B) ప్రజాస్వామ్యం

   C) భూస్వామ్యవిధానం D) సామ్యవాదం

4. ఎజెంట్ ఆరెంజ్ అనేది ( )

   A) మొక్కల పెరుగుదలకు సహాయపడుతుంది B) మొక్కలను, చెట్లను చంపేస్తుంది.

   C) పండ్లు పండటానికి దోహదపడుతుంది D) ఎరువుగా పనిచేస్తుంది.

5. 1970లలో 'లౌకిక, సామ్యవాద' పదాలు భారతరాజ్యాంగంలో ఎక్కడ పొందుపరచారు ( )

A) షెడ్యూళ్లలో B) భాగములలో C) ప్రవేశికలో D) ఆర్టికల్స్‌లో

6. భారత జాతీయ సైన్యంలోని సైనికులు – ప్రారంభంలో సభ్యులుగా ఉన్నది ( )

A) ఫ్రెంచి సైన్యం B) పోర్చుగీసు సైన్యం C) బ్రిటిష్ సైన్యం D) జపాన్ సైన్యం

7. ప్రాంతీయ పార్టీకి ఉదాహరణ ( )

A) భారత జాతీయ కాంగ్రెస్ B) భారతీయ జనతా పార్టీ

C) బహుజన సమాజ్ పార్టీ D) తెలంగాణా రాష్ట్ర సమితి

8. క్రింది వానిలో సమాఖ్యకు సంబంధించినది ( )

A) ఒకే న్యాయవ్యవస్థ B) చట్టాలలో సారూప్యత

C) అఖిల భారత సివిల్ సర్వీసులు D) ద్వంద్వ సేవల విధానం

9. "మొదటి పంచవర్ష ప్రణాళిక" కాలంలో వ్యవసాయరంగానికి ప్రాధాన్యత ఇవ్వడంలో గల ఉద్దేశ్యం ( )

A) ఉపాధి అవకాశాలు పెంచడం B) ఆహారోత్పత్తి పెంచడం

C) పట్టణ ప్రాంతాల అభివృద్ధి D) పారిశ్రామికీకరణ

10. యన్.టి.రామారావు ప్రారంభించిన కార్యక్రమం కానిది ( )

A) ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం B) పేదలకు 2రూ.లకు కిలో బియ్యం

C) సారానిషేధం D) కేజీ–పీజీ ఉచిత విద్య

# జవాబు ప్రతాలు దిద్దడానికి సూచికలు

## విద్యాప్రమాణాల వారిగా సూచికలు

I. విషయావగాహన

- విద్యార్థులు రాసిన సమాధానాలు ప్రశ్నల స్వభావానికి అనుగుణంగా ఉండాలి. అనగా సరియైన కారణాలు, ఉదాహరణలు, పోలికలు, భేదాలను పట్టిక రూపంలో రాయడం, వివరించడం, ఒక అంశాన్ని విశ్లేషించడం, వర్గీకరించడం జరిగి ఉండాలి.
- రాసిన సమాధానంలో కీలక పదాలు ఉపయోగించి ఉండాలి.
- అవసరమైన చోట సాంకేతిక పదజాలం వాడి ఉండాలి.
- రాసిన సమాధానం పిల్లలు ఆలోచించి రాసినారా? గైడ్ నుండి రాశారా? అనేది అంచనా వేయాలి.
- వ్యాసరూప సమాధాన ప్రశ్నలకు సమాధానం 8 నుండి 10 వాక్యాలలో ఉండాలి.
- లఘు సమాధాన ప్రశ్నలకు 4 నుండి 5 వాక్యాలు సమాధానం రాసి ఉండాలి.
- అతి లఘు సమాధాన ప్రశ్నలకు 1 లేదా 2 వాక్యాలలో సమాధానం ఉండాలి.

. మార్కులు వేసేటప్పుడు

. కీలక పదాలు

. సాంకేతిక పదాలు

. సంబంధిత సమాధానం

2. ఇచ్చిన అంశాన్ని చదివి, అర్థం చేసికొని వ్యాఖ్యానించడం.

ఇచ్చిన అంశం విద్యార్థులు అర్థం చేసుకొని, ఆలోచించి, తమ అభిప్రాయాలు వ్యక్తీకరించడానికి ఉద్దేశించబడింది. దీనివల్ల పిల్లలకు ఒక అంశంపై తార్కికంగా ఆలోచించడం, వైఖరి ఏర్పడడం జరుగుతుంది.

- పిల్లలు ఇచ్చిన అంశాన్ని ఎలా అర్థం చేసుకున్నాడు. అనేది చూడాలి.
- పిల్లలు అభిప్రాయం వ్యక్తం చేయడంలో కారణాలు, ఫలితాలు, ఉదాహరణలు, అనుభవాలు, ఆలోచించడం చేయగల్గినాడా అనేది దృష్టిలో ఉంచుకోవాలి.
- ముగింపులో పిల్లలు ఎలాంటి సూచనలు చేశారో చూడాలి.

ఈ ప్రశ్నకు సమాధానం కొరకు మార్కులు వేసేటప్పుడు

. పేరాను అర్థం చేసుకోవడం 1 మార్కు

. పేరాపై అభిప్రాయానికి 2 మార్కులు

. పేరా గురించి ముగింపుకు 1 మార్కు

4 మార్కులు

3. సమాచార నైపుణ్యాలు

- సమాచార నైపుణ్యాల కింద ఇచ్చే ప్రశ్నలు కింది లక్షణాలు కలిగి ఉంటాయి. అవి.
  1. సమాచార పట్టిక ఇచ్చి, విశ్లేషించడం
  2. సమాచార పట్టిక ఇచ్చి, కింది ప్రశ్నలు ఇవ్వడం
  3. గ్రాఫ్‌లు ఇచ్చి, విశ్లేషించడం
  4. గ్రాఫ్‌లు ఇచ్చి, ప్రశ్నలు ఇవ్వడం
  5. దత్తాంశాలలో కూడిన సమాచారాన్ని పట్టిక రూపంలో మార్చడం.
- పేపర్లు దిద్దేటప్పుడు కింది అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి.
- పట్టికను ఎలా విశ్లేషణ చేశారు. అలాగే విశ్లేషణలో తక్కువ, ఎక్కువ ఉదాహరణలు, పోల్చడం, భేదాల వంటివి దృష్టిలో ఉంచుకోవాలి.
- విశ్లేషణలో దత్తాంశాలు సరిగా రాసాడా? లేదా? అని చూడాలి.
- పట్టిక రూపకల్పనలో సూచించిన వాటి కింద రాసినవి సంబంధం ఉందా? అనేది దృష్టిలో ఉంచుకోవాలి.

మార్కులు వేసేటప్పుడు

. పట్టిక దత్తాంశాల వివరాలు - 1 మార్కు

. పట్టిక దత్తాంశాల విశ్లేషణ - 2 మార్కులు

. పట్టికలోని దత్తాంశాల ఆధారంగా సూచనలు - 1 మార్కు

4. సమకాలీన అంశాల పట్ల ప్రతిస్పందన

దీని కింద ఇచ్చే ప్రశ్నలకు సమాధానలు పరిశీలించేటప్పుడు కింది అంశాలు దృష్టిలో ఉంచుకోవాలి.

. సమకాలీన సమస్యలను ఎలా విశ్లేషణ చేసారు?

. సమస్యను కారకాలు అనుగుణంగా ఉన్నాయా?

. సమస్యకు పరిష్కార మార్గాలు కరెక్టుగా ఉన్నాయా?

. సమస్యను స్థానికంగా అన్వయం చేశారా? వంటి అంశాలు దృష్టిలో ఉంచుకోవాలి.

మార్కులు వేసేటప్పుడు

. కీలక పదాలు ఉపయోగించడం

. సరియైన కారకాలు / పరిణామాలు / పరిష్కార మార్గాలు

. స్థానిక అన్వయం, ఉదాహరణలు

5. పటనైపుణ్యాలు

(ఎ) పటం గీయడం

. ఆకారం సరిగా ఉందా?

. ఇచ్చిన సూచనలు పాటించాడా? అనేది చూడాలి.

(బి) పటాన్ని చదవడం

. పటంలో ఇచ్చిన సమాచారం / గుర్తులు / రంగుల ఆధారంగా విశ్లేషణ జరిగిందా? అనేది చూడాలి.

(సి) పంటంలో గుర్తించడం.

. ఇచ్చిన అంశాలు సరియైన గుర్తుతో సూచించాడా అనేది చూడాలి.

. సరియైన చోట గుర్తించడం.

6. ప్రశంస, సున్నతత్వం

దీని క్రింద ఇచ్చే ప్రశ్నలకు దృష్టిలో ఉంచుకొని, కింది సూచికలు పాటించాలి. అవి

1. గొప్పవ్యక్తుల గుణాలు నచ్చినవి రాశారా?

ఎందుకు నచ్చిందో సమర్థిస్తూ రాశారా? అనేవి చూడాలి.

2. ప్రకృతిలో మానవుని జీవనం ఎలా ముడిపడి ఉందో ఉదాహరణలతో వివరించారా? వాటి ప్రాముఖ్యతను తెలియజేశారా? అనేది చూడాలి.

3. కరపత్రంలో తగిన సోపానాలు పాటించారా? సమస్యను ఎలా విశ్లేషించాడు. పరిశీలించాలి.

4. లేఖలో సమస్యను సంబంధిత అధికారికి ఎలా ప్రాతినిథ్యం చేశారో చూడాలి.

5. నినాదాలు ఇచ్చిన అంశానికి సంబంధముందా అనేది చూడాలి. సమాన వాక్యాలుండాలి.

# 6 బోధనా వనరులు మరియు ICT

- బోధనాభ్యసన ప్రక్రియలో ప్రస్తుతం మనం ఏయే వనరుల్ని ఉపయోగిస్తున్నాం?
- బోధనాభ్యసన ప్రక్రియ ప్రభావవంతంగా జరగటానికి ఇంకా ఎటువంటి వనరులు ఉపయోగించాలి?
- బోధనాభ్యసన ప్రక్రియలో ఐసిటి అవసరమా? ఎలా?
- ఐసిటితో కూడిన బోధన ఏ విధంగా భిన్నమైనది?
- నేను ఐసిటి ఉపయోగించుటకు సిద్ధంగా ఉన్నానా?

**బోధనా వనరులు**

బోధనాభ్యసన ప్రక్రియ ప్రభావవంతంగా జరగాలంటే వనరుల ఉపయోగం తప్పనిసరి. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు తన బోధనలో అనేక రకాలైన వనరులు ఉపయోగించవచ్చు.

**రిఫరెన్స్ పుస్తకాలు :**

ఇవి పాఠ్య పుస్తకంలోని వివిధ భావనలకు సంబంధించి పూర్తి అవగాహన కొరకు పరిశీలించాలి. ఇవి ప్రామాణిక గ్రంధాలై ఉండాలి. వీటిని అధ్యయనం చేయటం ద్వారా ఉపాధ్యాయుడు తన వ్యక్తిగత అభివృద్ధి సాధిస్తాడు. పిల్లలకు భావనలపై కలిగే వివిధ సందేహాలను తీర్చటంలో ఉపాధ్యాయుడు సఫలీకృతుడవుతాడు.

ఉదా॥

- తెలుగు అకాడమీ ప్రచురించిన వివిధ సబ్జెక్టుల పాఠ్య పుస్తకాలు (ఇంటర్, డిగ్రీ, పిజి స్థాయి) మరియు పరిశీలనా గ్రంధాలు.
- ఎన్.సి.ఇ.ఆర్.టి వారు ప్రచురించిన పాఠ్య పుస్తకాలు
- నేషనల్ బుక్ ట్రస్ట్, చిల్డ్రన్స్‌బుక్ ట్రస్ట్, హైదరాబాద్ బుక్ ట్రస్ట్ వారు ప్రచురించిన గ్రంధాలు
- పేరు పొందిన ప్రచురణ సంస్థలు (పెంగ్విన్, మెక్‌గ్రా హిల్, హిమాలయ, ప్రెంటిస్ హాల్, స్టెర్లింగ్, కిసలయ, రూపా, మాక్ మిలన్ మొదలైనవి) ప్రచురించే పరిశీలనా గ్రంధాలు.
- పబ్లికేషన్స్ డివిజన్, సేజ్ పబ్లికేషన్స్ ఏకలవ్య, భోపాల్
- ఎన్ సైక్లోపేడియా బ్రిటానికా
- India after Independence - Bipan chandra

మరికొన్ని పరిశీలనా గ్రంథాలు

- ఆధునిక ప్రపంచ చరిత్ర – కె. కృష్ణారెడ్డి
- India after Gandhi - Ramachandra Guha
- తెలంగాణ చరిత్ర –డా॥ సుంకిరెడ్డి నారాయణరెడ్డి
- భారత రాజ్యాంగం – ఇండియా లా హౌస్ మరియు పి. రాంరెడ్డి
- The earth's dynamic surface - K. Siddhartha
- Cities, Urbanisation, Urban, Systems by K. Siddhartha
- Principles of Physical Geography - R. N. Tikka
- Indias struggle for Independence - Bipan Chandra, Mridila Mukherjee

**మానవ వనరులు :**

సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడికి సమాజమే ఒక ప్రయోగశాల వంటిది. విద్యార్థి తరగతి గది లోపల మాత్రమే కాకుండా తరగతి ఆవల కూడా నేర్చుకునే వెసులుబాటు ఉంది. వివిధ ప్రజా సంస్థలలో పనిచేస్తున్న వారు, వివిధ స్థాయిలోని అధికారులు (MRO, MPDO, MEO, DEO) కలెక్టర్ మొదలైనవారు). ప్రజాప్రతినిధులు (M.P.,M.L.A.,M.L.C, సర్పంచి, వార్డు మెంబర్‌లు, వీఆర్వో, ఎం.పి.టి.సి,జెడ్.పి.టి.సి మొదలైన వారు) పోలీసు అధికారులు (సి.ఐ.ఎస్.ఐ) ట్రాఫిక్ సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది మొదలైనవారు), న్యాయవాదులు, బ్యాంక్ సిబ్బంది, డ్వాక్రా గ్రూపు మహిళలు మొదలైనవారి నుండి పిల్లలు ఎన్నో కొత్త విషయాలను తెలుసుకుంటారు.

**సామాజిక సంస్థలు :**

వివిధ సామాజిక సంస్థలు కూడా విద్యార్థులకు వనరులుగా ఉపయోగపడతాయి. గ్రామ సచివాలయము, పోలీస్ స్టేషన్, మండల పరిషత్ కార్యాలయము, న్యాయస్థానాలు, బ్యాంకు, పోస్టాఫీసు, రిజిస్ట్రార్ కార్యాలయం మొదలైనవి దర్శించుట వల్ల విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం కలుగుతుంది. తాను పాఠశాలలో నేర్చుకునేదానిని, చూస్తున్న దానిని రెండింటినీ పోల్చుకుంటారు.

**క్షేత్ర పర్యటనలు :**

దగ్గరలో గల చారిత్రక ప్రదేశాలు, ప్రాజెక్టులు, సరస్సులు, పరిశ్రమలు మొదలగునవి దర్శించటం ద్వారా విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం కలిగించవచ్చు.

**పాఠశాల గ్రంథాలయం :**

విద్యార్థులు తమ పాఠశాల గ్రంథాలయంలోని పుస్తకాలను అధ్యయనం చేయడం వల్ల విస్తృత అవగాహన పొందటానికి వీలవుతుంది. అవసరమైతే పుస్తకాలను ఇంటికి తీసుకు వెళ్లి గడువు లోగా చదివి తిరిగి అప్పగించే విధంగా గ్రంథాలయ నిర్వహణ ఉండాలి.

**అట్లాస్ పుస్తకము :**

సాంఘికశాస్త్ర బోధనలో అట్లాస్ పుస్తకం ప్రాధాన్యత చాలా ఉంది. ముఖ్యంగా భూగోళ శాస్త్రము, చరిత్ర బోధనలో అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. పాఠాల మధ్య ఇచ్చిన కొన్ని కృత్యాలను అట్లాస్ పుస్తకమును వినియోగించి పూర్తి చేయవలసి ఉంటుంది. అదే కాక పాఠం మధ్యలో కొన్ని ప్రదేశాల పేర్లు (ఖండం, దేశం, రాష్ట్రం, ప్రాంతం, నగరం, పట్టణం, గ్రామం) ఉన్నప్పుడు వాటిని విద్యార్థులు అట్లాస్ పుస్తకములో ఆ ప్రదేశాలు ఎక్కడున్నవో చూసి తెలుసుకుంటారు. పటాలకు సంబంధించి తయారీ, ముద్రణ అధికారికంగా చేసేది సర్వే ఆఫ్ ఇండియా. ఇటీవల సర్వే ఆఫ్ ఇండియా వారు తెలంగాణ రాష్ట్రంతో కూడిన భారతదేశ పటాన్ని కూడా విడుదల చేశారు. కావున సర్వే ఆఫ్ ఇండియా వారి అట్లాసును హైదరాబాద్‌లోని వారి కౌంటర్ నందు ఆఫీసు సమయంలో కొనుగోలు చేయవచ్చు.

**నమూనాలు, స్టాంపులు, నాణేలు :**

వీటిని సేకరించి, భద్రపరిచి, అవసరమైనపుడు ఉపయోగించుకోవచ్చు.

**గ్లోబ్ :**

భూమికి నమూనా గ్లోబు గ్లోబునుపయోగించి భూమి ఆకారం, చలనం గురించి చూపవచ్చు. అదే విధంగా అక్షాంశాలు, రేఖాంశాలు, ఒక ప్రదేశం ఉనికి తెలుసుకోవటం, సమయాలలో తేడాలు గ్రహించడం, కాల మండలాలు, గ్రహణాలు, ఉష్ణ మండలాలు, ఖండాలు, మహాసముద్రాలు, భూభాగం, పీడన మేఖలలు, సముద్ర ప్రవాహాలు మొదలైన అంశాలను విద్యార్థులకు అవగాహన కల్పించడంలో తోడ్పడుతుంది.

**గోడ పటాలు, ఉబ్బెత్తు (త్రిమితీయ) పటాలు, ప్రముఖ, చారిత్రక వ్యక్తుల చిత్రాలు :**

గోడ పటాలు ఖండం, దేశం, రాష్ట్రమును బట్టి విడివిడిగా మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. వీటిని ఉపయోగిస్తూ బోధించటం వల్ల ప్రాంతాల ఉనికి, విస్తరణ నైసర్గిక స్వరూపాల అవగాహన కల్గుతుంది. త్రిమితీయ పటాలు ఇప్పుడిప్పుడే మార్కెట్లో లభ్యమవుతున్నాయి. చారిత్రక వ్యక్తుల చిత్రాలు అంతటా లభ్యమవుతాయి.

**వార్తాపత్రికలు, మ్యాగజైన్లు, వివిధ కమీషన్ల నివేదికలు, చట్టాల ప్రతులు :**

సమకాలీన, సామాజిక అంశాలు మరియు పాఠ్యాంశాల్లోని విషయాలను విస్తృతంగా అధ్యయనం చేయుటకు, క్రాస్ చెక్ చేయుటకు ఇవి తోడ్పడుతాయి.

**ఇంటర్నెట్‌లో వెబ్ సైట్‌లు, సిడిలు :**

మార్కెట్‌లో పాఠ్యాంశాలకు సంబంధించి రకరకాల సి.డిలు లభిస్తున్నాయి. వీటిపి ఉపయోగించుకోవచ్చు. అంతర్జాలంలో అన్నింటికన్నా ఎక్కువగా వనరులు లభ్యమవుతాయి. వివిధ పరిశీలన గ్రంధాలు డిజిటల్ రూపంలో ఇక్కడ వెతికి డౌన్ లోడ్ చేసుకుని చదువుకోవచ్చు. ఏదైనా సందేహమున్నా జవాబు వెదికి సందేహం తీర్చుకోవచ్చు. సాంకేతిక పరిజ్ఞానం తెలిసిన వారు మాత్రమే వీటిని ఉపయోగించే అవకాశం ఉంది. అందుకే ఉపాధ్యాయులందరూ తమ బోధనను మెరుగు పరచుకోవటానికి, స్వీయ అభివృద్ధికై, బోధనాభ్యసన ప్రక్రియ సులభతరం కావటానికి కంప్యూటర్ పరిజ్ఞానం పెంచుకోవటం తప్పనిసరి. దీన్ని గురించి మరింత విపులంగా

ఇప్పుడు తెలుసుకుందాం.

**సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞానం** (Information and Communucation Technology)

ఐసిటి ని తెలుగులో సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞానం అని అనవచ్చు. నేడు మన సమాజంలోని అన్ని రంగాలలో ఐసిటి ప్రభావం స్పష్టంగా కనబడుతుంది. ప్రజల నిత్య జీవితంలో సాంకేతిక పరిజ్ఞానం ఒక భాగమై పెనవేసుకు పోయింది. రకరకాల ఎలక్ట్రానిక్ పరికరాలు అందుబాటులోకి రావటంతో వీటి వాడకం ఎక్కువైంది. ముఖ్యంగా మొబైల్ ఫోన్‌లు, స్మార్ట్ ఫోన్‌లు, స్మార్ట్ వాచ్‌లు, టాబ్లెట్, ఫాబ్లెట్, పి.సి మొదలైనవి ప్రజల చేతుల్లో హస్త భూషణంగా మారాయంటే అతిశయోక్తి కాదు. తమకు కావలసిన పనులన్నీ ఇంట్లోనే ఉండి అంతర్జాలం ద్వారా చక్కబెట్టుకుంటున్నారు. బిల్లులు చెల్లించటం, బీమా చందా కట్టటం, ఫోను మరియు డి.టి.హెచ్ రీచార్జ్ చేసుకోవటం, ఇ-బ్యాంకింగ్, ఎం-బ్యాంకింగ్ ద్వారా డబ్బులు ఒక ఖాతా లోంచి మరో ఖాతాకు బదిలీ చేయటం చూస్తున్నాం. మారుతున్న కాలానికి అనుగుణంగా అన్ని రంగాలలో మార్పులు సంభవిస్తున్నాయి. చివరకు గ్రామ స్థాయిలో నివసించు నిరక్షరాస్యులైన వివిధ వృత్తుల వారు సైతం ఫోన్‌లో మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారు. ఇటీవలి కాలం వరకు ముంబయ్ డబ్బావాలాలు తమ కస్టమర్లను కలుసుకోవాలంటే రైల్వే స్టేషన్‌లో కలుసుకుని మాట్లాడుకునేవారు. కానీ వారు కూడా ప్రస్తుతం ఒక వెబ్ సైట్‌ను నిర్వహిస్తూ తమ సేవలను విస్తరించారు. కస్టమర్లను ఆన్ లైన్‌లో కలుసుకుంటున్నారు. నిరక్షరాస్యులు కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నపుడు ఉపాధ్యాయులమైన మనం బోధనలో ఉపయోగించటం సాధ్యం కాదా? మనం కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని బోధనలో ఉపయోగించినపుడు వచ్చే ఫలితాలు అద్భుతంగా ఉంటాయనడంలో సందేహం లేదు. దీని వల్ల బోధనాభ్యసన ప్రక్రియ సులభతరమవుతుంది. అర్థవంతం అవుతుంది. ప్రభావవంతంగా ఉంటుంది. అయితే ఇప్పటికే మన పాఠశాలల్లో కొందరు ఆసక్తి, పరిజ్ఞానం కలిగిన ఉపాధ్యాయులు తమ బోధనలో ఐ.సి.టిని ఉపయోగించి చక్కటి ఫలితాల్ని సాధిస్తున్నారు. వారి చొరవ అభినందనీయం.

**డిజిటల్ డివైడ్**

భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తొలినాళ్లలో దేశ అభివృద్ధికి నిరక్షరాస్యత పెద్ద సవాలు అని భావించి అక్షరాస్యతశాతం పెంచుటకు ప్రభుత్వాలు కృషి చేశాయి. ఆనాడు ప్రపంచంలోని మనుషుల మధ్య అక్షరాస్యులు, నిరక్షరాస్యులు అనే విభజన కనిపించేది. అక్షరాస్యులు, ఉద్యోగ అవకాశాలు అంది పుచ్చుకొని త్వరగా అభివృద్ధి చెంది మెరుగైన జీవన ప్రమాణాలు పొందారు. నిరక్షరాస్యులు అక్షరాస్యుల కన్నా అభివృద్ధిలో వెనుకంజ వేశారు. దేశంలో అక్షరాస్యతను పెంచి అక్షరాస్యులకు, నిరక్షరాస్యులకు మధ్యనున్న అంతరాన్ని తగ్గించడానికి ప్రభుత్వాలు ప్రయత్నం చేశాయి. అయితే ఇంతలోనే సాంకేతిక పరిజ్ఞానం సమాజంలో అంతరాలకు కారణమయింది. ప్రస్తుతం ప్రజలు అక్షరాస్యులుగా ఉంటే సరిపోవటం లేదు. వారికి అభివృద్ధి అవకాశాలు కంప్యూటర్ పరిజ్ఞానం ఉంటేనే కలుగుతున్నాయి. ఎందుకంటే ప్రస్తుతం అన్ని రంగాలలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగం పెరిగి పనులు సులువు కావటం, సమయం ఆదాకావటం వంటి వాటి వల్ల. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తున్నవారు, ఉపయోగించని వారి మధ్య అంతరం పెరిగింది. దీనినే మనం డిజిటల్ డివైడ్‌గా పిలుసున్నాం. సాంకేతిక పరిజ్ఞానంను పాఠశాలలో, తరగతి గదిలో ఎలా, ఎప్పుడు ఉపయోగివచ్చో చూద్దాం.

మన పాఠం చదువుతున్నపుడు అందులో కొన్ని ప్రదేశాల పేర్లు కనిపిస్తాయి. వాటిని పటం గీసి అందులో ఆ ప్రదేశాన్ని గుర్తించి పిల్లలకు చూపించడానికి బదులు ఇంటర్ నెట్‌లో ఆ ప్రదేశాన్ని చూపించే పటాన్ని వెదికి డౌన్ లోడ్ చేసుకుంటే దాన్ని పెద్ద తెర పై పిల్లలు చూసినపుడు వారు చక్కగా గుర్తుపెట్టుకోగలుగుతారు. అలాగే కొన్ని ప్రదేశాలకు పిల్లల్ని తీసుకెళ్ళి చూపించడం కుదరదు. అటువంటి వాటిని డౌన్ లోడ్ చేసుకుని ఒక వనరుల నిధిని మనకు మనం తయారు చేసి ఉంచుకుని అవసరమైనప్పుడు ఆ వనరులను ఉపయోగించుకోవాలి.

ఇంటర్ నెట్ నుండి ఏయే రూపాలలో డౌన్ లోడ్ చేసుకోవచ్చో చూద్దాం.

**టెక్స్ట్:**

ఇది పుస్తకాల రూపంలో ఫైల్ ల రూపంలో వెబ్‌సైట్‌లలో కనిపిస్తుంది. మనకు కావాల్సిన పుస్తకాలను సమాచారాన్ని కాపీ చేసుకోవచ్చు లేదా డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

**ఇమేజెస్ :**

పాఠాలలో కనిపించే ప్రదేశాలు, రకరకాల వృక్షాల చిత్రాలు, జంతువుల చిత్రాలు, చారిత్రక వ్యక్తుల చిత్రాలు డౌన్ లోడ్ చేసుకొని వాటిని తరగతి గదిలో ఉపయోగించవచ్చు.

**వీడియోలు :**

ఇంటర్‌నెట్ నుండి పాఠాలలోని కఠిన అమూర్త అంశాలకు సంబంధించిన వీడియోలను డౌన్ లోడ్ చేసుకుని వాటిని సమయానుకూలంగా చూపించవచ్చు

**స్లైడ్‌షో :**

దీనినే పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ అంటారు. ఇందులో టెక్స్ట్ ఇమేజ్‌లు, వీడియోలను మేళవిస్తూ స్లైడ్‌లను ఒకదాని తర్వాత మరొకటిగా చూపిస్తూ వివరించటం జరుగుతుంది.

**ఇ-మెయిల్ గ్రూపులు :**

వివిధ వెబ్‌సైట్‌లలో లాగిన్ కావటానికి, డౌన్‌లోడ్ చేసుకోవడానికి, సాఫ్ట్‌వేర్‌లను ఉపయోగించుకొనడానికి అనుమతి కొరకు ఇ-మెయిల్‌ను ఉపయోగించవచ్చు. ముఖ్యంగా ఒకరితో గానీ, ఎక్కువ మందితో గానీ సమాచారాన్ని పంచుకోవటానికి ఇది ఎంతో ఉపయుక్తకరం. మెయిల్‌ను గూగుల్‌లో గానీ యాహూలో గానీ, రెడిఫ్‌లో గానీ కొత్తగా సృష్టించుకొని ఉపయోగించుకోవచ్చు. మెయిల్ గ్రూప్‌లను ఏర్పాటు చేసుకొని అందులో ఒక జిల్లా లేదా రాష్ట్రంలోని అందరు సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు సభ్యులుగా ఉన్నట్లయితే సబ్జెక్టుకు సంబంధించిన సందేహాలను సభ్యులు చర్చించుకొని తీర్చుకోవచ్చు. వారి దగ్గరున్న సాంఘికశాస్త్ర డిజిటల్ వనరులను అందరితో పంచుకోవచ్చు. వివిధ బోధనా పద్ధతుల గురించి, సమకాలీన అంశాల గురించి,ప్రాజెక్టుల గురించి చర్చించుకోవచ్చు. ఈ విధంగా ఉపాధ్యాయులందరూ దీని ద్వారా ప్రయోజనం పొందుతారు, సాంఘికశాస్త్ర విషయం, బోధకులు రెండింటి అభివృద్ధి జరుగుతుంది.

## కొన్ని ఉపయుక్తమైన వెబ్‌సైట్‌లు :

### వికీపీడియా :

ఇదొక ఓపెన్ సోర్స్ ఆన్‌లైన్ ఎన్ సైక్లోపీడియ. ఇందులోని సెర్చ్ బాక్స్‌లో ఏ అంశం నైనా ఎంటర్ చేసి ఆ అంశానికి సంబంధించిన సమగ్ర సమాచారం పొందవచ్చు. సమచారాన్ని తెలుగులో కూడా పొందే వీలుంది. వికీపీడియాలోని సమగ్ర సమాచారం పూర్తిగా డౌన్ లోడ్ చేసుకుని ఇంటర్నెట్ కనెక్షన్ లేని చోట కూడా ఉపయోగించుకునే అవకాశం ఉంది. ఇందుకోసం కివిక్స్. ఓఆర్జీ అను వెబ్‌సైట్‌కు వెళ్లి డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

### సెటెర్రా :

ఇదొక మ్యాప్ పాయింటింగ్ సాఫ్ట్ వేర్. ఈ సాఫ్ట్ వేర్‌ను ఉపయోగించి విద్యార్థులకు మ్యాప్ పాయింటింగ్ ప్రాక్టీస్ చేయించవచ్చు. దీనిని డౌన్ లోడ్ చేసుకుని ఆఫ్ లైన్‌లో కూడా ఉపయోగించుకోవచ్చు.

### మ్యాప్స్ ఆఫ్ ఇండియా :

ఇది ఒక కమర్షియల్ వెబ్ సైట్. కానీ ఇందులో మన ఇ మెయిల్‌తో లాగిన్ అయి అందులో ఉన్న ఎన్నో ఉపయోగపడే పటాలను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. అంతేకాక భూగోళ శాస్త్రానికి సంబంధించి ఎంతో సమాచారం దొరుకుతుంది.

### పబ్లిక్ లైబ్రరీస్. జిఒవి.ఇన్ :

ఇందులో మన టి.వి వాళ్లు రూపొందించిన అనే వీడియోలు లభ్యమవుతాయి. ఇది వీడియోల నిధి. ఇందులో మనకు కావలసిన అంశంపై వీడియోలను చూడవచ్చు. రకరకాల పద్ధతుల్లో ఈ వీడియోలను డౌన్ లోడ్ చేసుకొని తర్వాత తరగతి గదిలో ఉపయోగించుకోవచ్చు.

### నియో కె 12 : మరియు సి.కె 12 :

ఈ వెబ్ సైట్‌లో అనేక వీడియోలు సబ్జెక్టు వారీగా పొందుపరిచారు. వీటిని కూడా ఉపయోగించుకోవచ్చు. అదే విధంగా టెక్ట్స్ వర్క్ షీట్‌లు, ఇమేజెస్, క్విజ్ మొదలగునవి అందుబాటులో ఉన్నాయి.

### కెజియోగ్రఫీ మార్బల్ :

ఇవి రెండూ పటనైపుణ్యాలను పెంపొందించుటకు ఉపయోగపడే సాఫ్ట్‌వేర్‌లు.

### ఆన్ లైన్ మ్యాప్ పాయింటింగ్ ప్రాక్టీస్ వెబ్ సైట్‌లు :

వీటిలో పటాలు అప్ డేట్ చేయబడి తెలంగాణ రాష్ట్రంతో సహా చూపబడతాయి. మ్యాప్ పాయింటింగ్ ప్రాక్టీస్ చేస్తూ స్కోరు 100కు 100 వచ్చే వరకు ప్రాక్టీస్ చేయవచ్చు.

### ఆన్ లైన్ క్విజ్ :

కొన్ని వెబ్ సైట్‌లు ఆన్ లైన్ క్విజ్‌లను నిర్వహిస్తుంటాయి. విద్యార్థులు తాము ఎక్కడ ఏ అంశంలో వెనుకబడి ఉన్నారో తెలుసుకొనడానికి ఇవి చాలా ఉపయోగపడతాయి.

**ఆన్ లైన్ వార్తా పత్రికలు, మ్యాగజైను**

అనేక భాషల వార్తా పత్రికలను, మ్యాగజైన్‌లను ఉచితంగా చదువుకోవచ్చు. నచ్చిన ఆర్టికల్‌లను సేవ్ చేసుకోవచ్చు.

**ప్రముఖ వ్యక్తుల బ్లాగ్‌లు :**

సమాజంలోని ప్రముఖ తత్వ వేత్తలు, విశ్లేషకులు, రచయితలు, చరిత్ర కారుల బ్లాగులను అనుసరించవచ్చు. వారితో అభిప్రాయాలను పంచుకోవచ్చు. సందేహాలను తీర్చుకోవచ్చు.

**NCERT, SCERT వారి వెబ్ సైట్లు :**

వీరి వెబ్ సైట్‌లలో పాఠ్య పుస్తకాలు డిజిటల్ రూపంలో లభిస్తున్నాయి. వీటిని ఉపయోగించుకోవచ్చు.

**గూగుల్ ఎర్త్ మరియు గూగుల్ మ్యాప్స్, ఓపెన్ స్ట్రీట్ మ్యాప్, ఓఆర్‌బి :**

ఇందులో భూ గ్రహాన్ని అన్ని వైపుల నుండి చూస్తూ ప్రపంచంలోని అన్ని ప్రదేశాలను వెదికి చూడవచ్చు. ప్రదేశాల మధ్య దూరాలను తెలుసుకోవచ్చు. నదులు, పర్వతాలు మొదలైన భూ స్వరూపాలను విహంగ వీక్షణం చేయవచ్చు. మనకు దారి తెలియని సందర్భంలో వీటిని ఉపయోగించి గమ్యం చేరుకోవచ్చు.

**తెలంగాణ ఓపెన్ ఎడ్యుకేషనల్ రిసోర్సెస్ :**

ఈ వెబ్ సైట్ త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఇందులో తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధ్యాయులు తాము రూపొందించిన డిజిటల్ వనరులను పొందుపరుస్తారు.

**సర్వే ఆఫ్ ఇండియా వారి వెబ్ సైట్ :**

వీరి వెబ్‌సైట్‌లో తెలంగాణ రాష్ట్ర అధికారిక పటంతో సహా అనేక పటాలను చూడవచ్చు, కొన్ని పటాల్ని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

**ఐక్యరాజ్యసమితికి చెందిన ఏజెన్సీల వెబ్ సైట్‌లు :**

UNDP, UNO, UNESCO, UNICEF, FAO, ILO మొదలైన వెబ్ సైట్‌ల నుండి అంతర్జాతీయ నివేదికలు, రిపోర్టులు పొందవచ్చు.

| | | |
|---|---|---|
| www.weebly.com, | www.tigs.org, | www.askgeography.com |
| www.about.com, | www.gurudeva.com new, | www.khanacademy.com |
| digital teacher you tube website, | | www.cseindia.org |
| www.nationalgeographic.com, | | www.excellup.com |
| census of India, | slideshare, | Slide world |
| Authorstream, | www.greenpeace.com, | www.animalplanet.com |
| www.down to earth.org.in, | | |

ఇవేకాక ఎన్నో వెబ్‌సైట్లు, గూగుల్, యాహూ, సఫారి, బింగ్ మొదలైన సెర్చ్ ఇంజన్‌లలో వెదికి సరియైన, ఉపయోగపడే వాటిని గుర్తించవచ్చు.

పదవ తరగతికి ఉపయోగపడే కొన్ని వనరు

**భూగోళశాస్త్రం మరియు అర్థశాస్త్రము – పార్టు –1**

| పాఠం | పాఠం పేరు | బోధనా వనరులు మరియు టిఎల్ఎమ్ |
|---|---|---|
| 1 | భాతరదేశం – భౌగోళిక స్వరూపాలు | • భారతదేశ నైసర్గిక పటము, ఉబ్బెత్తు పటము (రిలీఫ్ మ్యాప్)<br>• భారతదేశ భౌగోళిక శాస్త్ర – కె. సిద్ధార్థ<br>• అట్లాసు, గ్లోబు<br>• వివిధ నైసర్గిక, స్వరూపాలను తెలిపే చిత్రాలు / ఫోటోలు, హిమాలయాల చిత్రాలు ఎవరెస్ట్ అధిరోహించిన వారి చిత్రాలు.<br>• వివిధ ఇంటర్నెట్ వనరులు |
| 2 | అభివృద్ధి భావనలు | • ప్రపంచ రాజకీయ పటం<br>• ప్రపంచ నైసర్గిక పటం<br>• గ్లోబు మరియు అట్లాస్<br>• క్షేత్ర పర్యటనలు<br>• అభివృద్ధిపై అదనపు సమాచారం<br>• అభివృద్ధిపై వార్తాపత్రికల క్లిప్పింగ్‌లు<br>• ప్రపంచ అభివృద్ధి నివేదిక – 2012<br>• 2011 – జనగణన పట్టికలు |
| 3 | ఉత్పత్తి, ఉపాధి | • క్షేత్ర పర్యటనలు<br>• ఉత్పత్తి, ఉద్యోగితకు సంబంధించిన విషయాన్ని చదువుట<br>• వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>• అవ్యవస్థీకృత రంగాల చిత్రాలు |

| పాఠం | పాఠం పేరు | బోధనా వనరులు మరియు టిఎల్ఎమ్ |
|---|---|---|
| 4 | భాతరదేశ శీతోష్ణస్థితి | • నైసర్గిక స్వరూపాలను తెలిపే భారతదేశ పటం<br>• భారతదేశం - శీతోష్ణస్థితి పటాలు<br>• శీతోష్ణస్థితి మరియు వాతావరణంపై గల విషయాన్ని చదువుట- భారతదేశ భూగోళశాస్త్ర - కె. సిద్దార్థ<br>• భారతదేశ శీతోష్ణస్థితిపై వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>• చిత్రాలు<br>• అట్లాసు<br>• గ్లోబు |
| 5 | భారతదేశ నదులు, నీటి వనరులు | • నదులు మరియు ఇతర నీటి వనరులను చూపే భారతదేశ పటం<br>• క్షేత్ర పర్యటనలు<br>• నదులు మరియు ఇతర నీటి వనరులపై గల సమాచారాన్ని చదువుట భారతదేశ భూగోళశాస్త్ర - కె. సిద్దార్థ<br>• డ్యాములు, ప్రకృతి వైపరిత్యాల చిత్రాలు<br>• వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>• ఇతర ఇంటర్‌నెట్ వనరులు<br>• ది మిరకల్ వాటర్ విలేజ్ -యూట్యూట్ వీడియో |
| 6 | జనాభా | • క్షేత్ర పర్యటనలు<br>• జనాభా గణన - 2011 చదువుట<br>• స్థానిక పటం<br>• అట్లాసు |

| పాఠం | పాఠం పేరు | బోధనా వనరులు మరియు టిఎల్ఎమ్ |
|---|---|---|
| 7 | ప్రజలు – నివాస ప్రాంతాలు | • ముఖ్య పట్టణాలు, నగరాలను సూచించే భారతదేశ పటం<br>• వివిధ రకాల ఇళ్ల చిత్రాలు<br>• క్షేత్ర పర్యటన<br>• విషయాన్ని చదువుట - Cities, Urbanisation, Urban Systems – కె. సిద్దార్థ<br>• పట్టణీకరణ మరియు దాని సమస్యలపై చిత్రాలు<br>• అట్లాసు |
| 8 | ప్రజలు, వలసలు | • కేస్ స్టడీ<br>• భారతదేశ రాజకీయ పటం<br>• వలసలపై గల విషయాన్ని చదువుట– హూమన్ అండ్ ఎకనమిక్ జాగ్రఫీ – గో చెంగ్ లియాంగ్<br>• వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>• వలసలకు సంబంధించిన చిత్రాలు<br>• అట్లాసు<br>• ప్రపంచ రాజకీయ పటం |
| 9 | రాంపురం : గ్రామ ఆర్థిక వ్యవస్థ | • గ్రామ పటం<br>• క్షేత్ర పర్యటన<br>• చిత్రాలు<br>• గ్రామ వృత్తుల చిత్రాలు |

| పాఠం | పాఠం పేరు | బోధనా వనరులు మరియు టిఎల్ఎమ్ |
|---|---|---|
| 10 | ప్రపంచీకరణ | • ప్రపంచం - రాజకీయపటం<br>• ప్రపంచీకరణపై గల విషయాన్ని చదవడం<br>• ప్రపంచీకరణ సంబంధించిన వ్యాసాల వార్తా పత్రికల క్లిప్పింగ్స్ |
| 11 | ఆహార భద్రత | • క్షేత్ర పర్యటనలు<br>• ఆహార భద్రల గురించిన అదనపు విషయాన్ని పుస్తకాలలో చదువుట, రిపోర్టులు చదువుట.<br>• చిత్రాలు<br>• సమాచార పట్టికలు<br>• పోషకాహార ఛార్టులు, చిత్రాలు |
| 12 | సమానత - సుస్థిర అభివృద్ధి | • ప్రపంచ పటం, అట్లాసు<br>• క్షేత్ర పర్యటనలు<br>• నిరంతరాభివృద్ధి గురించిన విషయాన్ని చదువుట<br>• పట్టణీకరణ, అభివృద్ధిని సూచించే చిత్రాలు<br>• స్థానిక ఉద్యమాల చిత్రాలు సమాచారం |

| పాఠం | పాఠం పేరు | బోధనా వనరులు మరియు టిఎల్ఎమ్ |
|---|---|---|
| 13 | ప్రపంచ యుద్ధముల మధ్య ప్రపంచం (1900–1950) భాగం–1స | • చిత్రాలు – ప్రపంచ యుద్ధం<br>• యుద్ధం జరిగిన తీరుపై ఫ్లో చార్ట్<br>• అట్లాసు<br>• గ్లోబు<br>• ప్రపంచ పటం<br>• వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>• ఆధునిక ప్రపంచ చరిత్ర – కె. కృష్ణారెడ్డి, తెలుగు అకాడమీ గ్రంథాలు |
| 14 | ప్రపంచ యుద్ధముల మధ్య ప్రపంచం (1900–1950) భాగం–2 | • ప్రపంచ రాజకీయ పటం<br>• అట్లాసు, గ్లోబు<br>• విషయాన్ని చదువుట<br>• యుద్ధ చిత్రాలు, టైమ్‌లైన్ ఛార్టు<br>• వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>• ఆధునిక ప్రపంచ చరిత్ర – కె. కృష్ణారెడ్డి మరియు తెలుగు అకాడమీ గ్రంథాలు |
| 15 | వలసపాలిత ప్రాంతాలలో జాతి విముక్తి ఉద్యమాలు | • ప్రపంచపటం<br>• చిత్రాలు, వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>• విషయ సమాచారాన్ని చదువుట –ఎన్.సి.ఇ.ఆర్.టి 11, 12 తరగతుల చరిత్ర పాఠ్య పుస్తకాలు<br>• గ్లోబు, అట్లాసు, ఫ్లో చార్టు<br>• భారతదేశ రాజకీయ పటం |
| 16 | భారతదేశ జాతీయోద్యమం – దేశ విభజన, స్వాతంత్ర్యం 1939–1947 | • విషయ సమాచారాన్ని చదువుట<br>• స్వాతంత్ర్యోద్యమ నాయకుల చిత్రాలు<br>• టైమ్‌లైన్ ఛార్టు<br>• ఇండియన్ డిప్లమసీ – యూ ట్యూబ్ ఛానల్<br>• ఆధునిక భారతదేశ చరిత్ర – బిపిన్‌చంద్ర |

| పాఠం | పాఠం పేరు | బోధనా వనరులు మరియు టిఎల్ఎమ్ |
|---|---|---|
| 17 | స్వాతంత్ర భారత రాజ్యాంగం నిర్మాణం | • విషయ సమాచారాన్ని చదువుట -భారత రాజ్యాంగం - పడాల రాంరెడ్డి<br>• చిత్రాలు<br>• సమాచార పట్టికలు<br>• భారతదేశ పటం, అట్లాసు<br>• ప్రపంచపటం<br>• రాజ్యాంగ నిర్మాతల చిత్రాలు<br>• ఇంటర్నెట్ వనరులు<br>• గాంధీ అనంతర భారతదేశం - రామచంద్ర గుహ |
| 18 | స్వాతంత్ర భారత (మొదటి 30 సంవత్సరాలు 1947-1977) | • భారతదేశ రాజకీయ పటం<br>• కాలశ్రేణి చార్టు<br>• చిత్రాలు<br>• ప్రపంచ పటం<br>• దేశనాయకుల చిత్రాలు<br>• అట్లాసు<br>• వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>• తెలంగాణ పటం<br>• స్వాతంత్ర్యానంతర భారతదేశం - బిపిన్ చంద్ర |
| 19 | రాజకీయ ధోరణుల అవిర్భావం 1977-2007 | • ఎమర్జెన్సీ - సమాచారం<br>• చిత్రాలు, వార్తాపత్రికల క్లిప్పింగ్స్<br>• భారతదేశ పటం<br>• దేశనాయకుల చిత్రాలు<br>• గాంధీ అనంతర భారతదేశం - రామచంద్ర గుహ<br>• స్వాతంత్ర్యానంతర భారతదేశం - రామచంద్ర గుహ<br>• స్వాతంత్ర్యానంతర భారతదేశం - బిపిన్ చంద్ర |

| పాఠం | పాఠం పేరు | బోధనా వనరులు మరియు టిఎల్ఎమ్ |
|---|---|---|
| 20 | ప్రపంచ యుద్ధాల తరువాత, ప్రపంచం, భారతదేశం | • ప్రపంచ పటం<br>• భారతదేశ పటం<br>• మాదిరి (మోక్) యుఎన్.ఓ<br>• అట్లాసు, గ్లోబు<br>• అదనపు సమాచారం –ఎన్.సి.ఇ.ఆర్,టి 11, 12 తరగతుల చరిత్ర పుస్తకాలు, తెలుగు అకాడమీ గ్రంథాలు<br>• యు.ఎన్.ఓ చిత్రాలు<br>• వార్తాపత్రికల క్లిప్పింగ్స్ |
| 21 | సమకాలీన సామాజిక ఉద్యమాలు | • ప్రపంచ పటం<br>• ఇంటర్నెట్ నుండి ఆదనపు వనరులు<br>• భారతదేశ పటం<br>• పేపర్ క్లిప్పింగ్స్<br>• క్షేత్ర పర్యటనలు<br>• స్థానిక ఉద్యమాల సమాచారం<br>• కొన్ని విజయగాథలు<br>• యూట్యూబ్ వీడియోలు |
| 22 | తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం | • ఉద్యమంలో పాల్గొన్న స్థానికులతో ఇంటర్వ్యూ<br>• పేపర్ క్లిప్పింగ్స్<br>• ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పటాలు<br>• యూ ట్యూబ్ వీడియోలు<br>• గ్రేటర్ తెలంగాణ.కామ్<br>• నమస్తే తెలంగాణ వెబ్‌సైట్<br>• తెలంగాణలో ఏం జరుగుతోంది – జయశంకర్ తల్లడిల్లుతున్న తెలంగాణ – జయశంకర్ అపోహలు, వాస్తవాలు – జయశంకర్ |

## Resources required for classes 6 to 10

- Video of space
- Different forms related to driving license
- Cheque
- Cash deposit form
- Bank pass book
- A/c opening application form etc
- Photo of parliament
- Model Form of FIR
- Copy of RTE Act
- Different musical instruments
- Different pictures related to natural calamities collected from, news papers / magazines
- Staionary of bank transactions
- Draft
- Cash with drawl form
- ATM Card
- Photo of president palace
- BMI chart
- Copy of RTI act
- Pictures video of different dance forms
- Pictures and videos of Telangana armed struggle and Telangana movement state hold

క్రింద ఇవ్వబడిన వనరులను సమకూర్చుకున్నట్లయితే బాగా ఉపయోగపడుతాయి.

అవి :

**1)** ఉబ్బెత్తు ప్రపంచ పటం

2) ఉబ్బెత్తు భారతదేశ పటం

3) ఉబ్బెత్తు తెలంగాణ రాష్ట్ర పటం

4) ఫ్రేముతో కూడిన భారతదేశ నైసర్గిక పటం

5) ఫ్రేముతో కూడిన తెలంగాణ రాష్ట్ర నైసరిగ్గక పటం

6) ఫ్రేముతో కూడిన ప్రపంచ నైసర్గిక పటం

7) ఫ్రేముతో కూడిన భారతదే రాజకీయ పటం

8) ఫ్రేముతో కూడిన తెలంగాణ రాష్ట్ర రాజకీయ పటం

9) ఫ్రేముతో కూడిన ప్రపంచ రాజకీయ పటం

10) గోడకు తగిలించే పటాలు

- భారతదేశ నైసర్గిక పటం
- తెలంగాణ నైసర్గిక పటం
- ప్రపంచ నైసర్గిక పటం
- భారతదేశ రాజకీయ పటం
- తెలంగాణ రాష్ట్ర రాజకీయ పటం
- ప్రపంచ రాజకీయ పటం
- భారతదేశం – పంటలు
- ప్రపంచం – పంటలు
- తెలంగాణ రాష్ట్రం –పంటలు
- భారతదేశం – ఖనిజాలు
- తెలంగాణ రాష్ట్రం – ఖనిజాలు
- ప్రపంచం – ఖనిజాలు

- భారతదేశం – నదులు మరియు ప్రాజెక్టులు
- తెలంగాణ రాష్ట్రం – నదులు మరియు ప్రాజెక్టులు
- భారతదేశం – శీతోష్ణస్థితి
- తెలంగాణ రాష్ట్రం – శీతోష్ణస్థితి
- భారతదేశం – రవాణా – రైలు మార్గాలు
    - రోడ్డు మార్గాలు
    - వాయు మార్గాలు
    - జల మార్గాలు
- ఆఫ్రికా నైసర్గిక పటం
- ఆఫ్రికా రాజకీయ పటం
- జాతీయ నాయకులు
- భారతదేశ రాష్ట్రపతులు
- భారతదేశ ప్రధానమంత్రులు
- భూమి – ఆవరణములు
- కరెన్సీ, నాణేలు, శాసనాలు
- మన విశ్వం
- భారతదేశ ప్రధాన భూ స్వరూప విభాగాలు
- భారతదేశం – చారిత్రక ప్రదేశాలు
- తెలంగాణ రాష్ట్ర చారిత్రక ప్రదేశాలు
- చరిత్ర యొక్క టైమ్ లైన్ చార్టు
- భూమి ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు గల వివిధ కాలాలు – జరిగిన పరిణామాలు

**15. నమూనాలు**

- వివిధ ఆహార ధాన్యాలు, నూనె గింజలు, సుగంధ ద్రవ్యాలు
- వివిధ ఖనిజాలు
- వివిధ మట్టి నమూనాలు

- వివిధ రకాల శిలలు
- పరిశ్రమలు ఉపయోగించే వివిధ ముడి పదార్థాలు

**16. భూగోళశాస్త్రం, చరిత్ర, రాజనీతి శాస్త్రం, అర్థశాస్త్రంలకు సంబంధించి డిక్షనరీలు**

**17. పరికరాలు**

- దిక్సూచి
- టేపు - 15 మీటర్లు
- స్కేలు - 1/2 మీటర్
- ఉష్ణ మాపకము
- వర్ణమాపకము
- పీడన మాపకము
- వాతావరణ గడియారం
- బులెటిన్ బోర్డు
- ఆసియా - రాజకీయ పటం
- ఐరోపా రాజకీయ పటం
- ఐరోపా నైసర్గిక పటం
- భారతదేశం - అడవుల విస్తరణ
- తెలంగాణ రాష్ట్రం - అడవులను విస్తరణ
- వివిధ చారిత్రక యుగాలలో భారతదేశ అవుట్ లైన్ రాజకీయ పటం
- భారతదేశానికి సముద్ర మార్గాలు పటం
- భౌగోళిక అన్వేషణల ప్రపంచ పటం
- ప్రపంచ కాల మండలాల పటం
- జిల్లా పటం - భౌతిక
  - రాజకీయ
- మండలం పటం - భౌతిక
  - రాజకీయ

**18. అట్లాసు – ప్రపంచ అట్లాసు**

- చారిత్రక పటాల అట్లాసు

**19. గ్లోబు**

**20. చెక్కతో లేదా ప్లాస్టిక్‌తో చేసిన నమూనాలు**

- సౌర కుటుంబం
- భూ భ్రమణం మరియు భూ పరిభ్రమణం

**21. వివిధ చార్టులు**

- పటంలో ఉపయోగించే గుర్తులు
- ట్రాఫిక్ చిహ్నాలు
- 2011 జనాభా లెక్కల వివరాలు
- ఆది మానవుడు ఉపయోగించిన రాతి పనిముట్లు
- చారిత్రక ప్రసిద్ధి కల నిర్మాణాలు / కట్టడాలు – ప్రాచీనయుగం
- స్థిర, చర ఆస్తులు చూపించే చార్టు – మధ్యయుగం
- భూమి అంతర్నిర్మాణం
- వాతావరణంలోని పొరలు
- రకరకాల ఆటలకు పొరల సంబంధించిన ఆట వస్తువులతో కూడిన చార్టు
- జాతీయ చిహ్నాలు
- రకరకాల నృత్య రీతులను చూపే చార్టు

# 7 భావనలు - వివరణ

నూతన సాంఘికశాస్త్రం పాఠ్య పుస్తకాలు విద్యార్థి కేంద్రంగా రూపొందించబడినాయి. ఈ నూతన పాఠ్యపుస్తకాలలో చాలా భావనలు యివ్వబడినాయి. విద్యార్థులలో భావనల నిర్మాణం జరిగినట్లైతే పాఠం యొక్క అంతిమ లక్ష్యం నెరవేరినట్లే, కాబట్టి విద్యార్థులలో భావనల నిర్మాణం పటిష్టంగా జరిగేటట్లు చూడాలి. భావనల అవగాహన జరిగినట్లైతే విద్యార్థి ప్రశ్న ఏ రూపంలో ఉన్నా, ఏ విద్యా ప్రమాణం ప్రకారం వచ్చినా దానికి సరియైన సమాధానము వ్రాయగల సామర్థ్యం పొందగలరు. పుస్తకాలలో యిచ్చిన భావనలను ఉదాహరణల ద్వారా కేస్ స్టడీల ద్వారా విద్యార్థి గ్రహించి, అవగాహన చేసుకునే విధంగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే.

కీలక భావనలు బోధించే క్రమంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి కొన్ని ముఖ్యమైన భావనలకు అర్థ వివరణ యివ్వడం జరిగింది.

**మెర్కెటర్ ప్రక్షేపణం :**

భూగోళం బంతి లాగా గుండ్రంగా ఉంది. అయితే దానిని బల్లపరుపుగా ఉండే కాగితం మీద భూగోళం యొక్క పటం గీసేటప్పుడు వంపులను చూపించలేం. కాబట్టి బల్లపరుపుగానే చూపించాలి. అలా చూపించేటప్పుడు ఖండాల పరిమాణంలో ఆకారాలలో, దూరాలలో కొన్ని మార్పులు జరుగుతాయి. ఖండాల పరిమాణం, దూరాలలో వక్రీకరణలు ఉన్నప్పటికి ఖండాల ఆకారం, దిశలు సరిగా చూపించే పద్ధతిని మేర్కెటర్ రూపొందించారు. అందువల్ల దీనినే 'మెర్కెటర్ ప్రక్షేపణం' అంటారు.

**విషయ నిర్దేశిత మరియు థీమాటిక్ పటాలు :**

ఒక విషయం / అంశాన్ని దృష్టియందు ఉంచుకుని రూపొందించే పటాలను విషయ నిర్దేశిత (థీమాటిక్) పటాలు అంటారు.

ఉదా॥ జనాభా పటాలు, వర్షపాతం, అక్షరాస్యత చూపించే పటాలు

**కాంటూరు రేఖలు :**

సముద్ర మట్టం నుండి ఒకే ఎత్తులో ఉన్న ప్రదేశాలను కలుపుతూ గీసిన రేఖలను కాంటూరు రేఖలు అంటారు. వీటినే 'ఐసోలైన్స్' అని కూడా అంటారు.

**కార్టోగ్రఫి :**

పటాల తయారీ అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'కార్టోగ్రఫి' అంటారు.

**'సౌరవికిరణం :'**

సూర్యుడి నుండి నిరంతరాయంగా వెలుపడే శక్తిని సౌర వికిరణం అంటారు.

**హరిత గృహాలు :**

సూర్యరశ్మిని లోపలికి రానించి బయటకు వెళ్లనివ్వకుండా చేయగల పారదర్శక గోడలు కలిగిన గృహాలను హరిత గృహాలు అంటారు. చలిగా ఉండే ప్రాంతాలలో ఇలాంటి గృహాలు ఏర్పాటు చేసి మొక్కలకు అనువైన వాతావరణం కృత్రిమంగా కల్పించి కూరగాయలు, పండ్లు పండిస్తారు.

**సూర్యపుటం :**

సూర్యుని నుండి భూమి గ్రహించే ఉష్ణోగ్రతను సూర్యపుటం

**పతనకోణం**

'భూమి ఉపరితలాన్ని సూర్యకిరణాలు తాకే కోణాన్ని పతనకోణం అంటారు.

**ఉష్ణసమతుల్యం :**

సూర్యుని నుండి భూమి పొందే వేడి వివిధ పద్ధతులలో తిరిగి వికిరణం చెందుతుంది. దీనినే ఉష్ణ సమతుల్యత  అంటారు. దీని వలన భూగోళం ఎక్కువ వేడికాకుండా ఎక్కువ చల్లబడకుండా ఉంటుంది.

**ఉషవిలోమనం :**

'సాధారణంగా ఉష్ణోగ్రత భూమి ఉపరితలం నుండి ఎత్తునకు వెళ్లిన కొలది తగ్గుతుంది. కాని లోయల కూడుకున్న ప్రాంతాలలో ఉష్ణోగ్రత ఎత్తునకు వెళ్లిన కొద్ది తగ్గటానికి బదులు పెరుగుతుంది. దీనినే ఉష్ణ విలోమనం అంటారు.

**భూగోళం వేడెక్కడం :**

భూవికిరణాన్ని అడ్డుకునే కార్బన్ డై ఆక్సైడ్ లాంటి వాయువులు పెరుగుట మూలంగా భూవికిరణం తగ్గి ప్రపంచ ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. దీనినే భూగోళం వేడెక్కడం (గ్లోబల్ వార్మింగ్) అంటారు.

**ఖండాంతర్గత శీతోష్ణస్థితి :**

సముద్రానికి దూరంగా ఉండే భూభాగం ఖండం మధ్యలో ఉండే శీతోష్ణస్థితిని ఖండాంతర్గత శీతోష్ణస్థితి అంటారు. ఇక్కడ వేసవికాలంలో నేల బాగా వేడెక్కిన కారణంగా గాలి బాగా వెడెక్కుతుంది. శీతాకాలంలో ఉష్ణోగ్రతలు తగ్గడం వల్ల గాలి చల్లగా ఉంటుంది.

**సముద్ర ప్రభావిత శీతోష్ణస్థితి :**

సముద్ర తీరాన ఉండే ప్రదేశాలలో ఉండే శీతోష్ణస్థితి సముద్ర ప్రభావిత శీతోష్ణస్థితి అంటారు. ఇక్కడ సంవత్సరమంతా ఒకే రకమైన శీతోష్ణస్థితి ఉంటుంది.

**ఉష్ణోగ్రత మండలాలు :**

ఉష్ణోగ్రత ఆధారంగా చేసుకుని భూమిని కొన్ని మండలాలుగా విభజించడం జరిగింది. వీటినే ఉష్ణోగ్రత మండలాలు అంటారు.

**దిగ్మండలం (క్షితిజం) :**

భూమి ఆకాశం కలిసినట్లు అనిపించే ప్రదేశాన్ని క్షితిజం లేదా దిగ్మండం అంటారు. ధ్రువ ప్రాంతాలలో పగలుగా ఉండే సమయాలలో సూర్యకిరణాలు ఏటవాలుగా పడుతాయి. సూర్యుడు ఎప్పుడు నడినెత్తి పైకి రాకపోవడం వలన ఇలా కనబడుతుంది.

**ఆర్కిటిక్ మండలం :**

ఉత్తరార్థగోళంలో $66\frac{1}{2}$ ఉత్తర అక్షాంశం నుండి ధృవాల వరకు ఉన్న ప్రాంతాన్ని 'ఆర్కిటిక్ మండలం అంటారు.

**టండ్రా ప్రాంతం :**

మంచుచే కప్పబడిన ప్రాంతాన్ని టండ్రా అంటారు.

**పర్మాఫ్రాస్ట్ :**

ధృవ ప్రాంతంలో చలికారణంగా నేల పై పొర సంవత్సరం పొడవునా రాయిలాగా గడ్డ కట్టుకుని ఉంటుంది. శాశ్వతంగా గడ్డకట్టుకుని పొవటాన్ని పర్మా ఫ్రాస్ట్ అంటారు.

'గ్రీన్ లాండ్, కెనడా, అలస్కా, సైబీరియా ప్రాంతాల్లో (ధృవాలకు దగ్గరగా) చల్ల ప్రాంతాల్లో నివసించే ఒక ప్రజాతెగను ఎస్కిమోలు అంటారు.

ఎస్కిమోలు అనగా 'మంచుబూట్లు వ్యక్తి' అని అర్థం.

**ఇగ్లూ :**

ఎస్కిమోల (ఆశ్రయం) ఇళ్లను ఇగ్లూ అంటారు.

**హార్పూన్ :**

ఎస్కిమోలు వేటాడే సమయంలో ఉపయోగించే ఒక రకమైన ఆయుధాన్ని హార్పూన్ అంటారు.

**కాయక్ :**

ఎస్కిమోలు ఉపయోగించే పడవలను కాయక్ అంటారు. (వీటిని చెక్క చట్రం మీద జంతువుల చర్మంతో చేస్తారు.

**ముక్ టక్లు :**

ఎస్కిమోల బూట్లను ముక్లుక్ అంటారు.

**ఐస్బర్గ్ :**

సముద్రపు నీటిలో తేలియాడే అతి పెద్ద మంచుకొండలు.

## 5. అడవుల వినియోగం, సంరక్షణ

**సతత హరిత**

చాలా ఎక్కువ వర్షపాతంతో పాటు అధిక ఉష్ణోగ్రతలు గల భూమధ్య రేఖా ప్రాంతాలలో ఎల్లప్పుడూ పచ్చగా ఉండే చెట్లతో కూడుకున్న అరణ్యాలు.

**కోనిఫెరస్ అడవులు :**

మంచుకురిసే ప్రాంతాలలో శృంగాకారంలో ఉండే దేవదారు లాంటి వృక్షాలు పెరిగే అడవులు. ఇక్కడి వృక్షాల కలప మొత్తగా ఉంటుంది.

**రిజర్వు :**

ప్రవేశ నిషేధం ఎవరు ప్రవేశించడానికి వీలులేని అడవులను రక్షిత అడవులు అంటారు.

**రక్షిత అడవులు :**

అటవీ శాఖ పరిమితులకు లోబడి జీవనోపాధకై ప్రజలు వినియోగించుకోవడానికి వీలున్న అడవులు ఉదా: సొంత అవసరాలకు ఉత్పత్తులు సేకరించుట, కట్టెల మోపు తీసుకెళ్లవచ్చు.

**పోడు వ్యవసాయం :**

కొండ ప్రాంతాలలో అడవులను నరుకుతూ చేసే వ్యవసాయం, దీనినే విస్తాపన వ్యవసాయం అంటారు.

C. M F : COMMUNITY FOREST MANAGEMENT

J M F : JOINT FOREST MANAGEMENT

## 6. ఖనిజాలు, గనుల తవ్వకం

**ఓపెన్ కాస్ట్ గనులు :**

'భూ ఉపరితల త్రవ్వడం లేదా పేల్చడం ద్వారా ఖనిజాలను వెలికి తీసే పద్ధతి.

**భూగర్భ గనుల త్రవ్వకం :**

భూమి చాలా లోతుల్లో ఉండే ఖనిజాలను వెలికి తీయడానికి భూగర్భ సొరంగాలు నిర్మించి వెలికి తీసే పద్ధతి.

**కోల్ సీమ :**

బొగ్గు గనిలోని లోపలి బొగ్గు పొరను కోల్‌సీమ్

**మైన్‌షాఫ్ట్ :**

భూ గర్భ బొగ్గు గనిలోని చిన్న సొరంగం 'మైన్‌షాఫ్ట్"

**మైన్‌షాఫ్ట్ :**

భూ గర్భ బొగ్గు గనిలోని చిన్న సొరంగం 'మైన్‌షాఫ్ట్'

**7. ద్రవ్యం – బ్యాంకింగ్**

**వస్తు మార్పిడి పద్ధతి :**

వస్తువుకు బదులు వస్తువును మార్పిడి చేసుకునే పద్ధతిని వస్తు మార్పిడి పద్ధతి అంటారు. దీనినే బార్టర్ పద్ధతిని అని కూడా అంటారు.

**చెక్కు :**

ఖాతాదారుడు తనకు గానీ, తాను సూచించిన (ఆజ్ఞాపించిన) వ్యక్తికి గానీ నగదును చెల్లించమని బ్యాంకుకు జారీ చేసే ధ్రువ పత్రము.

**ఇంటర్నెట్ బ్యాంకింగ్ :**

బ్యాంకింగ్ కార్యకలాపాలను ఇంటర్నెట్ ఉన్న కంప్యూటర్లతోనూ, ఎలక్ట్రానిక్ మాధ్యమంతోనూ నిర్వహించే పద్ధతి.

**10 బ్రిటిష్, నిజాం పాలనలో భూస్వాములు**

**ఖుద్ ఖాస్త్ :**

నిజాం కాలంలో జమిందారులు సొంతగా సాగు చేసుకునే భూమి.

**సీడెడ్ జిల్లాలు :**

నిజాం రాజు బ్రిటిష్ సైనికుల నిర్వహణకు చెల్లించాల్సి మొత్తాలను బాకీ పడినందున బ్రిటిష్ వారికి ఇచ్చిన జిల్లాలు (బళ్లారి, అనంతపురం, కడప, కర్నూల్)

**పూర్వాంచల్ కొండలు :**

ఈ శాన్య రాష్ట్రాల్లో తూర్పు దిక్కున గల కొండలు, (ముఖ్యంగా అరుణాచల్‌ప్రదేశ్, మణిపూర్, నాగాలాండ్ మిజోరం రాష్ట్రాలు)

**సచ్ఛిద్రంగా :**

తడిగా ఉన్న ప్రదేశము

ప్రవాళ భిత్తికలు :

కుళ్ళిన కుళేబరాలు, మరియు కాల్షియం సంబంధించిన పదార్థాల సమూహం

ఉత్తుంగ నదులు :

వేగంగా ప్రవహించే నదులు

బోడి గుట్టలు :

బండలు రాళ్ళతో కూడిన గుట్టలు

**జాతీయాదాయం :**

ఒక దేశంలో ఉత్పత్తి అయిన అంతిమ వస్తు, సేవల విలువ

**తలసరి ఆదాయం :**

జాతీయాదాయాన్ని దేశ జనాభాతో భాగిస్తే వచ్చే ఆదాయము / దేశ ప్రజల సగటు ఆదాయము. ఉదా॥ ఒక దేశ జాతీయాదాయము 50 కోట్ల రూ॥ లు ఉండి, ఆ దేశ జనాభా 10,000 ఉంటే తలసరి ఆదాయము రూ॥ 50,000/-

$$\frac{50,00,00,000}{10,000} = 50,000/-$$

**మానవాభివృద్ధి సూచిక :**

ఈ సూచిక ద్వారా అదేశ ఆర్థిక వ్యవస్థను అంచనా వేయచ్చు. అంతే గాకుండా ప్రజల సామాజిక, అభివృద్ధిని, జీవన ప్రమాణం కూడా అంచనా వేయవచ్చు.

**ఆయు ప్రమాణం :**

దేశ ప్రజలు సగటున జీవించే కాలం.

**వ్యాపార పవనాలు :**

ట్రౌడ్ అన్నే జర్మనీ పదానికి ట్రాక్ అని అర్థం. అంటే ఒకే దిశలో స్థిరంగా పయనించే గాలులు అని అర్థం.

**లూ పవనాలు**

ఉత్తరాది మైదానాలలో పొడిగా వేడిగా ఉండే స్థానిక పవనాలు వీస్తాయి. వీటినే 'లూ పవనాలు' అంటారు.

**మామిడి జల్లులు**

సాధారణంగా వేసవి ముగిసే సమయంలో దక్కన్ పీఠభూమిలో తొలకరి జల్లులు పడతాయి. ఈ జల్లులు మామిడి పండ్లు, ఇతర పండ్లు త్వరగా పండటానికి దోహదం చేస్తాయి. కాబట్టి వాటిని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో స్థానికంగా 'మామిడి జల్లులు' అంటారు.

**ఋతుపవనాలు**

'మౌసమ్' అనే అరబ్బీ పదం నుంచి మన్‌సూన్ అనే పదం (ఇంగ్లీష్) వచ్చింది. మన్‌సూన్ అనే ఇంగ్లీష్ పదానికి అర్థం "ఋతువు అని అర్థం.

కాలానుగుణంగా గాలుల దిశ మారడాన్ని అరబ్ వర్తకులు మాన్‌సూన్ అని పేరు పెట్టారు. వాటిని ఋతుపవనాలు అని పిలుస్తాము.

**కేప్ ఆఫ్ గుడ్ హోప్ :**

ఆఫ్రికా ఖండంలోని దక్షిణాగ్రభాగం వాస్కోడిగామా తన సముద్ర ప్రయాణంలో భాగంగా ఈ ప్రాంతాన్ని చేరుకోవడం జరిగింది. ఆ సమయంలో ఈ ప్రాంతం చాలా ఆహ్లాదకరంగా ఉండటంతో వాస్కోడిగామా ఈ ప్రాంతాన్ని గుడ్ హోప్ అగ్రంగా పిలవటం జరిగింది.

**ఒట్టోమాన్ సామ్రాజ్యం :**

అనటోలియాలో టర్కి గిరిజన తెగలచే రూపొందించబడిన సామ్రాజ్యం 15 మరియు 16వ శతాబ్దంలో ప్రపంచంలో గల శక్తివంతమైన రాజ్యాలలో ఒకటిగా రూపొందింది. వారు కానిస్టాంటైన్ నోపుల్‌ను అక్రమించారు.

**బోయర్లు :**

దక్షిణాఫ్రికాలో స్థిరపడిన డచ్ (హాలండ్) వారు

**మన్రో సిద్ధాంతం :**

అమెరికా అధ్యక్షుడు జేమ్స్ మన్రో తయారు చేసిన సిద్ధాంతం. అమెరికా ఖండాలలో యూరపు దేశాలు ఏవి వలస ప్రాంతాలను ఏర్పాటు చేసుకో కూడదు. అలాగే ఇతర ఖండాల వ్యవహారాలలో అమెరికా జోక్యం చేసుకోకూడదు.

**నల్లమందు**

భారతదేశంలో పండించిన మత్తు మందు. నల్ల మందు చెట్టు  కాయల నుండి దీనిని తయారు చేస్తారు.

**లాటిన్ అమెరికా**

స్పెయిన్, పోర్చుగీసు భాషలు లాటిన్ నుంచి పుట్టాయి. మధ్య అమెరికా, దక్షిణ అమెరికాలలో అధిక భాగం, స్పెయిన్, పోర్చుగల్ దేశాలు 15 నుండి 18వ శతాబ్ధంలో పరిపాలించాయి. కాబట్టి వీటిని లాటిన్ అమెరికా దేశాలు అంటారు.

**హసియండా :**

స్పెయిన్ నుండి వచ్చి దక్షిణ అమెరికాలో స్థిరపడిన పెద్ద భూస్వాముల చేతుల్లో ఉన్న విశాల భూభాగాన్ని 'హసియండా'లు అంటారు.

**జీవనాధార వ్యవసాయం :**

పాత విధానంలో కుటుంబ అవసరాలు తీర్చే విధంగా పంటలు పండించటం.

**హరిత విప్లవం :**

అధిక దిగుబడి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను వినియోగించి సాగునీరు సౌకర్యం కల్పించి యంత్రాల సహాయంతో వ్యవసాయం చేయడం, దీనిని నూతన వ్యవసాయం అని పిలుస్తారు.

**సేంద్రియ వ్యవసాయం :**

రసాయనిక ఎరువులకు బదులుగా జీవ సంబంధ వ్యర్థలతో (పశువుల పేడా) పంటలు పండించటం.

**హెచ్.వై.వి విత్తనాలు**

అధిక దిగుబడి నిచ్చే సంకర జాతి విత్తనాలు.

**పారిశ్రామికీకరణ :**

దేశ అభివృద్ధికి దోహదం చేసే అనేక పరిశ్రమలను ఒక ప్రదేశంలో స్థాపించడం.

**బిజినెస్ ప్రాసెసెస్ ఔట్ సోర్సింగ్ :**

వ్యాపార కార్యకలాపాలు కొనసాగించడానికి బహుళజాతి సంస్థలు తక్కువ వేతనాలకు తాత్కాలిక ఉద్యోగులను నియమించకోవడం.

**లైసెన్సింగ్ విధానం :**

ప్రభుత్వ ఉత్పత్తి కార్యకలాపాలతో పాటు, ప్రైవేటు వారికి కూడా ఉత్పత్తి నిర్వహించడానికి అనుమతినివ్వడం.

**సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్కులు :**

కంప్యూటర్‌లను నిర్వహించడానికి గాను (సాఫ్ట్‌వేర్) ప్రోగ్రాములను రూపొందించే సంస్థలకు ప్రత్యేక అనుమతులు ఇవ్వడం.

**ఉద్యమం :**

ఒక సామాజిక లక్ష్యం కోసం / అదికార మార్పిడి కోసం / వివక్షతకు వ్యతిరేకంగా అత్యధిక ప్రజలు చేసే ప్రయత్నమే ఉద్యమం.

**గెరిల్లా యుద్ధం :**

యుద్ధంలో పాల్గొనే సైనికులు ప్రకృతి వనరులను ఉపయోగించుకుంటు (చెట్ల చాటు నుండి, గుట్టల చాటు నుండి గుంతల్లో నించొని) చేసే యుద్ధం.

**నాపాళం బాంబులు :**

ప్రజలకు ఊపిరి ఆడకుండా చేసి చంపే ఒక రకమైన బాంబులు.

**అస్థిర పరచడం :**

ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు జరిపి ప్రభుత్వాన్ని చికాకు పరచడం.

**సాయుధీకరణ :**

ఆయుధాలు అందరు సైనికులు ధరించి యుద్ధానికి సన్నద్ధంగా ఉండటం.

**పునరావాసం :**

ఏదైనా విపత్తుల్లో ఆశ్రయం, బతుకుదెరువు కోల్పోయిన వారికి తగు ప్రత్యామ్నాయం కల్పించడం.

## 1. ద్రవ్యం :

వినిమయ మాధ్యమంగా, విలువల కొలమానంగా, పనిచేస్తూ సర్వాంగకారం పొందిన సాధనం / లేదా ఒక దేశ సరిహద్దులోపల, వెలుపల సర్వామోదం పొందిన ఒక వినిమయ సాధనం.

### సమీప ద్రవ్యం :

ద్రవ్యత్వం కలిగి ద్రవ్యానికి దగ్గరగా ఉన్న వాటిని సమీప ద్రవ్యం అంటారు. ఉదా: టైమ్ డిపాజిట్లు, పోస్టు ఆఫీస్ పొదుపు పత్రీలు కంపెనీ షేర్లు, ట్రెజరీ బిల్లులు మొదలైనవి.

### వాణిజ్య బ్యాంకులు :

ప్రజలు, సంస్థల నుండి డిపాజిట్లను స్వీకరించి, అవసరమున్న వారికి రుణాలు యిస్తూ యిద్దరి మధ్య అనుసంధానకర్తగా వ్యవహరిస్తుంది. రుణదాతలకు యిచ్చే వడ్డీకంటే రుణ గ్రహీతల నుంచి ఎక్కువ వడ్డీ వసూలు చేస్తూ లాభాలను ఆర్జిస్తుంది. ఈ విధంగా బ్యాంకులు డిపాజిట్లలో వర్తకం చేయడం వల్ల వాటిని వాణిజ్య బ్యాంకులు అంటారు.

### అంతర్జాల బాంకింగ్ :

అంతర్జాలం ద్వారా (ఇంటర్‌నెట్) ద్వారా బ్యాంకు వ్యాపార వ్యవహారాల నిమిత్తం నగదును పొందే అవకాశం వారంలోని 7 రోజులలో 24 గంటలు ఈ సదుపాయం ఉంటుంది. దీనినే నెట్ బ్యాంకింగ్ అంటారు.

### ఉత్పాదకాలు :

ఇతర వస్తువుల ఉత్పత్తిలో ఉపయోగపడుతూ మానవుని కోరికలను పరోక్షంగా తీర్చగలిగే వస్తువులను ఉత్పాదక వస్తువులు లేదా మూలధన వస్తువులని అంటారు.

ఉదా: యంత్రాలు, పరికరాలు, భవనాలు మొదలగునవి.

ఒక వస్తువు ఉపయోగించడాన్ని బట్టి దానిని ఉత్పాదక వస్తువు లేదా మూలధన వస్తువు చెప్పవచ్చును.

ఉదా: గోధుమలు, 1) వీటిని ఆహారంగా ఉపయోగించినపుడు వినియోగ వస్తువు 2) వీటిని విత్తనాలుగా సాగులో ఉపయోగించినపుడు మూలధన వస్తువు.

### సంపద :

ఆర్థికశాస్త్రంలో ఆర్థిక వస్తువు లన్నింటినీ సంపదగా పరిగణిస్తారు. ఉదా: ఒక వినియోగదారుడు ఆదాయాన్ని ఆర్జించుటకు అవకాశం ఉన్న ఆస్తుల నిలవనే సంపద (డబ్బు, భూములు, భవనాలు మొదలగునవి).

### వినియోగం :

మానవుల యొక్క కోరికలను తృప్తి పరచుకొనుట కొరకు వస్తు, సేవలను ఉపయోగించడమే వినియోగం.

### వినిమయం :

ఒక వస్తువును మరొక వస్తువుతో / ద్రవ్యంతో పొందడాన్ని వినిమయం. ఉదా: ఒక మేకను ఒక బస్తా బియ్యంతో పొందడం 'లేదా' ద్రవ్యంతో పొందడం.

**డిమాండు :**

వినియోగదారుడు తన కోరికను సంతృప్తి పరచుకోవాలనే ఆసక్తి, కొనుగోలుశక్తి రెండు ఉన్నపుడు అది డిమాండుగా మారుతుంది.

**ఉత్పత్తి :**

ఉత్పత్తి అంటే ఉత్పాదకాలు (ఇన్‌పుట్‌)ను ఉత్పత్తి (అవుట్‌పుట్‌) గా మార్చే ప్రక్రియ. ఉత్పత్తి ప్రక్రియలో వనరులను ఉపయోగించి కోర్కెలను తీర్చే వస్తువులను తయారు చేస్తారు.

**సప్లయ్ : (సరఫరా) :**

ఒక నిర్ణీత కాలంలో వివిధ ధరల వద్ద ఉత్పత్తి దారులు అమ్మకానికి సిద్ధంగా ఉంచిన వస్తు పరిమాణాలను సప్లయ్ అంటారు.

**వ్యయం :**

ఒక వస్తువు, సేవల ఉత్పత్తి కొరకు ఉత్పత్తి ద్రవ్య రూపంలో చేసిన చెల్లింపులను వ్యయం అంటారు.

**రాబడి :**

ఉత్పత్తి దారుడు మార్కెట్లో ఉత్పత్తిని అమ్మితే వచ్చే మొత్తాన్ని రాబడి అంటారు.

**నిరుద్యోగిత :**

అమలులో ఉన్న వేతన రేటు వద్ద పనిచేయుటకు సంసిద్ధత కలిగిన వారందరికీ పని లేకపోవడాన్నే 'నిరుద్యోగిత' అంటారు.

**బడ్జెట్ :**

రాబోయే ఆర్థిక సంవత్సరానికి (ఏప్రిల్ 1 నుండి మార్చి 31 వరకు) ప్రభుత్వం అంచనా వేసిన ప్రభుత్వ రాబడి వ్యయాలను చూపించే వార్షిక ప్రకటన.

**ద్రవ్యోల్బణం :**

దీర్ఘకాలంలో సాధారణ ధరల స్థాయిలో నిరంతర పెరుగుదల స్థితిని ద్రవ్యోల్బణం అంటారు.

**ఉత్పత్తికారకాలు :**

విస్తృత అర్థంలో ఉత్పత్తికి దోహదపడే పదార్థాలు, సేవలను ఉత్పత్తి కారకాలు అంటారు. అవి, భూమి, శ్రమ, మూలధనం, వ్యవస్థాపకుడు

**మారకం విలువ :**

ఒక వస్తువుకు ఉండే కొనుగోలు శక్తి

**మూలధనం :**

భవిష్యత్‌లో వస్తువులను ఉత్పత్తి చేయడానికి ఉపయోగపడే వస్తువు.

**సరళీకరణ :**

సాంఘిక, ఆర్థిక విధానాల్లో గతంలో ఉన్న ప్రభుత్వ నియంత్రణలను సడలించటాన్ని సాధారణంగా సరళీకరణ అని అంటారు.

**ప్రపంచీకరణ :**

ఎలాంటి ప్రభుత్వ ఆటంకాలు లేకుండా వస్తు – సేవలు, సాంకేతికం, మూలధనం, శ్రామికులు లేదా మానవ మూలధనం ప్రవాహ ప్రక్రియ ద్వారా ప్రపంచంలోని ఆర్థిక వ్యవస్థలు సంఘటితంగా ఏర్పడడం.

**ప్రైవేటీకరణ :**

ప్రభుత్వం యొక్క యాజమాన్యం, నిర్వహణ కార్యక్రమాల్లో ప్రైవేటు రంగం యొక్క ప్రవేశ ప్రక్రియను సాధారణంగా 'ప్రైవేటీకరణ' అంటారు.

**జనాభా విస్ఫోటనం :**

ఒక నిర్ణీత కాలంలో జననాల రేటు, మరణ రేటు కంటే అధికంగా ఉండడం.

**జన సాంద్రత :**

ప్రతి చ॥ కి.మీ. పరిధిలో నివసించే సగటు జనాభా.

**జనాభా వృద్ధి రేటు :**

గతంలో జనాభా $(1+\frac{R}{100})$

R = జనాభా పెరుగుదల రేటు

n = తీసుకున్న సంవత్సరాలు (కాలం)

**మొత్తం సంతానోత్పత్తి :**

ఒక స్త్రీ తన పునరుత్పత్తి కాలంలో జన్మనిచ్చే మొత్తం పిల్లల సంఖ్య

**ప్రచ్ఛన్న నిరుద్యోగిత :**

ఏ వ్యక్తి యొక్క ఉపాంత ఉత్పాదకత శూన్యంగా ఉంటుందో ఆ పరిస్థితిని 'ప్రచ్ఛన్న నిరుద్యోగిత' అంటారు.

**ఉత్పాదకత :**

ఒక హెక్టారుకు లేదా ఒక ఎకరాకు పండిన సగటు పంట పరిమాణం.

**భూ సంస్కరణలు :**

మానవ భూ సంబంధాలలో మార్పులు తీసుకువచ్చి భూయాజమాన్యంలో ఉండే అసమానతలను తగ్గించడానికి గాను ప్రభుత్వం చేపట్టిన చర్యలు.

**పారిశ్రామికీకరణ :**

దేశంలో లభ్యమవుతున్న ముడిసరుకులను ఉత్పత్తి ప్రక్రియలో వినియోగించి ఉత్పాదక, వినియోగ వస్తువులుగా తయారు చేయడాన్ని పారిశ్రామికీరణం అంటారు.

| పెద్ద తరహా పరిశ్రమలు | మధ్య తరహా పరిశ్రమలు | చిన్న తరహా పరిశ్రమలు | సూక్ష్మ పరిశ్రమలు |
|---|---|---|---|
| 10 కోట్ల నుండి 100 కోట్ల వరకు ఉన్నవి | 10 కోట్ల గరిష్ట పెట్టుబడి మించని పరిశ్రమ | యంత్రాలు, యంత్ర పరికరాలపై 25 లక్షల కంటే ఎక్కువ 5 కోట్ల కంటే తక్కువగా ఉన్న పరిశ్రమ | యంత్రాలు, యంత్ర పరికరాలపై 25 లక్షల కంటే తక్కువ పెట్టుబడి గల పరిశ్రమలు |

**మానవ అభివృద్ధి సూచిక :**

సరాసరి జీవితకాలం, అక్షరాస్యత, తలసరి ఆదాయాల వంటి సూచికల సహాయంతో మానవ శ్రేయస్సును కొలవడం.

**లింగ నిష్పత్తి :**

ప్రతి 1000 మంది పురుషులకు గల స్త్రీల సంఖ్య

**సహజ వనరులు :**

ప్రకృతిలో సహజంగా లభిస్తూ జీవరాశులకు ఉపయోగకరంగా ఉండే వనరులు ఉదా।। నీరు, ఖనిజాలు, అడవులు.

**పర్యావరణం :**

మన చుట్టూ ఆవరించియున్న ప్రతి జీవ, నిర్జీవ సమూహాలు

**పంపిణీ :**

ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొన్నందుకు ఉత్పత్తి కారకాలకు పారితోషికంగా చెల్లించేది. (భూమికి బాటకం, శ్రమకు వేతనం, మూలధనానికి వడ్డీ, వ్యవస్థాపనకు లాభం / నష్టం)

**పొరుగు సేవలు :**

ఉత్పత్తి, వ్యాపార, వాణిజ్య సేవా సంస్థలు వ్యయ నిర్వహణను తగ్గించడానికి తక్కువ ఖర్చుతో తాత్కాలిక పద్ధతిలో ఇతర సంస్థల నుండి సేవలను పొందడం.

**కాల్ సెంటర్ :**

ఉత్పత్తి వాణిజ్య సంస్థలు వినియోగదారులకు సమస్యలు సందేహాలు నివృత్తి చేయడానికి ఏర్పాటు చేసిన విభాగం.

**చిల్లర వర్తకంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు :**

విదేశీ కంపెనీలు మన దేశంలో కిరాణ వస్తువులు అమ్ముకోవడానికి షాపింగ్‌మాల్ నిర్వహించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి

**సమాచార సాంకేతిక పరిజ్ఞానం :**

ఉత్పత్తి వాణిజ్య కార్య కలాపాలు సమర్ధవంతంగా నిర్వహించడానికి మెరుగైన సమాచారం సాంకేతిక పరిజ్ఞానం గల యంత్రాల వాడకం.

**కరెన్సీ నోట్లు :**

చట్టబద్ధంగా ముద్రించిన రూపాయలు

**ఆర్థిక అక్షరాస్యత :**

బ్యాంక్ డిపాజిట్లు, నియత, అనియత ఋణాలు, వడ్డీ రేటు వంటి ఆర్థిక పరమైన అంశాలపై అవగాహన కల్గి ఉండటం.

**సహకార సంస్థలు :**

వినియోగదారుల శ్రేయస్సును ఆశిస్తూ కార్యకలాపాలు నిర్వహించు సంస్థలు.

**భీమా :**

భవిష్యత్తులో సంభవించే అపదల నుండి డబ్బు సంబంధ రక్షణకు గాను చెల్లించే రూపాయలను భీమా అంటారు.

**ఎల్ నినో**

భూమధ్య రేఖ వెంబడి గల మధ్య, తూర్పు పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. వీచే గాలులు, వాటి పీడనాల్లోని తేడాల కారణంగా ఈ వెచ్చటి నీరు ప్రయాణించే దిశ మారిపోతుంది. సాధారణ పరిస్థితుల్లో ఆ వెచ్చటి నీటిని అధిక పీడనంతో కూడిన గాలులు తూర్పు వైపు నుంచి పశ్చిమం వైపు తీసువెళ్తాయి. అయితే అప్పుడప్పుడు ఇందులో తేడాలు వస్తాయి. గాలులు బలంగా లేకపోవడం. పీడనం కూడా తక్కువగా ఉండటం వల్ల వెచ్చటి నీరు దక్షిణ అమెరికా ప్రాంతంలోనే ఉండిపోతుంది. దీని వలన పెరూ ఎడారుల వద్ద బారీ వర్షాలు నమోదవుతాయి. ఈ వాతావరణ దృగ్విషయాన్నే ఎల్ నినో అంటారు. ఇది కొన్ని చోట్ల తీవ్ర నీటి ఎద్దడి, మరికొన్ని చోట్ల వరదలకు దారి తీస్తుంది. భారతదేశంలోను, దక్షిణాసియాలోను, ఆస్ట్రేలియాలోని నైఋతి ఋతుపవనాలను ప్రభావితం చేస్తుంది. ఇది ప్రతి మూడు నుండి ఏదు సంవత్సరాలకు ఒకసారి సంభవిస్తుంది.

# 8 సాంఘికశాస్త్రంలో కృత్యాలు

**1. మాక్ పోలింగ్ :**

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ప్రధాన పాత్రను కలిగి ఉంటాయి. ఎన్నికల గురించి చక్కటి అవగాహన కలిగించటానికి మాక్ పోలింగ్ ఉపయోగపడుతుంది. పాఠశాల హెడ్ బాయ్‌ను ఈ పద్ధతి ఉపయోగించుకొని ఎన్నుకోవచ్చు. పాఠశాల విద్యాలందరూ ఈ కార్యక్రమంలో పాలొనేటట్లు చూడాలి. రహస్య ఓటు పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలి.

**2. మాక్ పార్లమెంట్ :**

పార్లమెంట్‌లోని సభా వ్యవహారాలు ఎలా జరుగుతాయో, స్పీకర్, మంత్రులు లోకసభ / శాసనసభ సభ్యులు ఎలా చర్చిస్తారో అవగాహన కలిగించటానికి ఇది ఉపయోగపడుతుంది. కొద్ది మంది విద్యార్థులచే నిర్వహింపచేసి పాఠశాల విద్యార్థులందరూ తిలకించేటట్లు చూడాలి.

**3. విషయ నిపుణులను ఆహ్వానించుట :**

తహసీల్దార్ / పోలీస్ ఇన్‌స్పెక్టర్ / ట్రాఫిక్ పోలీస్, న్యాయవాది / బ్యాంకు ఆఫీసర్ / యం.డి.ఓ మొదలగు వారిని పాఠశాలకు ఆహ్వానించాలి. విద్యార్థులు వారిని ప్రశ్నించడం ద్వారా సందేహ నివృత్తి చేసుకునే అవకాశం ఉంటుంది.

**4. చేతి వృత్తుల వారు / అ వ్యవస్థీకృత రంగం కార్మికులు**

బుట్టలు అల్లేవారు / చేనేత పనివారు / కుండలు తయారు చేసే వారు మొదలగు వారిని పాఠశాలకు ఆహ్వానించి వారి కళను ప్రదర్శింప చేయించుట ఆయా వృత్తులలో వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చెప్పించుట.

**5. డిబేట్**

ప్రపంచీకరణ, వ్యవసాయ రంగంలో సాంకేతికత, పారిశ్రామికీకరణ వలన పర్యావరణ కాలుష్యం లింగ వివక్షత వంటి విషయాలపై విద్యార్థులను రెండు గ్రూపులుగా చేసి డిబేట్ నిర్వహించాలి.

**6. నాటకీకరణ**

కోర్టు, పోలీస్ స్టేషన్, వంటి సన్నివేశాలను ప్రదర్శింపచేయుట.

**7. సెమినార్**

భారత రాజ్యాంగముపై, తెలంగాణ రాష్ట్ర ఉద్యమము వంటి విషయాలపై సెమినార్ నిర్వహింపచేయుట.

**8. సంఘటనలను విశ్లేషించడం**

కుటుంబాలలో జరిగిన కొన్ని సంఘటనలు కుటుంబ సభ్యులపై ఎటువంటి ప్రభావాన్ని చూపతామో వివరించడానికి ప్రయత్నం చేయాలి.

ఉదా॥ రోడ్డు జాగ్రత్తలు, సూచనలు పాటించకుండా చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులు పొందుతున్న ఆవేదన, కష్టాలు వారిలోనే చెప్పించడం వలన ట్రాఫిక్ రూల్స్ పాటించాలనే అవగాహన కల్గుతుంది.

మత్తు పానీయాలు, మద్యం అలవాటు ఉన్న వ్యక్తుల పిల్లలు, కుటుంబ సభ్యుల పరిస్థితిని చెప్పించడం.

క్షణికావేశంతో చేసిన తప్పిదాల వలన, శిక్ష అనుభవిస్తున్న వారి కుటుంబ సభ్యుల ఆవేదన, బాధలు చెప్పించడం వలన విద్యార్థులలో అని చేయకూడదనే ఆలోచన కల్పించడం.

**9. కథా కథనం**

కొంత మంది జాతీయ నాయకుల కథలను చెప్పించడం

**10. క్విజ్**

సమకాలీన అంశాలపై, విషయాంశాలపై పాఠశాల మొత్తం విద్యార్థులను గాని, తరగతి విద్యార్థులకు గాని క్విజ్ నిర్ణయించుట.

**11. చిత్రాల ప్రదర్శన**

పాఠాలకు సంబంధించిన అంశాలపై విద్యార్థులచే పోస్టర్లు, చిత్రాఉఖుల, కార్టూన్ వేయించి ప్రదర్శింప చేయుట, అరుదైన ఫోటోల ప్రదర్శన.

# 9 పాఠశాల సముదాయం

- పాఠశాల సముదాయం ఎందుకు?
- పాఠశాల సముదాయం ఎందుకు సమర్థవంతంగా పని చేయడం లేదు?
- పాఠశాల సముదాయం వినియోగం ఎలా?

విషయాల వారీగా పాఠశాల సముదాయాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇవి రెండు నుండి మూడు మండలాలు కలిపి ఒక విషయం (సాంఘికశాస్త్రం) సముదాయం ఏర్పాటు చేయడం జరిగింది. ఇది ఒక రిసోర్స్ కేంద్రంగా ఉండాలి. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు తమ బోధన పరంగా తరగతి గదిలో అనేక అనుభవాలు, అనుభూతులు ఉంటాయి. అలాగే కొన్ని అనుమానాలు కూడ ఉంటున్నాయి. కాబట్టి వాటిని పంచుకోవడానికి ఒక వేదిక అవసరం. దీనికి పరిష్కారమార్గంగా పాఠశాలల సముదాయాలు ఏర్పాటు చేయడం జరిగింది.

సాంఘికశాస్త్ర పాఠశాల సముదాయంలో పాఠాలలోని అనుమానాలను, మంచి అంశాలను పంచుకోవచ్చు. అలాగే పాఠ్య ప్రణాళికలు రాసుకోవచ్చు. పాఠాల కనుగుణంగా బోధనోపకరణాలు తయారు చేసుకోవచ్చు. ఒక పాఠం తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియ ఎలా నిర్వహించాలో ఒక మోడల్ పాఠం చెప్పవచ్చు. దీని వల్ల మనకు ఇతర ఉపాధ్యాయుల సలహాలు స్వీకరించడం వల్ల మన బోధనాభ్యసన ప్రక్రియ మరింత మెరుగు పరచుకోవచ్చు.

**ప్రస్తుతం ఏమి జరుగుతుంది?**

- స్కూల్ కాంప్లెక్స్ మూడు మండలాలకు ఒకటి ఇవ్వడం వల్ల దూరంగా ఉంది అని వెళ్ళడం లేదు.
- రోడ్డు నుండి చాలా లోపలికి వెళ్ళాలి. సౌకర్యంగా లేదు కాబట్టి వెళ్ళడం లేదు.
- స్కూల్ కాంప్లెక్స్‌లో ఉన్న సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు రిసోర్స్ పర్సన్ కాకపోవడం.
- స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆసక్తి చూపకపోవడం.
- స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు ఎజెండా లేకపోవడం.
- కాంప్లెక్స్‌లో నిధులు ఖర్చు చేయకపోవడం.
- కాంప్లెక్స్ సమావేశాలపై మానిటరింగ్ లేకపోవడం.
- కాంప్లెక్స్ సమావేశం ఎప్పుడు ఉంటుందో ఉపాధ్యాయులకు తెలియకపోవడం.
- కాంప్లెక్స్ సమావేశాలకు హాజరుకాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోకపోవడం.

- కాంప్లెక్స్ సమావేశాలు ఉపయోగపడడం లేదు అనే భావన ఉపాధ్యాయులకు ఉండడం.
- స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సమావేశాల గురించి పై అధికారుల నుండి సమాచారం అందకపోవడం.

**పాఠశాల సముదాయం సమర్థవంతంగా జరగాలంటే ఏమి చెయ్యాలి?**

- కాంప్లెక్స్ సమావేశాలు జరిగే తేదీలు ముందుగా కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలి. సాధ్యమైనంత వరకు అందరూ ఉపాధ్యాయులకు తెలిసేటట్లు పత్రికా ముఖంగా తెలియజేయాలి.
- సమావేశం 9.30 ప్రార్థనతో మొదలై సాయంత్రం 5.00 గం॥ల వరకు నడవాలి.
- కాంప్లెక్స్ పరిధిలో సబ్జెక్టుపై అవగాహన ఉన్న ఉపాధ్యాయుడిని రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించాలి.
- కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సమావేశం చివరి వరకు ఉండాలి.
- కాంప్లెక్స్ సమావేశాలు ఒక నిర్ణీత ఎజెండాతో నడవాలి.
- కాంప్లెక్స్ నిర్వహించే కార్యదర్శి చురుకుగా ఉండే వ్యక్తిని నియమించాలి.
- కాంప్లెక్స్ జరిగే తేదీలలో రాష్ట్రం నుండి జిల్లా నుండి మానిటరింగ్ చేసి, సమావేశాలకు హాజరు కావాలి.

**కాంప్లెక్స్ ఎజెండా**

| సమయం | నిర్వహించే కార్యక్రమం |
|---|---|
| 9.30 నుండి 9.45 వరకు | ప్రార్థన |
| 9.45 నుండి 10.30 వరకు | సమీక్ష |
| 10.30 నుండి 11.30 వరకు | నిర్మాణాత్మక మూల్యాంకనంపై చర్చ |
| 11.30 నుండి 11.45 వరకు | టీ విరామం |
| 11.45 నుండి 1.00 వరకు | రాబోవు నెలలో సిలబస్‌లోని భావనలపై చర్చ |
| 1.00 నుండి 2.00 వరకు | భోజన విరామం |
| 2.00 నుండి 3.30 వరకు | మోడల్ లెసన్ |
| 3.30 నుండి 3.45 వరకు | టీ విరామం |
| 3.45 నుండి 5.00 వరకు | మాదిరి పాఠంపై చర్చ, రాబోవు సమావేశానికి ప్రణాళిక రూపకల్పన |

పై ఎజెండా సూచించడమైనది. ఒకవేళ సమయానుకులంగా ఇంకా ఏమైనా అంశాలు కూడా జోడించవచ్చు. ఉదాహరణకు సంగ్రహణాత్మక మూల్యాంకనం తర్వాత సమావేశంలో ప్రశ్నల స్వభావం ఏ ఏ ప్రశ్నలకు పిల్లలు బాగా రాసారు. ఏఏ ప్రశ్నలకు జవాబులు బాగా రాయలేదు. అనే దానిపై చర్చించవచ్చు.

# 10 తరచుగా అడిగిన ప్రశ్నలు - సమాధానాలు

**ప్రస్తుతం ఏమి జరుగుతుంది?**

1 రెండవ విద్యా ప్రమాణం (AS-II) సమాధానాన్ని Paragraph రూపంలో రాయాలా? Pointwise రాయాలా?

జ. AS-II క్రింద ఇచ్చిన Paragraph చదివి అర్థం చేసుకోవాలి. అర్థం చేసుకొన్న విషయాన్ని ఆధారంగా తన అభిప్రాయం Paragraph రూపం లోనైనా Pointwise రూపంలోనైనా ఉ ఒడవచ్చు. (ప్రశ్నల / పేరా స్వభావం బట్టి).

2. సమకాలీన అంశాలు పాఠ్యపుస్తకం ఆధారంగా ఇస్తారా? జనరల్‌గా ఇస్తారా.

జ. సమకాలీన అంశాలపై ప్రశ్నలు పాఠ్యపుస్తకం ఆధారంగానే ఇవ్వబడతాయి.

3. ప్రశ్నలు చాలా పెద్దవిగా ఉంటున్నాయి. విద్యార్థులు అర్థం చేసుకోవడం కష్టంగా ఉంది. దీనిని ఎలా అధిగమించాలి.

జ. ప్రశ్నలను పెద్దగా ఇవ్వడానికి కారణం Concept అభివృద్ధి చేయడం కోసమే. ప్రశ్నలు చదివి అర్థం చేసుకోవడం కోసం పరీక్ష సమయంలో 15 ని॥లు అధిక సమయం ఇవ్వడం జరిగింది.

4. ప్రస్తుత విధానంలో విద్యార్థులు 10/10కి గ్రేడు పాయింట్ సాధించడం ఎలా?

జ. అడిగిన ప్రశ్న ఏ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని అడిగారో దానిని దృష్టియందు ఉంచుకొని సమాధానం రాయాలి. ప్రశ్నలను మార్చి అడిగినపుడు దానికి తగ్గ సమాధానాన్ని మార్చి రాయడం అలవర్చుకోవడం వల్ల సరియైన పూర్తి మార్కులు పొందవచ్చు.

5. DCEB ప్రశ్నపత్రంలో MAPS, Graphs, Pie chants పూర్తి clarity లేకుండా విద్యార్థులు సమాధానం రాయలేకుండా ఉంటున్నాయి? దీనికి పరిష్కారం?

జ. విద్యార్థులకు అర్థం అయ్యేవిధంగా, సందిగ్ధం లేకుండా పటాలు ఇవ్వబడితాయి.

6. ప్రశంస క్రింద ఎటువంటి ప్రశ్నలు వస్తాయి?

జ. ప్రశంస క్రింద నినాదాలు రాయడం, కరపత్రం, పోస్టర్ తయారీ, లేఖ రాయడం, ప్రకృతి ప్రాధాన్యత లాంటి ప్రశ్నలు ఉంటాయి.

7. విషయ అవగాహనా కాకుండా మిగతా విద్యా ప్రమాణాలలో జవాబు ఏమి రాసినా మార్కులు ఇస్తారా?

జ. ప్రశ్నకు సంబంధం లేకుండా రాసిన జవాబుకు మార్కులు ఇవ్వరు.

8. పటనైపుణ్యంలో ఇచ్చిన ప్రశ్నను గుర్తించేటప్పుడు తప్పని సరిగా గుర్తించి, రాయాలి. (ఉదా. కృష్ణానదిని గుర్తుతో గుర్తించడంతో పాటు కృష్ణానది అని రాయాలి.

9. బహుళైచ్ఛిక ప్రశ్నలు (MCQ) కేవలం విషయావగాహన నుంచే వస్తాయా?

జ. సామర్థ్యాల భారత్వం ప్రకారం ప్రశ్నలు ఇస్తారు. కాబట్టి AS-I, AS-III మరియు AS-V నుండి MCQ వస్తాయి.

10. మ్యాప్ డ్రాయింగ్ నుండి కూడ ప్రశ్నలు వస్తాయా?

జ. మ్యాప్ డ్రాయింగ్ ప్రశ్నలు 6 నుండి 10 తరగతుల వరకు వస్తాయి.

11. సమాచార నైపుణ్యాల కింద ఇచ్చే ప్రశ్నలు పాఠ్యపుస్తకం పరిధి దాటి వస్తాయా?

జ. సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాల కింద ఇచ్చే ప్రశ్నలు పాఠ్యాంశాలకు అనుగుణంగా పాఠ్య పుస్తక పరిధి దాటి వస్తాయి. ఈ విషయంలో ఉపాధ్యాయులకు సూచనలలో కూడ చూడవచ్చు.

# 11 స్వీయ మూల్యాంకన పత్రం

1. ప్రతిరోజు పాఠశాలకు సకాలంలో ప్రార్థనకు హాజరవుతున్నాను. అవును / కాదు
2. తరగతి వారీగా వార్షిక, పాఠ్య ప్రణాళికలు ముందస్తుగా తయారు చేసుకున్నాను. అవును / కాదు
3. పాఠ్యాంశ సంసిద్ధత కోసం పాఠ్య పుస్తకంతో పాటు అదనపు సమాచారాన్ని సేకరించుకున్నాను. అవును / కాదు
4. బోధనాభ్యసన కార్యక్రమాల నిర్వహణలో పాఠ్యాంశాల వారీగా టి.ఎల్.ఎమ్, కృత్యాలు తయారు చేసుకున్నారు. అవును / కాదు
5. తరగతి గదిలో పిల్లలతో శారీరకంగా, మానసికంగా వేధించకుండ స్నేహపూర్వకంగా వ్యవహరిస్తున్నాను. అవును / కాదు
6. పాఠ్యాంశ పరిచయం కోసం మైండ్ మ్యాపింగ్‌లో పిల్లల్ని మాట్లాడిస్తూ పాఠ్యాంశ ప్రకటన చేస్తున్నాను. అవును / కాదు
7. తరగతి గదిలో పిల్లలతో మౌన పఠనం చేయిస్తూ ముఖ్యాంశాలను, కఠిన భావనలను గుర్తింపజేస్తూ స్వీయ అభ్యసనాన్ని ప్రోత్సహిస్తున్నాను. అవును / కాదు
8. పాఠ్యాంశ బోధనలో పిల్లలను ఆలోచింపజేస్తూ, చర్చిస్తూ, ప్రతి చర్యలు జరుపుతూ బోధనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను. అవును / కాదు
9. పాఠ్యాంశ విస్తృత అవగాహన కోసం బహుకోణాల్లో స్పందించే, సమకాలీన అంశాలు చర్చకు అవకాశమున్న పేరాలను గుర్తింపజేస్తూ బోధనాభ్యసన నిర్వహిస్తున్నాను. అవును / కాదు
10. సమాచార పట్టికలు పూరింపజేస్తూ, పటాలు గీయడం, గుర్తించడంలో పటాలను విశ్లేషించే నైపుణ్యాలు పెంచుతున్నాను. అవును / కాదు

11. అదనపు సమాచార బాక్సులు, పాఠ్యాంతర ప్రశ్నలు పిల్లలతో చర్చింపజేస్తూ అవగాహన పెంచుతున్నాను. అవును / కాదు

12. కీలక భావనలు చర్చిస్తూ, అభ్యసనకు పునర్బలనాన్ని అందిస్తున్నాను. అవును / కాదు

13. 'మీ అభ్యసన మెరుగు పరచుకోండి' ప్రశ్నలకు మైండ్ మ్యాపింగ్‌లో చర్చిస్తూ పిల్లలో చెప్పిన అంశాలను బోర్డుపై రాసి అవగాహన పెంపొందిస్తున్నాను. అవును / కాదు

14. ప్రాజెక్టు పనులను పిల్లలకు కేటాయిస్తూ, వారికి సమాచార సేకరణలో, నివేదికలు రాయడంలో సలహాలు, సూచనలు ఇస్తూ నివేదిక రాయడానికి ప్రోత్సహిస్తున్నాను. అవును / కాదు

15. పాఠ్యాంశం పూర్తయిన అనంతరం ప్రశ్నలను జవాబులు సొంతంగా, ఆలోచించి గైడ్‌లు ప్రశ్నల నిధి లేకుండా రాసేలా ప్రోత్సహిస్తున్నాను. అవును / కాదు

16. నిర్మాణాత్మక మూల్యాంకనం లఘు పరీక్ష నిర్వహణకై విద్యా ప్రమాణాలతో ప్రశ్నపత్రం రూపొందించి, ముందస్తు సమాచారం ఇవ్వకుండా నిర్వహిస్తూ, మూల్యాంకనం చేసి, జవాబు పత్రాలు పిల్లల కిస్తున్నాను. అవును / కాదు

17. నిర్మాణాత్మక మూల్యాంకనం ఫలితాలు నిర్ణీత వ్యవధిలో క్యుములేటివ్ రికార్డుల్లో నమోదు చేస్తూ తల్లిదండ్రులకు పంపిస్తున్నాను. అవును / కాదు

18. పరీక్షా ఫలితాల ఆధారంగా జవాబు పత్రాలను విశ్లేషిస్తూ ఎక్కడ వెనుకబడి ఉన్నారో గుర్తించి సవరణాత్మక బోధన, కృత్యాధారంగా, అభ్యసనం చేయిస్తున్నాను. అవును / కాదు

19. పాఠ్యాంశాలతో సంబంధమున్న వ్యక్తులను పాఠశాలకు ఆహ్వానించి, ఉదాహరణకు సబ్ ఇన్‌స్పెక్టర్లు తహసిల్దార్ వంటి వారితో పిల్లలకు సందేహ నివృత్తి చేయిస్తున్నాను. అవును / కాదు

20. పాఠ్యాంశంలోని విషయాలైన పోలిస్ స్టేషన్, గ్రామ పంచాయితీలు, మునిసిపాలిటీ వంటి సామాజిక సంస్థలను సందర్శించి, వాటి నిర్వహణపై అవగాహన కల్పిస్తాను. అవును / కాదు

21. పాఠ్యాంశాలతో సంబంధమున్న వివిధ చేతి వృత్తులు, చేనేత కుండలు చేయడం, బుట్టలు అల్లడం వారి ఇండ్లకు వెళ్ళి పిల్లల్ని వారి సందేహాల నివృత్తి, శ్రమ పట్ల గౌరవం భావం పెంచేలా కృషి చేస్తున్నాను. అవును / కాదు

22. ఎస్.ఐ.ఇ.టి, మన టి.వి, ఎ.ఐ.ఆర్‌లలో ప్రసారమయ్యే పాఠ్యాంశాలను వినిపిస్తూ సందేహాల నివృత్తి చేస్తున్నాను. అవును / కాదు

23. వృత్యాంతర శిక్షణా కార్యక్రమాల్లో పొందిన మెళకువలు, నైపుణ్యాలు తరగతి గదికి అన్వయిస్తూ బోధనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాను. అవును / కాదు

24. సహ పాఠ్యాంశాల నిర్వహణలో సిలబస్ ఆధారంగా, పిల్లల ఆసక్తులకు ప్రోత్సహిస్తున్నాను. అవును / కాదు

25. మాస వారీగా / ప్రధానోపాధ్యాయుడు నిర్వహించే సమీక్షలో పాల్గొని, విద్యార్థుల తరగతి గది బలాలు, బలహీనతలు చర్చిస్తూ మెరుగు పరచడానికి చేపట్టే చర్యలను వివరిస్తున్నాను. అవును / కాదు

26. సంగ్రహణాత్మక మూల్యాంకనం కోసం విద్యార్థులు అవగాహనతో రాయడానికి ఎప్పటికప్పుడూ, సందేహాల నివృత్తి చేస్తూ, మంచి ఫలితాలు రావడానికి కృషి చేస్తున్నాను. అవును / కాదు